


తెలంగాణ వైతాళికుడు

డా॥ దేవులపల్లి రామానుజరావు

శతజయంతి ప్రత్యేక సంచిక

తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్ రోడ్డు, హైదరాబాద్

తెలంగాణ వైతాళికులు
డా॥ దేవులపల్లి రామానుజరావు
శతజయంతి ప్రత్యేక సంచిక

ప్రధాన సంపాదకులు

ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

అధ్యక్షులు, తెలంగాణ సారస్వత పరిషత్తు

సంపాదకులు

డా॥ జె.చెన్నయ్య

ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సారస్వత పరిషత్తు

తెలంగాణ సారస్వత పరిషత్తు

తిలక్‌రోడ్డు, హైదరాబాద్-500001

ఫోన్: 040-24753724

2

తెలంగాణ వైతాళికులు
డా॥ దేవులపల్లి రామానుజరావు
శతజయంతి ప్రత్యేక సంచిక

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ
వారి ఆర్థిక సహాయంతో ప్రచురితం

ప్రథమ ముద్రణ : ఆగష్టు 2017

పుటల సంఖ్య: 192

ప్రతులు : 1000

వెల : 200/-

ప్రతులకు :
తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్‌రోడ్, అబిడ్స్,
హైదరాబాద్ - 500001
ఫోన్ : 24753754

డి.టి.పి: శ్రీమతి లక్ష్మీశ్రీనివాస్
సెల్ : 9885021639

ప్రచురణ :
సాయి లిఖిత ప్రింటర్స్
ఖైరతాబాద్, హైదరాబాద్
ఫోన్ : 040-65545979

ఆచార్య ఎల్లూరి శివారెడ్డి
అధ్యక్షులు
తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్‌రోడ్, హైదరాబాద్ - 500 001.
ఫోన్: (ఆ) 24753724

అవతారిక

సేవానిరతి ప్రాశస్త్యాన్ని యౌవన ప్రాయంలోనే జీర్ణించుకుని అట్టి ఉత్తమాశయంతో యావజ్జీవితం శ్రమించిన వైతాళికమూర్తి డా.దేవులపల్లి రామానుజరావు గారు. 1917 ఆగస్టు 25న వరంగల్ జిల్లా బొల్లికుంట గ్రామంలో జన్మించిన డా.దేవులపల్లి రామానుజరావుగారు విద్యాధికులై న్యాయశాస్త్రంలో పట్టభద్రులైనారు. అయినప్పటికీ న్యాయవాద వృత్తి అవలంబించలేదు. అంతేకాదు ఆనాడు సులభతరంగా లభించే ఉన్నత ప్రభుత్వ పదవి ఏదీ చేపట్టలేదు. తెలుగు భాష, సాహిత్యం, పత్రికా రచన, విద్య, సహకారం, గ్రంథాలయాలు, రాజకీయాల వంటి ప్రజాహిత రంగాల వికాసం కోసం కృషి చేయాలనే సమున్నత సంకల్పంతో ప్రస్థానించారు. "పరోపకార శూన్యస్య కిం మనుషస్య జీవితం" అనే ఆర్యోక్తి భాష్యంగా సేవాంకిత ఆదర్శ జీవితం సాగించిన ధన్యచరితుడాయన.

ఆయన వివిధ రంగాల అభివృద్ధికి బహుముఖీన సేవలందిస్తూనే తెలుగు భాషా సాహిత్య కళా సంస్కృతుల వికాసాభ్యుదయాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. తెలంగాణలో తెలుగు భాషా సాహిత్యాల పరిరక్షణకు, పరివ్యాప్తికి అవిరళ కృషి చేసే అగ్రేసర సంస్థ తెలంగాణ సారస్వత పరిషత్తు పురోభివృద్ధికి తొలినాళ్ళ నుంచి కీలక పాత్ర వహించిన డా.దేవులపల్లి రామానుజరావు గారు చిరస్మరణీయులు. 1944లో కార్యనిర్వహక వర్గ సభ్యులుగా, 1947లో ఉపాధ్యక్షులుగా, 1983లో అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి విశిష్ట కార్యక్రమాలతో పరిషత్తును సర్వాంగీణంగా అభివృద్ధి పరిచారు. తెలుగు పరీక్షలు, పండిత శిక్షణ కళాశాల, ప్రాచ్య కళాశాల నిర్వహణ, ఉత్తమ గ్రంథ ప్రచురణ, కళామందిరం నిర్వహణ, సభలు, సమావేశాలు ఏర్పాటు, సాహిత్య పురస్కారాలు, సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు మున్నగు వాటితో పాటు వయోజన విద్యా వ్యాప్తికి ప్రత్యేక చర్యలు అమలు పరిచారు. 1993లో కీర్తిశేషులయ్యే ముందు జ్ఞానపీఠ పురస్కార గ్రహీత పద్మభూషణ్ గౌరవ స్వీకర్త, మహాకవి డా.సి.నారాయణరెడ్డి గారు తమ తర్వాత పరిషత్తు అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలనే అభీష్టాన్ని వ్యక్తపరిచారాయన. ఆ ప్రకారమే డా.సి.నారాయణరెడ్డి గారు 1993లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించినారు. వారి మార్గదర్శకత్వంలో పరిషత్తు వినూత్న కార్యక్రమాలు చేపట్టి శీఘ్రతరంగా పురోగమిస్తున్నది. ముఖ్యంగా బంగారు తెలంగాణ నిర్మాణంలో పరిషత్తు పెక్కు విలక్షణ కార్యక్రమాలు అమలు పరుస్తున్నది. ఈ కీలక దశలో ఆ మహాకవి 12-6-2017న ఆకస్మికంగా పరమపదించడం విశ్వవ్యాప్తంగా వున్న తెలుగు జాతికి, తెలుగు సాహిత్యానికి ప్రత్యేకించి తెలంగాణ సారస్వత పరిషత్తుకు తీరని వ్యథను కలిగిస్తున్నది. డా.సి.నారాయణరెడ్డిగారి ఆశయాలకు, ఆదర్శాలకు, ఆకాంక్షలకు

అనుగుణంగా ఆ మహనీయుని స్ఫూర్తితో పరిషత్తు తన కర్తవ్యాలను ఇకముందు కూడ కొనసాగిస్తున్నది.

డా.రామానుజరావుగారు రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, 1957 నుంచి 1985 వరకు అసాధారణ సేవలందించినారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యులుగా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా, మూడు పర్యాయాలు తాత్కాలిక ఉపాధ్యక్షులుగా చేసిన కృషి శ్లాఘనీయం. కేంద్రం ఆ విశ్వవిద్యాలయాన్ని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చే యత్నాన్ని తీవ్రంగా ప్రతిఘటించి ఆ ప్రతిపాదనను విరమింపజేసిన ఘనత డా.దేవులపల్లి రామానుజరావు గారిదే.

'గోలకొండ' పత్రిక సంపాదక వర్గ సభ్యులుగా, 'శోభ' ప్రధాన సంపాదకులుగా పత్రికా రచనలో ఆయన తమ ప్రతిభావ్యుత్పత్తులను నిరూపించినారు. 25కు పైగా గ్రంథాలు ఆయన రచనా పాటవానికి నిదర్శనాలు. రాజ్యసభ సభ్యులుగా డా.రామానుజరావు గారి కృషి ప్రముఖుల మన్ననలందుకున్నది.

తెలంగాణ సారస్వత పరిషత్తు, 2016 ఆగస్టు 25 నుంచి 2017 ఆగస్టు 25 వరకు డా.రామానుజరావుగారి శత జయంత్యుత్సవాలను ఘనంగా తెలంగాణ అంతటా నిర్వహించింది. హైదరాబాదులో ప్రారంభోత్సవంతో మొదలైన ఈ ఉత్సవాలు రాష్ట్రంలోని ముఖ్యమైన కేంద్రాలలో కూడా నిర్వహించింది. "డా.దేవులపల్లి రామానుజరావు గ్రంథావళి" పేరుతో ప్రత్యేక బృహత్ సంకలనాన్ని ప్రచురించింది. శతజయంతి సమాపనోత్సవ సందర్భంగా ఆయన విగ్రహాన్ని పరిషత్తు ప్రాంగణంలో ప్రతిష్ఠించడం హర్షణీయం.

డా.రామానుజరావుగారి శతజయంతి సందర్భంగా పండితులు, పరిశోధకులు రచించిన వ్యాసాలతో ఈ ప్రత్యేక సంచికను వెలువరిస్తున్నాం. విశ్లేషణాత్మకంగా వ్యాసాలను అందించిన రచయితకు అభినందనలు తెలియజేస్తున్నాను.

పరిషత్తు కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడంలో సహకరించిన మా సంస్థ ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్యగారికి, కార్యనిర్వహణ వర్గం, సర్వసభ్య మండలి సభ్యులకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకించి సాంస్కృతిక శాఖకు, పరిషత్తు అభిమానులకు, కృతజ్ఞతలు.

డా.దేవులపల్లి రామానుజరావుగారి శతజయంతి సందర్భంగా పరిషత్తు వెలువరించిన ప్రత్యేక సంచిక సాహిత్యాభిమానులందరి మన్ననలను పొందగలదని విశ్వసిస్తున్నాను.

హైదరాబాదు,
తేది : 24.08.2017.

(ఆచార్య ఎల్లూరి శివారెడ్డి)
అధ్యక్షులు,
తెలంగాణ సారస్వత పరిషత్తు

డా॥ జె.చెన్నయ్య
ప్రధాన కార్యదర్శి,
తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్‌రోడ్, హైదరాబాద్ - 500 001.
ఫోన్: (ఆ) 24753724

ప్రవేశిక

డా. దేవులపల్లి రామానుజరావు తెలంగాణ వైతాళికులు. వైతాళికులు అని సాభిప్రాయంగానే ప్రయోగించాను. కారణం ఈనాడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా రెండు వేరువేరు రాష్ట్రాలుగా వున్న ప్రాంతాలు ఆనాడు కూడా నిజామాంధ్ర, బ్రిటిషాంధ్రగా వేరుగానే వున్నాయి. బ్రిటిషువారి ప్రత్యక్ష పాలనలో వున్న ఆంధ్ర ప్రాంతాలు విద్యాపరంగా, కమ్యూనికేషన్లపరంగా, వ్యావసాయికంగా అభివృద్ధిలో వున్నాయి. తెలంగాణ నిజాము పాలనలో వుంది. నిజాము రాష్ట్రంలో తెలంగాణ, కన్నడ, మరాఠ్వాడా కలిసి వున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో 90 శాతం మంది మాట్లాడేది తెలుగు. కాని 10 శాతం మంది మాట్లాడే ఉర్దూ అధికార భాషగా వుంది. అక్షరాస్యత 10 శాతంలోపే. పట్టణాల నుంచి పల్లెల దాకా పేదరికం, అవిద్య, సాంస్కృతికపరమైన అవగాహనలేమి ప్రబలివున్నాయి. ప్రజలకు వాక్స్వాతంత్ర్యం, మాతృభాషలో విద్య నేర్చుకునే హక్కు, పత్రికా నిర్వహణ హక్కు లేవు. కొంతమంది మహనీయులు అటువంటి పరిస్థితులను పారదోలి వెలుగులు ప్రసరించేలా చేయడానికి పాటుపడ్డారు. గ్రంథాలయ ఉద్యమాన్ని, ఆంధ్ర మహాసభల్ని నిర్వహించారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, ఆంధ్ర సారస్వత పరిషత్తు వంటి మహా సంస్థల్ని నెలకొల్పారు. 'హితబోధిని', 'తెనుగు', 'నీలగిరి', 'గోలకొండ', 'శోభ', 'సుజాత' వంటి పత్రికల్ని నడిపారు. ఆ సంస్థలు, పత్రికలు తెలంగాణకు ఆధునికయుగారంభాన్ని అందించాయి. వాటితో తెలంగాణ మిగతా ప్రాంతాలకు దీటుగా సర్వాంగీణంగా నిలిచింది. ఈ కృషిలో అగ్రభాగాన నిలిచినవారు సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, దేవులపల్లి రామానుజరావు ఇంకా ఎందరో. వీరంతా తెలంగాణకు వైతాళికులు.

ఈ వైతాళికుల్లో ప్రధానంగా చెప్పుకోదగిన డా. దేవులపల్లి రామానుజరావుగారి శతజయంతిని 2016 ఆగస్టు 25 నుంచి 2017 ఆగస్టు 25 వరకు జరుపుకుంటున్నాం. 2016 ఆగస్టు 24న పరిషత్తులో అధ్యక్షులు డా. సి. నారాయణరెడ్డి గారి ఆధ్వర్యంలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టుకున్నాం. రామానుజరావుగారి తమ్ముడు తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు దేవులపల్లి ప్రభాకరరావు ప్రారంభకులుగా విచ్చేశారు. రామానుజరావు జననం, వారి తొలి అడుగులు వేసిన నేల ఓరుగల్లు. అందువల్ల 2016 నవంబర్ 27న హనుమకొండలో వారి శతజయంత్యుత్సవం జరిగింది. పరిషత్తు కార్యవర్గ నిర్ణయాన్ని అనుసరించి మహబూబ్‌నగర్, నిజామాబాద్, సిద్ధిపేట, ఆదిలాబాద్, కరీంనగర్, నల్లగొండ, తదితర ప్రాంతాల్లో ఉత్సవాలు జరిగాయి. ప్రతిచోటా రామానుజరావుగారి ఛాయాచిత్ర ప్రదర్శన, వారి రచనల ప్రదర్శన, విక్రయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉత్సవాలకు తమ పూర్తి సహకారం అందించిన ఆయా సాహితీ సాంస్కృతిక సంస్థలకు, కవి పండితులకు, ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల తెలుగు శాఖలకు

6

కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అన్నిచోట్ల సదస్సులు జరిగాయి. ఆ సదస్సుల్లో స్థానికంగా వున్న పండితులేగాకుండా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రామానుజరావుగారి వ్యక్తిత్వంపైనా, రచనలపైనా పత్ర సమర్పణలు చేశారు. ఆ ప్రసంగ వ్యాసాలను, శతజయంతి కార్యక్రమాల విశేషాలను ప్రత్యేక సంచికలో ప్రచురిస్తున్నాం. ఎ.వి.కళాశాల వారు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంవారు, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వారు శతజయంతి నిర్వహించారు. పరిషత్తు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నది.

డా.దేవులపల్లి రామానుజరావుగారు సంపన్నుల కుటుంబంలో పుట్టారు. చిన్నప్పుడే భాషా సాహిత్యాలపై అపారమైన అనురక్తిని ఏర్పరచుకున్నారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. స్వయంకృషితో అనేక భాషల్లో సముచితమైన ప్రజ్ఞను సొంతం చేసుకున్నారు. పద్యాలు రాశారు. వ్యాసాలు రాశారు. విమర్శా గ్రంథాలు వెలువరించారు. అనువాదాలు చేశారు. సంకలనాలను కూర్చారు. అనేక వేదికలపై ప్రసంగాలు చేశారు. రాజరాజనరేంద్ర గ్రంథాలయానికి కార్యదర్శి స్థాయి నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు, సాహిత్య అకాడమీ వంటి సమున్నత సంస్థలకు నాయకత్వం వహించి దశాబ్దాలపాటు తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి కృషి చేశారు. ఆంధ్ర ప్రాంతంలోని మహాపండితులకు దక్కని అవకాశాలను దక్కించుకొని యావత్ తెలుగునేలకు వెలుగు నిచ్చే విధంగా ప్రకాశించారు. ఆయన అటు సాహిత్య అకాడమీలో, ఇటు ఆంధ్ర సారస్వత పరిషత్తులో ఉన్నప్పుడు ఆంధ్ర ప్రాంతం కూడా ఆయనను ఎంతో గౌరవాదరాలతో చూసింది. వారందరిలోకి అధికునిగా, వారందరికీ ఆత్మీయునిగా ఉంటూనే తెలంగాణ వ్యక్తిత్వాన్ని నిలువెత్తున నిలుపుకున్నారు. తమ మాట తెలంగాణ, తమ రచనా భాష తెలంగాణ శిష్టవ్యావహారిక భాష. పరిషత్తు పాలక వర్గమంతా తెలంగాణ వాళ్ళతోనే నిండి వుండేది. తన చుట్టూ చేరి సాహితీ ప్రాభవాన్ని చాటుకునే ఆంధ్ర ప్రాంతపు కవి పండితుల ఉద్ధృతిలో కొట్టుకుపోకుండా తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకున్నారని చెప్పటమే నా ఉద్దేశ్యం. పరిషత్తును 1943లో ప్రారంభిస్తే 1993లో వారు కన్నుమూసే దాకా అనేక హోదాల్లో అర్ధశతాబ్దం పరిషత్తు వేదికగా తెలంగాణలో తెలుగుభాషా పరిరక్షణ, పరివ్యాప్తి, వికాసదీప్తి త్రిముఖంగా అభ్యున్నతి సాధించడానికి రామానుజరావు చేసిన కృషి అనితర సాధ్యమైంది. సాహిత్య అకాడమీని దేశంలోని ఇతర రాష్ట్రాల సాహిత్య అకాడమీలకు ఆదర్శంగా నిలిపేందుకు మూడు దశాబ్దాలు అలుపెరుగని సేవలందించారు.

డా.దేవులపల్లి రామానుజరావుగారి జన్మశతాబ్దిని ఒక పండుగగా జరుపుతున్నది. పరిషత్తు అయినా మాకు ఈ ఉత్సవాల నిర్వహణలో అండదండలందిస్తున్న వారెందరో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహాయ సహకారాలను ప్రత్యేకంగా పేర్కొనాలి. ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు పరిషత్తుకు 10 లక్షల రూపాయల వార్షిక గ్రాంటు ఇస్తూ ఇటువంటి ప్రయోజనదాయకమైన కార్యక్రమాలను నిరాఘాటంగా కొనసాగించేందుకు దోహదపడుతున్నారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితగారికి, తెలంగాణ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు శ్రీ అజ్మీరా చందూలాల్‌గారికి, సాంస్కృతిక సారథి ఛైర్మన్ రసమయి బాలకృష్ణగారికి, ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారిగారికి, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి శ్రీ దేశపతి శ్రీనివాస్‌గారికి, సాంస్కృతిక, పర్యాటక, యువజనాభ్యుదయ శాఖల కార్యదర్శి శ్రీ బుర్రా వెంకటేశంగారికి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ మామిడి హరికృష్ణగారికి సవినయ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

డా.దేవులపల్లి రామానుజరావుగారి శతజయంతి ఉత్సవాలను తలపెట్టింది, వివిధ ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించింది, మమ్మల్ని నడిపించింది మొన్నటిదాకా అధ్యక్షులుగా వున్న జ్ఞానపీఠ పురస్కారగ్రహీతలు, పద్మభూషణ్ గౌరవ స్వీకర్తలు, మహాకవి డా.సి.నారాయణరెడ్డిగారు. ఈనాడు భౌతికంగా వారు మన మధ్య లేరు. కాని వారి స్ఫూర్తి మాకు ఎప్పటికీ దారిచూపుతూనే వుంటుంది. వారిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాం. వారి పట్ల అనంతమైన ఆరాధనాభావం కలిగి, వారి మార్గంలో పరిషత్తును నడుపుతున్న ప్రస్తుత అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డిగారికి ధన్యవాదాలు.

డా. దేవులపల్లి రామానుజరావు శతజయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉత్సవాలు నిర్వహించి వారిని ఈ తరానికి గుర్తు చేయాలని భావించాం. ఆ కార్యక్రమాలతో పాటు వారి రచనల్లో ప్రతులు అలభ్యంగా వున్న వాటిని 'డా.దేవులపల్లి రామానుజరావు గ్రంథావళి' పేరుతో ప్రచురిస్తున్నాం. వారి సంగ్రహ జీవిత చరిత్రను ప్రముఖ విమర్శకులు డా.గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి రాశారు. ఆ గ్రంథాన్ని ముద్రించాం. డా.రామానుజరావు శతజయంతి ప్రత్యేక సంచికను రూపొందించి అందిస్తున్నాం. జీవితచరిత్ర రచయిత డా.బాలశ్రీనివాసమూర్తిగారికి, ప్రత్యేక సంచికకు వ్యాసాలందించిన ప్రముఖులకు, పరిశోధక విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. డా.రామానుజరావుగారి జీవితంలో ఎక్కువకాలం ఈ పరిషత్తు ఆవరణలో గడిచింది. అందుకని వారు తిరుగాడిన ఈ ప్రాంగణంలో వారి విగ్రహాన్ని నెలకొల్పుతున్నాం. విగ్రహరూపకల్పన చేసిన శిల్పి అప్పల్నాయుడుకు, శిల్పం తయారీకై విరాళాన్నిచ్చిన డా.చింతపల్లి వసుంధరారెడ్డిగారికి, శ్రీమంత్రి రామానుజరావుగారికి, శ్రీ సాయని వెంకటేశ్ గారికి, శ్రీ పి.వెంకటేశ్వర్లుగారికి, శ్రీ సముద్రాల యాదగిరిరావుగారికి కృతజ్ఞతలు.

ఈ కార్యక్రమాల నిర్వహణలో పూర్తి సహాయ సహకారాలందించిన మా కార్యక్రమ సలహాదారు శ్రీ గోవిందరాజు రామకృష్ణారావుగారికి, శ్రీ యాదగిరిరావు, శ్రీ గోపాల్‌రెడ్డి, శ్రీధర్, రామదాసు, రాంలాల్, తిరుపతి, మారుతి, శ్రీమతి అంజమ్మలకు ధన్యవాదాలు.

(డా.జె.చెన్నయ్య)
ప్రధాన కార్యదర్శి
తెలంగాణ సారస్వత పరిషత్తు

హైదరాబాదు,
తేది : 24.08.2017.

విషయ సూచిక

9

సాహితీ సౌరభం

శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు

- డా. నెల్లుట్ల అనిల్‌కృష్ణ

ఫిబ్రవరి 1944లో "భావార్ణవము" అను గ్రంథము వరంగల్లు నుండి ప్రచురితమయ్యెను. గ్రంథకర్త నెల్లుట్ల రామకృష్ణామాత్య. దీనికి ఉపోద్ఘాతము రాస్తూ శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ఈ కింది విధంగా స్పష్టం చేశారు.

"భాషా ప్రపంచము పరమపవిత్రము. అందు సాహితీ రంగము పూజామందిరము. మత, సాంఘిక వైషమ్యములకందు దావులేదు. ఆనందోపాసనమే భాషాసేవకుల పరమావధి. ఏవో లేనిపోని కారణములను బురస్కరించుకొని, యుద్రేకవశమున యుక్తాయుక్తములు మఱచి యాత్మస్తుతి, పరనిందలతో గాలము గడుపుటవలన సాహిత్యమునకెట్టి లాభమును కలుగదు... జాతినుత్తేజిత మొనరించుట భాషాసేవకుల పరమధర్మము..."

ఇది ఏడు దశాబ్దాల కింద శ్రీ రామానుజరావుగారి సుస్పష్ట ఆలోచన, సిద్ధాంతం.. వారి తరువాతి జీవితంలోనూ యీ నిబద్ధత సడలలేదు.

రామానుజరావుగారు గొప్ప కవి, సాహితీ కృషీవలులు అని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. అయితే భావసంద్రంలో మాత్రం వారెన్నడూ కొట్టుకుపోలేదు. జాతి రూపకల్పన, బాధ్యతలు, సవాళ్లను ఎదుర్కోవడం వారి ప్రాముఖ్యతా అంశాలు. సాహిత్యం ఆలంబనగా జీవితాన్ని సమతుల్యంగా సాగించాలని వారి కోరిక. కేవలం ఉద్రేకాన్ని కలిగించే సాహిత్యం స్వప్రయోజనకారి అని వారు అభిప్రాయపడేవారు.

యాస, మాండలికాల పేరున వైరాలు కాలగమనంలో నిలువలేవు. కనీస అవసరాలు కూడా తీరని అధిక జనాభా గల భారతదేశానికి భాషా వైరుధ్యాల వల్ల ఒరిగేదేమీ లేదు. అది ఆహ్వానించదగ్గ విషయమూ కాదు. ఆర్థికంగా పరాయిపాలనలో మనను ఆంగ్లేయులు కొల్లగొడితే అనవసర భాషాభేదాలు సృష్టిస్తూ భారతీయ అంతర్లీన ప్రేమానుబంధాలకు విఘాతం కలిగించడం ఎంతమాత్రం సరికాదు.

తులనాత్మక పరిశీలన భాషా సాహిత్యాల అభివృద్ధికి దోహదం చేస్తూ వాటి వినూత్నతల్ని ఆవిష్కరిస్తుంది. రామానుజరావుగారికి ఆంగ్ల, తెలుగు, ఉర్దూ భాషలపై సంపూర్ణమైన పట్టు ఉండటంతో ఎవరికీ అందని సాహిత్య లోతుల్ని ఆయన ఆస్వాదించేవారు. "శివుని ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదు" అన్న దానికి ఇంగ్లీషులో Shakespeare చెప్పిన "There is providence even in a fall of a sparrow" అని చెప్పేవారు. తెలుగులో మనం వాడే "తిరిగిరాని లోకాలకు ఆయన వెళ్లిపోయాడు" అన్న వాక్యానికి ఆంగ్లంలో Shakespeare చెప్పిన "To the

undiscoverd country from whose bourn no traveller returns" అని చెప్పేవారు. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి "The Hindu view of life" మరియు "The idealist view of life" పుస్తకాలు ప్రతి ఒక్కరూ చదవాలని వారు సూచించేవారు. పుస్తకాలు మాతో కొనిపించి, మొదటి పేజీపై మా పేరు రాయించి ఆనాటి తేదీ వేయించి దాని కింద ఇలా రాయించేవారు:

Steal not this book
For fear of shame
Look up and see
The owner's name
The Grass is green
The Rose is Red
This book is mine
Till I am Dead.

శ్రీ రామానుజరావుగారితో కలిసి ఉండడం అంటే మంచి భోజనం, కంటి నిండా నిద్ర, సాహితీ గోష్ఠి, సాధారణ దుస్తులు ధరించే ధోరణి, కుటుంబ సభ్యులతో కలిసి భారత, భాగవతాలు చదవడం, ఇరుగుపొరుగు వారితో పలకరింపులు, సాయంత్రం ఒక గంటసేపు వాహ్యాళి. ఆస్తులప్రసక్తి, కుటుంబ వైరాలు, వ్యక్తి దూషణలకు వారు అతీతులు. అందుకే సినారె గారు అన్నట్టు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు అజాత శత్రువుగాదు అతీత శత్రువు.

శ్రీ రామానుజరావుగారు ఆంధ్ర సారస్వత పరిషత్తుతో మమేకమైన విషయం లోక విదితమే. వారి "యాభై సంవత్సరాల జ్ఞాపకాలు"లో ఆయన ఇలా రాస్తారు :

"పరిషత్తు వికాసానికి జీవితంలో అత్యధిక భాగాన్ని వినియోగించిన సంతృప్తి పూర్తిగా నాకున్నది. ఇంటిలోని వ్యవసాయాన్ని విస్మరించి, సులభంగా సాధించగలిగిన ఉద్యోగాల జోలికిపోక, అనుకూలంగా అవలంబించగలిగిన న్యాయవాద వృత్తిని గూర్చి శ్రద్ధ వహించక, యీ విధంగా సారస్వత పరిషత్తు నుండి ప్రారంభించి పూర్తిగా సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలలో మునిగిపోయాను. ఎవరు ఏమన్నా ఉత్సాహంగా ఒక సముద్రంలోపడి యీతకొట్టడం జరిగింది".

డా.దేవులపల్లి రామానుజరావు గారు 1917వ సంవత్సరంలో వరంగల్‌లో జన్మించారు. 1917వ సంవత్సరానికి ప్రపంచ చరిత్రలో ఒక విశిష్ట స్థానం వుంది. రష్యాలో బోల్షివిక్ విప్లవం వచ్చింది. జార్ ప్రభుత్వ పతనం, రష్యా పగ్గాలు లెనిన్ చేపట్టడం లాంటి చారిత్రక ఘట్టాలు సంభవించిన సంవత్సరం అది. అదే సంవత్సరం డా॥ రామానుజరావుగారు జన్మించడం యాదృచ్ఛికమే కావచ్చు. జీవితాంతం కమ్యూనిస్ట్ ఆదర్శ భావాలతోనే తమ జీవితాన్ని గడిపిన శ్రీరామానుజరావుగారు తాను మాత్రం కమ్యూనిస్టుగా ఏ రోజూ ప్రకటించుకోలేదు.. వారిని కమ్యూనిస్ట్‌గా ప్రపంచం గుర్తించనూ లేదు.

రామానుజరావుగారు జమీందారీ ఫ్యూడల్ వ్యవస్థ గల కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినారు. ఫ్యూడల్ వ్యవస్థలోంచి వచ్చిన వారికి కొన్ని బలహీనతలుండటం సహజమే. కానీ రామానుజరావుగారి జీవన గమనాన్ని పరిశీలించినట్లయితే వారు ఏరోజూ బలహీనతల ఆకర్షణకు లోను కాలేదు. జీవితాంతం మచ్చలేని చంద్రుడిగానే జీవించారు.

వారి జీవనశైలిని గమనించినట్లయితే వారిని క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకోవచ్చు. సమయపాలనతో తమ జీవితాన్ని గడిపారు.

వారి విద్యాభ్యాసం మొత్తం ఆంగ్లం మాధ్యమంలో జరిగింది. గమ్మత్తైనా అంశం ఏమిటంటే వారు జీవితాంతం తెలుగు సాహితి సేవకు అంకితం కావడం. ఉన్నత విద్యాధికుడైన (బి.ఏ.; ఎల్.ఎల్.బి) రామానుజరావు గారు ఎవరి ముందు తలవంచలేదు. సాహిత్య అకాడమీ ఆవిర్భావం నుండి అది రద్దు అయ్యేవరకూ దానికి వారు తమ సేవలు అందించారు.

వారు సాహిత్య అకాడమీకి కార్యదర్శిగా సుమారు 25 సంవత్సరాలు ఉన్నారు. రామానుజరావుగారు నిర్వహించిన పదవులు కోకొల్లలు. మూడుసార్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం యాక్టింగ్ వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. అతి పిన్న వయస్సులోనే ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేట్‌కు ఎన్నికైనారు. రాజ్యసభ ఎంపిగా ఉన్నారు.

ముఖ్యంగా వారిలో గమనించిన అంశం ఏమిటంటే సమాజం పట్ల వారికున్న అవగాహన. వారు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను గన్‌తోగాని, పెన్‌తో గాని ఎదుర్కొనలేదు. మాటలకంటే చేతలకే ప్రాధాన్యత ఇచ్చేవారు. తమ పంథాలో పీడిత, తాడిత ప్రజలకు ఇతోధికంగా సహాయం చేసేవారు. అంటరానితనాన్ని ఈసడించేవారు. కులమతాలకు ప్రాధాన్యత ఇచ్చేవారుకాదు. గాంధీజీ చెప్పినట్టు ఆయన ఆచరణే ఆయన సందేశం.

వారు అస్తికులా లేక నాస్తికులా? ఒకరకంగా చెప్పాలంటే అస్తికుడే. కానీ, వారు ఏ రోజూ పూజ చేసిన సందర్భం లేదు. గుడిలోకి కూడా పోలేదు. కానీ, వారి ఉదయ దినచర్య భారత, రామాయణ, భాగవతాల్లోని పద్య పఠనంతోనే ప్రారంభమయ్యేది.

రామానుజరావుగారు నిరాడంబర జీవితాన్ని గడిపారు. జమీందారీ ఫ్యూడల్ వ్యవస్థలోంచి వచ్చిన రామానుజరావుగారు జీవితాంతం ఆదర్శ భావాలతోనే నలుగురికి సహాయం చేస్తూనే తెలుగు సాహితీ సేవకు అంకితమైనారు.

నవీన భావాలు కలిగిన శ్రీ రామానుజరావుగారు ఒక్క ఉదుటున 1993 జూన్‌లో నింగికేగారు. ఈ మధ్యే వారి భార్య శ్రీమతి తాయారమ్మగారు కూడా.

దేవులపల్లి వారు అక్షర దీపం!

- అద్దంకి తిరుమల వేంకట కృష్ణమాచార్యులు

ఒక విశిష్టమైన మనీషి, గొప్ప మేధావి, సాహిత్యవేత్త, నిత్య సత్య నిరాడంబర వేషధారి, ఆత్మీయతకు ప్రతిరూపం. సాంస్కృతిక పునర్జీవన విజ్ఞాన ఖని. తెలంగాణా వైతాళికుడు- పరిషత్తులో అక్షర దీపం. ఛలోక్తులు రువ్వుతూ నిండుగా నవ్వే వేదాంతి. తెలంగాణ ఆశయాలను, సంస్కృతులను, సాహిత్యపరులను నిర్మించిన శిల్పి. ఇవన్నీ కలగలిసిన రూపమే డా. దేవులపల్లి రామానుజరావుగారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడకముందే 1943వ సంవత్సరంలో నిజాం పరిపాలనలో హనుమాన్ టేకిడిలో పరిషత్తు ఏర్పడగా భాషా సంస్కృతుల వైవిధ్యాలు విచ్చుకుంటున్న తరుణంలో ప్రాచీన అర్వాచీన కవులను కలుపుకుపోయిన విద్వాంసులు డా.దేవులపల్లి రామానుజరావుగారు. వీరే ఆంధ్ర సారస్వత పరిషత్తు ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు సాధించి విజయ రథసారథులుగా నిలిచిరి. వీరి ఆధ్వర్యంలో పరిషత్తులో బోధన, శిక్షణ, ప్రచురణలు, సభలు, చర్చాగోష్ఠులు, గ్రంథావిష్కరణలు గొప్పగా నిర్వహిస్తూ పరిషత్తు స్వయం ప్రతిపత్తి గల సంస్థగా అభివృద్ధి పథములో నిర్వహింపబడుచుండెను.

సురవరం వారు గోలకొండ పత్రికకు ఉపసంపాదకులుగా రమ్మనగా అంగీకరించిన దేవులపల్లివారు పత్రికతో ప్రగాఢ సంబంధమును ఏర్పరచుకొనిరి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా డా.జెబవాడ గోపాలరెడ్డిగారి పిదప అధ్యక్షులుగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యదర్శిగా, అధ్యక్షులుగా ఉస్మానియా, తెలుగు, డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాల పాలక మండలి సభ్యులుగా, తొలి ప్రపంచ తెలుగు మహాసభల కోశాధికారిగా, గ్రంథాలయ హైదరాబాద్ నగర సంస్థ అధ్యక్షులుగా అపారమైన నిరంతర సేవలందించిన అనుభవజ్ఞులు. దేవులపల్లి వారు భారత జాతీయ భాషల వ్యక్తిత్వమును, వైశిష్ట్యమును పరిశీలించే సామర్థ్యము గలవారు. సంస్కృత, ఆంగ్ల, ఉర్దూ, హిందీ, మరాఠీ భాషలను అనర్గళంగా భాషించగలరు. ఆనాడు తెలుగు భాషా సాహిత్యాలకు భూమిక అయిన వీరి జీవితము ఉదాత్తమైనది సారస్వత సంపన్నమైనది. సంస్కరణ సౌజన్యమైనది.

వారితో గల సాన్నిహిత్యమును చెప్పక తప్పదు - 1966 నుండి నారాయణఖేడ్, కన్నడ, మరాఠి ప్రాంతములలో పరిషత్తు పరీక్షలు నిర్వహిస్తూ సభలు, కవిసమ్మేళనములు జరుపుకొనుచున్న గుర్తింపుతో నేను దేవులపల్లి వారిని

ఒకసారి దర్శించుకున్నాను. 1990లో నా చిరంజీవి సుప్రసన్నాచార్య బి.యస్.సి రెండవ సంవత్సరము ప్రవేశము కొరకు సిఫారసు చేయుటకు వారిని సంప్రదించగా రేపు ఉదయము రమ్మని తెలిపి మరునాడు వారే స్వయంగా పరిషత్తు నుండి కాలి నడకనే నారాయణగూడ న్యూ సైన్సు కాలేజీకి వెళ్ళి ప్రిన్సిపాలు గారితో సంప్రదించి సీటు ఇప్పించినారు. వారికి నేను కేవలం కృతజ్ఞతలు తెలుపుట సరిపోదు.

సారస్వత పరిషత్తు అభివృద్ధి పథములో నిర్వహించబడుచుండుటకు దేవులపల్లివారి వారసులు, నిరంతర కృషీవలులు – జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు పద్మవిభూషణ డా॥ సి.నారాయణరెడ్డిగారి అధ్యక్షతయే ప్రధానకారణం. వారి సారథ్యములో సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నదని పరిషత్తు ప్రశంసించక తప్పదు.

డా.సి.నారాయణరెడ్డిగారి సారధ్యములో సారస్వత పరిషత్తు సప్తతి ఉత్సవాలను అత్యంత వైభవముతో ఘనంగా జరుపుకోవడం తెలుగు రాష్ట్రాలలోని సాహితీ సంస్థల కార్యక్రమాలలో ఒక మైలురాయిగా నిలిచిందని చెప్పవచ్చు.

ఆంగ్ల భాష, ప్రాంతీయ జనభాష వ్యామోహములతో గ్రాంథిక భాష మరుగుపడుచున్నదని, తెలుగు భాష ప్రాచీనతను కాపాడవలసిన బాధ్యత పరిషత్తుకు ఉన్నదని, మరల భారత, భాగవత, రామాయణ ఉపన్యాసాల వంటి కార్యక్రమాలను ఇలోథికంగా నిర్వహించాలని పరిషత్తు నిర్వాహకులను వేడుచున్నాను.

దేవులపల్లి 'వ్యాసమంజూష'

- వాసిరెడ్డి కృష్ణారావు

దేవులపల్లి రామానుజరావు విస్తృతమైన పరిజ్ఞానం గల సాహితీ ఆరాధకులు. తన మాటల్లో, రాతల్లో ఆ విషయ వివరణతో సాగటం పరిచయస్థులందరూ గుర్తించే అంశమే! ఓరుగల్లు, హైద్రాబాద్ మిత్రులందరికీ ఆయన జ్ఞాపకాలు వ్యాసాల దొంతరల్లా నిలిచి ఉన్నాయి. ప్రతి అంశంమీద తనదంటూ ఒక అభిప్రాయం కల్గిన మనిషి. అందుకే నిటారుగా నిలబడగలరు. శ్వాసించగలడు. శాసించగలడు. ఆయన అధ్యక్షోపన్యాసం మరీమరీ వినాలని అన్పించేది. క్రమశిక్షణతో, సంయమనంతో, కొన్నిసార్లు బెదిరింపులతో సాగే ఆసభ ఎంతో ముచ్చటగా సాగేది. గువ్వలా ఒదిగి ఉండే మనిషి వాదానికి దిగితే ఉక్కు కడ్డీలా మారేవారు. ఇదంతా ఒక యాది.

ఆయన వ్యాసాలు నవ్యకవితా నీరాజనం, నవనీతం, సారస్వత నవనీతం, వ్యాసమంజూష అనే గ్రంథాలగా ముద్రించబడినాయి. ఆ సంపుటాల్లో ఉన్న వ్యాసాలన్నీ దేవులపల్లి రామానుజరావుగారి నిష్కంళకతను, నిక్కచ్చితను తెలియజేస్తాయి. రాముని అనుజుని స్వభావమే వ్యాసాల్లోనూ మూర్తీభవించింది. ఎన్నుకున్న అంశానికి వీలున్నంత న్యాయం చేకూర్చి వ్యాసాలు పఠితల హృదయాల్లో పదికాలాలు నిలిచేట్లు చేశారు.

'వ్యాసమంజూష' అనే సాహిత్య విమర్శనా గ్రంథం కూర్పు ఎంతో గొప్పది. భిన్న సందర్భాల్లో, సమయాల్లో రాసిన వ్యాసాలను ఒకమేలైన పెట్టెలో పెట్టి మనకందించారు. మంజూష అంటే పెట్టె లేదా మందసమనే కదా అర్థం. అంధ్ర జనత, గోల్కొండ పత్రికలో ముద్రించిన వ్యాసాలు, ఆకాశవాణి ప్రసంగాలను ఏరికూర్చి అందించిన 'వ్యాసమంజూష' సాహితీ విమర్శనాలోకంలో ఒక ముత్యంలా నిలుస్తుంది.

'వ్యాసమంజూష'ను మూడు భాగాలుగా చేసి ఆ భాగాలకు మూడు పేర్లు పెట్టి, వ్యాసానికి తగినట్లుగా వాటిని అమర్చిన విధం ఎంతో విశిష్టను సంతరించుకుంది. వందపేజీల ఈ గ్రంథం 1 నవంబర్ 1956 నాడు వెలుగులోకి వచ్చింది.

'మున్నుడి'లో కూర్చిన మూడుభాగాలు తెలుగు శృంగారము, ఆధునికాంధ్ర సాహిత్యం, సాహితీ సమారాధకులు అనేవి. గడియారం రామకృష్ణశర్మగారు తమ 'ముందుమాట'లో తెలుగు విమర్శనా సాహిత్యం రాశిలో అల్పమనే విషయాన్ని గుర్తుచేస్తూ, కావ్య హృదయాన్ని, కవి ఆంతర్యాన్ని గ్రహించి మనోహరశైలిలో విమర్శనా వ్యాసాలు అందించినవారిలో ప్రథమగణ్యునిగా రామానుజరావుగారిని కీర్తించారు.

రసరాజం శృంగారమని కీర్తించిన తెలుగు సారస్వత లోకం క్షీణ ప్రబంధకవులు శృంగారానికి అశ్లీలతను జోడించి మైల పట్టేట్లు, మచ్చపడేట్లు చేశారు. శృంగారం పవిత్రతను గుర్తించమని 'తెలుగు శృంగారం' అనే విభాగంలో రాసిన నాలుగు వ్యాసాలు ఆణిముత్యాలుగా నిలుస్తాయి. శృంగార కవి పోతన, క్షేత్రయ్య శృంగారం, సూరన కళాపూర్ణోదయం, ముద్దుపళని – రాధిక అనే శీర్షికల్లో వివరించిన విషయమంతా ఉదాత్త శృంగారం

గురించి చెబుతుంది.

శృంగారకవి పోతన నిజంగా సింగారకవే! భక్తిరసమే కదా శృంగారరసం నిండుగా ఉందని విమర్శ. ప్రతిస్కంధం అదే చాటిందని నిరూపించిన వ్యాసం పఠితలను ఎంతో ఆకట్టుకుంటుంది. పోతన శృంగారం మాధుర్యం, వైవిధ్యమని నిరూపించింది. రమావినోదియైన శ్రీహరి, శ్రీదేవుల సౌందర్యాన్ని వర్ణించిన విధంలోను, సత్యభామ సౌకుమార్యంలోను, కృష్ణుని రాసక్రీడల్లోను కన్పించిన శృంగారాన్ని పతాకంగా ఎత్తి చూపిన వ్యాసకర్త విమర్శకు నిజమైన నిర్వచనమిచ్చారు. "పోతన భాష చేతిలోని కందుకమే" అనడంలో ఒక ఆహ్లాదం, రమణీయమైన శైలి కన్పిస్తుంది.

క్షేత్రయ్య శృంగారం ప్రతిపదంలో ఉందని, నాయికానాయకుల హృదయస్పందన వర్ణనల్లో దాగుందని, అది విప్రలంభ శృంగారమని వ్యాసకర్త అభిప్రాయం. క్షేత్రయ్య నాయికల అలంకార ప్రియత్వాన్ని, శిరోజాల సొగసుల్ని వర్ణించిన వైనమంతా శృంగారమేనని వ్యాసకర్త అభిప్రాయం. 'దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకున్నాయో' విప్పి చెప్పిన తాపీ ధర్మారావు లాగే కొక్కోకశాస్త్రం మానవజాతి ఉద్ధరణకేనన్న దేవులపల్లి భావాలు సమంగా ఉన్నాయి. శృంగారంలోని పవిత్రతను గుర్తించమని అన్యాపదేశంగా చెబుతారు ఆయన.

సూరన కళాపూర్ణోదయం వ్యాసంలో 'చిగురుబోడి శిరోజసౌభాగ్యము వలెనే సూరన కవిత్వము శోభిల్లుచున్నది' అనడంలో ఎంతో చమత్కారం, సామంజస్యత దాగి ఉంది. గ్రంథనామకరణంలోనే కవి ప్రతిభ, అభిరుచి వెల్లడి అవుతుందని చెబుతూ వ్యాసం ముగింపు వరకు అదే బిగిని కొనసాగిస్తారు. కాళిదాసును, షేక్స్పియర్‌ను జ్ఞప్తికి తెచ్చే అల్లిక సూరనదనే విషయం చెప్పి మనల్ని ఆనందింపజేశారు వ్యాసకర్త.

కట్టమంచి రామలింగారెడ్డి సూరన కవిత్వానికి మురిసిపోయింది కళాపూర్ణోదయంతోనే! 'కవిత్వతత్త్వ విచారం' లాంటి ఆధునిక విమర్శనా గ్రంథ ఆవిష్కరణకు కళాపూర్ణోదయం దోహదం చేసిన విషయం మనకు తెలిసినదే! సమగ్రమైన కథావివరణ, పాత్రల విశ్లేషణ మూడులోకాల, మూడు జంటల విశిష్టత వ్యాసకర్త చిన్న వ్యాసంలో అందించడం అభినందనీయం!

ముద్దు పళని – రాధిక వ్యాసంలో అద్వితీయ ప్రతిభతో రాధికాసాంత్వనాన్ని విశిష్టస్థానంలో నిలిపిన వైనాన్ని చెప్పారు. రాధ, ఇళలను కావ్యనాయికలుగా చిత్రించుటలో కొంత స్వానుభవం, కళాప్రావీణ్యం, స్త్రీ హృదయం కన్పిస్తున్నదని వ్యాసకర్త అభిప్రాయం. ఈ గ్రంథాన్ని రసైక దృష్టితో చూడాలేకాని అశ్లీల కావ్యంగా ముద్ర వేయవద్దని వ్యాసకర్త వివరించారు. శృంగారాన్ని శృంగారంలాగే చూడమని కోరారు. ముద్దుపళని గ్రంథం మనోహరమైనదని, చక్కని పలుకుబడులతో సాగిందని దేవులపల్లివారు అనడం విశేషం. నాలుగాశ్వాసాల ఈ కావ్యంలో శృంగారం కొంతమీరినా, అదే ప్రధాన రసమైనప్పుడు ఈ విషయమును ఆక్షేపించుటలో ఔచిత్యం లేదని వ్యాసకర్త నిష్కర్షగా చెప్పడం ఆయన ధీరత్వానికి ప్రతీక!

ఆధునికాంధ్ర సాహిత్యం అనే విభాగంలోని మూడు వ్యాసాలు 'ఆంధ్రోద్యమం – తెలుగు వాఙ్మయం'లో తెలుగు పత్రికలు, సారస్వతం ఆంధ్రోద్యమానికి చేయూతలా నిలిచాయని చెప్పారు.

'ఆధునిక కవిత్వములో శబ్ద రామణీయకత'లో మృదుభావ ప్రకటనలో రమణీయ శబ్దాలు అందించే శ్రవణ సుఖమే నవ్యులకు ప్రధానంగా నిలిచిందని చెప్పారు. రాయప్రోలు, గురజాడ పోటాపోటీగా రమణీయ శబ్ద కవిత్వమందించారని చాటారు. 'మల్లెపూవుల నవ్వు సుళ్లుతిరుగ' అనడంలో రమణీయ పదాల పోహళింపు దాగుందని ఉదాహరించారు.

'ప్రకాశంగారి స్వీయచరిత్ర' వ్యాసంలో "మనదేశంలో జీవిత చరిత్రలను, దేశచరిత్రలను వ్రాయు అలవాటు తక్కువ" అనడంలో ఎంతో నిజముంది. వీరేశలింగం, చిలకమర్తి, టంగుటూరి ముగ్గురు నవ్యాంధ్ర నిర్మాతలని చెబుతూ స్వీయచరిత్రలు, జీవితచరిత్రలు లోకానికి వెలుగునిస్తాయని అన్నారు.

సాహితీ సమారాధకులుగా గురుదేవుడు రవీంద్రుడు, చిలకమర్తి, కవయిత్రి తోరూదత్, రాయప్రోలు, కృష్ణశాస్త్రి అనే కవుల ప్రత్యేకతను వ్యాసరూపంలో అందించారు.

రామానుజరావు వ్యాససంపుటి ఆయన ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుంది. ఆయన విశాల భావాలకు అది ప్రతీక! అధ్యయన శీలురకు ఒక మంచి కానుక.

దేవులపల్లి రామానుజరావు - ప్రాచీన సాహిత్య దృక్పథం

- డా. మల్లెగోడ గంగాప్రసాద్

చైతన్యవంతం, ప్రతిభాయుక్తమైన నిర్మాణమే నిజమైన సాహిత్యం అని (సారస్వత నవనీతం, పుట:2) దేవులపల్లివారి అభిప్రాయం. ఈ నియమం అన్ని కాలాలకు వర్తిస్తుంది. 'సారస్వత నవనీతం', 'మనకళా సంపద-సాహిత్యము', 'నా రేడియో ప్రసంగాలు', 'వ్యాసమంజూష', 'ఉపన్యాస తోరణం', 'జ్ఞానపదులు జానపదులు', 'నా సాహిత్యోపన్యాసములు', 'తెలుగు సాహితి' మొదలైన వ్యాస సంకలనాలో ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని గురించి తనదైన శైలిలో, కొత్త దృక్కోణంలో దేవులపల్లివారు చర్చించారు.

దేవులపల్లి రామానుజరావుగారి వ్యాసాలు నియమితాలు, ఇష్టాగోష్ఠులని డా.కె.కె.రంగనాథాచార్యులవారు భావించారు. ఇష్టాగోష్ఠి వ్యాసాల్లో వ్యక్తిత్వం, ప్రతిభ, అందమైన శైలి, కొత్తదనం సంతరించుకుని ఉన్నాయన్నారు. నియమిత విషయక వ్యాసాల్లో ప్రయోజనం, విషయ గాంభీర్యం, తార్కిక ప్రతిపాదన, సంగ్రహ చర్చలు, సాంఘిక, రాజకీయ, నైతిక, ధార్మిక విషయాలు మెదలైన అంశాలు ప్రాధాన్యత వహించాయన్నారు.(ఆంధ్ర, సారస్వత పరిషత్తు రజతోత్సవ సంచిక. పుట 278) రామానుజరావుగారు ఒక న్యాయవాది కేసును వాదించడానికి తీసుకునే జాగ్రత్తలన్నీ పాటిస్తారని న్యాయవాదికి ఉండే సత్య నిరూపణ ప్రవృత్తి బలంగా ప్రకటితం అవుతుంది అని జి.వి. సుబ్రహ్మణ్యంగారు తెలిపారు. (అభినందన సంచిక,పుట:77) వీరు ఏ వ్యాసం రాసినా తర్క బద్ధమైన ఆలోచనలు ఉంటాయి. విషయం స్పష్టంగా, నిర్ద్వంద్వంగా ఉంటుంది. విమర్శనాత్మక పరిశోధనాత్మక లక్షణాలు వీరి రచనల నిండా కనిపిస్తాయి.

ఒకప్పుడు సామాన్యుల భాషగా ఉన్న తెలుగుపై అప్పటి అధికార భాష ప్రాకృతం ప్రభావం పడింది అని బృహత్కథలను ఉదాహరణగా పేర్కొన్నారు. ఇతర అధికార భాషల ప్రభావం తెలుగుపై ఎలా పడిందో కూడా వివరించారు. శాతవాహనుల కాలం తరువాత చాళుక్యుల నుండి మొదలైన తెలుగు సాహిత్య పరిస్థితులను, పరిణామక్రమాన్ని స్పష్టంగా వివరించారు. అందుకు శాసన వాఙ్మయాన్ని సముచితంగా ఉపయోగించారు. తెలుగులో మహాభారత రచన విశేషమైనదని రామానుజరావుగారి అభిప్రాయం. దాదాపు 19వ శతాబ్దపు చివరి పాదం వరకు తెలుగు సాహిత్య సాగరంలో పయనించి కవులందరికీ మహాభారతం మార్గదర్శకమైందని తెలిపారు. అయా కవులు వారి అభిరుచులకు, శైలికి అనుగుణంగా మహాభారతాన్ని ఉపయోగించారని తెలిపారు. (తెలుగు సాహిత్యం,పుట:5,6)

'మార్గదర్శి నన్నయభట్టు' అనే వ్యాసంలో తెలుగు ప్రాంతాల్లో, భారతదేశంలో ఉన్న రాజకీయ, సాంఘిక మత, సారస్వత పరిస్థితుల గురించి వివరించారు. పరిణామ క్రమంలో బౌద్ధానికి, ప్రాకృతానికి ఆదరణ తగ్గి వైదిక మతానికి సంస్కృతానికి రాజాదరణ పెరిగిన కాలంలో రేఖా మాత్రమైన తెలుగుకు పునాది ఏర్పడిన విధానాన్ని తార్కికంగా తెలియజేశారు.(తెలుగు సాహితి,పుట:30) నన్నయ భారతాన్ని సంగ్రహంగా వివరించాలనే సమగ్రమైన ప్రణాళిక ఏర్పాటు చేసుకున్నాడని నన్నయ్య శైలిలో కన్నడ భారతం వ్రాసిన పంపని ప్రసన్న కథా కవితాగుణం,

లలితపద ప్రయోగాలు కనిపిస్తాయని తెలిపారు. నన్నయ్య, నారాయణభట్టు, రాజరాజ నరేంద్రుల అభీష్టాలకు అనుగుణంగా ఆంధ్రభారత రచన సాగిందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సంస్కృత భారతానికి కవిత్రయ భారతానికి ఉన్న వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేశారు. (తెలుగు సాహితి,పుట:31) అక్షర రమ్యత నానా రుచిరార్థ సూక్తులు నన్నయ్య రచనా శైలి అని అందరు చెప్పిన మాటను చెప్తూనే సంయమనం, కథను ప్రసన్నంగా, చక్కగా చెప్పటం, కథాగమనానికి భంగం కలిగించే రసావేశం, వర్ణనా బాహుళ్యం లేకపోవడం నన్నయ్య శైలిలో ప్రధాన గుణాలని తెలిపారు.(తెలుగు సాహితి,పుట:41)

తిక్కన గురించి 'నేను గుర్తించిన తిక్కన' అనే వ్యాసంలో హరిహరనాథ తత్త్వ ప్రతిపాదన వెనక తిక్కన కృషిని విశదీకరించారు. తిక్కన భారత రచనలో తన గురించి, తన కుటుంబం గురించి గొప్పగా చెప్పుకోలేదని, తెలుగు భాషాభివృద్ధి, తెలుగు జాతి అభివృద్ధి, తన ఎదుట ఉన్న సమాజం, ఆ సమాజంలో వ్యాపించిన చీకటి, ఆ చీకటిని తొలగించి వెలుగును చూపించవలసిన బాధ్యత భారతం ద్వారానే సాధ్యమని తిక్కన గుర్తించి మహాభారత రచన చేశాడన్నారు. (తెలుగు సాహితి,పుట:50) వివిధ రసాలను పోషించడంలో, చిత్తవృత్తులను వెల్లడించడంలో, భిన్న స్వభావాలైన పాత్రలను చిత్రించడంలో తిక్కనకు తిక్కనయే సాటి అని తెలిపారు. ప్రజల దృష్టి, ప్రజల భాష, ప్రజల అభ్యుదయం కాంక్షించి సమకాలీన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మహాభారతాన్ని స్వేచ్ఛగా స్వతంత్ర గ్రంథంగా తిక్కన రచించాడన్నారు. (తెలుగు సాహితి,పుట:55) మన కవులెవరికి చిత్రపటాలు లేవు. ఆ రోజులలో చిత్తరువులు వేసే కళ ఉన్నప్పటికీ మన కవుల చిత్తరువులు ఎవరైనా రాసినారో లేదో స్పష్టంగా తెలియదు. అయితే తిక్కన చిత్తరువు అక్షర రూపంలో కనిపిస్తుందని రామానుజరావుగారే పరిశీలించారు. ఆ చిత్తరువును కేతన రాశారని తెలిపారు.

తిక్కన తండ్రి బుధలోక వత్సలుడు. భోగంలో, రూపంలో, ధైర్యంలో, శౌర్యంలో అద్వితీయుడు. ఆయన తల్లి సౌభాగ్యమహిమలో అరుంధతి వంటిది. భాగ్యంలో లక్ష్మి వంటిది. తాలిమిలో భూదేవి వంటిది. ఇన్ని గుణాలు కలిగినటువంటి ఆ దంపతుల నోముల పంట తిక్కన. తిక్కన సుకవీంద్ర బృంద రక్షకుడు, నిత్యచిత్తస్థిత శివుడు. దశదిశా విశ్రాంతయుశుడు, సకల విద్య కళాచణుడు, మనుమసిద్ధిరాజు రాజ్యభారధౌరేయుడు, అభిరూప భావభవుడు. అన్నిటికన్న మిన్నగా దీనజనతా నిధానము, తెలుగులోను సంస్కృతంలోను చతురుడు. ఉభయ భాషల కవిమిత్రుడు, అందుచేతనే కవీంద్రులు ఆయనకు కృతులిచ్చినారు. ఆయన అనేక కావ్యాలు రాసినాడని, పెక్కు ఊళ్ళు అగ్రహారాలిచ్చినాడని రామానుజరావుగారు పేర్కొన్నారు.(తె.సా.పు:53) మరొకరు విడిచిన గ్రంథాన్ని తానెలా పూర్తి చేయాలని తిక్కన వెనకాముందాడలేదని భారత అనువాదంలో మరొకరి ప్రస్తావన ఎందుకని, తనకే పూర్తి గౌరవము కావలెనని అనుకోలేదని తెలిపారు. తిక్కనది ద్వేషరహితమైన విశాలహృదయమని, ఆయన తనజాతి, తన భాష, వాటి అభివృద్ధి, తన ఎదుట ఉన్న సమాజం. ఆ సమాజంలో వ్యాపించిన చీకటి తొలగించి వెలుగును చూపించవలసిన అక్కర అందుకు భారతం ఒక్కటే ప్రయోజనకరమైన గ్రంథం అని గ్రహించి తిక్కన రచించాడని పేర్కొన్నారు.

పోతన గురించి 'నేను దర్శించిన పోతన' అని 1982లో వరంగల్‌లో పోతన పంచశత ఉత్సవాలు సందర్భంగా దేవులపల్లి వారు ఒక వ్యాసం రాశారు. ఆ వ్యాసం తెనుగు సాహితిలో అచ్చయింది. తెలుగులో మహాకవులు తిక్కన, పోతన, వేమనలని దేవులపల్లివారి అభిప్రాయం. ఈ ముగ్గురు భిన్న కాలాల్లో, భిన్న ప్రాంతాల్లో, భిన్న పరిస్థితులల్లో

జన్మించి సమస్త తెలుగు జాతికి దారి చూపించి జనాదరణకు పాత్రులైనారనీ వీరి ముగ్గురిలో ఎవరి వ్యక్తిత్వం వారిదే, ఎవరి విశిష్టత వారిదేనని తెలిపారు. పోతన వ్యక్తిత్వం అర్థమవ్వాలంటే ఆయన జీవించిన దేశ, కాల పరిస్థితులు అర్థం అవ్వాలి అన్నారు. పోతన సర్వజ్ఞ సింగభూపాలునికి భోగినీ దండకాన్ని అంకితం ఇచ్చి కొంత ప్రయోజనాన్ని పొంది ఉంటాడనే అభిప్రాయం వ్యక్తం చేశారు. పోతన మహాభారతాన్ని విస్తృతంగా అధ్యయనం చేసి ఉంటాడని, భారత రచన ఉద్దేశాలు ఆయనకు అవగతమేనని, వీరశైవం, వైష్ణవమత సంఘర్షణలు తెలిసినవాడు కావడం వల్ల తన తండ్రి తాతలు శైవాన్ని అవలంబించినా తాను మధ్యేమార్గాన్ని ఎన్నుకుని ఎటువంటి వీర సంప్రదాయాన్ని పాటించక అద్వైతం వైపు మరలి ఉంటాడని రామానుజరావుగారు అభిప్రాయపడ్డారు.

పోతన ఆనాటి రాజుల ఆశ్రయానికి దూరంగా ఉన్నప్పటికీ రాజరికపు వ్యవస్థకు వ్యతిరేకి కాదని చెప్పడానికి భాగవతంలో అనేక ఉదాహరణలు ఉన్నాయని కొత్త కోణాన్ని వ్యక్తం చేశారు. పోతన సృజించిన భక్తి ఉద్యమనాయకులు తిరుగుబాటును లేవదీయలేదని, పోతన సంఘంలో,ముఖ్యంగా తన ముందు కనిపించే దూరాచారాలను గురించి పట్టించుకోలేదని విమర్శించారు. రాజకీయంగా, సాంఘికంగా, మతపరంగా పోతనది విప్లవాత్మక దృక్పథం కాదని నిరూపించారు. అందరు అనుకుంటున్నట్లు పోతన కటిక దారిద్ర్యం అనుభవించలేదన్నారు. వ్యవసాయాన్ని జీవనోపాధిగా స్వీకరించారన్నారు. తెలుగులో, సంస్కృతంలో అందరినీ మెప్పించే శక్తి సామర్థ్యాలు పోతనలో అధికంగా ఉన్నాయన్నారు. భక్తికి, రక్తికి ఆలవాలమైనది ఆయన హృదయం అని అన్నారు. తిక్కన కాళిదాసు వంటివాడని, పోతన భవభూతి వంటివాడనే ఉపమానాన్ని తెలిపారు.

పోతన రచనల్లో భక్తి, రక్తి రెండు సమపాళ్ళలో ఉంటాయన్నారు. తిక్కన పోతన శబ్దసాగరాన్ని అరచేతిలో అదిమి పెట్టుకున్న ప్రతిభావంతులని తిక్కనను పోతనను ఏకం చేసి కొనియాడారు. ఏ కొంచెం అవకాశం దొరికినా శృంగార ర స పోషణకు పోతన కలము ముందుకు దుముకుచుండునని, గాఢమైన భక్తిచే ఆవేశము పొందిన సందర్భాలలో కూడా పోతన హృదయము శృంగార భావములతో ఉప్పొంగిపోయిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయన్నారు. పోతన శృంగార మాధుర్యము, వైవిధ్యము ఆంధ్రభాషలో మరొక గ్రంథమునందు కనిపించదని ఘంటాపథంగా చెప్పారు.(సారస్వత నవనీతము,పుట:21)

శ్రీనాథుని శృంగార వర్ణనలు సమకాలీన సుందరుల రూపురేఖల వర్ణనలతో సరిపుచ్చును అనీ, అందువల్లనే శ్రీనాథునిలో భావచ్యుతి కలుగునని శృంగార క్రీడా విశేషాలను, అపూర్వ మధుర సన్నివేశాలను, హృదయము నుండి ఉత్కటముగా దూసికొని వచ్చు ప్రేమ భావాలను చిత్రించుటలో పోతనతో శ్రీనాథునికి పోలికే లేదని నిరూపించారు. సాహితీ లోకంలో శృంగార కవి అంటే శ్రీనాథుడు అనే కీర్తిని పక్కన పెట్టి పోతనను శృంగార కవిగా నిరూపించారు. అప్పటికే పోతన భక్తకవి అనే అభిప్రాయం సాహితీలోకంలో ఏర్పడింది. అయినా కూడా దేవులపల్లి పోతనను శృంగార కవిగా నిరూపించే ప్రయత్నం చేశారు. శ్రీనాథుణ్ణి మించిన శృంగార కవి పోతన అని ప్రకటించారు. శ్రీనాథుని నైపుణ్యమంతా ఆకార వర్ణనలతోనే ఆగిపోతుందని, పోతన విలక్షణంగా శృంగార రసావిష్కరణ చేశాడని నిరూపించారు. తెలుగులో తొలిసారిగా పోతన శృంగార కవిగా నిరూపించిన గొప్ప పరిశోధకులు దేవులపల్లి రామానుజరావుగారు.

ఇష్టదేవతా స్తుతిలో కూడా సరసమైన శృంగారాన్ని పోతన కల్పించడాని నిరూపించారు. వామనమూర్తికి మూడడుగుల నేల ధారపోయినప్పుడు ఆ దానమును గ్రహించు భగవంతుని హస్తమును " ఆదిన్ శ్రీసతి కొప్పుపై తనువుపై, అంసోత్తరీయంబుపై, పాదాబ్జంబులపై, కపోల తటిపై, పాలిండ్లపై నూత్న మర్యాదజెందు కరంబని" బలిచక్రవర్తి భావించటంలో బమ్మెరపోతన శృంగార హృదయము తొంగిచూస్తున్నదన్నారు. గజేంద్రమోక్షం లాంటి ఘట్టాలలో అవకాశం కల్పించుకుని మరీ శృంగారాత్మకంగా వేరెవ్వరు చిత్రించలేరని కొనియాడారు. వీరము, శృంగారము, భయము, రౌద్రము, విస్మయము కలిసిన భామినిలా సత్యభామను పోతన చిత్రించాడని నిరూపించారు. శ్రీకృష్ణుని కూడా అందమైన శృంగార నాయకునిగా చిత్రించాడన్నారు. మొత్తం 66 శృంగార రీతులను పోతన భాగవతంలో చిత్రించాడని పరిశీలనాత్మకంగా తేల్చారు. పోతనను కవిత్వము వలచి వరించినదని, దానికి తోడు పాండిత్యము కూడా ఆయనకు సహజంగా అలవడిందని, తెలుగు కవులలో ఇంత ప్రత్యేకమైన కవి మరొకరు కనిపించరని దేవులపల్లివారు పోతనను కీర్తించారు.

తెలుగు కవులలో శృంగార రసపోషణమున క్షేత్రయ్యకు ప్రత్యేకత, విశిష్టత కలవని 'క్షేత్రయ్య శృంగారము' పేరుతో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.(సారస్వత నవనీతం,పుట:33) శృంగారం తప్ప ఇంకో రసం వైపు క్షేత్రయ్య దృష్టి ప్రసరించలేదన్నారు. ఈయన దక్షిణనాయకుడైన శ్రీకృష్ణుడిని నాయకుడిగా తన రచనలను కొనసాగించాడని, నాయకుల హృదయస్పందనలను క్షేత్రయ్య తన పదాలలో వర్ణించాడని చెప్పారు. ఎక్కువగా విప్రలంభ వియోగ శృంగారమే ప్రకటిత మయ్యిందన్నారు. తంజావూరు రాజుల శృంగార జీవితం, ఆనాటి విలాస జీవితాన్ని తన పదాలలో క్షేత్రయ్య చాల చక్కగా చిత్రించాడని తెలిపారు. క్షేత్రయ్య నాయకల గురించి కూడా మరో చక్కని వ్యాసం రాసారు. (సారస్వత నవనీతం, పుట:40) దీనిలో అలంకార వర్ణనలు, భావ వ్యక్తీకరణలను, నడతను, నడవడికను క్షుణ్ణంగా వివరించారు.

'సూరన కళాపూర్ణోదయం' అనే శీర్షికతో సూరన గురించి చక్కని వ్యాసం రాశారు. ఆంధ్ర శృంగార కవులలో సూరనది అద్వితీయ స్థానమని తెలిపారు. తెలుగు శృంగార కవులలో చుక్కలలో సూర్యునివలె సూరనార్యుడు శోభిల్లుతున్నాడని కొనియాడారు. కళాపూర్ణోదయం అను నామకరణమే సూరన ప్రతిభకు, అభిరుచి ప్రాశస్త్యమునకు నిదర్శనమన్నారు. సుకుమార శృంగారంలో సూరన కాళిదాసు వంటి వాడని నిరూపించారు. సకల లోక శృంగార లీలా విలాసాలను సౌందర్యంగా వర్ణించగల నేర్పుకలిగిన కవి సూరన అన్నారు. ప్రేయసీ ప్రియుల సరస సంభాషణలను, కోమల చిత్త వృత్తులను పోషించుటలో సూరన ప్రత్యేక నైపుణ్యం ప్రదర్శించినాడని, భక్తిని, రక్తిని సమానంగా ఉద్దీపించగల కళ, సంగీత జ్ఞానము సూరనలో అద్వితీయంగా కలవని రామానుజరావుగారు నిరూపించారు.

'ముద్దుపళని రాధిక' పేరుతో మరో చక్కని వ్యాసాన్ని రాశారు దేవులపల్లివారు. తెలుగు సాహిత్యపు తోటలో పాదులు తీసి, తీగలు పారించిన భామామణులలో ముదుపళని ముఖ్యురాలన్నారు. ప్రౌఢ రాధికను, ముగ్ధరాలిగా చిత్రించుటలో ఆమె చూపిన నేర్పు అసమానమైనదని నిరూపించారు. లలితమైన శైలిలో, సుందరమైన శబ్దాలను ఉపయోగించి అత్యంత ఆకర్షణీయమైన శృంగారాన్ని ఆమె వర్ణించిందని తెలిపారు. శృంగార ప్రియులైన రసికులకు అత్యంత ఆహ్లాదకరమైన రచన 'రాధిక సాంత్వన'మని ప్రకటించారు.

తెలుగు సాహిత్యంలో మార్పులు తెచ్చిన ప్రాచీన కవులను, వారు చేసిన అద్వితీయమైన కృషిని దేవులపల్లివారు తన విమర్శనా శక్తితో పరిశోధనా దృష్టితో నిరూపించారు. అలా నిరూపించిన వ్యాసాలలో 'భక్తితత్వకవులు –సామాజిక

భూమిక' అనే వ్యాసం కూడా ఒకటి. ఉపన్యాస తోరణం అనే వ్యాసం సంకలనంలో ఈ వ్యాసం అచ్చయింది. సమకాలీన సమాజం భక్తితత్త్వ కవుల రచనలో కనిపిస్తుందని వీరు నిరూపించారు. భక్తితత్త్వకవులు చేసిన మార్పులను కూడా వీరు ఉటంకించారు. కులాలకు, స్త్రీ, పురుష వ్యత్యాసాలకు అతీతంగా భక్తి ఉద్యమం నడిచిందన్నారు. ప్రజల మధ్య జీవించి, ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకొని, ప్రజల నాల్కల మీద ఆడే భాషలో కవిత్వం రాసి ప్రజలలో జాగృతిని కలిగించడానికి, సమాజ సంక్షేమం సాధించడానికి రచనలు చేసిన భక్తి ఉద్యమ కవులందరూ సాహిత్యంలో కొత్తమార్పులు తీసుకువచ్చిన వారిలో ఒక భాగంగా వెలుగొందుతారని కీర్తించారు.

మన సమాజం సాహిత్యం చాలా కాలం నుండి రెండు వర్గాలుగా చీలిపోయిందని తెలిపారు. హాయిగా సుఖ జీవనం గడిపే అల్పసంఖ్యావర్గం ఒకటి కాగా కష్టించి పనిచేసే వర్గం రెండవదిగా తెలిపారు. ఇందులో మెదటి వర్గం కోసం వారి ఆనందం కోసం రాసిన అలంకారాలు ఛందస్సుపై ఆధారపడ్డది. ఒక రకమైన సాహిత్యం అనీ, కష్టించి పనిచేసేటప్పుడు తమ శ్రమను, అలసటను, బాధను మరచిపోవడానికి, తీరిక వేళల్లో పనిచేసేటప్పుడు ఆటపాటలలో కాలక్షేపం కోసం గొంతెత్తి పాడిన పాటలు మరొక రకమైన సాహిత్యం అని తెలిపారు. ప్రజల నాల్కల మీద నాట్యమాడే పదజాలం ద్వారా పుష్కలమైన కవిత్వాన్ని జానపదులు సృష్టించారని, అదే ప్రజాసాహిత్యంగా పిలువబడుతుందని నిరూపించారు. (సారస్వత నవనీతం,పుట:1,2)

వీరి రచనలలో అత్యంత ఉన్నత స్థానంలో నిలిచేది 'సారస్వత నవనీతం' రామానుజరావుగారు ఉత్తమ సాహిత్య విమర్శకులని, తులనాత్మక విశ్లేషణతో వీరు ఎనలేని శక్తి సంపన్నులని ఈ గ్రంథం నిరూపించింది. వీరిలోని నిశితమున పరిశీలన దృష్టికి సారస్వత నవనీతం గీటురాయి. ఈ పుస్తకం ఆధారంగానే వీరిని కేంద్ర సాహిత్య అకాడమికి ఎన్నుకున్నారని దివాకర్ల వెంకటావధానిగారు అన్నారు.(అభినందన సంచిక,పుట:8)

రామానుజరావుగారు చదివింది న్యాయశాస్త్రం అయినా సాహిత్య విమర్శకు మంచి మెరుగులు దిద్దిన రచయిత, "మీరు ఏ ప్రభావం వల్ల ఇంత శక్తిని సంపాదించాడు అని" అడిగితే సాహిత్యం ముఖ్యంగా నవ్యసాహిత్యం అంటే తనకు చాలా ఇష్టమని చెపుతారు. సాహిత్యం అంటే మొదటి నుండే ఇష్టమనీ," కాని పూర్వపద్ధతుల్లో వ్యాకరణ, అలంకార శాస్త్రం వంటివి నేను చదువలేను, వాటి సంగతి నాకు తెలియదు అనీ తెలిపారు. చిన్నప్పుడు ఆంధ్ర ప్రచారణీ గ్రంథమాల వారి నవలలు బాగా చదివాను అని, అవి చదువడం వల్లనే తనకు తెలుగు సాహిత్య పఠనాభిరుచి, క్రమంగా రచనాభిరుచి కూడా పెరిగిందని తెలిపారు. ఇదంతా నేను తీరిక సమయాల్లో నేర్చిన తెలుగే నని నిర్మొహమాటంగా, నిస్సంకోచంగా చెప్పారు రామానుజరావుగారు.(అభినందన సంచిక పుట:10)

ఉపయుక్త గ్రంథ సూచి

1. అభినందన సంచిక, డా. దేవులపల్లి రామానుజరావుగారి అభిమాన సమితి ప్రచురణ, ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు. 1992

2. తెలుగు సాహితి, డా.దేవులపల్లి రామానుజరావు, ఆంధ్రసారస్వత పరిషత్తు, హైదరాబాదు,1991

3. యాభై సంవత్సరాల జ్ఞాపకాలు, దేవులపల్లి రామానుజరావు, సాహితీ బంధు బృందం ప్రచురణ, వరంగల్లు,1981

4. సారస్వత నవనీతము, డా. దేవులపల్లి రామానుజరావు, ఆంధ్రసారస్వత పరిషత్తు, హైదరాబాదు,1995

చరిత్రకారుడు డా.దేవులపల్లి రామానుజరావు

- డా॥ గుంటి గోపి

స్వాతంత్ర్య సాధన కోసం దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలమాదిరిగానే హైదరాబాద్ సంస్థానానికి చెందిన ప్రజలు కూడా చురుకుగా ఉద్యమించారు. 1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య పోరాటానికి ముందుగానే ఈ ప్రాంత ప్రజలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసినట్లు చరిత్ర చెబుతున్నది. సిపాయిల తిరుగుబాటుకు హైద్రాబాద్‌లో జరిగిన స్వాతంత్ర్య పోరాటం స్ఫూర్తిగా నిలిచిందనేది వాస్తవం. హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వాతంత్ర్య సముపార్జనకై చేసిన త్యాగాలు ఎనలేనివి. హైదరాబాద్ ప్రజలు ఒకవైపు బ్రిటిష్ వారితోను మరోవైపు ఫ్యూడల్ నిజాం ప్రభుత్వంతోనూ, సుదీర్ఘ పోరాటం సాగించారు. కాని ఈ విషయాలను భారతదేశ చరిత్రకారులు, ఆంధ్ర ప్రాంతపు చరిత్రకారులు అసలు తెలంగాణలో స్వాతంత్ర్యోద్యమమే లేదని చెప్పడానికి తమ తమ చరిత్ర గ్రంథాల ద్వారా ప్రయత్నించారు. తెలుగు అకాడమీ వారు ప్రచురించిన చరిత్ర గ్రంథాల్లో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న తెలంగాణ వీరుల గురించి అరకొరగానే పేర్కొన్నారు. ఈ విస్మరణ వల్ల తెలంగాణాలో అసలు స్వాతంత్ర్యోద్యమ భావాలు లేవని చెప్పినట్లైంది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. మన ప్రాంత చరిత్రను త్రవ్వితీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దానిని ప్రపంచానికి చాటాల్సిన గురుతర బాధ్యత తెలంగాణ ప్రజలమైన మనపై ఉంది. ఆవిధంగా మునుముందు వాస్తవాలు వెలుగులోకి వచ్చి తెలంగాణ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేస్తాయి. దీనికి గోల్కొండ కోటపై ఎగిరే త్రివర్ణపతాకమే సాక్షిగానిలిచిపోతుంది.

దేవులపల్లి రామానుజరావుగారు తన 'హైదరాబాద్‌లో స్వాతంత్రోద్యమం' అనే 27 పేజీల పుస్తకంలో ఆనాటి హైదరాబాద్‌లోని స్వాతంత్ర్య సమర ఘట్టాలను పేర్కొన్నాడు. వీటితోపాటు నిజాం నవాబు ఆనాటి హైదరాబాద్‌లో పత్రికా స్వేచ్ఛను హరించడం, సామాజిక చైతన్యం కోసం పోరాటం చేస్తున్న వ్యవస్థలను, వ్యక్తులను ఎలంటి భయాలకు గురి చేశాడో సంక్షిప్తంగా మనకు అందించారు. ఆ పుస్తక సారాంశమే ఈ లఘువ్యాసం.

భారత భూమిపై జరిగిన స్వాతంత్ర్యోద్యమ తుది పోరాటమే హైదరాబాద్ సంస్థాన పోరాటం. అయితే హైదరాబాద్ సంస్థాన ప్రజలు సాగించిన పోరాటాలు ఎందరికో స్ఫూర్తి కల్గించాయి. సిపాయిల తిరుగుబాటుకు ప్రేరణగా నిలిచిన వాడు ముబారిజ్ ఉద్దౌలా. వీరు హైదరాబాద్ సంస్థానంలో వహాబీ ఉద్యమాన్ని నడిపాడు. ఈయన ఆనాటి నిజాం రాజుకు స్వయాన తమ్ముడు. ముబారిజ్ ఉద్దౌలా హైదరాబాద్ సంస్థానంలో వహాబీ ఉద్యమాన్ని నడపడమే కాకుండా భారత దేశ వ్యాప్తంగా ఆంగ్లేయుల పాలనను తొలగించాలని కలలు కన్నాడు. ముబారిజ్ ఉద్దౌలాను బ్రిటిష్ వారు అరెస్టు చేసి కోటలో బంధించారు. 20 వేల మంది వహాబీ ఉద్యమకారులను

అణచివేశారు. 1854 సంవత్సరంలో ఉద్దౌలా జైలులోనే మరణించాడు. భారత తొలి స్వాతంత్ర్య సమరం వహాబి ఉద్యమం హైదరాబాద్ సంస్థానంలో 1838 సం॥లో ప్రారంభమై ఉద్దౌలా మరణంతో ఆగిపోయింది. దేశంలోనే తొలి స్వాతంత్ర్య సమరయోధుడిగా ముబారిజ్ ఉద్దౌలాను పేర్కొనవచ్చు.

1857 సిపాయిల తిరుగుబాటు సమయంలో హైదరాబాద్ అట్టుడికిపోయింది. బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని నిజాంను డిమాండ్ చేస్తూ మసీదుల మీద నినాదాలు వెలిసినవి. నిజాం అందుకు తిరస్కరించడంతో జమీందార్ తుర్రెబాజ్‌ఖాన్, మౌల్వీ అల్లాఉద్దీన్ నాయకత్వంలో 500 మంది రోహిల్లాలు... రెసిడెంట్ భవనం (రెసిడెన్సీ) మీద 17.07.1857న దాడిచేశారు. వీరోచితంగా పోరాడినా ఫలితం దక్కలేదు. తుర్రెబాజ్‌ఖాన్‌ను దారణంగా కాల్చి బహిరంగ స్థలంలో వేలాడదీశారు. మౌల్వీ అల్లాఉద్దీన్‌ను అండమాన్ జైలుకు తరలించారు. ఆయన స్వాతంత్ర్యం కోసం 25 ఏళ్ల జైల్లోనే మగ్గి 1884లో మరణించాడు..

1860లో రాంజీగోండు నాయకత్వంలోని 300 మంది గోండులతో 200 మంది రోహిల్లాలు కలిసి ప్రభుత్వంతో నిర్మల్ వద్ద తలపడ్డారు. ఈ యుద్ధంలో తిరుగుబాటుదారులు అనేకమంది ప్రాణాలు కోల్పోయినారు. 1885లో జాతీయ కాంగ్రెసు స్థాపించబడింది. దీనిలో తెలుగువారు, మహారాష్ట్రులతో పాటు ముస్లింలు కీలక పాత్ర వహించారు. హైదరాబాదు నుంచి అఘోరనాథ్ చటోపాధ్యాయ, ముల్లా అబ్దుల్ ఖయూం, రామచంద్రపిళ్ళై లాంటి వారు కాంగ్రెస్‌లో చేరినారు. ఇవన్నీ హైదరాబాద్‌లో పెల్లుబికిన రాజకీయ చైతన్యానికి నిదర్శనాలు. 1888 అక్టోబర్ 21న సికింద్రాబాద్‌లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సభకు రెండువేల మంది హాజరైనారు.

బ్రిటిష్ ఇండియాలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం హైదరాబాద్ సంస్థానం పై విశేష ప్రభావాన్ని చూపింది. దీనికి కారణం ఇంగ్లీషు వారి వ్యాపారాల వల్ల తెలంగాణలోని అనేక చేతి వృత్తులు, కుటీర పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతినడమే. అఘోరనాథ్, ముల్లా అబ్దుల్‌ఖయూం మొదలగువారు 1905లో హైదరాబాద్ సంస్థానంలో స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించినారు. 1906-07లో స్వదేశీ సభలు, సమావేశాలు జరిగినవి. విదేశీ వస్తువులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఆర్య సమాజ్, గణపతిఉత్సవ్, ఇతర సంఘాల ద్వారా స్వదేశీ ఉద్యమం వ్యాపించింది. వీరసావర్కర్ సోదరుల విప్లవాత్మక కార్యకలాపాలు హైదరాబాదు సంస్థానాన్ని ప్రభావితం చేసినవి.

1908లో తిలక్‌కు జైలు శిక్ష విధించడంతో పాటు స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్న అనేక మంది ఉద్యోగుల మీద, సంస్థల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడం వంటి సంఘటనలు హైదరాబాద్ సంస్థాన ప్రజలపై ప్రభావం చూపినాయి. స్వదేశీద్యమం ఉపన్యాసాలు, ఊరేగింపులు, భజన మండళ్ళు, సంస్థలు, జాతీయోద్యమ నాయకుల పుస్తకాలు, బొమ్మల ప్రచురణ, నాయకుల బొమ్మలు ధోవతుల మీద, అగ్గిపెట్టెల మీద, జాకెట్ల మీద, గుండెల మీద ముద్రించడం అనే వివిధ రూపాల్లో కొనసాగింది.

1918లో హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ కమిటీ ఏర్పడింది. సంస్థానంలో రాజకీయ చైతన్యం పెరగడంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రముఖ పాత్ర నిర్వహించింది. ఖిలాఫత్ ఉద్యమ ప్రభావం కూడా హైదరాబాద్ సంస్థానం మీద బాగానే ప్రసరించింది. వివేక వర్ధిని హైస్కూల్ 1920 మార్చి 16, 17 తేదీల్లో జరిగిన సభలకు 20 వేల మంది ప్రజలు మతాలకు అతీతంగా హాజరు కావడం, జనగాం, మెదక్, కరీంనగర్ ప్రాంతాలలో కూడా సభలు జరపడం ఖిలాఫత్ ఉద్యమ ప్రభావానికి నిదర్శనం. 1920లో గాంధీజీ చేపట్టిన శాసనోల్లంఘన, సహాయ

నిరాకరణ ప్రభావం కూడా హైదరాబాద్ సంస్థానం మీద ప్రబలంగా పడింది.

1923లో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభకు హైదరాబాద్ కాంగ్రెస్ వాదులు హాజరయి, నైజాం సంస్థానంలో ప్రజాతంత్ర పరిపాలన కావాలని, ప్రజాతంత్ర ప్రతినిధులతో శాసనసభను ఏర్పాటు చేయాలని, ప్రజాభిప్రాయాన్ని మన్నించే ప్రభుత్వం ఏర్పడాలని తీర్మానించారు. ఉప్పు సత్యాగ్రహం (1930)ను సంస్థానంలో చేయకూడదు అన్నారు పాలకులు. ఇది నచ్చని అప్పటి విద్యార్థులైన రావినారాయణరెడ్డి , బద్దం ఎల్లారెడ్డి కాకినాడ వెళ్ళి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 1930-32 నాటి గాంధీగారి శాసనోల్లంఘన, ఉప్పు సత్యాగ్రహం హైద్రాబాద్ యువకులను ఆకర్షించింది. రావి నారాయణరెడ్డి తదితరులు హరిజనోద్యమంలో పాల్గొని పాఠశాలలు, హాస్టళ్లు నడిపించారు.

హైదరాబాద్ సంస్థానంలో 1938 జనవరి 29 నాడు హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ ప్రారంభం అయింది. దీనికి సంపూర్ణస్థాయి ఏర్పడకముందే ప్రభుత్వం దీన్ని నిషేధించింది. 1946లో ప్రభుత్వం నిషేధం ఎత్తివేసేవరకు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం రహస్యంగా పనిచేసింది.

1938 అక్టోబర్ 24న గోవిందరావు నానల్ అధ్యక్షుడిగా, రామకృష్ణధూత్ కార్యదర్శిగా, రావినారాయణరెడ్డి మొదలగువారు శాసనోల్లంఘన చేశారు. ఈ సందర్భంగా రావినారాయణ రెడ్డి, రామానందతీర్థ, రామకృష్ణధూత్, బద్దం ఎల్లారెడ్డి, కెప్టెన్ జోషి, కులకర్ణి, రాజిరెడ్డి, రామారెడ్డి, షేక్ నలిసాహెబ్, మాడపాటి రామచంద్రరావు, ఎల్లాప్రగడ సీతాకుమారి, ఆరుట్ల లక్ష్మీనర్సింహారెడ్డి , కాళోజీ నారాయణరావు, షేక్ మొహియుద్దీన్ సహా ఐదువందలమందిని అరెస్ట్ చేశారు. గాంధీ సలహా మేరకు డిసెంబర్‌లో సత్యాగ్రహాన్ని ఆపివేశారు.

1940 సెప్టెంబరులో రామానంద తీర్థ వ్యక్తిగతంగా, మళ్ళీ సత్యాగ్రహం ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు వందేమాతరం ఉద్యమాన్ని నడిపారు. ప్రభుత్వం దాన్ని నిషేధించింది. అందుకు ప్రతిచర్యగా విద్యార్థులు 1938 నవంబరు 29 నుండి డిసెంబర్ 10 వరకు సమ్మెచేశారు. దీనికి ప్రభుత్వం ఆగ్రహించి ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థులను, సిటీ కాలేజి విద్యార్థులను, మహబూబ్‌నగర్ హైస్కూల్ విద్యార్థులను సస్పెండ్ చేసింది. విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీని బహిష్కరించి నాగపూర్, జబల్‌పూర్ యూనివర్సిటీలకు వెళ్ళారు. అలా వెళ్ళిన వారిలో పి.వి.నరసింహారావు, హయగ్రీవాచారి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, రావినారాయణరెడ్డి మొదలగువారు ఉన్నారు.

1942లో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమంలో బూర్గుల రామకృష్ణారావు, జి.ఎస్.మేల్కొటే, కృష్ణదూబే, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు, కాళోజీ నారాయణరావు, విమలాబాయి మేల్కొటి, పద్మజానాయుడు, కొమరాజు, నారాయణరావు మొదలగు వారు సత్యాగ్రహం చేయగా ప్రభుత్వం వీరిని అరెస్టు చేసింది. ఈ ఉద్యమ కాలంలోనే ఆబిద్ హుసెన్ సఫ్రాని, ప్రొఫెసర్ సురేష్ చంద్ర సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్‌ఫౌజ్‌లో చేరారు.

1947 సం॥లో సాంస్కృతిక, సామాజిక సంఘంగా ఉన్న "అంజుమన్-ఎ-ఇత్తేహద్-ఉల్-ముస్లిమ్" రాజకీయ రూపాన్ని సంతరించుకొని "రజాకార్"గా మారి జాతీయోద్యమాన్ని సాగనివ్వమంటూ 'స్వతంత్ర హైదరాబాద్' అనే

నినాదాన్ని లేవనెత్తింది. 1948 సెప్టెంబర్ 13వ తేదీనాడు భారత సైన్యాలు హైదరాబాద్ సంస్థానం మీద పోలీసు చర్య ప్రారంభించాయి. ప్రారంభమైన 5 రోజుల్లోనే పోలీసు చర్య జయప్రదంగా ముగియడంతో సంస్థాన చరిత్రలో ఒక చీకటి యుగం అంతరించింది. 1948 సెప్టెంబర్ 18 రోజునాడు ఈ ప్రాంతంలో రాజరికం అంతమయింది. 225 ఏళ్ళపాటు సాగిన అసఫ్‌జాషీ వంశీయుల పాలన పరిసమాప్తమయింది.

దేవులపల్లి రామానుజరావుగారు రచించిన హైదరాబాద్‌లో స్వాతంత్ర్యోద్యమం అనే లఘు పుస్తకం భావి పరిశోధకులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. అంతేకాకుండా ఆనాడే వీరు ఎంతో పరిశోధనాత్మకంగా ఈ పుస్తకాన్ని రచించడం మనకు ఆశ్చర్యం కలుగుతుంది. తెలంగాణాలో లఘురూపంలో వెలువడిన పుస్తకాలలో ఈ పుస్తకం ప్రముఖస్థానంలో ఉంటుంది. రామానుజరావుగారు అందించిన స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు వెళ్తుందని ఆశిద్దాం. అందుకోసం మనవంతు కృషిని చేద్దాం.

వేయి స్తంభాల వేవెలుగు

- డా॥ జి.చెన్నకేశవరెడ్డి

అఖిలాంధ్ర సాహితీ బంధువులకు 8.6.93 రోజు విషాదవార్త తెలియజేసింది. అర్ధశతాబ్దికి పైగా తెలుగు సాహిత్యానికి వేయిస్తంభాల మంటపంగా నిలిచి, 'పచ్చతోరణం' కట్టించి, సాహితీ పిపాసువులకు 'సారస్వత నవనీతాన్ని' పంచిపెట్టిన నవనీత హృదయుడూ, నిజాం నిరంకుశత్వపు చీకటి రోజులలో తెలంగాణా సాంస్కృతిక పునరుజ్జీవనానికి వేవెలుగుగా నిలిచిన నిత్యచైతన్యమూర్తి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు మరణించారన్న వార్త ఎందరినో దిగ్భ్రాంతిలో ముంచివేసింది. శతసహస్రాధిక సభలలో కార్యకర్తగానూ, అధ్యక్షుడిగానూ ఉండి, గంభీరగళంతో ప్రసంగించిన, ప్రసన్న హృదయంతో ప్రోత్సహించిన మూర్తి ఈ లోకం నుంచి నిష్క్రమించడంతో ఒక్కసారి సాహిత్యవేదిక స్తబ్ధమై పోయింది.

25.08.1917 నాడు - 76 ఏళ్ల కిందట - శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు వేయి స్తంభాల గుడి వెలసిన ఓరుగల్లు సమీపాన బొల్లికుంటలో జన్మించారు. వారి బడిచదువులకు, సాహిత్య సేవకు అంకురార్పణ జరిగింది వరంగల్‌లోనే అయినా హైదరాబాదు, నాగపూరు వంటి నగరాలలో విద్యనభ్యసించి, వరసగా బి.ఏ., ఎల్.ఎల్.బి. పట్టాలు పుచ్చుకుని హైదరాబాదునే స్థిరనివాసంగా చేసుకున్నారు. ఆ కాలంలో తెలంగాణలో ఉన్నత విద్యావంతులు అరుదైనా ఆయన నిజాం ప్రభుత్వంలో నౌకరీనిగాని, న్యాయవాద వృత్తినిగాని చేపట్టలేదు. అంతేకాదు వరంగల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులైనా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యులైనా, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఎన్నికల ట్రిబ్యునల్ సభ్యులైనా రాజకీయాలపట్ల ఏ మాత్రం ఆసక్తి చూపలేదు. అంతులేని అధికారాన్నీ, అపార సంపదనూ ఆర్జించే అవకాశాలు పుష్కలంగా ఉన్నా, ఆయన ఎన్నుకున్నది సాహిత్య సేవావ్రతాన్నీ, సాంస్కృతిక పునరుజ్జీవన రంగాన్నీ. అలాంటి నిష్కళంక సేవాతత్పరుడి, నిరాడంబరుడి సేవలకు ఈ రెండు రంగాలూ నోచుకున్నందువల్లనే, తెలుగునాట- ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో - ఈ రెండు రంగాలు మూడు పూవులారు కాయలుగా నవనవోన్మేషంగా వికసించాయి. హైదరాబాదు నగరంలో ఈ రెండు రంగాలకు సంబంధించిన సంస్థలన్నీ కూడా ఏదో ఒక రకంగా శ్రీ దేవులపల్లి రామానుజరావుగారి మూర్తిమత్వంతో పెనవేసుకున్నవి. ఆయనకు శతాధిక సాహిత్య సంస్థలతో నిరంతర, నిత్య సాన్నిహిత్య సంబంధం ఉంది.

వాటిలో ముఖ్యంగా చెప్పుకోవలసినది ఆంధ్ర సారస్వత పరిషత్తు. దానికి అంకురార్పణ జరిగిన నాటి నుంచి (1943 నుంచి మరణించేవరకు) కార్యవర్గ సభ్యుడిగాను, ఉపాధ్యక్షుడిగాను, అధ్యక్షుడిగాను ఉన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ద్వారా వారు చేసిన సేవలు అమోఘమైనవి. ఉర్దూభాష రాజ్యమేలుతున్న రోజులలో తెలుగు భాషలో విశారద, డి.ఓ.ఎల్., బి.ఓ.ఎల్, ఎం.ఓ.ఎల్ వంటి పరీక్షలు నిర్వహించి తెలుగు భాషావ్యాప్తికి ఎంతగానో తోడ్పడ్డారు. అంతేకాదు దిగ్దంతుల వంటి పండితులను, కవులను పిలిపించి పరిషత్తు ప్రాంగణంలో ఉపన్యాసాలను ఏర్పాటు చేసి ప్రజలలో తెలుగు సాహిత్యం పట్ల ఎంతో అభిరుచిని కల్పించారు. ఆ ఉపన్యాసాలలో కొన్నింటిని పరిషత్తు పక్షాన పుస్తకరూపంలో ప్రకటించారు కూడా. వాటిలో మహాభారతోపన్యాసాలు, మహాభాగవతోపన్యాసాలు

ముఖ్యమైనవి. రామానుజరావుగారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఏర్పడిన నాటి నుంచి కార్యదర్శిగాను, ఉపాధ్యక్షుడిగాను, అధ్యక్షుడిగాను ఉండి చేసిన సేవలు కూడా ఎన్నదగినవి. వారి ఆధ్వర్యంలో ఎన్నో ప్రాచీన కావ్యాలు ముద్రణకు నోచుకొన్నాయి. చాలా చవక ధరలో (1 రూ.) క్యాలికో బైండింగ్‌తో ప్రాచీన కావ్యాలను తెలుగు సాహిత్యాభిమానులకు అపూర్వమైన కానుకగా అందించడం అబ్బురమే. బ్రౌన్ తెలుగు– ఇంగ్లీషు నిఘంటువు, ఇంగ్లీషు –తెలుగు నిఘంటువు, సూర్యరాయాంధ్ర నిఘంటువు, మాండలిక వృత్తిపదకోశాలు మొదలైన వాటిని సాహిత్య అకాడమి పక్షాన ముద్రింపజేయడం వారి కర్తవ్య నిర్వహణ దక్షతకు గీటురాళ్ళవంటివి. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం, సిండికేట్, సెనేట్‌లలో సభ్యులుగాను, మూడు పర్యాయాలు ఇన్‌ఛార్జి ఉపాధ్యక్షులుగాను ఉండి చేసిన సేవకూడా మరిచిపోనిది. హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం వంటి వాటిలో కార్యవర్గ సభ్యులుగాను ఉన్నారు. ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల కోశధికారిగా ఉండి, ఆ సభల దిగ్విజయానికి ఎంతగానో తోడ్పడ్డారు. వారి సేవా భాగ్యం తెలుగు అకాడమికి కూడా లభించింది. తెలుగు అకాడమి ఏర్పడిన కొత్తలో వారు పాలకమండలి సభ్యులుగా ఉండి, సంస్థ అభ్యున్నతిని తీర్చిదిద్దారు.

ఇలా ఎన్నెన్నో సంస్థలు ఆయన సేవలకు నోచుకున్నాయి. వేయి స్తంభాల గుడి నగరిలో పుట్టి, హైదరాబాదు నగరంలో జాజ్వల్యమానంగా ప్రకాశించిన ఆ వేవెలుగు మూర్తిమత్వం ఛాయ ప్రసరించిన సంస్థలెన్నో ప్రవర్ధమానం కావడానికి ప్రధాన కారణం ఆయన కార్యనిర్వహణ దక్షతే. అలసత్వం, నిర్లక్ష్యం, ఏమరుపాటువంటి పదాలు ఆయన జీవిత నిఘంటువులో ఎంత వెదికి చూసినా కనిపించనివి. మాటకటువూ, గుండె దిటవూ ఉన్న మనిషి. ఎంత నిష్కర్షగా మాట్లాడతారో, అంత నిక్కచ్చిగా పనిచేస్తారు. ఒకరిని నొప్పించక, తానొవ్వక, ఒకరిని విమర్శించక, ఒకరి విమర్శలకు అవకాశమివ్వక ఎంతో సమయస్ఫూర్తితో, ఔచిత్యంతో, సౌజన్యంతో, నిర్భయంగా, నిర్మమతతో పనిచేసిన కర్మయోగి, కార్యశూరుడు రామానుజరావుగారు.

రామానుజరావుగారు బహుభాషావేత్త, బహుగ్రంథకర్త. వారెన్నో పత్రికలకు, ప్రత్యేక సంచికలకు సంపాదకత్వం వహించారు. గోలకొండ దినపత్రికకు సహాయ సంపాదకుడిగా ఉండి, ఇరవై ఏళ్లపాటు సంపాదకీయాలు రాశారు. గురజాడ, రవీంద్రనాథఠాగూరు శతవార్షిక సంచికలకు సంపాదకత్వం వహించారు. రామానుజరావుగారి సాహిత్య సేవను గుర్తించి, ఆంధ్రదేశంలోని అసంఖ్యాకులైన కవులు, రచయితలు తమ గ్రంథాలను అంకితంగా ఇచ్చారు. వాటిలో బోయి భీమన్నగారి 'ఉగాదులు', దాశరథిగారి 'కవితా పుష్పకం', సి.నారాయణరెడ్డిగారి 'ఉదయం నా హృదయం', గుంటూరు శేషేంద్రశర్మగారి 'సాహిత్య కౌముది', తూమాటి దొణప్పగారి 'భాషా చారిత్రక వ్యాసావళి', శివశంకరస్వామిగారి 'జాతకకథలు', వాసిరెడ్డి సీతాదేవిగారి 'వైతరణి', సామల సదాశివగారి 'పారసీ కవుల ప్రసక్తి' మొదలైనవి ముఖ్యమైనవి. ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం రామానుజరావుగారికి గౌరవ డాక్టరేట్ బిరుదునిచ్చి సత్కరించింది.

ఈ విధంగా శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ఏభైఏళ్ళకు పైగా తెలుగు భాషా సాహిత్యాలకు ఏడుగడగా ఉండి ఎనలేని సేవ చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలుగు సాహిత్యానికి ఒక పచ్చని వేయి స్తంభాల మంటపం. ఆ మంటపంలో నిత్యకళ్యాణం– పచ్చతోరణంలా నూత్న చైతన్య దీప్తితో సాహిత్య కార్యక్రమాలు జరిగినన్నాళ్ళూ ఆ వేవెలుగు అస్తమించదు.

ఆదర్శమూర్తి
దేవులపల్లి రామానుజరావు

- ఆచార్య మసన చెన్నప్ప

"సరస కవికోకిలలకు రసాలమతడు
పేద రచయితలకు కల్పవృక్షమతడు
వాదములు సేయు వారికి వేదికతడు
ఆంధ్ర సారస్వతమ్మున నధికుడతడు"

'తెలంగాణోదయం' ఖండకావ్యంలో నేను శ్రీ దేవులపల్లి రామానుజరావుగారి గురించి రచించిన పద్యాలలో ఇదొకటి.

'ఆంధ్ర సారస్వత పరిషత్తు' అనగానే దేవులపల్లి రామానుజరావుగారి పేరు టక్కున ఎవరికైనా గుర్తుకు వస్తుంది. వారి వల్ల పరిషత్తు దినదినాభివృద్ధి పొందిన విషయం మరవరానిది. నాకు తెలిసినంతవరకు, వారి హయాంలోను, ప్రస్తుతాధ్యక్షులైన మహాకవి డా.సి.నారాయణ రెడ్డిగారి హయాంలోను పరిషత్తు మంచిపేరు తెచ్చుకున్నదనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

రామానుజరావుగారు ప్రముఖ సాహితీవేత్తయేకాదు, గొప్ప పరిపాలనాదక్షులు. ఏ సంస్థ పగ్గాలు చేబట్టినా, వారి వల్ల ఆయా సంస్థలకు పేరొచ్చింది. సంస్థల నిర్వహణలో వారికి వారే సాటి. దేశంలో వారి సహాయాన్ని పొందని సంస్థలేదు. వారి చేత సత్కరింపబడని పండితుడు కూడా లేడని చెప్పవచ్చు.

రామానుజరావుగారికి ఇటు ఆంధ్ర సారస్వత పరిషత్తు, అటు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రెండు కళ్ళుగా భాసించాయి. వారెక్కడున్నా వారి ప్రతిభ కనిపించేది. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆవిర్భావం మొదలుకొని సుమారు యాభై ఏండ్లకుపైగా ఆ సంస్థకు వారందించిన సేవలు నిరుపమానమైనవి. సారస్వతవేదిక సమావేశాల విషయంలో, పుస్తకావిష్కరణల విషయంలోను, గ్రంథ ప్రచురణల విషయంలోను, పరీక్షల నిర్వహణలోను వారు చూపిన శ్రద్ధ అనితరసాధ్యమైంది.

ప్రాచ్య కళాశాలను సజావుగా నడిపించడానికి వారెంతో శ్రమించారు. పండిత శిక్షణ కళాశాలను పరిషత్ పక్షాన నెలకొల్పినారు. ప్రతి రోజు సంస్థ నిర్వహణలో జాగ్రత్త వహించిన కార్యదక్షుడాయన.

వారి చలువ వల్లనే ఎంతోమంది తెలుగు పండితులై, రాష్ట్రంలోను, రాష్ట్రేతర ప్రాంతాల్లోను ఉద్యోగాల్లో నియమితులయ్యారు. వారి చొరవ వల్లనే పరిషత్ పరీక్షలు ఖండాంతర ఖ్యాతిని ఆర్జించాయి.

ఉర్దూ అధికారభాషగా హుకుం చెలాయిస్తున్న రోజుల్లో తెలుగు భాషాదీపాన్ని తెలంగాణలో వెలిగించిన

సాహిత్యోద్ధారకులు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు. వారు తెలంగాణలో జరిగిన ఎన్నో ఉద్యమాలకు సారథిగా నిలబడినారు. 1975లో జరిగిన మొదటి ప్రపంచ తెలుగు మహాసభలకు వారు కోశాధికారిగా ఉన్నారు.

దేవులపల్లి వారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమికి 25 ఏండ్ల పాటు కార్యదర్శిగా పనిచేశారు. కొంతకాలం ఉపాధ్యక్షులుగా, తరువాత అధ్యక్షులుగా ఉన్నారు. వారికాలంలోనే తెలుగువారికిష్టమైన సంప్రదాయ సాహిత్యంలో మైలురాళ్లవంటి కావ్యాలను అందంగా అచ్చువేసి ఒక్కరూపాయకే పాఠకలోకానికి అందించడం మరవలేని సంఘటన.

రామానుజరావుగారు ఒక్క సాంకేతిక విశ్వవిద్యాలయానికి తప్ప, మనరాష్ట్రంలోని తక్కిన విశ్వవిద్యాలయాలన్నింటికి ఎన్నో సంవత్సరాలుగా సిండికేట్ మెంబర్‌గా ఉన్నారు. ఇటీవలనే శతజయంతి పండుగను ఘనంగా నిర్వహించుకున్న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కూడా వారు కొంతకాలం వైస్‌ఛాన్సలర్‌గా ఉన్నారు. ముఖ్యంగా వారు 14 సంవత్సరాలపాటు సిండికేట్ సభ్యులుగా ఉండి, విశ్వవిద్యాలయానికి చేసిన సేవలు నిరుపమానమైనవి. హిందీ విశ్వవిద్యాలయంగా మారకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కాపాడిన వారు కూడా వారే.

రామానుజరావుగారు పరిషత్ కార్యదర్శిగా ఉంటూ భాషాపరంగా, సాహిత్యపరంగా కృషి చేయడంతోపాటు మెట్రిక్యులేషన్ వరకు తెలుగు మాధ్యమంలో విద్యాబోధనకు గాను ప్రభుత్వాన్ని ఒప్పించింది వారే. డిగ్రీ స్థాయిలో తెలుగును ద్వితీయ భాషగా రాణింపజేసింది కూడా వారే.

రాష్ట్రంలోని గ్రంథాలయాలకు జీవనాడిగా వ్యవహరించిన ఘనత రామానుజరావుగారిదే. వారి వల్లనే హైదరాబాదులో 'అంతర్జాతీయ తెలుగు సంస్థ' ఆవిర్భవించింది. యువభారతి, ప్రజా భారతి, సురభారతి మొదలైన సాహిత్య సంస్థలకు ప్రాణం పోసినవారు రామానుజరావుగారే.

రామానుజరావుగారు సంస్థలకు నేతృత్వం వహించడమేగాక రచయితలుగా, కవులుగా, పత్రికా సంపాదకులుగా రాణకెక్కారు. గోలకొండ పత్రికా నిర్వహణలో పాలు పంచుకున్నారు 'సుజాత' మాసపత్రికను స్వయంగా నడిపినారు.

వారిది యాభై ఏండ్ల సాహిత్యసేవ. 'పచ్చతోరణం', 'సాహిత్యోపన్యాసాలు', 'తెలుగు సాహితి', 'తెలుగుసీమలో సాంస్కృతిక పునరుజ్జీవనం', 'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు' మొదలైన రచనలు వారి వైదుష్యాన్ని, భాషా సాహిత్యాల అనుశీలన సామర్థ్యాన్ని తెలియజేస్తాయి.

రామానుజరావుగారికి మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి వంటి మహనీయులతో గాఢానుబంధం ఉంది. గడియారం రామకృష్ణశర్మగారిని తోడుగా తీసుకొని సారస్వత పరిషత్తును అభివృద్ధి చేసినారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమిని – బెజవాడ గోపాలరెడ్డిగారి నేతృత్వంలో, తాను సవ్యసాచిగా ఉండి అభివృద్ధి పథంలో నడిపించినారు.

రామానుజరావుగారి భాషాభిమానం, పరిపాలనా దక్షత, నిష్కళంకజీవనం, సాహిత్యాభిరుచి ప్రశంసింపదగినవి. వారెన్నడు కూడా సొంత లాభం చూసుకున్నవారు కాదు. సాహిత్యాభివృద్ధినే స్వీయాభివృద్ధిగా భావించినారు.

రామానుజరావుగారు తీరిక సమయాల్లో సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేసేవారు. అందుకు వారి రచనలే తార్కాణం. 'సవ్యకవితా నీరాజనం' పేరుతో వారు 4 వ్యాసాలు రాశారు. (రచనాకాలం 1943–44) మొదటి వ్యాసంలో కావ్యం గురించి చెప్తూ – "రమణీయములగు అర్థముల యొక్క పదసముదాయమే కావ్యం" అంటారు. ఇది జగన్నాథుని 'రమణీయార్థ ప్రతిపాదకః శబ్దః కావ్యమ్" అన్న నిర్వచనానికి దగ్గరగా ఉంది.

రామానుజరావుగారీ వ్యాసంలో కవులకు భావోద్రేకం ఉండాలంటారు. "భావోద్రేకమన నేమో ఎరుగని శుష్క హృదయులు కవులెన్నటికిని కాజాలరు" అని తమ అభిప్రాయాన్ని సూటిగా తెలియజేస్తారు.

కావ్యప్రయోజనాలైన ఆనందోపదేశాలను దృష్టిలో పెట్టుకొని వారు వెలువరించిన అభిప్రాయం కొనియాడదగిందిగా ఉంది.

"నీతిని బోధింపక పోయినంత మాత్రమున నొక కావ్యమును రస ప్రపంచమునుండి బహిష్కరించుట రసికసమ్మతము కాదు"

దీన్నిబట్టి రామానుజరావుగారి కావ్యమర్మజ్ఞత విశిష్టమైందని గ్రహించవచ్చు. ఇట్లే రెండవ వ్యాసాన్ని గ్రహించినప్పుడు "నవ్యకవుల రచనలు ఆంగ్ల భాషాదాస్య పరిణామములు, తదనుకరణానుసరణములని చెప్పుట తప్పు" అని చెప్పిన రామానుజరావుగారి హృదయమెంతటి స్వచ్ఛదేశీయత కాలవాలమైందో అర్థమవుతుంది. మూడవ వ్యాసంలో ఖండకావ్యాలపై సమీక్ష ఉంది. విశ్వనాథ కవితా పటిమను గూర్చి వ్యాఖ్యానిస్తూ "కవిత్వము వీరి చేతులందలి క్రీడాకందుకము" అని చెప్పిన మాటలు యథార్థమైన వనకతప్పదు.

ఇక నాల్గవ వ్యాసం 'అభ్యుదయయుగం' దీన్ని ఆరంభించిన తీరు అద్భుతమైంది.

"పల్లెపడుచు – నిర్మల మనస్కయగు 'యెంకి' యింటి నుండి బయలుదేరి 'కిన్నెరసాని' యింట కళోపాసనము ముగించుకొని 'గోధూళి' వేళ నవ్యసాహిత్య వీథులందు మలయమారుతము సేవించుచున్న కవితాలలితాంగి ఒక్కమారుగా యీ అరాజకత్వపు కారు చీకటులను యెదుర్కొనవలసి వచ్చినది – మరొక వంక శ్రీశ్రీ ఒక వంక పఠాభి అట్టహాసము గావించుచు ఆమెకు చిరాకు కలిగించిరి" – "తెలుగు సాహితి" (నవ్యకవితా నీరాజనం నుండి)

ఈ వ్యాఖ్యానం గమనించినప్పుడు భావకవితా సుందరి ఏవిధంగా కలతచెందవలసి వచ్చిందో తెలుస్తుంది. భావకవిత్వం మీద అభ్యుదయ కవిత్వం ఒక విధంగా దాడి చేసిందన్న విషయం ధ్రువపడుతుంది కూడా.

పరిపాలనాదక్షుడు, సాహితీవేత్త, నిష్కళంక జీవనుడైన దేవులపల్లి రామానుజరావుగారికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీని ఇచ్చి సముచితంగా గౌరవించడం ముదావహం.

ఎన్నడు కూడా ఆడంబరాలంటే ఇష్టపడని వ్యక్తి రామానుజరావుగారు. పండితులకు, కవులకూ సత్కారాలు జరిగితే సంతోషించినాడేకాని, తనకు కావాలని ఎన్నడూ కోరని వ్యక్తిత్వం రామానుజరావుగారిది.

కవిగా, వక్తగా, పీఠికాకర్తగా, సంస్థల నిర్వహణ దక్షుడుగా, మంచికి ప్రాణం ఇచ్చే మనిషిగా దేవులపల్లి రామానుజరావు గారు తెలంగాణ సాహిత్య చరిత్రలో కలకాలం నిలబడి ఉంటారు.

ఇక మనం చేయవలసిందల్లా వారిని ఆదర్శంగా తీసుకొని నడవడమే.

"నిన్నాదర్శముగా గొని
యెన్నడు తర్వాతివారలేగుదురొక్కో!
యెన్నగ నీవే ఘనుడవు
అన్నగ భజియింతు నిన్ను దేవులపల్లీ"

తెలంగాణ చైతన్య ఉద్యమం
డా.దేవులపల్లి రామానుజరావు జీవితం

- డా.జె.చెన్నయ్య

డా.దేవులపల్లి రామానుజరావు 20వ శతాబ్దిలో సుమారు 5 దశాబ్దాలకాలం భాషా సాంస్కృతిక వికాసయుగాన్ని శాసించినారు. రేయింబవళ్ళు పాటుపడ్డారు. తెలుగునాట రామానుజరావు కవి రచయితలకు, పండితులకు తలలోని నాలుకగా మసలుకున్నారు. ఎక్కిన ప్రతి వేదికమీద తమ కంచుకంఠంతో సారభూతమైన ప్రసంగాలు చేసి విమర్శకులను మెప్పించారు. కవిగా, వక్తగా, పత్రికా సంపాదకునిగా, బహుభాషావేత్తగా, విద్యావేత్తగా నిరంతరం బహుకార్యనిమగ్నులై సఫలజీవనం గడిపారు.

రామానుజరావు 1917 ఆగస్టు 25న ఓరుగల్లు జిల్లాలోని బొల్లికుంటలో జన్మించారు. తల్లిదండ్రులు ఆండాళమ్మ, వేంకట చలపతిరావు. నాలుగోఫారం వరకు ఇంటి వద్దనే విద్యాభ్యాసం సాగింది. స్థితిమంతులైన కుటుంబ నేపథ్యం వల్ల రామానుజరావు మొదట్లో పాఠశాలకు వెళ్లవలసిన అవసరం కలగలేదు. నాలుగో ఫారంలో హనుమకొండలోని కాలేజిఎట్ హైస్కూల్లో చేరారు. మట్టెవాడ నుండి జట్కాబండి మీద బడికి వెళ్ళి రావడం అపూర్వమైన దృశ్యంగా ఉండేది. తర్వాత హైదరాబాద్ నిజాం కళాశాలలో బి.ఎ.లో చేరారు. అప్పుడా కళాశాల మద్రాసు విశ్వవిద్యాలయానికనుబంధమై వుండేది. ఆ కాలంలోనే రామానుజరావుకు ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావుతోనూ, సురవరం ప్రతాపరెడ్డితోనూ సన్నిహిత పరిచయం ఏర్పడింది. వరంగల్లు నుంచి హైదరాబాద్ వచ్చినప్పుడల్లా వారిని కలుసుకుంటూ వుండేవారు. చిన్నప్పుడు కాళోజి నారాయణరావు పాఠశాలలో సహాధ్యాయి. చిన్ననాడే భాషా సాహిత్యాల పట్ల అపారమైన అభిరుచి ఏర్పడింది. కవితా వ్యాసంగం ప్రారంభించారు. 'గోలకొండ' పత్రికలో వ్యాసాలు రాసి ప్రచురించేవారు. డిగ్రీ పూర్తయిన తర్వాత న్యాయశాస్త్రాన్ని అభ్యసించాలా, వ్యవసాయం చూసుకోవాలా అని ఆలోచిస్తూ కొంత విరామం తీసుకున్నారు. ఆ సమయంలోనే కవిత్వంపైన, వ్యాసరచనపైన అభిరుచికి పదును పెట్టుకునే అవకాశం లభించింది. మొట్టమొదటి వ్యాసం గోలకొండ పత్రికలో ప్రచురితమైంది. ఆ వ్యాసం చూసి "మిత్రవర్యా!" అని సంబోధిస్తూ మాడపాటి హనుమంతరావు పంతులు రాసిన కార్డు రామానుజరావుకు అమితమైన ఆనందాన్ని కలిగించింది. సాహిత్యపరమైన కృషిని పంతులుగారి లేఖాభినందన ఎంతో ప్రోత్సహించింది. తమను కలుసుకొమ్మని ఆయన లేఖలో కోరారు. వరంగల్ నుండి హైదరాబాద్ వచ్చి ఆయనను కలుసుకోగా ఆయన చూపిన ఆదరపూర్వకమైన వాత్సల్యం రామానుజరావును ముగ్ధుడ్ని చేసింది. సాహిత్య, సాంస్కృతిక రంగాలకు జీవితాన్ని అంకితం చేయడానికి ఆ ఘటన ప్రేరణ నిచ్చిందని రామానుజరావు చెప్పుకొన్నారు.

1942లో 'తెలంగాణ' పేరుతో ఒక దినపత్రిక హైదరాబాద్ నుంచి వెలువడింది. ఆ పత్రిక సంపాదకవర్గంలో చేరమని కోరుతూ మాడపాటి హనుమంతరావు రామానుజరావుకు లేఖ రాశారు. అయితే అప్పటికే నాగపూర్‌లో న్యాయకళాశాలలో చేరడం వల్ల ఆ అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారు.

నిజానికి నిజాం కళాశాలలో డిగ్రీ చదువుతున్నప్పుడే రామానుజరావుకు సాహిత్యంపై గాఢమైన అభినివేశం ఏర్పడింది. భావకవుల రచనలంటే ఆరోజుల్లో సాహిత్య విద్యార్థులకు ఎంతో మక్కువ. రామానుజరావు కూడా భావకవిత్వాన్ని బాగా చదివారు. ముఖ్యంగా ముద్దుకృష్ణ 'వైతాళికులు' బాగా ఆకర్షించింది. రాయప్రోలు సభలకు హాజరవుతూ ఆయన కవిత్వాన్ని అభిమానించేవారు. విశ్వనాథ 'కిన్నెరసాని' పాటలు కూడా ఆయనను బాగా ఆకట్టుకున్నాయి. విశ్వనాథ కిన్నెరసాని పాటలు స్వయంగా గానం చేస్తుండగా విని పరవశించిపోయేవారు రామానుజరావు. కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడు భావకవుల ప్రణయ కవిత్వం, స్వాతంత్ర్యోద్యమం రెండూ ఆయనను ప్రభావితం చేశాయి. నాగపూర్‌లో 1942-44 మధ్య నాగపూర్ న్యాయకళాశాలలో చదువుతున్న కాలంలో రాసిన కవిత్వం 'పచ్చతోరణం' పేరుతో 1953లో ప్రచురితమైంది. నాగపూర్‌లో చదువుతున్నప్పుడు స్వాతంత్ర్యోద్యమాన్ని దగ్గరినుంచి చూసి స్ఫూర్తి పొందారు. గాంధీజీ దర్శనం వార్ధాలో లభించింది. 'పచ్చతోరణం'కు రాయప్రోలు వారు పీఠిక రాశారు. తల్లావఝుల, పింగళి, మల్లంపల్లి, వేటూరి, మధునాపంతుల మొదలైన కవిపండితుల ప్రశంసలు లభించడంతో రామానుజరావుకు కవిగా ఎంతో పేరు వచ్చింది. అదే కాలంలో అనేక పత్రికల్లో వ్యాసాలు రాశారు. విశ్వనాథ, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యుల ఆశీస్సులు కూడా లభించాయి.

నిజాం రాష్ట్రంలో తెలుగువారు, కన్నడిగులు, మరాఠీలు కలిసివున్నారు. తెలంగాణలోని ఇతర జిల్లాల్లో తెలుగువారే అధికం, హైదరాబాద్ నగరంలో మాత్రం అన్ని ప్రాంతాలవారున్నారు. వీరేగాక కొన్ని మరాత్వాడా జిల్లాలు, కొన్ని కన్నడ జిల్లాలు హైదరాబాద్ సంస్థానంలో ఉన్నాయి. నిజాంకాలంలో పాఠశాలలు తక్కువ. అక్షరాస్యత మరీ తక్కువ. మొత్తం జనాభాలో ఉర్దూ భాషీయులు పదిశాతమే అయినా నిజాము ఉర్దూను అధికారభాషగా అమలు పరిచారు. తెలుగు చదివే అవకాశాలులేవు. ప్రోత్సాహం అంతకంటే లేదు. పైగా తెలుగు చదవడం, మాట్లాడడం ఒక నేరమన్నట్లు చూసేవారు. హిందువులు సైతం షేర్వాని, పైజామా ధరించేవారు. ఇళ్ళలో, బంధుమిత్రులు, ఇతరులతో ఉర్దూలోనే మాట్లాడేవారు.

అలాంటి పరిస్థితుల్లో తెలుగును నిలబెట్టడానికి 1943 మే 23న ఆంధ్ర సారస్వత పరిషత్తు ఏర్పడింది. తొలి అధ్యక్షులు లోకనంది శంకరనారాయణరావు. మలి అధ్యక్షులు సురవరం ప్రతాపరెడ్డి. దేవులపల్లి రామానుజరావు నాగపూర్‌లో న్యాయశాస్త్ర పట్టభద్రులై తిరిగిరాగానే ఆంధ్ర సారస్వత పరిషత్తులో సభ్యునిగా చేరారు. పరిషత్తు మొదటి వార్షిక సభలు వరంగల్లు కోటలో మూడురోజుల పాటు ఘనంగా జరిగాయి. తెలంగాణ తెలుగు ఆత్మగౌరవ ప్రదర్శకంగా జరిగాయి. ఉదయ రాజురాజేశ్వరరావు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా, కాళోజీనారాయణరావు కార్యదర్శిగా వున్నారు. కోటలో కవి సమ్మేళనం కోసం వేసిన పందిరిని రజాకార్లు దాడిచేసి తగులబెట్టారు. అయినప్పటికీ జంకక యథావిధిగా కార్యక్రమం నిర్వహించుకోవడం రామానుజరావు చేసిన కృషి కీలకమైనది. ఆ సభల్లో ఆయన తెలంగాణలోని ప్రాచీన ఆధునిక సాహిత్యానికి సంబంధించిన పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. దాశరథి అక్కడ రామానుజరావుకు తొలిసారి పరిచయం కావడమే గాక ప్రదర్శనను ప్రారంభించి అభినందించారు.

ఆ కాలంలో రామానుజరావు వరంగల్లులోని శబ్దానుశాసన గ్రంథాలయానికి కార్యదర్శిగా ఉండేవారు. కొమర్రాజు లక్ష్మణరావు స్థాపించిన ఆ గ్రంథాలయం 25సంవత్సరాలు పూర్తి చేసుకొని 1944లో రజతోత్సవం

జరుపుకున్నది. రామానుజరావు కార్యదర్శిగా ఉండగా ఈ రజతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. రాయప్రోలు సుబ్బారావు ఉత్సవాలకు అధ్యక్షత వహించారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావు ప్రారంభించారు.

1946 ప్రాంతంలో రామానుజరావు మిత్రుల ప్రోద్బలంతో వరంగల్ నుంచి 'శోభ' అనే సాహిత్య పత్రికను ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి, కాళోజీ, పొట్లపల్లి రామారావు వంటివారు ఎంతగానో తోడ్పాటునందించారు. ఆ పత్రికలో సురవరం ప్రతాపరెడ్డి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' ప్రచురితమైంది. తర్వాత ఆ గ్రంథానికిగాను ప్రతాపరెడ్డి గారికి 'కేంద్ర సాహిత్య అకాడమీ' అవార్డు లభించింది. తెలుగువారికి కేంద్ర సాహిత్య అకాడమీ అందించిన తొలి పురస్కారం అది. పత్రికకు రచనలందించిన వారిలో సురవరంవారే గాక బూర్గుల రామకృష్ణారావు, దాశరథి వంటివారున్నారు. ఒక సంవత్సరం నడిచి ఆగిపోయింది. తిరిగి 1948లో పోలీసు చర్య తర్వాత పునరుద్ధరణ జరిగి కొంతకాలం నడిచింది. ప్రతాపరెడ్డిగారు 1926లో అర్ధవార పత్రికగా 'గోలకొండ పత్రిక'ను ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక అభ్యుదయానికి గోలకొండ పత్రిక ద్వారా ప్రతాపరెడ్డి గారు చేసిన కృషి మహోన్నతమైంది. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాన్ని ఈ పత్రిక ద్వారా నడిపారు. ఈ పత్రికకు దేవులపల్లి రామానుజరావు చిరకాలం రచనలందించారు. హైదరాబాద్ సంస్థానం పోలీసు చర్య అనంతరం 1948లో విముక్తమైంది. ఆ తర్వాత కూడా రామానుజరావు 15సంవత్సరాలపాటు గోలకొండ పత్రికకు సంపాదకీయాలు రాశారు.

నాగపూర్‌లో న్యాయశాస్త్ర విద్యాభ్యాసం చేస్తున్నకాలంలో పి.వి.నరసింహారావు రామానుజరావుకు సహాధ్యాయి. ఎంతో స్నేహంగా ఉండేవారు. నరసింహరావు తర్వాత కొంతకాలం బూర్గుల రామకృష్ణారావు వద్ద జూనియర్‌గా న్యాయవాద వృత్తి కొనసాగించారు. ఆ రోజుల్లో నాటక ప్రదర్శనలు, అవధానాలు, గ్రంథాలయాలు, నవలలు, పత్రికలు రామానుజరావును తెలుగు సాహిత్యంవైపు ఆకర్షించాయి. సికింద్రాబాద్‌లో సత్యహరిశ్చంద్ర నాటక కర్త బలిజేపల్లి లక్ష్మీకాంతం గారిని కలుసుకున్నారు. ఆయన స్వయంగా ఒక పాత్ర ధరించి ప్రదర్శించిన ఆ నాటకాన్ని రామానుజరావు మిత్రులతో కలిసి వీక్షించారు. అంతేగాక లక్ష్మీకాంతాన్ని, పానుగంటి వారిని తమ కళాశాలకు పిలిచి ఉపన్యాసాలిప్పించారు.

1943లో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఏర్పడిన అనతికాలంలో రామానుజరావు కార్యవర్గ సభ్యుడయ్యారు. 1949లో ఉపాధ్యక్షుడయ్యారు. పరిషత్తు పరీక్షా కార్యదర్శిగా, కార్యదర్శిగా, అధ్యక్షునిగా యావజ్జీవితం పరిషత్తు కోసం, తెలుగు భాషా సంస్కృతుల వికాసం కోసం పూర్తికాలాన్ని వెచ్చించారు. సారస్వత పరిషత్తు శాఖోపశాఖలుగా విస్తరించింది. రాష్ట్రేతర ప్రాంతాల్లో పరిషత్తు పరీక్షా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారు తెలుగునాట మూల మూలన పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందడమే గాక తెలుగు భాషా చైతన్యాన్ని వ్యాప్తి చేశారు. పరిషత్తు ఎన్నో గొప్ప గ్రంథాలను ప్రచురించింది. నిరంతరం సాహిత్య కార్యక్రమాలు జరిగాయి. ప్రాచ్యకళాశాల, పండితశిక్షణ కళాశాల ఏర్పాటైంది. పరిషత్తు వార్షిక సభలలో తెలుగునాట మూలమూలలనుంచి తెలుగు కవిపండితులు పాల్గొనేవారు. 1953 జనవరిలో పరిషత్తు సప్తమ వార్షిక సభలు మూడు రోజులపాటు ఆలంపురంలో జరిగాయి. దేవులపల్లి రామానుజరావు పరిషత్తు అధ్యక్షుల హోదాలో సభలకు అధ్యక్షులయ్యారు. నాటి ఉపరాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, హైదరాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ఆ కార్యక్రమంలో

పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి ఆలంపురం మహాసభలకు ప్రత్యేక రైలు వేయడం చెప్పుకోదగిన విషయం. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి నుంచి శ్రీశ్రీ వరకు మహామహులైన కవి పండితులు సభల్లో పాల్గొన్నారు. పరిషత్ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారికి పట్టాలు అందించడంతో పాటు విశ్వనాథ సత్యనారాయణ గారు స్నాతకోపన్యాసం చేశారు. డా.రాధాకృష్ణన్ గారు ఆంగ్లంలోనూ, తెలుగులోనూ మాట్లాడారు. రామానుజరావు పరిషత్తును సర్వాంగీణంగా అభివృద్ధి పరచేందుకు చేసిన కృషి అనితరసాధ్యమైంది.

పెద్దలు సంపాదించి ఇచ్చిన భూములను పెంపు చేసుకోవడంలో, చదివిన డిగ్రీతో ఏదైనా ఉన్నతోద్యోగాన్ని చూసుకోవడంలో, న్యాయశాస్త్ర పట్టంతో ప్రాక్టీసు చేపట్టి ఉన్నతస్థాయి న్యాయవాది కావడంలో రామానుజరావు శ్రద్ధ చూపివుంటే నిస్సంశయంగా ధనాన్ని బాగా ఆర్జించి ఉండేవారు. కాని చిన్ననాటి నుంచి ఇష్టమైన భాషా సాహిత్యాలను సముద్ధరించే దిశగా తన జీవన గమనాన్ని నిర్దేశించుకున్నారు. తన లక్ష్యం కోసం త్రికరణశుద్ధిగా పనిచేశారు. తెలుగు సాహితీరంగంలోని వారందరికీ అత్యంత గౌరవనీయుడయ్యారు. వారి పేర్లు చెబుతూపోతే పెద్దజాబితా అవుతుంది. ఆయన అభిమానం పొందని, ఆయనను అభిమానించని వారు లేరంటే అతిశయోక్తి కాదు. చూడడానికి పొట్టివాడైనా సాహిత్యకృషిలో వారాణ్మూర్తిగా పేరుపొందిన రామానుజరావుకు ఈ కృషిలో ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రెండు భుజాలుగా, రెండు అద్భుత వేదికలుగా ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం రాగానే అన్ని రాష్ట్రాల్లో వలెనే 1957లో ఆంధ్రప్రదేశ్‌లోనూ సాహిత్య అకాడమీ ఏర్పడింది. మొట్టమొదట డా.బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షులుగా, విశ్వనాథ సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా, దేవులపల్లి రామానుజరావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు గొప్ప సాహితీవేత్త అయినా జాతీయస్థాయిలో బహుకార్యనిమగ్నులైవుండటం వల్ల ఆయన పనులను, తమ పనులను రామానుజరావే చూసేవారు. అకాడమీ పక్షాన శతాధిక గ్రంథాలు ముద్రించారు. ప్రముఖుల జయంతులు, వర్ధంతులు నిర్వహించారు. రచయితలు తమ పుస్తకాలు ముద్రించుకోవడానికి ఆర్థిక సహాయం అందించేవారు. ఉత్తమ గ్రంథాలకు సాహితీ పురస్కారాలు బహుకరించేవారు. ఒక్కమాటలో చెప్పాలంటే గోపాలరెడ్డి, రామానుజరావుల సారథ్యంలో సాహిత్యానికి నిత్యకళ్యాణం పచ్చతోరణంలా పండుగలు చేసేవారు. డా.గోపాలరెడ్డికి 75 ఏండ్లు నిండినందువల్ల ఆ నియమంతో ఉపాధ్యక్షునిగా వున్న దేవులపల్లి రామానుజరావు అధ్యక్షులై సాహితీసేవను నిర్విఘ్నంగా కొనసాగించారు. ఆయన తలపెట్టిన, నిర్వహించిన ఏ కార్యక్రమమైనా దిగ్విజయం కావలసిందే. విజయం కోసం రామానుజరావు చూపిన పట్టుదల, చేసిన పరిశ్రమ అలాంటిది. స్వయంగా ఏ సభలోనైనా, ఏ విషయం మీదనయినా క్లుప్తంగా, సారభూతంగా ప్రసంగించి పండితుల మెప్పుపొందే శక్తిమంతులు. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ తదితర అనేక భాషల్లో పండితులు. సాహిత్యమే గాక రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాల గురించి సమగ్రమైన అవగాహన కలిగినవారు. స్వతంత్ర వ్యక్తిత్వం. ఎవరికీ లొంగేవారుకారు. అయినా ప్రజాస్వామ్యవాది. అధికారాన్ని ఎవరిపైనా చెలాయించక వస్త్వాశ్రయదృష్టితో వ్యవహరించేవారు. సాహిత్యంలో ఆనాటి పరిణామాలు, ధోరణులన్నీ ఆయనకు కరతలామలకం. కవి రచయితల కృషిపై ఎవరూ చెప్పనవసరం లేకుండా సొంతంగా అంచనా కలిగివుండేవారు. అందువల్లనే ప్రతిభకు తగిన గుర్తింపు అడగకనే అందేలా చూసేవారు.

రామానుజరావుకు ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్వహణనే గాకుండా తెలుగు

అకాడమీ, అంతర్జాతీయ తెలుగు సంస్థ, తెలుగు భాషా సమితి, జిల్లా గ్రంథాలయ సంస్థ వంటి అనేక ఇతర సంస్థలు, వ్యవస్థలతో సన్నిహిత సంబంధం వుంది. ఆయా సంస్థల కార్యకలాపాల విస్తృతిలో ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యనిర్వహక సభ్యులుగా 10సంవత్సరాలు సేవలందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సిండికేటు, సెనేట్ సభ్యునిగా మధ్య మధ్య వైస్‌ఛాన్సలర్‌గా విశ్వవిద్యాలయ విద్యా కార్యక్రమాలపై ప్రభావం చూపారు.

1949 జనవరిలో తూప్రాన్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలు జరిగాయి. మెట్రిక్యులేషన్ వరకు ప్రజల మాతృభాషలో విద్యాభ్యాసం జరగాలని ఇంటర్, డిగ్రీ తరగతుల్లో తెలుగు, మరాఠి, కన్నడ భాషలు ద్వితీయ భాషలుగా ఉండాలని, పరిపాలనలో ప్రజల భాషకు సముచిత ప్రాధాన్యం ఉండాలని తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి అవి అమలయ్యేలా చర్యలు తీసుకోవడానికి ఒక సంఘం ఏర్పడింది. దేవులపల్లి రామానుజరావు ఆ సంఘానికి కార్యదర్శిగా వున్నారు. నాటి విద్యాశాఖ మంత్రి ధోండేరాజ్ బహద్దూరును కలుసుకొని చర్చలు జరిపిన ఫలితంగా మాతృభాషలో మెట్రిక్యులేషన్ వరకు విద్యాబోధనకు ప్రభుత్వం అంగీకరించింది. తక్షణం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ ఉత్తర్వుల అమలు వల్ల మాతృభాషలో విద్యాబోధనకు తెలుగులో ఉపాధ్యాయుల కొరత వుంది. అప్పుడు ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రవేశ పరీక్ష ఉత్తీర్ణులైన వారిని ప్రాథమిక పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా, విశారద ఉత్తీర్ణులైన వారిని ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా నియమించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ పరిణామం వల్ల సూర్యుని కాంతివలె పల్లెపల్లెలోనూ తెలుగు వెలుతురును పరిషత్తు తీసుకువెళ్ళింది. ఈ కృషిలో రామానుజరావుకు ముఖ్యమైన పాత్ర వుంది.

ఆనాడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాత్రం అంత సులభంగా ప్రజల భాషకు స్థానం లభించలేదు. ఉపాధ్యక్షులుగా వున్న నవాబ్ అలీయావర్‌జంగ్ బహద్దూర్ ప్రజలభాషను ద్వితీయ భాషగా ప్రవేశపెట్టేందుకు అంగీకరించలేదు. రామానుజరావు కార్యదర్శిగా వున్న సంఘం (తనికెళ్ళ వీరభద్రుడు నేతృత్వంలోని ఈ సంఘంలో మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, నూకల నరోత్తమరెడ్డి, పులిజాల హనుమంతరావు సభ్యులు) ఎకడమిక్ కౌన్సిల్, సెనేట్ సభ్యులను కలుసుకొని వివరించింది. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించి మొత్తానికి అనుకున్నది సాధించారు.

పోలీసు చర్య కాగానే ప్రభుత్వానికి నిజాముకు మధ్య లైజాన్ ఆఫీసర్‌గా వున్న నవాబ్ అలీయావర్ జంగ్ కేంద్ర ప్రభుత్వంలో ప్రయత్నాలు చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడైనారు. ఉర్దూ భాషను విశ్వవిద్యాలయంలో కొనసాగించడానికి ఉపాయం ఆలోచించి ఉస్మానియాను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అందులో హిందీ ద్వారా విద్యాబోధన చేయించాలని లేఖ రాశారు. కేంద్రం వెంటనే ఆ ప్రతిపాదనను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని తెలుగువారే గాకుండా మరాఠీ, కన్నడ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు మొదలైన భాషా సంస్థల తోడ్పాటుతో దేవులపల్లి రామానుజరావు కార్యదర్శిగా అన్ని పక్షాల ప్రతినిధులతో ఒక పౌర సంఘం ఏర్పడి తీవ్రస్థాయిలో ఉద్యమం నిర్వహించింది. 1952లో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటైంది. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి కూడా ఈ పౌర సంఘంలో చేరారు. తీవ్రమైన ఆందోళన జరిగింది. అప్పుడు సూరిభగవంతం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉ

పాధ్యక్షులుగా వున్నారు. ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, విద్యామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అప్పుడు హైదరాబాద్ వచ్చారు. పౌర సంఘం ప్రతినిధివర్గం వారిని కలిసి పరిస్థితి వివరించింది. ప్రధానమంత్రికి ఉద్యమం గురించి సరిగా అవగాహన కలగకుండా చూసినవారున్నారు. అయినా విద్యామంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ప్రధానమంత్రికి తమ సానుకూలతను వివరించగా నెహ్రూ సైతం ఆమోదించారు. ఫలితంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ విశ్వవిద్యాలయం కాకుండా ఆగింది. ఈ ఉద్యమం ఫలించడం వెనుక రామానుజరావు పడిన శ్రమ చిరస్మరణీయమైంది.

తెలుగు సాహిత్యక్షేత్రంలో ఎంతోమంది రచయితలకు నిరంతర ప్రోత్సాహం అందిస్తూ ఎన్నో సంస్థలను ఉన్నతస్థాయిలో నిలబెట్టడంలో రామానుజరావు అవిరళంగా పాటుపడుతూ తన రచనాకృషిని కూడా ఉత్తమ స్థాయిలో కొనసాగించారు. 'పచ్చతోరణం'అనే ఖండకావ్యంతో పద్యకవిత్వ రంగంలో ప్రత్యేకస్థానం అందుకున్నారు. కవిపండితుల ప్రశంసలందుకున్నారు. తరుణవయస్సులోనే పరిణతి చెందిన సాహిత్య విమర్శ చేశారు. 'సారస్వత నవనీతం', 'తెలుగు సీమలో సాంస్కృతిక పునరుజ్జీవనం', 'తెలంగాణాలో జాతీయోద్యమాలు', 'నా రేడియో ప్రసంగాలు', 'తలపుల దుమారము', 'పంచవర్ణ ప్రణాళికలు', 'బంకించంద్రఛటర్జీ జీవితము', 'హైదరాబాదులో స్వాతంత్ర్యోద్యమం', బాలల కోసం 'ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ', 'మనదేశం–తెలుగుసీమ', జవహర్‌లాల్ నెహ్రూ, గౌతమబుద్ధుడు వంటి రచనలు వెలువరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన స్వాతంత్ర్యానంతర కవితల కావ్యమాల–II సంకలనానికి సంపాదకత్వం వహించారు. 'శోభ' సాహిత్య మాస పత్రికకు (1945–46 & 1950–52) సంపాదకత్వం, గోలకొండ దినపత్రికకు (1948–64), సహాయ సంపాదకత్వం వహించారు. గురజాడ శతజయంతి ప్రత్యేక సంచిక (తెలుగు–ఆంగ్ల)కు సంపాదకత్వం వహించారు. రవీంద్రనాథ్ టాగూర్ శతజయంతి ప్రత్యేక సంచికకు, రెండవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచికకు సంపాదకులుగా వ్యవహరించారు. డా.దాశరథి, డా.సి.నారాయణరెడ్డి, మునిమాణిక్యం, తల్లావఝల, తూమాటిదొణప్ప, పల్లాదుర్గయ్య, బోయి భీమన్న వంటి ప్రముఖులు సుమారు 30 గ్రంథాలను రామానుజరావుకు అంకితం చేశారు.

దేవులపల్లి రామానుజరావు సంఘ సంస్కరణాభిలాషి, నిష్కళంక జాతీయవాది. సంస్కృతం, తెలుగు, ఆంగ్ల, ఫారసి, ఉర్దూ భాషల్లో ప్రావీణ్యం కలిగిన పండితులు. అనేక విషయాల్లో సంపూర్ణమైన అవగాహన కలిగినవారు. మంచివక్త, పరిశోధకుడు, ఎంతటి ఉద్గ్రంథమైనా చదివి సారాంశాన్ని ఇట్టే గ్రహించగల మేటి పాఠకుడు. ఆయన కృషికి ఎన్నో పురస్కారాలు రావాలి. కాని ఆ పురస్కారాలు, బహుమానాలు తాను ఇతరులకు ఇచ్చే స్థానాల్లో పనిచేయడం వల్ల ఆయన అందుకోవలసినన్ని పురస్కారాలు అందుకోలేకపోయారు. కాని పురస్కారాలతో కొలవలేని గొప్పతనంతో పురస్కారాలకు మించిన గౌరవంతో జీవితాన్ని కొనసాగించారు.

రాజకీయరంగంలో కూడా సముచితమైన పాత్రను నిర్వహించిన రామానుజరావు తొలుత జాతీయోద్యమంలో పాల్గొన్నారు. 1945–46 లోనే వరంగల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పని చేశారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎన్నికల ట్రిబ్యునల్ సభ్యునిగా వున్నారు. హైదరాబాద్ నగర శాఖ విశాలాంధ్ర మహాసభ అధ్యక్షునిగా తెలంగాణ ఆంధ్రోద్యమంలో పనిచేశారు. ఆంధ్రోద్యమచరిత్ర నిర్మాణ సంఘానికి సంపాదకవర్గ సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. స్వాతంత్ర్యోద్యమచరిత్ర సంపాదకవర్గ సభ్యునిగా వున్నారు. 1960–64 కాలంలో ఆంధ్రప్రదేశ్

కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా వున్నారు. సాహిత్యరంగం నుంచి 1960–62 ప్రాంతంలో రాజ్యసభ సభ్యునిగా వున్నారు.

డా. సి. నారాయణరెడ్డి ఉపాధ్యక్షులుగా వుండగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం రామానుజరావుగారిని గౌరవ డాక్టరేటుతో సన్మానించింది.

"ప్రియమిత్రం కళాభిజ్ఞః – సాహితీ రసికః సుధీః
రామానుజో గుణాంబోధిః – జయమేకుతుశతం సమాః" అని

డా. దివాకర్ల వెంకటావధాని గారిచే ప్రశంస పొందినారు. "సహజంగా పండితుడు. ఉత్తమ కక్ష్యకు చెందిన కవి. రాగద్వేషాలకు బందీకృతుడు కాకుండా ఆరోగ్యవంతంగా విషయాన్ని అవగాహన చేసికొని విమర్శించే దార్శనికుడు" అన్నారు డా. పుట్టపర్తి నారాయణాచార్యులు. "తన జీవితము తెలంగాణ చైతన్య ఉద్యమంలో గడుపుట జరిగినది. అందువల్ల భాషాభిమానము, దేశాభిమానము అతనిని ఉత్సాహపరుస్తూ వచ్చినవి" అన్నారు డా. బెజవాడ గోపాలరెడ్డి. "ఆధునికాంధ్ర సాహిత్య రంగంలో వివిధ శక్తులకూ, విభిన్న ధోరణులకూ సువర్ణ సేతువుగా వున్న అసాధారణ వ్యక్తి శ్రీ దేవులపల్లి రామానుజరావు" అన్నారు డా. సి. నారాయణరెడ్డి. "పదవీకాంక్ష లేకుండా, నిజాయితీగా నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి, చేబట్టిన వాటిని ఏ విధంగా నడుపవలెనో శ్రీ రామానుజరావుగారిని చూసి నేర్చుకోవలసిందే. నాకు తెలిసిన ఇట్టి మహానుభావులలో కీ॥శే॥ మాడపాటి వారు, శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు, మూడవవారు శ్రీ రామానుజరావుగారు. నాలుగవ వ్యక్తి కోసం వెతకవలసి వుంటుంది" అన్నారు కాళోజీ రామేశ్వరరావు.

20వ శతాబ్దంలో ఐదు దశాబ్దాల పాటు తెలంగాణను కేంద్రం చేసుకొని యావత్ తెలుగు నేలలో సమున్నత వ్యక్తిత్వంతో భాసించిన దేవులపల్లి రామానుజరావు సంస్థా నిర్వహణలో, సాహిత్య వికాస ఉద్యమంలో సవ్యసాచిగా వెలుగొందారు. ఆధునిక తెలుగు సాహిత్యానికి 20వ శతాబ్ది స్వర్ణయుగమైతే ఆ బంగారం పండడంలో నీరుపోసి పెంపుచేసిన రైతుపాత్ర రామానుజరావుది. తెలంగాణ వైతాళికుల్లో అగ్రాసనాన నిలపదగిన అతికొద్ది మందిలో రామానుజరావు ఒక్కరు. తెలంగాణ సాంస్కృతిక రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో అగ్రగణ్యులు రామానుజరావు. ఆయన తను పెంచి పెద్ద చేసిన ఆంధ్ర సారస్వత పరిషత్తు నేటికీ పచ్చగా వర్ధిల్లుతూ వారి స్మృతిని కాపాడుతున్నది.

డా॥ దేవులపల్లి రామానుజరావుగారికి శతజయంతి నివాళి

- మోతుకూరు నరహరి

> "తెలగాణమ్మున ఆంధ్ర భారతిని బందీచేసి ఆంధ్ర ప్రజా
> వళి కంఠమ్ముల నొక్కియుంచిన తరిన్, భాషాభిమానోగ్ర కా
> హళి మ్రోయించి, నిరంకుశందగు నిజామల్లాడగా, వాద వా
> దల సాహిత్య జయధ్వజమ్మిడిన ప్రోడా! వీర రామానుజా!"

అని ప్రశంసించారు డా.రామానుజరావుగారిని మహాకవి డా.దాశరథి కృష్ణమాచార్యులుగారు (1927-1987).

"మనస్యేకం వచస్యేకం - కర్మణ్యేకం మహాత్మానాం" అన్నారు పెద్దలు. ఆ భావాన్నే మనం మనో, వాక్, కాయ, కర్మణా - త్రికరణశుద్ధిగా - అని వ్యవహరిస్తున్నాం. ద్వంద్వ ప్రవృత్తికి, గందరగోళాలకు అవకాశం లేని ఆలోచనలు, ఆచరణ, జీవన విధానం కలిగిన మహానుభావులు అరుదైపోతున్న కాలం ఇది. ఆ అరుదైన కోవకు చెందిన వారిలో శిఖరాయమాణులు కీ.శే. దేవులపల్లి రామానుజరావుగారు. మూడు పాతికల సమున్నత, సార్థక, సందేశాత్మక జీవితం గడిపినవారు (1917-1993). "అనాయాసేన మరణం - వినాదైన్యేన జీవనం" అని ఎప్పుడూ చెప్పే వారు అట్లాగే జీవితాన్ని గడపటం విశేషం.

1943లో హైదరాబాద్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపన జరిగిన ఏడే వరంగల్‌లో సాహితీరంగ ప్రవేశం చేసిన రామానుజరావు గారు 1944లో ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యవర్గ సభ్యులై, 1947లో ఉపాధ్యక్షులై, తరువాత కార్యదర్శులై ఆ తరువాత అధ్యక్షులై చివరి శ్వాసదాకా ఆ సంస్థను అన్నీ తానై నడిపించారు. 1953లో ఆలంపురంలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుల సముఖంలో జరిగిన పరిషత్తు సభలకు రామానుజరావు గారే కీలక పాత్రధారి.

శాంతినికేతనంలో గురుదేవులు రవీంద్రనాథ్ ఠాగూర్ గారికి ప్రత్యక్ష శిష్యులైన రాయప్రోలు వారితోపాటు రాజకీయాల్లోనూ అగ్రశ్రేణిలో కొనసాగిన డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారితో దీటుగా పని చేసిన వారు రామానుజరావుగారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమిలో ఉరుదూకు కూడా అవకాశం కల్పించడమే కాక ఉర్దూ సాహితీ, సాంస్కృతిక సంస్థల్లోనూ నాయకత్వ స్థానంలో ఉండి పని చేయడం, చేయించడం రామానుజరావుగారికే చెల్లింది. తెలుగు - సంస్కృత సాహిత్యాల్లో దిగ్దంతులైన పుట్టపర్తి నారాయణాచార్యులు గారు, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు, వేలూరి శివరామశాస్త్రిగారు, కాళోజీ సోదరులు, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారి వంటి వారితో పాటు గుర్రం జాషువాగారి వంటివారి అభిమానాన్ని కూడా చూరగొన్న వారు రామానుజరావుగారు. శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు రామానుజరావుగారి కుడిభుజం. తన తరువాతి తరంలో సుప్రసిద్ధులైన సి.నారాయణరెడ్డిగారు, దాశరథి సోదరద్వయం - కృష్ణమాచార్యులు - రంగాచార్యులు గారు- మొదలైన వందమందికి

అన్నయ్యగా, మార్గదర్శిగా నిలిచిన రామానుజరావుగారు ఉర్దూ దినపత్రిక 'సియాసత్' (దేశ శాసనమునకు సంబంధించిన ఏర్పాటు / వ్యవస్థ) సంపాదకులు అబిద్ అలీఖాన్ గారు, ప్రముఖ కమ్యూనిస్టు, కార్మికనేత, నిజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి పిలుపు ఇచ్చిన వారిలో ఒకరైన డా॥ రాజబహదూర్ గౌర్ వంటి వారితో ఎంత అన్యోన్యంగా పని చేశారో వారి వారి వ్యాసాల, సందేశాల, లేఖల ద్వారా ప్రస్ఫుటం అవుతున్నది. నిజాం నవాబుకు, రజాకార్లకు వ్యతిరేకంగా తన పత్రిక 'ఇమ్రోజ్' (ఈరోజు/నేడు)లో రాసినందుకు హత్యకు గురైన షోయబుల్లాఖాన్‌తోనూ రామానుజరావుగారికి ఉన్న సాన్నిహిత్యం వారి దేశభక్తిని, ప్రజల మీద గల ప్రేమను, నియంతృత్వాన్ని వ్యతిరేకించే శక్తుల పట్ల గల ఆదరణను వెల్లడిస్తుంది. అట్లాగే నల్లగొండ జిల్లా చినకొండూరు నియోజకవర్గం నుండి అవిభక్త కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యులుగా పనిచేసిన ప్రముఖ న్యాయవాది శ్రీ కాంచనపల్లి చిన వేంకటరామారావు గారితోడి స్నేహం కూడా విశేషించి చెప్పుకోదగింది. కులం, మతం, ప్రాంతం, భాష, యాస పేరుతో సమాజం, సాహితీవేత్తలు చీలికలు, పీలికలవుతున్న ఈ తరుణంలో రామానుజరావు గారి కార్యరంగం ఎంత విస్తృతమైందో, వైరుధ్యపూరితం కాక వైవిధ్యభరితమో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది; ఆనందం వెల్లివిరుస్తుంది.

ఈ విధంగా విభిన్న రాజకీయ, సాహిత్య ధోరణులకు చెందిన అగ్రశ్రేణి నాయకులను సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో కలిపి పనిచేయించిన, చేసిన అసాధారణులు రామానుజరావుగారు.

కేంద్ర ప్రభుత్వం ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్వాధీనం చేసుకొని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చడానికి చేసిన ప్రయత్నాన్ని ఎదుర్కొని జనబలంతో గెలిచిన వారి వ్యక్తిత్వం నేటి భావితరాలకు నిరంతర స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. తెలుగువారి ఐక్యతను ఆకాంక్షించిన, అందుకు కృషి చేసిన రామానుజరావు గారు తన ఆశయానికి భిన్నంగా 'గోలకొండ పత్రిక' నడుస్తున్నందుకు దాని నుండి ఏమాత్రం గుంజాటన లేకుండా తప్పుకోవడం – దానిలో వందల సంఖ్యలో సంపాదకీయాలు రాసి కూడా – రామానుజరావుగారి సూత్రబద్ధ వైఖరికి నిదర్శనం.

వందలకొలది మందిని ప్రోత్సహించి సాహితీ వ్యవసాయాన్ని సాగించిన రామానుజరావుగారు తన సప్తతి నాటికే 15 గ్రంథాలను ప్రచురించడం, 1945–48 మధ్య 'శోభ' సాహిత్య పత్రికను వెలువరించడం, గురజాడ, టాగూర్ శతజయంతి ఉత్సవాల, కౌలాలంపూర్‌లో జరిగిన రెండవ ప్రపంచ తెలుగు మహాసభల విశేష సంచికలకు సంపాదకత్వం వహించడం, రాజ్యసభ సభ్యులుగా, ఉస్మానియా విశ్వవిద్యాలయ యాక్టింగ్ ఉపకులపతిగా పనిచేయడంతోపాటుగా ప్రారంభంలో యువజన కాంగ్రెస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుగాను పనిచేసినా సాహిత్య సేవయే లోకంగా మారిన తరువాత ప్రత్యక్ష రాజకీయాలను వదులుకున్నారు. ఏ ప్రతిఫలాన్నీ ఆశించకుండా ఇరవై ఏడు మంది రచయితలు, కవులు వారి వారి గ్రంథాలను రామానుజరావు గారికి అంకితం ఇవ్వడం వారు రామానుజరావు గారి వ్యక్తిత్వానికి పట్టిన నివాళి తప్ప మరొకటి కాదు.

నేను 1964 ఆగస్టులో నల్లగొండ (ఇప్పుడు యాదాద్రి – భువనగిరి) జిల్లా, మోతుకూరు మండలం బుజిలాపురం నుంచి హైదరాబాద్‌కు వచ్చినది మొదలు ఆంధ్ర సారస్వత పరిషత్తుకు, అక్కడ జరిగే సభలకు వెళ్లడం నిత్యకృత్యంగా పెట్టుకున్నాను. 1974 జులైలో రామానుజరావు గారు వ్యవహర్త (కరస్పాండెంట్)గా ఉన్న ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాలలో మిత్రులు డా॥ దుర్గెంపూడి చంద్రశేఖరరెడ్డి, డా॥ కాకాని చక్రపాణిగారలతో పాటు అధ్యాపకుడుగా చేరేదాకా రామానుజరావుగారిని, హిమశృంగం వంటి పదుల మంది సాహితీవేత్తలను సారస్వత పరిషత్తు వేదికపైన, కింద చూసేవాడిని. పరిషత్తు ప్రాంగణంలో అధ్యాపకుడుగా చేరి, 28 సంవత్సరాలు బోధించి, ప్రధానాచార్యుడిగా 2002 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశాను. ఆ విధంగా 1974 నుంచి రామానుజరావుగారి 'మహాప్రస్థానం' దాకా వారితో ప్రతినిత్యమూ సన్నిహితంగా మెలిగే అవకాశం కలిగింది. నా వరకు నాకు అది స్వర్ణయుగం. డా॥

ద్రాక్ష పందిరి కింద కుర్చీలో కూర్చుని ఇటు మా అధ్యాపకులను, విద్యార్థులను, అటు పరిషత్తు కార్యాలయానికి వచ్చి వెళ్లే వారినీ గమనిస్తూ, అప్పుడప్పుడు పలుకరిస్తూ ఉండేవారు. వారి బాల్యమిత్రులు మాటేటి రామప్పగారు తరచుగాను, కాళోజీ నారాయణరావు గారు అప్పుడప్పుడూ వచ్చి వారితో మహా ఉల్లాసంగా అనేక విషయాలు చర్చిస్తూ ఉండేవారు.

ప్రాచ్య కళాశాల అధ్యాపకుల ఎంపిక కమిటీలో కరస్పాండెంట్ పదవిరీత్యా రామానుజరావుగారు కూడా ఉన్నా ఆచార్య పాకాల యశోదారెడ్డిగారు, ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యంగారు వంటి సాహిత్యమర్మజ్ఞులకు, మాటేటి రామప్పగారి వంటి పాలనానుభవం, సాహిత్యాభిరుచి గల వారికే అభ్యర్థులను ప్రశ్నించే అవకాశం ఇచ్చి తాము సాక్షీభూతంగా మాత్రమే ఉండేవారు. ఏ విషయంలోనైనా ఎవరినీ ఒత్తిడి చేయడం గాని, ఎవరి ఒత్తిడికి తలొగ్గడం గాని రామానుజరావుగారి ఇంటాఒంటా ఉండేవి కాదు. అభ్యర్థుల అధ్యయన, అధ్యాపనాదులలోని ప్రావీణ్యమే వారికి గల ఒకే ఒక కొలబద్ద తప్ప కులం, మతం, ప్రాంతం వంటి ఏ అంశాలూ వారి దరికి చేరేవి కావు.

ఎవరో ఒకరు ఆత్మీయులైనవారు బలవంతపెట్టి కారులో దింపితే తప్ప వారు ఎల్లవేళలా 'ఎల్లయ్య' సారథ్యంలో నిదానంగా నడిచే రిక్షాలోనే ప్రయాణించేవారు. నారాయణగూడలో న్యూసైన్స్ కళాశాల వెనుక వారు ఉన్న ఇంటి నుంచి అయినా, తరువాత రోజుల్లో బర్కత్‌పురాలో ఉన్న తమ కుమార్తె శ్రీమతి విమలగారి ఇంటి నుంచి అయినా, సాహిత్య అకాడమీ కార్యాలయానికి అయినా, సారస్వత పరిషత్తుకు అయినా రిక్షాలోనే వారి ప్రయాణం. అదీ నియమబద్ధంగా, నిర్ణీత కాలానికి గమ్యం చేరేవారు.

తమకన్నా అన్ని రకాలుగానూ చిన్నవారు అయినవారి భోగభాగ్యాలను, దర్జాను చూసి రామానుజరావుగారు ఎప్పుడూ ఈర్ష్యపడేవారు కాదు. అవతలి వారు కూడా పరిషత్తు ప్రాంగణం వెలుపల ఎట్లా ఉన్నా రామానుజరావుగారి సమక్షంలో విద్యార్థులుగా మారిపోయేవారు. అదీ రామానుజరావుగారి సమున్నత వ్యక్తిత్వం, మచ్చలేని జీవితం.

రామానుజరావుగారితో సన్నిహితంగా, వారి గొడుగుకింద రెండు దశాబ్దాలు (1974-93) పని చేయగలగడం నాకు ఆనందప్రదమైన, అనుభవపూర్ణమైన కాలం. వారి 70వ జన్మదినపు కానుకగా 1986లో చైతన్య సాహితీ సమాఖ్య వారు వెలువరించిన విలువైన 'అక్షరదీపం' గ్రంథాన్ని 2015లో మిత్రులు కొండా లక్ష్మీకాంతరెడ్డిగారు ద్వితీయ ముద్రణ చేసినప్పుడు ఆ కృషిలోను, ఇప్పుడు రామానుజరావుగారి శతజయంతి ప్రత్యేక సంచిక ప్రచురణలోనూ యథాశక్తిగా పాలుపంచుకోగలగడం నాకు సంతృప్తిని కలిగించిన, వారిని స్మరించుకునే అవకాశం కలిగిన సందర్భాలు.

బహు భాషావేత్తలూ, ఉన్నత విద్యావంతులూ అయిన రామానుజరావుగారు ఏనాడూ ఆధిక్య ప్రదర్శనను చేసేవారు కారు. వారు వ్యాసకర్త, సాహిత్య విమర్శకులు, గోలకొండ దినపత్రికా సంపాదకీయ రచయితలూ అయినా ప్రధానంగా కవితా హృదయం కలవారు. అందుకు వారి 'పచ్చతోరణమే' నిలువెత్తు నిదర్శనం. మహాకవి దాశరథి కృష్ణమాచార్యులవారు చెప్పినట్లుగా రామానుజరావుగారికి "ఉచ్ఛ్వాసంబైనను, నిశ్వసించుటయినన్ సర్వంబు సాహిత్యమే".

రామానుజరావుగారు ఈనాడు భౌతికంగా మనమధ్య లేకపోయినా వారి సాహిత్య సేవ, యశఃకాయం మనందరి మధ్య - తెలుగునేల అంతటా - సుదీర్ఘకాలం వరకు వ్యాపించే ఉంటాయి. వాటికి జరామరణాలు ఉండవు. "జయంతి తే సుకవినో - రస సిద్ధాః కవీశ్వరాః - నాస్తితేషాం యశం కాయే- జరామరణజం భయం". తెలుగు సాహిత్య దీపధారి, వైతాళికుడు డా.దేవులపల్లి రామానుజరావుగారికి వారి శతజయంతి సందర్భంగా నా నివాళి, కైమోడ్పు.

బాటలోనే వారి తరువాత పాలకవర్గ అధ్యక్షులుగా డా.సి.నారాయణరెడ్డిగారు, వ్యవహర్తలుగా ఆచార్య రవ్వా శ్రీహరిగారు, ఆచార్య ఎల్లూరి శివారెడ్డిగారు, డా.సి.నారాయణరెడ్డిగారి అస్తమయం తరువాత ఆచార్య ఎల్లూరి శివారెడ్డిగారు పరిషత్తు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్యగారు ప్రాచ్య కళాశాలను సమున్నతంగా నడపడంలో సహకరించారు, సహకరిస్తున్నారు.

సుదీర్ఘకాలం, క్రమం తప్పకుండా ప్రతినెలా ఒక ఆదివారం ఉదయం డా.కె.కె.రంగనాథాచార్యుల వారు నిర్వహించే 'సారస్వతవేదిక' కార్యక్రమాలకు ఒక శ్రోతగా వచ్చి ఓపికగా కూర్చుని వినేవారు రామానుజరావుగారు. ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారి ప్రసంగాలైనా, ఆచార్య పుల్లెల శ్రీ రామచంద్రుడిగారి 'దీపశిఖా కాళిదాసు' వంటి ప్రసంగాలైనా, ఆరుద్రగారి ప్రసంగ పరంపర అయినా ఒకేరకమైన శ్రద్ధతో పాల్గొని వినేవారు. ఆనందించేవారు, వక్తలను, నిర్వాహకులను అభినందించేవారు. రామానుజరావు గారి అభినందనే వారికి అమూల్యమైన పారితోషికం, కొండంత ప్రోత్సాహం.

నాకు, తమ్ముడు చంద్రశేఖర్‌కు మాత్రమే తెలిసిన ఒక విశేషం చెప్పితీరాలి. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 1956 నుంచి 1967 దాకా ప్రతిపక్ష కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా పనిచేసిన పుచ్చలపల్లి సుందరయ్యగారు 1964 నుంచి 1977 దాకా సి.పి.ఐ.(యం) ప్రధాన కార్యదర్శిగా కలకత్తాలో ఉన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి ముగిసిన తరువాత 1978లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తిరిగి మన రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. ఆరోజుల్లో వారు తరచుగా పుస్తకాలు కొనడానికి సారస్వత పరిషత్తు పుస్తక విక్రయశాలకు వచ్చేవారు. ఒకసారి వచ్చి కొన్ని పుస్తకాలను ఎంపిక చేసుకున్నారు. వారి రాకను గమనించిన నేను రామానుజరావుగారికి ఆవిషయం చెప్పి వారిని పరస్పరం పరిచయం చేశాను. "వారు తెలియకపోవడం ఏమిటి?" అని ఇద్దరూ అన్నారు ఏకకాలంలో. ఇద్దరూ రాజ్యసభ సభ్యులుగా పనిచేసినవారే. సుందరయ్యగారు తాము ఎంపిక చేసుకున్న పుస్తకాలకు డబ్బు ఇవ్వడానికి "బిల్లు ఇవ్వండి" అన్నారు అక్కడి ఉద్యోగిని. "మీ వంటి వారు డబ్బులు ఇవ్వడం ఏమిటి? ఇవి మీకు మా కానుక" అన్నారు రామానుజరావుగారు. "నేను ఉచితంగా తీసుకోను. వీలైతే ఇతరులకు తగ్గించినట్లే తగ్గించి బిల్లు ఇవ్వండి" అన్నారు సుందరయ్యగారు. రామానుజరావుగారు కాస్త బాధపడ్డట్టు గమనించిన సుందరయ్యగారు "రామానుజరావుగారూ! మీరు చేస్తున్నది పుస్తకాల వ్యాపారం కాదనీ, సాహిత్య సేవ, ప్రచారం అనీ నాకు తెలుసు. మీరు బాధపడవద్దు. పుస్తకాలు ఉచితంగా ఇస్తూపోతే కొత్త పుస్తకాలు వేయడానికి డబ్బు ఎట్లా? అందుకని డబ్బు తీసుకొండి. ఇది నా ఆర్థిక సహకారం అనుకోండి. కొత్త కొత్త పుస్తకాలు వేస్తూ మీ కృషిని కొనసాగించండి. నా సహకారం మీకు ఎప్పుడూ ఉంటుంది" అన్నారు. దానితో రామానుజరావుగారు ప్రసన్న చిత్తులయ్యారు. సుందరయ్యగారు డబ్బు ఇచ్చి పుస్తకాలు తీసుకుని రామానుజరావుగారి నుంచి వీడుకోలు తీసుకొని వెళ్ళిపోయారు. అదీ ఆ ఇద్దరు మహానుభావుల వ్యక్తిత్వం, ఔన్నత్యం, పరస్పర గౌరవం. సాహిత్యం పట్ల వారికి గల ఆసక్తి, నిబద్ధత, ముందుచూపు.

ఈ సంఘటనకు ముందూ, ఆతరువాతా రామానుజరావుగారు ఇటు సారస్వత పరిషత్తు పక్షాన కె.కె.రంగనాథాచార్యుల వారి సంపాదకత్వంలో 'తెలుగు సాహిత్యం మరోచూపు', 'తెలుగు సాహిత్యం చారిత్రక భూమిక' వంటి అనేక విలువైన పుస్తకాలనూ, అటు సాహిత్య అకాడమీ పక్షాన వందలకొలది పుస్తకాలను ప్రచురించారు. తెలుగు నేల అంతా పంచారు.

తమ జన్మ భూమి అయిన వరంగల్లుకో లేదా మరో చోటికో సాహిత్య కార్యక్రమాల కోసం వెళ్తే తప్ప పరిషత్తుకు రామానుజరావుగారు రాని రోజు అంటూ ఉండేదికాదు. పరిషత్తు ప్రాంగణంలో ఈశాన్య మూలన

ఎంతగానో ఉత్తేజితుల్ని చేశాయి.

హైదరాబాద్ నగరంలో తెలుగుభాష పరిరక్షణ కోసం స్థాపించబడిన "ఆంధ్ర సారస్వత పరిషత్తు"ను పెంచి పోషించింది రామానుజరావుగారే. ఆంధ్ర సారస్వత పరిషత్తు ద్వారా ఎందరో తెలంగాణ రచయితలు రచించిన పుస్తకాల ప్రచురణ జరిగింది. అలాగే ఎన్నో సాహిత్య సమావేశాలు, కవి సమ్మేళనాలు జరుగుతుండేవి. హైదరాబాదు బొగ్గులకుంటలోని ఆంధ్ర సారస్వత పరిషత్తు – (ఇప్పుడది 'తెలంగాణ సారస్వత పరిషత్తు'గా మారిన విషయం తెలిసిందే). ఈ నాటికి కూడా తెలంగాణ రచయితలందరికి ఒక కూడలిగా పనిచేస్తున్నదంటే అందుకు రామానుజరావు లాంటి తెలంగాణ వైతాళికులు ఆనాడు చేసిన కృషే కారణం.

ఇరవయ్యో శతాబ్దపు ప్రారంభంలోనే తెలంగాణలో రావిచెట్టు రంగారావు, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, వట్టికోట ఆళ్వారుస్వామి లాంటి మహామహులతో ప్రారంభమైన గ్రంథాలయోద్యమంలో రామానుజరావు ఉత్సాహంగా పాల్గొన్నారు. వరంగల్‌లో "శబ్దాను శాసన ఆంధ్ర భాషానిలయం" అనే గ్రంథాలయాన్ని రామానుజరావుగారే స్థాపించారు.

రామానుజరావుగార్ని ఆనాటి ప్రభుత్వం రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేసింది. రెండు సంవత్సరాలపాటు ఆయన రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కొద్ది రోజులు ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా కూడా ఆయన పనిచేశారు.

1962లో రవీంద్రనాథ్ ఠాగోర్ శతజయంతి ఉత్సవాలు జరిగినప్పుడు ఆ ఉత్సవాలు జరిపే కమిటీకి రామానుజరావు సెక్రటరీగా నియమితులయ్యారు. అప్పుడు ఠాగోర్ రచనలపై ప్రచురించబడిన సావనీర్‌కు వారే సంపాదకుడిగా పనిచేశారు.

రామానుజరావుగారు చేసిన ఈ సేవలన్నీ ఒక ఎత్తైతే, ఆయన సాహిత్యకారునిగా చేసిన సేవ ఒక ఎత్తవుతుంది. సాహిత్యకారుడిగా ఆయన అనేక గ్రంథాలు రచించారు – ఆయన రచనలన్నీ సరళ గ్రాంధికంలోనే రచించబడినాయి.

ఆయన రచించిన గ్రంథాల్లో ముఖ్యమైనవి :

1. సారస్వత నవనీతము (సాహిత్య విమర్శ)
2. హైదరాబాద్‌లో స్వాతంత్ర్యోద్యమము (సమకాలీన రాజకీయాలు)
3. తెలుగుసీమలో సాంస్కృతిక పునరుజ్జీవనము (సంస్కృతి)
4. ఉర్దూ సాహిత్యచరిత్ర (తెలుగులో)
5. పచ్చతోరణం – కవితా సంకలనం
6. తెలంగాణ జాతీయోద్యమాలు (సమకాలీన సంఘటనలు)
7. నా రేడియో ప్రసంగాలు
8. సాహిత్యోపన్యాసాలు (సాహిత్య విమర్శ)
9. మన దేశం
తెలుగుదేశం
గౌతమబుద్ధుడు
జవహర్లాల్ నెహ్రూ } బాలల కోసం సృష్టించబడిన బాలసాహిత్యం.

బహుముఖ ప్రజ్ఞాశాలి దేవులపల్లి రామానుజరావు

- అంపశయ్య నవీన్

కవిగా, రచయితగా, పాత్రికేయుడుగా, పరిపాలనాదక్షుడుగా ప్రసిద్ధి గాంచిన దేవులపల్లి రామానుజరావుగారు వరంగల్‌లో ఆగస్టు 25, 1917లో జన్మించారు. ఈ సంవత్సరం - అంటే 2017లో - మనం ఆయన శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణాలో ఆయన సాహిత్య, సాంస్కృతిక రంగాలకు చేసిన సేవల్ని గుర్తు చేసుకోవటం సముచితంగా ఉంటుంది.

ఎన్నో సాహిత్య సాంస్కృతిక ఉద్యమాల రథసారథిగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, ఆంధ్ర సారస్వత పరిషత్తు లాంటి విశిష్ట సాహిత్య సంస్థల నిర్వాహకుడుగా, జీవితాంతం సేవామయ జీవితం గడిపిన బహుముఖ ప్రజ్ఞాశాలి దేవులపల్లి రామానుజరావుగారు.

రామానుజరావుగారు మద్రాసు విశ్వవిద్యాలయం నుండి బి.ఏ, నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి ఎల్.ఎల్.బి. డిగ్రీలను పొందారు. వీరు 1937 నుండి రచనా వ్యాసంగంలో మునిగిపోయారు. ఆ రోజుల్లో తెలుగు భాష పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. ఆసఫ్‌జాహీలు హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న కాలంలో ఉర్దూ రాజభాషగా ఉండటంతో తెలుగుభాష తీవ్రమైన నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురయ్యింది. పాఠశాలల్లోను, కాలేజీల్లోనూ ఉర్దూయే బోధనా భాషగా ఉండేది. పరిపాలనంతా ఉర్దూ భాషలోనే జరుగుతుండేది. సమాజంలోని ఉన్నత వర్గాలవారందరూ ఉర్దూలోనే మాట్లాడుతుండేవాళ్ళు. ముస్లిం నవాబుల పద్ధతిలోనే దుస్తులు ధరించేవారు. ఉన్నత వర్గాల వారందరూ తెలుగులో మాట్లాడటాన్ని అవమానంగా భావించేవారు. 'క్రింది వర్గాలవారు, శ్రమజీవులు మాత్రమే మాట్లాడే భాష తెలుగు' అనే అభిప్రాయం అటు ముస్లిం పరిపాలకుల్లోనూ, ఇటు హిందూ ఉన్నతవర్గాలవారిలోనూ ఉండేది. అలాంటి పరిస్థితుల్లో దేవులపల్లి రామానుజరావులాంటి తెలుగు భాషాభిమానులు "నిజాం రాష్ట్రంలో తెలుగు సాహిత్యదీపం ఆరిపోకూడదు అనే ఉద్దేశ్యంతో 1945-46లో వరంగల్‌లో కొందరు మిత్రుల సహకారంతో "శోభ" అనే పత్రికను స్థాపించారు. మొదలు వరంగల్ నుండి, ఆ తర్వాత హైదరాబాద్ నుండి 'శోభ' కొంతకాలం వెలువడింది. 1946-47 సంవత్సరాల్లో 'గోలకొండ' పత్రిక దినపత్రికగా మారిన తర్వాత - ఆ పత్రికకు సంపాదకుడిగా పనిచేసిన సురవరం ప్రతాపరెడ్డి గారు అనారోగ్యం కారణంగా తన స్వగ్రామానికి వెళ్ళిపోయాక దేవులపల్లి రామానుజారావు ఆ పత్రిక సంపాదకత్వ బాధ్యతను స్వీకరించారు. ఈ విషయంలో ఆయనకు నూకల నరోత్తమరెడ్డి సహసంపాదకుడిగా ఉంటూ, వీరిద్దరి నేతృత్వంలో గోలకొండ పత్రిక తెలంగాణా ప్రాంతంలో తెలుగు భాషను రక్షించటంలోనూ, యేడో నిజాంరాజు నిరంకుశత్వాన్ని ఎదిరించటంలోనూ ఒక ప్రబలమైన శక్తిగా నిలిచింది. మొదట "గోలకొండ" పత్రిక వారపత్రికగా ప్రారంభమై ఆ తర్వాత దినపత్రికగా మారాక దాదాపు రెండు దశాబ్దాలలపాటు, ఆ పత్రికలో రామానుజరావు రాసిన సంపాదకీయాలు పాఠకలోకాన్ని

"నాకు ప్రాచీన సాహిత్యంలో భారతం, భాగవతం ఇష్టమైనవి. నవీనులలో గురజాడ, రాయప్రోలు, విశ్వనాథ, అబ్బూరి, దువ్వూరి, జాషువ, దాశరథి చాలా ఇష్టమైనవారు" అని అంటుండేవారు రామానుజరావు.

వీరిని గురించి విశ్వనాథ : "వీరు సుప్రసిద్ధ కవులు. వీరి కవిత్వం మృదుమధురంగాను, లలితంగానూ ఉంటుంది. తేలిక పదాలతో సుగ్రాహ్యంగా ఉంటుంది" అన్నారు. "కవివై, చక్కని వ్యాసకర్తవై, ఆంగ్లంబాది భాషాళియందు విదగ్ధుండవైన ధీనిధివి. నీతో స్నేహమే గొప్ప గౌరవమంచెంతు సుహృన్మణీ" అంటాడు మహాకవి దాశరథి.

"వీరు మనకు మిగిలిన విమర్శకులు. ఔచిత్యమెరిగిన సమీక్షకులు. సాహితీ సంస్థా నిర్వహణదక్షులు. సమదృష్టి సాధించిన వివేకచక్షువులు" అన్నాడు మహాకవి సి.నారాయణరెడ్డి.

మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ నారాయణరావు లాంటి తెలంగాణ వైతాళికుల సరసన కూర్చోబెట్టవలసిన మరో తెలంగాణ వైతాళికుడు దేవులపల్లి రామానుజరావు. ఆయన శతజయంతి సందర్భంగా ఆయన స్మృతికి నా జోహార్లు.

సాహిత్య విమర్శకుడిగా ఆయన ప్రతిపాదించిన కొన్ని ప్రతిపాదనలు చాలా ముఖ్యమైనవి. ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన పోతన్నను విమర్శకులందరూ భక్తకవిగానే చూచారు. కానీ రామానుజరావుగారు పోతన్నను శృంగారకవిగా నిరూపించే ప్రయత్నం చేశారు. సాధారణంగా శ్రీనాథున్ని శృంగారకవి అనీ, పోతన్నను భక్తకవి అనీ చెబుతుంటారు. కానీ పోతన్న శ్రీనాథునికంటె ఎక్కువ శృంగారరసాన్ని తన రచనల్లో చిత్రించాడనీ, ఆంధ్ర కవులలో పోతన్నే శృంగార కవుల్లో అగ్రగణ్యుడని రామానుజరావు తను రచించిన విమర్శా వ్యాసాల్లో నిరూపించారు. పోతన అరవై తీరుల శృంగారాన్ని చిత్రించాడనీ, రుక్మిణీ-కృష్ణుల కేళీ విలాసములలో, గోపికల విహార ఘట్టాలలో పోతన చిత్రించిన శృంగార రసాన్ని గమనిస్తే ఈ విషయం తేటతెల్లమౌతుందని అంటాడు రామానుజరావు.

విశ్వనాథ వారి కిన్నెరసాని పాటల్ని గురించి రాస్తూ "కిన్నెరసాని (ప్రవాహం) ఆవు పొదుగున పాలధార కట్టినట్లుంటుం"దంటాడు.

పద్యరచనల మీదనే కాకుండా కొత్తగా వచన సాహిత్యంలో చేరిన నవలా సాహిత్యాన్ని గూర్చి కూడా రామానుజరావుకు చక్కని అవగాహన ఉందని ఆయన దాశరథి రంగాచార్య నవల "చిల్లర దేవుళ్ళు"కు రాసిన ముందుమాట స్పష్టం చేస్తుంది.

"దాశరథి రంగాచార్యులవారు కొందరు వ్యక్తుల జీవితాలను కాక అప్పటి సమాజానికి ప్రతిబింబమైన సంపూర్ణ గ్రామ జీవితమునే కథా వస్తువుగా స్వీకరించుటచే వీరికి రచనా ప్రాంగణము విస్తృతమై సమగ్రమైన విషయ నివేదనకు ఉపకరించింది. ఉదాహరణకు ఒక గ్రామమునకు రెడ్డి, కరణము, రైతు, కోమటి, చాకలి, మంగలి, మాల మాదిగలు ముఖ్యులు. గ్రామ జీవితానికి సప్తాంగముల వంటివారు. వీరు ఆలంబనగా నడుచు గ్రామ వ్యవస్థను ప్రదర్శించు శ్రీ రంగాచార్యులు ఈ వ్యవస్థకు పడికట్టురాళ్ళ వలె ఉన్న కొన్ని అమానుషములైన ఆచారాలను, దారుణములైన అధికారలాంఛనాలను మిక్కిలి మెలకువతో ప్రదర్శించగలిగినారు. ఉదాహరణకు వెట్టి, బేగారి మొదలైన కట్టుబాట్లే కాక ఆడబాపను కూడా ప్రవేశపెట్టి క్రూరమైన ఆ దాస్యమును ప్రదర్శించినారు. ఎంతటి ఉద్రేకపూరితమైన విషయమైనను సరే, దాని భయకర స్వరూపమును చిత్రించుటలో వీరు మంచి నేర్పును చూపినారు" అంటాడు రామానుజరావు 'చిల్లర దేవుళ్ళు' నవలకు రాసిన ముందుమాటలో.

ఆయన అన్నట్టు "నిన్నటి యథార్థం నేటి చరిత్ర. ఈ చరిత్రను ఈ నవలలో శ్రీ రంగాచార్యులవారు రసవంతముగా చెప్పినారు".

"చిల్లర దేవుళ్ళు"కు వీరు రాసిన ఈ ముందుమాట ఎంతో అర్థవంతంగా ఉన్నది. ఆ నవల ప్రాశస్త్యాన్ని ఈ ముందుమాట గొప్ప అవగాహనతో విశ్లేషించింది.

దేవులపల్లి రామానుజరావు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న రోజుల్లో తెలంగాణ మేధావులకందరికీ తెలుగు మాట్లాడే వారందరూ కలసి ఒక రాష్ట్రంగా యేర్పడాలన్న కోరిక బలంగా ఉండేది. అందువల్లనే 1953లో ఆంధ్రరాష్ట్రం యేర్పడినప్పుడు రామానుజరావుగారు "తెలంగాణము లేని ఆంధ్రరాష్ట్రము అసమగ్రము. ఆంధ్ర జాతి సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర నాయకులు, యే ప్రాంతము వారైననూ బద్ధకంకణులై కృషి చేసి ఆంధ్రరాష్ట్రమును సమగ్రము గావించ విశాలాంధ్ర సాధనకు దీక్ష వహించవలసి ఉంటుంది" అన్నారు.

"ద్విపద వాఙ్మయమునకు జన్మస్థానము ఓరుగల్లు" అంటూ తన ప్రాంత ఔన్నత్యాన్ని చాటిండు. అంతేకాక పోతన, మారన, భాస్కర రామాయణ కవుల, రుద్రదేవుడు, ఏకామ్ర నాథుడు, తూము రామదాసు లాంటి కవుల ఔన్న త్యాన్ని ప్రస్తుతించిండు.

"మీరు హైద్రాబాద్‌వాసులైనప్పటికీ తెలు గు మాట్లాడగలుగుచున్నారే" (1950 ప్రాంతం) అని తనను స్తుతినింద చేసేటప్పటికి భరించలేక పోయిండు.

"ఆధునికాంధ్ర వాఙ్మయమున ప్రసిద్ధులైన ఒక రచయిత, తెలంగాణమున తెలుగు రచయిత ఎవ్వరని (1951) ప్రశ్నించె సరికి తట్టుకోలేక పోయిండు.

'తెలంగాణము-ఆంధ్ర సారస్వత వికాసము' (1951) రాసి ఇదీ తెలంగాణ సాహిత్య ఔన్నత్యం అని వాళ్ళ మొఖాన కొట్టిండు. తెలంగాణ ఆధునిక సాహిత్య క్రమ పరిణామాన్ని ప్రపంచానికి చాటిన తొలి వ్యాసమిది. ఇందులో ఆయన అడుగడుగునా తెలంగాణ ఔన్న త్యాన్ని-ఆంధ్రా అహంకారం ముందు భయపడకుండా బెరకు చెంద కుండా-వేనోళ్ళ కీర్తించినాడు ఇలా.

"నిజానికి మొట్టమొదటిసారి తెలుగు జాతీయతకు (అప్పటికి తెలంగాణ జాతీయత అనే భావన ఏర్పడలేదు-వ్యాసకర్త) రూపురేఖలు దిద్దినది హైద్రాబాద్ రాష్ట్రంలోనే". (సారస్వత నవనీతం పే. 111)

"ఒక్కమారు తెలుగు సాహిత్య చరిత్రను అవలోకించితిమేని తెలంగాణమునకు ఆంధ్రవాఙ్మయ చరిత్రలో నున్న ప్రత్యేక స్థానము కన్నులకు గట్టును" (పే. 112)

"తెలంగాణ మండలి గ్రామాలలో తాళపత్ర గ్రంథములు లేని వూరు లేనేలేదని చెప్పిన అతిశయోక్తి కాజాలదు" (పే. 112)

"ఇతర ప్రాంతాల సారస్వత కృషిని తెలంగాణ సారస్వతోద్యమం తో పోల్చినపుడు కొన్ని ప్రత్యేకతలు కన్పడుచున్నవి. తెలంగాణములో సారస్వత కృషి ఒక నిర్మాణాత్మక ఉద్యమముగా కొనసాగినది. ఇతర ప్రాంతాలలో సారస్వత కృషి వ్యక్తులను ఆశ్రయించినది. తెలంగాణ సారస్వత కృషి ప్రజలను మేలుకొలుపు ఒక మహోద్యమముగా సంస్థ లను ఆశ్రయించి కొనసాగినది". (పే-120)

ఇప్పటికీ చాలామందికి తెలియని తెలంగాణ సాహిత్య విశేషాలనె న్నింటినో ఈ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరువయ్యవ శతాబ్ది తొలి దశాబ్దా లలో తెలంగాణలో ఆధునిక, సాంప్రదాయక పా యలుగా సాగిన సాహిత్య వికాసాన్ని విశదీకరిం చినారు. ఇది ఆయన నిశిత పరిశీలనకు నిదర్శ నం.

రెండో పాయ గురించి చెప్తూ "మరొక వంక విద్వత్కవి సింహములు సంస్థానాధీశ్వరుల ఆస్థానాల వీర విహారములు గావించినవి. ము ఖ్యముగా వనపర్తి, ఆత్మకూరు, గద్వాల సంస్థాన ములు కవి పండిత పోషణకు ప్రసిద్ధి గాంచినవి" (పే-125) .వీరు బయటి ప్రపంచానికి తెలియక పోవటానికి గల కారణాన్ని ఇలా చెప్పినాడు. "ప్రచారము, ప్రకటనము లోపించినందున ఇక్కడ ప్రత్యేక పరిస్థితుల వలన నివురు గప్పిన నిప్పుల వలె కవులు, పండితులు దాగుకొని యుండిరి".

దేవులపల్లి రామానుజరావు
బుద్ధి సమైక్య వాదం - దిల్ తెలంగాణ

- సుంకిరెడ్డి నారాయణరెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పూర్వమే తెలంగాణ అస్తిత్వ స్పృహ ను ప్రకటించిన రచయితలు నలుగురు సురవరం ప్రతాపరెడ్డి, ఆదిరాజు వీరభద్రరావు,దేవులపల్లి రామానుజరావు, బిరుదురాజు రామరాజు.

నేను ఎం.ఏ చేస్తున్న కాలంలో 'ఉస్మానియా యూనివర్సిటీ రైటర్స్ సర్కిల్' తరఫున సారస్వత పరిషత్‌లో అనేక కార్యక్రమాలు నిర్వహించిన. అగో అప్పుడు ఆయనతో తొలి పరిచయం. ఆ పరంపర లో అక్కడి వాళ్ళందరితో కలివిడిగా ఉండే వాడిని. ఏ కార్యక్రమానికి అనుమతి అడిగినా 'జరుపుకోవయ్యా' అని తెలంగాణ స్వరంతో నోటి నిండా అనే వాడు. తాతలాగా ఆత్మీయంగా అనేవాడు. వంద రూపాయలతో మొత్తం కార్యక్రమం అయ్యేది. అంత అగ్గువగా అయ్యేది కాబట్టి ఆ ప్రాంగణం నిరంతర కార్యక్రమాలతో సందడిగా ఉండేది. ఒక ప్రజాస్వామిక క్షేత్రంగా ఉండేది. ఆందోళనల అభి వ్యక్తిగా ఉండేది. సమాంతర వేదికగా ఉండేది. బహుశా ఇదంతా ఆయన పరిషత్ బాధ్యుడిగా ఉన్నందు వల్లనే జరిగిందేమో. భూస్వామిక కుటుం బం నుంచి వచ్చి అనేక ఉద్యమాల వల్ల ఆయన ప్రజాస్వామిక వాదిగా మారినందువల్లే ఇది జరిగి ఉండొచ్చు.ఆయనే దేవులపల్లి రామానుజరావు.

ఎం.ఫిల్ అయినంక సాహిత్య అకాడమిలో ఆరువందల జీతంతో అసిస్టెంట్‌గా చేరిన. అదిగో అక్కడ సార్‌తో రెండో దఫా ములాఖత్. అప్పుడు ఆయన సాహిత్య అకాడమీ కార్యదర్శి / అధ్యక్షుడు. నిండైన తెలంగాణ పంచెకట్టు. నోటినిండా తెలంగాణ భాష. పరిషత్ నుంచి అకాడమీకి అకాడమీ నుంచి ఇంటికి రిక్షాలో ప్రయాణం. ఎంత నిరాడంబరత ఎంత తెలంగాణీయత. నిత్యం ఆంధ్రావాళ్ళతో వ్యవహారం. కోల్పోని తెలంగాణీయత. పదుల పదవు ల్లో వెలుగొందిండు. పదిపైసలు వెనుకేసుకోలేదు. 'తెలుగు' మైకంతో తేలియాడిండు. అయినా, తెలంగాణ ముద్రను వదలిపెట్టలేదు. అప్పుడు నేను చూసిన దృశ్యం.

ఇదంతా ఇప్పటి చైతన్యంతో అప్పటి ఆయన గురించిన తులా భారం.

అప్పటి మా తరం ఆయనను అంచనా వేసిన తీరు వేరే. వా ళ్ళది పాలక వర్గం. ప్రభుత్వ వర్గం.

తెలంగాణ ఉద్యమం విజృంభించినంక మన గతం పట్ల గ త సాహిత్యకారులపట్ల తీరు మారింది. 'వేరు' గురించి తపన మొద లయ్యింది. ఆ 'వేరు'లో రామానుజరావుగూడా ఉన్నట్లు అర్థమయ్యిం ది.

ఆయన సామరస్యవాది. సమన్వయ వాది. సమైక్యవాది. అయినప్పటికీ అంతరంగంలో తెలం గాణ అస్మిత కొట్టుకలాడు తుండేదేమో. 1946లో రాసిన 'ఓరుగల్లు మండల మున సారస్వత సేవ' అనే వ్యాసంలో "ఆంధ్ర సారస్వతమున ఉత్తమోత్తమ ములగు గ్రంథములు మూడు. వీనిలో రెండింటికి జన్మస్థానము ఓరుగల్లు",

అన్నడు గానీ ఆ కారణం గురించి ఆయనే 1951 లోనే స్పష్టంగా వివరించిండు. ఇతర ప్రాంతాల లాగా తెలంగాణ సాహిత్య కృషి వ్యక్తులనాశ్రయించి కాక సంస్థల నాశ్రయించి, ఉద్య మాల నాశ్రయించి జరిగిందని, ప్రజల మేలుకొలుపు లక్ష్యంగా జరి గిందని (సారస్వత నవనీతం–పే–120) చెప్పిండు. ఆనాటి తెలంగాణ సాహిత్యం కాల్పనికవాద దృక్కోణం నుండి కాక వాస్తవికవాద దృ క్కోణంనుండి వచ్చిందని చెప్పక చెప్పిండు. ఆ తేడాను 'కృషీవలుడు'– 'కాపుబిడ్డ' కావ్యాల్లో గమనించవచ్చు.

రామానుజరావుగారి తెలంగాణీయతను మరో సందర్భంలో కూడా గమనించవచ్చు. సాహిత్య అకాడమీ కార్యదర్శిత్వం గురించిన సందర్భమది. "ఎవరి వద్దకు వెళ్ళి అర్థించే స్వభావం నాకు లేదు. వారు కోరితే అంగీకరిస్తాను.నా అంతట నేను కావలెనని అర్థించను" "నాది ఎవరినీ ఏమీ అడిగే స్వభావం కాదు. నా చేతనైన సహకారం అనేకులకు లభించింది. ఎన్నడూ ఎవరి ముందు తలవంచలేదు. చే యి చాపలేదు. అన్ని జాతీయోద్యమాలలో పాల్గొని ఆత్మగౌరవంతో జీవితాన్ని గడిపినాను" (యాభై సంవత్సరాల జ్ఞాపకాలు –పే–139) ఇది అచ్చమైన తెలంగాణ స్వభావం.

భూస్వామిక కుటుంబం నుంచి, ఛాందస బ్రాహ్మణకులం నుంచి వచ్చినప్పటికీ ఆయన గొప్ప ప్రజాస్వామిక వాదిగా, ఆధునికవాదిగా ప్రజాపక్షవాదిగా పరివర్తన చెందడం అసాధారణం. ఇది ఇతర వ్యా సాలతోపాటు "తెనుగుసాహితి" (1991)లో స్పష్టంగా కనబడుతుంది. ముఖ్యంగా ఆ గ్రంథం లోని 'తెలుగులో తొలి సమాజ కవులు' 'నవ్య కవిత నీరాజనం' వ్యాసాల్లో కనబడుతుంది.

రామానుజరావుగారు తెలంగాణ అస్తిత్వ ని ర్మాణం కోసం చేసిన కృషి 'తెలంగాణాలో జాతీయో ద్యమాలు' అనే గ్రంథంలో స్ఫుటంగా కనబడుతుం ది. తెలంగాణలో జాతీయోద్యమం లేదనే వారికి ఈ పు స్తకం ముఖ్యంగా ఈ శీర్షికతో రాసిన వ్యాసం చెంపపెట్టు. రెండోదశ ఉద్యమ సందర్భంగా సంగి శెట్టి శ్రీనివాస్ లాంటి వాళ్ళు వెలికి తీయడం వల్ల తుర్రెబాజ్ లాంటి వీరుల 1857 తిరుగుబాటు గురించి తెలియవచ్చింది. అంతకు ముందు అదీ తెలి యదు.

తెలంగాణను అందరూ మరచిపోయి ఆదమరిచి గుర్రు వెదు తున్న కాలంలో(1964) దేవుల పల్లి ఈ వ్యాసం రాయడం ఆశ్చర్యక రం. గడియారం రామకృష్ణ శర్మ ఈ పుస్తకం ముందుమాటలో అన్నట్లు "విశేష పరిశ్రమ చేసి ఎక్కడెక్కడనో పడియున్న చారిత్రక పత్రముల కవిలె కట్టలను గాలించి సేకరించిన ఆధారాలతో వ్రాసిన" వ్యాసమిది.

"1817–1857 వరకు హైద్రాబాద్ చరిత్ర ప్రజల తిరుగుబాటు చరిత్రయని చెప్పవచ్చు"నని (పే–34) ఈ వ్యాసంలో ఆయన అన్నాడు గాని అంతకు ముందూ వెనుకగల చరిత్రను కూడా రాసిండు దీనిలో. అంటె దాదాపు 1800ల నుండి 1900ల వరకు గల ఒక శతాబ్ది తిరుగుబాట్ల చరిత్రను ఈ వ్యాసంలో నిక్షిప్తం చేసిండాయన.

"హైద్రాబాద్ రాష్ట్రంలో ఇంగ్లీషు పరిపాలనను ప్రతిఘటించిన మొట్టమొదటి" (పే–2) వీరుడు మహిపత్‌రాయ్ (1803–1806). అప్పటి నుంచి మొదలుబెట్టి నూరుల్ ఉమ్రా, రావు రంభా నింబాల్కర్ (1808), రోహిలా సర్దార్‌ఖాన్ (1817), ముబారిజ్ ఉద్దౌలా (1839), పట్వారీ రంగారావు, సోనాజీపంత్, సఫ్దరుద్దౌలా,

ఆ నివురుగప్పిన నిప్పులనెందరినో రామానుజరావుగారీ వ్యాసంలో ప్రస్తావించినారు. వె ల్లాల సదాశివశాస్త్రి, బుక్కపట్నం శ్రీనివాసాచా ర్యులు, పుల్లిగుమ్మి వెంకటాచార్యులు, అత్కారి మల్లికార్జున శాస్త్రి, వట్టెము పాప కవి, విక్రాల సోదరులు, కర్నమడకల అనంతాచార్యులు, పత్రి విశ్వేశ్వరశాస్త్రి, గోపాలపేట రామచంద్రాచార్యులు, చిదిరె మఠం వీరభద్రశర్మ, గాడెపల్లి వీర రాఘవశాస్త్రి అలాంటివారిలో కొందరు. వీరందరూ పేరుమోసిన గొప్ప సంస్కృతాంధ్ర పండితులు, కవులు, అవధానులు. ఇంతలిస్టెందుకంటె వీరి గురించి ఇప్పటికైనా పరిశోధన చేసి బయటకు తీయాలనే ఆశతోనే.

మొదటిదైన ఆధునిక పాయకు (1900 నుంచి అభ్యుదయ క విత్వం వరకు) చెందిన మరుగునబడిన కవులనూ, పేర్లు తెలిసినా ప్రచారా నికి నోచుకొని వారి విస్మృత కావ్యాలనూ పేర్కొన్నాడు. ఈ వివరాలు 'గోలకొండ కవుల సంచిక'లో తప్ప ఏ 'సాహిత్య చరిత్ర' లోనూ కన బడవు. మాముసూరు నాగభూషణరావు పేరు, ఆయన ఖండ కావ్య సంపుటి 'వెన్నెలకుప్పలు', భండారు వీర రాజేశ్వరరావు పేరు, ఆయన 'ఆర్ద్రపురుగు' 'పసిపాప', ఉ దయరాజు శేషగిరిరావు' 'మనోరమ' నెల్లుట్ల రామకృష్ణకవి 'సూరబాల' శిరు గూరి జయరావు, రాపోలు లలితాదేవి, బి.వి. రమణారావు, డి.వి.జి. కృష్ణమూర్తి, గొబ్బూరి రామచంద్రారావు ఎంతమందికి తెలుసు?

ఈ వ్యాసంలో ఇట్లా తెలంగాణ కవుల గురించి, విమర్శకుల గురించి ఆనాటి సాహిత్య సంస్థల గురించి వివరించారు. సంగెం లక్ష్మీబాయమ్మ ఒక సామాజిక, రాజకీయ కార్యకర్తగానే తెలుసు, కాని ఆమె గొప్ప చిత్రకళాకారిణి, కథారచయిత్రి అని ఈ వ్యాసం ద్వారానే తెలిసింది.

ఆంధ్ర సాహిత్య చరిత్రలో తెలంగాణకు గల స్థానం గురించి మరొచోట చర్చచేసిన సందర్భంలో రామానుజరావు గారు ఓ మాట అన్నారు. "కాని యే పరిస్థితులలోను సాహిత్య దీపము ఈ ప్రాంత మున యెన్నడును ఆరిపోలేదు". (తెలంగాణలో జాతీయోద్యమాలు, పే-55). ఆ దీపం ఆరిపోకుండా కాపాడినవారిలో ఆయన కూడా ఉన్నారు.

తెలంగాణకు చెందిన ఇన్ని ప్రక్రియల మీద ఆయనకున్న జ్ఞా నం, అవగాహన అబ్బురపరుస్తుంది. కార్యనిర్వాహ కుడిగా ఆయనకొచ్చిన పేరు ఆయన ఇతర రంగాల కృషిని, ఇతర శాఖల్లోని ప్రతిభను మసకబార్చినది. ఇది దురదృష్టకరం.

ఈ వ్యాసాల్లోనే కాక పలు సందర్భాల్లో రామా నుజరావుగారి తెలంగాణ అభిమానం పెల్లుబుకింది. అట్లాంటి ఒక సందర్భం "ఆంధ్రరాష్ట్ర" ఆవిర్భావో త్సవం. అప్పుడు హైదరాబాద్ రాజధానిగా సమగ్ర ఆంధ్రప్రదేశ్ ఏర్పడవలెనని కొందరు ప్రసంగించిన ప్పుడు ఆంధ్రప్రాంతానికి చెందిన ఒక అగ్రనాయకుడు హైదరాబాదు నగరంలో ఏమున్నది, ఆ నగరంలో ఆంధ్ర సంస్కృతి యెక్కడా కనిపించదు. అంతా ఉర్దూమయం... అని ప్రశ్నించగా..." హైదరాబాద్ స్వరూపం మీకు అవగాహన కాలేదు" అని గట్టిగా ప్రత్యుత్తరమిచ్చిన (యాభై సంవత్సరాల జ్ఞాపకాలు-పే-122) గాఢమైన తెలంగాణ అభిమాని ఆయన.

తెలంగాణలో భావకవిత్వ ఉనికి గురించి, ప్రభావం గురించి చాలా చర్చ జరిగింది. "ఏ కారణం వల్లనో భావకవిత్వ ప్రభావం ఎ క్కువగా తెలంగాణ మీద పడలేదు" (యాభై సంవత్సరాల జ్ఞాపకాలు - పే-120) అని

జాతీయోద్యమంలో భాగంగా తమ ప్రాంత గతవైభవాన్ని గానం చేసి ప్రజలకు ప్రేరణనిచ్చి వారు స్వాతంత్ర్యోద్యమంలో దుమికే విధంగా కవులు కవిత్వం రాసినారు. అది రామానుజరావులో కూడ కనబడు తుంది.

"ఆంధ్రనగరీయని అల్లారు ముద్దుగా

పిలిచే విద్యానాధుడెలమి నీమె

అల్లుని స్వేచ్ఛకై నెల్లూరి నెఱజాణ

పఠియించె నిచటనే భారతంబు

జాను తెనుంగున శైవ ప్రబంధము

ల్మొలకెత్తి యిచటనే మొగ్గదొడగె.

.....

ఆర్ద్ర హృదయాన నెందరో ఆంధ్రకవులు

ఆలపించిరి ఇచటనే ఆత్మగీతి

తలచినంతనే మేనెల్ల పులకరింతు

అక్కటా నాటి శోభ యేమాయెనేడు" (పే- 18) అని తెలంగాణ గతవైభవాన్ని కమ్మగా గానం చేసి ఇంక ఆలస్యం చేయకుండా స్వాతం త్రోద్య మంలో దునుకుమని "నిద్దురను వీడు తమ్ముడా ప్రొద్దువోయె" (పే. 19) అని ప్రబోధించినాడు.

ఈ మొత్తం రామానుజరావుగారి వ్యాసంగాన్ని పరిశీలిస్తే, అనేక ప్రభావాల వలన బుద్ధిరీత్యా ఆయన సమైక్యవాదిగా కనిపిస్తడు. హృదయం రీత్యా ఆయన తెలంగాణవాది అనిపిస్తడు.

సుదీర్ఘకాలం రాష్ట్ర సాహిత్య అకాడమీ బాధ్యుడిగా (వివిధహోదాల్లో) సారస్వత పరిషత్ బాధ్యుడిగా ప్రతికూల పరిస్థితుల్లోనూ తెలంగాణకు అను కూలంగా ఆయన చేసిన కృషిని స్మరించుకోవాలె.

ఆయన పనిచేసిన పై రెండు సంస్థలకు సమర్థులైన సాహితీ వేత్తలు ఎల్లూరిశివారెడ్డి, నందిని సిధారెడ్డి వారసులుగా వచ్చినారు. ఆయన కృషిని కొనసాగిస్తారని ఆశించవచ్చు.

ఆయన తన కీర్తిని గురించి ఎన్నడూ ఆలోచించలేదు. సంస్థల అభివృద్ధి కోరుకున్నడు. నిస్వార్థ సేవ చేసిండు. నిష్పాక్షికంగా ప్రతిభ ఆధారంగా ఇచ్చే అవార్డు లు మంచివే అన్నాడు.

ఆయన తన వ్యాసాల్లో ప్రస్తావించిన పుస్తకాలు, ప్రస్తావించనివి కొన్ని వందలు ప్రచురణకు నోచుకోకుండా ఉన్నవి. వాటిని వెలికి తీసి ఈ రెండు సంస్థల ద్వారా ప్రచురించడం ఆయనకివ్వగల నివాళి. (దేవులపల్లి రామానుజరావు 100వ జయంతి (25- 08- 2017 సందర్భంగా).

వెంకటప్పనాయక్, బీమ్‌రావుదేశాయ్, రావుసాహెబ్, నిర్మల్ జాగిర్దార్ వెంకట్రావు, రాంజీ గోండ్, పండుగశాయన్న, గులామ్ హుసెన్, పెంచన్‌గౌడ్, జహంగీర్ ఖాన్, రేకపల్లి తిరుగుబాటు, జవ్వాద్ హుస్సేన్ (1895), బాబా సాహెబ్ (1899), వీరప్ప, మాహూర్ (ఆదిలాబాద్) తిరుగుబాటు, ఉదీర్ దేశ్‌ముఖ శివలింగయ్య, తిర్మల్‌రావు, లక్ష్మణరెడ్డి, (నిజామాబాద్)ల తిరుగుబాట్లు, మహదేవ్‌పూర్ (మంతెనతాలూక) తిరుగుబాటు, లక్ష్మయ్య (వనపర్తి) తిరుగుబాటు– ఇట్లా ఒక శతాబ్ది కాలంలో జరిగిన ఈ తిరుగుబాటు వీరుల్ని గురించి, తిరుగుబాట్ల గురించి ఉత్సాహంగా వివరించిండు. (పే–126)

ఈ చరిత్ర ఏ ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలోని చరిత్ర గ్రంథంలోకి ఎక్కలేదు. ఇవేవీ తెలుసుకోకుండానే తెలంగాణలో ప్రజాచైతన్యం 1920ల తర్వాతనే మొదలైందని చరిత్ర గ్రంథాల్లో రాసిండ్రు. ఆంధ్ర చరిత్ర గ్రంథాలు సరే తెలంగాణ చరిత్ర గ్రంథాల్లో కూడ ఈ చరిత్ర మొత్తం నమోదు కాలేదు. అందుకు నేను కూడ బాధ్యుణ్ణే. అందుకు క్షంతవ్యుణ్ణి.

ఈ విధముగా 1857 నాటి స్వాతంత్ర్య సంగ్రామమున హైద్రా బాద్ సంస్థాన ప్రజలు తమ వంతును పూర్తిగా పంచుకొనియుండిరి. ఇతర రాష్ట్రాల వారికి ఈ విషయమున ఈ ప్రాంత ప్రజలు ఏ మాత్రమును తీసిపోలేదు" (పే–10) అని తెలంగాణ పతాకను ఎత్తిపట్టిండు.

మరో సందర్భంలో కూడ జాతీయోద్యమంలో తెలంగాణ పాత్ర గురించి రాసిండు. "జాతీయ భా వాల ప్రేరణతో భారతదేశంలో సాగుతున్న ఉద్య మాల ఉత్తేజంతో నాటి హైద్రాబాద్ రాష్ట్రంలో కూడ జాతీయోద్యమాలు, విమోచనోద్యమాలు ప్రారంభ మై కొనసాగినవి. ఈ ఉద్యమాలన్నింటితోను ప్రతాప రెడ్డి గారు గాఢమైన సంబంధం కలిగి ఉండి ముఖ్యపాత్ర నిర్వహించినా రు" (తెనుగుసాహితి–పే– 322)

ఈ రకంగా తెలంగాణ జాతీయోద్యమాన్ని, సాంస్కృతిక వికా సాన్ని రామానుజరావు అనితరసాధ్యంగా రికార్డు చేసిండు. అందుకే "ఈ శతాబ్ది తెలంగాణ చరిత్ర నిర్మాణానికి మూలసామాగ్రిని సప్రమా ణంగా అందిస్తున్న చారిత్రకాధార రచనలు, అపూర్వ విషయాలను రికార్డుచేసి చారిత్రక విమర్శకుని పాత్రను చరిత్రాత్మకం గా నిర్వహించారు డా॥ దేవులపల్లి రామానుజరావుగారు" (అభినందన సంచిక– పే.77) అని జి.వి. సుబ్రహ్మణ్యంగారు శ్లాఘించారు.

రామానుజరావు కవిత్వంలో కూడ జాతీయ స్పృహను, స్వా తంత్ర్య కాంక్షను శక్తివంతంగా వ్యక్తం చేసిండు.

"స్వచ్ఛ స్వాతంత్ర్య దేశాన సంచరించు
కలిమి పుబోడి ముద్దు పుత్రులకు గాక
కూడు గుడ్డకు లేక అల్లాడుచుండు
బానిసలకేల ప్రేయసీ ప్రణయకేళి" (పచ్చతోరణం పే–59) అని స్వాతంత్ర్యం లేని దేశంలో ప్రణయం గురించిన ఆలోచన కూడ వద్దన్నాడు.(పే–59)

"ఇంకనెన్నాళ్ళు భరియింతు మీ విదేశ
పాలనము బుద్ధివచ్చెను చాలునింక"

అని స్వాతంత్ర్య ఆకాంక్షను బలంగా చెప్పిండు–

అని అనేవారని యాభైసంవత్సరాల జ్ఞాపకాలు (1929 నుండి 1979వరకు) అనే పుస్తకంలో వ్రాసుకున్నారు. అంతేకాదు వారి అభిప్రాయాన్ని చెప్తూ "ఎవరు ఏమన్నా ఉత్సాహంగా ఒక సముద్రంలో పడి ఈతకొట్టడం జరిగింది. ఒక ప్రణాళిక వేసుకొని సాగించిన జీవనయాత్ర కాదు నాది" అన్నారు. తెలుగు వాళ్ళు గర్వించదగిన ఒక మహాసంస్థగా సారస్వత పరిషత్తును నడిపించిన వీరు పుట్టుకతోనే అంగపుష్టి, అర్థపుష్టి కలిగినవారు. ఏనాడూ ఏదైనా ఉద్యోగం చేయాలనుకోక, సాగుతున్న వ్యవసాయం జోలికివెళ్ళక సాహిత్యసేవే ముఖ్య ఉద్యోగమనుకున్నారు. చదువుకుని సాధించుకున్న న్యాయవాది వృత్తితో ఆర్జించక సాంస్కృతిక కార్యక్రమాల్లో పండిత, కవి మిత్రుల స్నేహాభిమానాలనే ఆర్జించారు రామానుజారావుగారు. అదే తనకు అత్యంత తృప్తి నిచ్చిందంటూ చెప్పిన వీరు ఎందరో ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్రపతులు, మంత్రివర్యులు, రాజకీయవేత్తలు, రచయితలకు స్ఫూర్తినిచ్చారు. అందుకే వారంతా వీరిని మెచ్చారు.

15-08-1949 నాడు దాశరథిగారి 'అగ్నిధార' ఖండకావ్యసంపుటికి తొలిపలుకులు వ్రాస్తూ "గ్రంథకర్త శ్రీ దాశరథి తెలంగాణ యువకవులలో అగ్రగణ్యుడు. ఆయన హృదయమును కుమలపెట్టిన పొగలు, సెగలు పైకి ఉబికివచ్చి యీ గ్రంథములో అక్షరరూపము దాల్చినవి" అంటూ దాశరథిగారి కవిత్వవ్యక్తిత్వాన్ని ప్రస్ఫుటపరిచారు రామానుజారావుగారు.

కొత్తకవులు కొత్తనీరులా కావ్యస్రవంతుల్లో చేరుతూనే ఉంటారు. ఈ స్వార్థలోకంలో 'నేను', 'నాది' అనుకోని రాతలలో, గీతలలో మర్మాలు లేనివారు అరుదు. ఈ అగమ్యగోచర రచనల కీకారణ్యాలలో తనెక్కడ ఉన్నానని వెతుక్కునే కవులకు ఇటువంటి పెద్దల మాటలు మార్గదర్శకాలు, ఉత్ప్రేరకాలు అవుతాయి. గొప్పవ్యక్తులు దీపధారులౌతారు.

"తెలుగు సాహిత్యములో ఇదొక విప్లవాత్మకమగు మార్పు. ఈ మార్పునకు మన ఆర్థిక, సాంఘిక పరిస్థితులే కారణమని చెప్పవచ్చును. నేడు మనదేశములో ఆర్థికముగా ఒక గొప్పవిప్లవము జరుగుచున్నది. రాజరికము, పెట్టుబడిదారీ విధానముల మీద ఒక పెద్ద తిరుగుబాటు జరుగుచున్నది. సాహిత్యములో గూడ యిట్టి తిరుగుబాటు కనబడుచున్నది. ఈ తిరుగుబాటునకు దాశరథి కవిత్వము ఉత్కృష్ట నిదర్శనము" అంటూ దేవులపల్లి రామానుజారావుగారు ఆ రోజుల్లోనే అంత ఖచ్చితమైన అభిప్రాయాన్నిచ్చారు. దేశ కాల పరిస్థితుల్లోని మార్పు సాహిత్యంలోకి వచ్చి చేరిందని చెప్పడంతో 'కవిక్రాంతదర్శి' అనే మాటకు ఖచ్చితత్వాన్ని నిరూపించినట్లు తెలుస్తుంది. అంతేకాదు ఆనాటి దాశరథి కవిత్వాన్ని "ఆదర్శము, ప్రేరణ, సజ్జబువ్వకోసరమై లజ్జవిడిచి చిరిగిన చీరలతో ముజ్జగాల తిరిగే పేదల ఎంగిలిమెతుకులు దొంగిలించిన వారికి హెచ్చరిక" అనీ అన్నారు. "బ్రతుకు విలువలు నశించి పాడుపడిన యీ స్వార్థప్రపంచంలో విప్లవాగ్నుల తుఫానును లేపుచున్నది నిజముగా ఈయన కవిత్వము" అనీ అన్నారు.

1949 కాలమంటేనే భయంకరమైన రోజులు. అంతటి విషమపరిస్థితుల్లో ప్రజలపక్షాన గొంతెత్తి నిర్బంధాలకు గురైన కవిపక్షాన ఇంతటి సపోర్టివ్ స్టేట్మెంట్స్ ఇచ్చే ధైర్యం అందరికీ ఉండదు. అంతేకాదు "గతసంవత్సరము తెలంగాణమంతయును కుంపటిలోపడి నిప్పులలో మాడిపోయినదని చెప్పిన అతిశయోక్తికాదు. ఆనాటి ప్రజల కష్టాలను దాశరథిని కాలరుద్రుని జేసెను. ఆ దినాలు అట్టివి. ఆ గండమునుండి యెట్లు బతికి బయటపడినామా యని కడు ఆశ్చర్యము కలుగుచున్నది" అంటారు దేవులపల్లి. బహుశా అంతటి ఆ దుర్మార్గాలను చూసే కావచ్చు

అభిమానధనులు శ్రీ రామానుజరావుగారు

– డా॥ కొండపల్లి నీహారిణి

తెలుగు సాహితీవనంలో సుమసుపరిమళాలు వెదజల్లిన దేవులపల్లి రామానుజరావుగారిది విశిష్టమైన జీవితం. పాండిత్యము, గంభీరత వారి జీవన గమనాన్ని నిర్దేశిస్తూ నిబద్ధతగా సాగించాయి. అందుకే మచ్చలేని జీవితాన్ని సంపాదించుకున్నారు. మహోజ్వలమైన కార్యదక్షత, ఆదర్శవంతమైన కార్యదీక్ష వారి సొంతమైంది. తండ్రిగారి పండితవారసత్వము, తల్లిగారి సౌజన్యశీలత వారసత్వముగా తెచ్చుకున్న రామానుజరావుగారు చిన్ననాటి నుండి తనదైన ప్రత్యేక జీవనశైలితో ఉండేవారని ఆనాటి పెద్దలంటుంటారు. తాము అనుకున్న పని ఎంతటి కష్టమైనదైనా కార్యసాఫల్యతా సాధకులుగా నిలిచి తమకన్నా చిన్నవారికి మార్గదర్శకులుగా ఉండేవారు. తెలుగుభాషపై ఉన్న ఎనలేని మక్కువతో లెక్కకు మిక్కిలిగా గ్రంథాలునూ, పుస్తకాలను చదవడం, రచయితల, కవుల జీవితాలను చదవడం వల్ల వారికి సాహిత్యంపై అభిమానం పెరిగింది. తల్లిభాషకు మిన్న లేదన్న భావాన్ని రాయప్రోలు వారు తమ 'రమ్యాలోకము'లో చెప్పిన

తే.గీ. "ఏ ప్రఫుల్ల పుష్పంబుల నీశ్వరునకు
పూజసేసితినో ఏను పూర్వమందు
కలదయేని పునర్జన్మ కలుగుగాక
మధురమధురమైన తెనుగు మాతృభాష"

అనే పద్యంలో రామానుజరావుగారి హృదయానికి హత్తుకుంది. తాను కూడా ఆమార్గంలోనే కవితా పుష్పాలను భాషా మాధుర్యం, గుబాళింపులతో ప్రఫుల్లమొనరించి సాహితీ సరస్వతికి అర్పించారు. కాబట్టే పునర్జన్మ అనేది ఉంటే తమ మాతృభాష యైన తెలుగు భాష మాట్లాడే వాడిగానే మళ్ళీ జన్మించాలని కోరుకున్నారు. ఎందుకంటే తెలుగుభాష మధురమైన భాషకాబట్టి. మళ్ళీమళ్ళీ మాట్లాడాలనిపించే మాధుర్యత తెలుగు భాష సొంతం కాబట్టి, అది తమకు ఎప్పటికీ సొంతం కావాలనుకున్నారు దేవులపల్లి రామానుజరావుగారు. 1943 నుండి 1981 వరకు ఎన్నో పదవులు అలంకరించి, తాను అధిష్ఠించిన కార్యదర్శి, అధ్యక్ష స్థానాలకే వన్నెతెచ్చిన సాహితీవేత్త. ఎన్ని పదవులు నిర్వహించినా తమ ఆత్మాభిమానాన్ని ఏ మాత్రం తాకట్టుపెట్టక, నిజాయితీగా నడుచుకునే రామానుజారావుగారిని వారి మిత్రులు

కం. "బంగారువంటి కోమటి
సంగీతము చేత బేర –
సారములుడిగెన్"

సారస్వత పరిషత్తు ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే మనలో ఒక భక్తిభావం ఏర్పడేలా దానిని తీర్చిదిద్దిన ఘనులు దేవులపల్లి రామానుజరావుగారు. సుదీర్ఘకాలం రాజకీయాలలో ఉన్న నాయకులైనా, ప్రభుత్వ అధికారులైనా దేవులపల్లికివారిని అభిమానించేవారు. అయినా గాఢంగా వారి అభిమానాన్ని దుర్వినియోగపర్చి, పదవులకోసం ప్రాకులాడకుండా జీవించిన అభిమానధనులు వారు. జూన్ 7, 1993న పరలోకగతులైన రామానుజరావుగారి చిత్రపటాన్ని 1994లో రవీంద్రభారతిలో మన తెలుగుతేజం, ఆనాటి ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుగారు ఆవిష్కరించారు. ఆ చిత్రాన్ని ప్రముఖ చిత్రకారులు,మా మామగారు కొండపల్లి శేషగిరిరావు గారు చిత్రించారు. ఆ నిలువెత్తు బొమ్మ నిజంగా రామానుజరావుగారు నిలబడి సారస్వత పరిషత్తు సభలను చూస్తున్నారా, మన మధ్యనే ఉన్నారా? - అన్నట్లుగా ఉంటుంది. ఆనాటి సభలో పి.వి.గారు తమ ఉపన్యాసంలో సమున్నత శిఖరంవంటి సాహితీవేత్త దేవులపల్లివారని చెప్తూ చాలామందికి తెలియని విషయాలెన్నో చెప్పారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకుంటూ దేవులపల్లి రామానుజరావుగారి తండ్రిగారైన వెంకటా చలపతిరావుగారి పాండితీ వైదుష్యాన్నీ గుర్తు చేసుకున్నారు. అట్లాగే సుప్రసిద్ధ పండితులు, నిత్య సాహిత్య కృషీవలులు వరంగల్ జిల్లా ఇనుగుర్తి సోదరులైన ఒద్దిరాజు సోదరుల గొప్పతనాన్ని కూడా చెప్పారు. కిక్కిరిసిన ఆ సభలో అప్పుడు మొదట చప్పట్లు కొట్టింది కొండపల్లి కుటుంబీకులం మేము, వేదికపైన కూర్చున్న డా॥ సి.నారాయణరెడ్డిగారు మాత్రమే. ఆ తర్వాతనే కరతాళధ్వనులు జతచేరాయి అందరివీ.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఒద్దిరాజు సోదరులవంటి పండితులపై పరిశోధన చేసే అదృష్టం కలిగినందుకు, దేవులపల్లి వంశం వారితో సంబంధ బాంధవ్యాలున్నందుకు గర్వపడే వాళ్లల్లో నేనూ ఒకదానిని. మానాన్నగారు పెండ్యాల (పెద్ద) రాఘవరావుగారు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొంటూ అజ్ఞాతవాసం చేసినప్పుడూ ఆదరించిన సౌమనస్యులు రామానుజరావుగారి తండ్రి వెంకటాచలపతిరావుగారు. 1952లో జరిగిన మొట్టమొదట సార్వత్రిక ఎన్నికల్లో 550 ఓట్లతో లోక్‌సభ స్థానం నుండి మా నాన్నగారు పి.డి.ఎఫ్. అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థి అయిన కాళోజీ నారాయణరావుగారిపై గెలవడం వేరే కథ. అప్పుడు కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉన్నందున ఆ పార్టీ నాయకులు, అభిమానులు ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పి.డి.ఎఫ్) పేరుతో, చేతి గుర్తుతో ఎన్నికల్లో పోటీ చేశారు. ఆ అద్భుతమైన జ్ఞాపకాలను అందిపుచ్చుకున్నందుకు ఇట్లా నాలుగుమాటలలో ఈ సారస్వతమూర్తి దేవులపల్లి రామానుజరావుగారిని తలుచుకోవడంతో నా జన్మధన్యమైందని చెప్పక తప్పదు! ఇక్కడ దాశరథిగారు చెప్పిన మాటలను స్మరించుకోవడమూ తప్పదు.

> "ఎంత వారినైన నెదిరించితివెగాని
> పదవి నెంచి తలను వంచలేదు;
> సాయపడుటెగాని, సాయమ్ము గోరవు;
> కవులపాలి కల్పకమ్ము నీవు"

అని దేవులపల్లి రామానుజరావుగారికి తమ కవితా నీరాజనాలు అర్పించి, తమ కవితా పుష్పకం అంకితమిచ్చారు దాశరథిగారు. ఆ పూలవనంలో మొలిచిన నవజాత శిశువుల వంటి పూలమొక్కలం నాలాంటివాళ్ళం. మాకు వీరందరూ మార్గదర్శకులు. కవిత్వ కాగడాను పట్టి కఠిన కవనారణ్యంలో దారి చూపే సాహితీవేత్తలు. మనుషులమన్నాక మానవత్వముండాలని, అన్నం తిని బ్రతికే వాళ్ళం గనుక ఆత్మాభిమానం ఉండాలని, ఈ మహనీయుల జీవితాలు నేర్పిస్తాయి అని చెప్పక తప్పదు.

వీరు విశాలాంధ్రను కాంక్షించారు అని అనిపిస్తుంది. ఒక ఉధృతిని, ఒత్తిడిని తట్టుకోవడానికి భాషా బాంధవ్యం గల పక్కవారి తోడ్పాటును, బలాన్ని తెచ్చుకుంటున్నామనుకొని ఉంటారు. పెద్ద మనుషుల ఒప్పందాలను కాలరాస్తారని ఆనాడు ఊహించకపోవచ్చు. కవిగా, రచయితగా తెలంగాణ పట్ల ఉన్న ప్రగాఢమైన తమ ఇష్టాన్ని అనేక చోట్ల వీరు వ్యక్తపరిచారుగాని ఒకసంఘ జీవిగా విశాలాంధ్రమే సరియైనది అనుకున్నట్టు తెలుస్తుంది. "తెలంగాణలో కవులెందరో ఉన్నారుగాని, పీడితప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి, గొంతెత్తి చెప్పగలిగిన కవివాణి దాశరథియే" అని చెప్పారంటే కవి ప్రజాపక్షం ఉండాలిగాని పాలక పక్షాన ఉండవద్దన్నదే వీరి అభిప్రాయమని చెప్పవచ్చు. దేవులపల్లి రామానుజరావుగారు అంటేనే 'నిజం' ప్రక్కన నిలిచిన మూర్తి అని చెప్పవచ్చు.

"తెలగాణమ్మున ఆంధ్రభారతిని బందీజేసి ఆంధ్రప్రజా
వళి కంఠమ్ముల నొక్కియుంచినతరిన్ భాషాభిమానోగ్ర కా
హళి మ్రోయించి, నిరంకుశుండగు నవాబల్లాడగా, వాడ వా
డల సాహిత్యజయధ్వజ మ్మిడినప్రోడా ! వీరరామానుజా !"

అని దాశరథిగారు దేవులపల్లిగారిని కీర్తించిన పద్యమొక్కటి చాలు. వీరెంత ధైర్యశాలురో, ఎంత విజ్ఞానవంతులో తెలియడానికి. వజ్రసంకల్పంతో తెలుగు భాషకు సేవచేసిన గొప్పరచయిత రామానుజరావుగారు. సాహిత్యమే సర్వస్వమనుకోవడమేగాక, సాహిత్య సృష్టి, ప్రచురణ, ప్రచారాలకోసం చెయ్యందించి ఎందరో కొత్తకవులకు, రచయితలకు తొవ్వజూపిన మహానుభావులు వారు.

గ్రంథాలయోద్యమంలోగాని, స్వాతంత్ర్యపోరాటంలోగాని తమవంతు సాహిత్య కృషి ఎట్లా చేశారో, అట్లాగే అనేక సాహిత్య సంస్థల నిర్వహణలోనైన, మహాసభలు జరిపించడంలోనైనా తమవంతు కృషి చేశారు దేవులపల్లివారు. ఎన్నో పుస్తకాలకు వారు ముందుమాటలు, పీఠికలు, అమూల్యమైన అభిప్రాయాలు వ్రాశారు. శోభ, గోలకొండ పత్రికలను నడిపినతీరు తరవాతి తరాలవారికి ఒక రాచబాటను చూపిందనడం అక్షరసత్యం. గద్యరచన ఎంతశక్తి వంతమైందో పద్యరచన అంత ఉన్నతమైంది. సాహిత్యవిమర్శనాత్మక వ్యాసాలైనా, కవితలైనా, రేడియో ప్రసంగాలైనా – వారు మైకులేకున్నా మాట్లాడి సభను రంజింపజేసినట్లే – ఎంతో గొప్పగా ఉండేవని పెద్దలెందరో ఊరికే చెప్తారా! నేటికీ అవి నిదర్శనంగా, మార్గదర్శకంగా ఉన్నాయి. వారికలం నుండి పచ్చతోరణాలు వెలువడి, కవిత్వతోరణ కదంబమై సారస్వత భవనానికి అందాన్నిచ్చాయి. వారి సాహిత్యం సారస్వత నవనీతమై మృదుమధుర పద్యాల పాయసంతో, మృష్టాన్నం వంటి గద్య భోజనంతో సాహిత్యారాధకుల క్షుత్పిపాసలనూ తీర్చింది. పలు భాషల్లో సమగ్ర పాండిత్యాన్ని సంపాదించిన రామానుజరావుగారు నిత్యజీవితాన్ని నిజజీవితంగా తనదైన పద్ధతిలో అనుభవించారేతప్ప నివురుగప్పినట్లులేరు. తెల్లవారుజామున లేచినప్పటినుండి రాత్రి పరుండేవరకు ఏదో ఒక నిర్మాణాత్మకమైన కార్యక్రమం చేయాల్సిందే, ఏమీలేకుంటే గ్రంథ పఠన చేయాల్సిందే. వారికి భారత, రామాయణ, భాగవత గ్రంథాలంటే మక్కువ ఎంతో, ఆధునిక సాహిత్యం అన్నా అంతే మక్కువ. వారి అనర్గళమైన వక్తృత్వం శ్రోతల్నెట్లా ఆకట్టుకుంటుందో భాషా వైదుష్యపు రచనలు కూడా పాఠకులను అట్లే ఆకట్టుకుంటాయి. తాను చదివిన చదువులు, పొందిన పట్టాలు ఉద్యోగభృతికి తోడ్పడాలనుకున్నవారుకాదు. తమ తెలుగు భాషాభిమానం సాహిత్య కృషి భావిపౌరులకు ఉపయోగపడాలనుకున్నారు. ఇంతకన్న మనం పొందే స్ఫూర్తి ఏముంటుంది.

కవిగా, వరంగల్లు శబ్దానుశాసనాంధ్ర భాషానిలయం పోషకుడుగా ప్రసిద్ధి పొందిన వేంకటాచలపతిరావు నూరు సంవత్సరాల కిందటి వరంగల్లు పట్టణ సామాజిక, సాంస్కృతిక జీవనంలో ప్రముఖుడు. కాశీనాథుని నాగేశ్వరరావు సంపాదకత్వంలోని 'భారతి' తెలుగు మాసపత్రికలో, సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వంలో వెలువడిన 'గోలకొండ కవుల సంచిక'లో వేంకటా చలపతిరావుగారు రాసిన పద్యాలు ప్రచురితమయినవి. అన్ని వర్గాల వారికి, విభిన్న సైద్ధాంతిక దృక్పథాల వారికి ఆయన ఆప్తుడు. సారస్వత, సాంస్కృతిక, అధ్యాత్మిక, సమన్వయవాద వాతావరణంలో, భక్తిపరులు, సాహిత్యప్రియులు అయిన తల్లిదండ్రుల ఒడిలో, బడిలో రామానుజరావు బాల్యం గడిచింది. ఆయన చదివింది హనుమకొండలోని ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూలు. ఆరోజుల్లో తెలంగాణంలోని ఒకే ఒక పబ్లిక్ స్కూల్ అది. వరంగల్లు మట్టెవాడలోని ఇంటినుంచి హనుమకొండ స్కూలుకు రామానుజరావు గుర్రపుటాంగాలో వెళ్లేవాడు. ప్రాచీన ఏకశిలానగరం, ఓరుగల్లు చారిత్రక వైభవం, ప్రశస్తి రామానుజరావును బాల్యం నుంచే ఉత్తేజపరిచాయి. అనంతర జీవితంలో ఆయన రాసిన ఒక కవితలోని వాక్యాలు ఇవి : ఆయన అంటారు –

సీ. "కాబోలు నియ్యది కాకతీయులొకప్డు
    కరకు నెత్తుటి కత్తి కడుగుచోటు
కాబోలు నీ ద్వార కల్యాణవేదిక
    అలికి ముగ్గులు పెట్టె తెలుగు పడుచు
కాబోలు నీ జీర్ణ కమనీయ సౌధాన
    సుకుమార శిల్పముల్ సొంపులొలికె
కాబోలు నీ వీధి కాపురం బొనరించె
    పైడి మేడలలోన భాగ్యలక్ష్మి..."

ఉన్నత విద్యార్జన కోసం రామానుజరావు 1934లో సొంత ఊరు వరంగల్లు నుంచి హైదరాబాద్ వచ్చినారు. ఆ రోజుల్లో హైదరాబాద్ నగరంలోని నిజామ్ కాలేజ్ మదరాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఇంగ్లీషు మీడియం కళాశాల. అప్పుడు నిజామ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ విలియమ్ టర్నర్. ఆ కళాశాలలో ప్రవేశం లభించడం కష్టం. రామానుజరావుగారికి నిజామ్ కాలేజ్ బి.ఏ. కోర్సులో ప్రవేశం లభించింది. నాలుగు సంవత్సరాలు ఆయన ఆ కళాశాల విద్యార్థి. రాజకీయ, ఆర్థిక, సామాజిక శాస్త్రాల ఉన్నత విద్యార్జన, ఆంగ్ల సాహిత్య శోధన నిజామ్ కాలేజ్ వైజ్ఞానిక వాతావరణంలో ప్రారంభం కాకముందే తమ స్వస్థలం వరంగల్లు ఇంటిలో బాల్యంలోనే రామానుజరావుకు కాకతీయ చరిత్రపై పరిశోధన చేస్తున్న ఉద్దండ పండితులు శేషాద్రి రమణకవులతో, తెలంగాణ తొలి పత్రికలలో ఒకటయిన 'తెనుగు' పత్రికను ప్రచురిస్తున్న బహుముఖ ప్రతిభావంతులు, మహాపండితులు ఒద్దిరాజు సోదరులతో పరిచయమయి తెలుగు భాష, సారస్వతాల పట్ల మమకారం ఏర్పడింది. అప్పటికే, రామానుజరావుగారి బావగారు నెల్లుట్ల రామకృష్ణామాత్య భావార్ణవం, సూరబాల, శాకుంతలం తదితర కవితాసంకలనాలు వెలువరించి సహజకవిగా, ధిక్కార కవిగా ప్రసిద్ధి పొందారు.

రామానుజరావుకు పదిహేను సంవత్సరాలయినా నిండని కౌమార విద్యార్థి దశలో, 1931లో హనుమకొండలో కాకతీయ మహాసభలు జరిగాయి. సుప్రసిద్ధ చరిత్రకారుడు మారేమండ రామారావు సంపాదకత్వాన కాకతీయ ప్రత్యేక సంచిక ప్రచురితమయింది. కాకతీయ మహాసభలలో శ్రద్ధాసక్తులతో రామానుజరావు పాల్గొన్నారు. కాకతీయ

బహుముఖ ప్రతిభావంతుడు, సేవాపరాయణుడు

దేవులపల్లి రామానుజరావు గారు

– దేవులపల్లి ప్రభాకరరావు

ఆధునిక తెలుగు వాఙ్మయ, సారస్వత రంగాలలో, సాహిత్యవేత్తలలో, భాషాసేవకులలో అద్వితీయుడు దేవులపల్లి రామానుజరావుగారు. సారస్వత సేవను నిరంతర, నిర్విరామ తపస్సుగా భావించి, తెలుగు వాఙ్మయ వికాసానికి తన అమూల్య జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆయన. ఆధునిక తెలంగాణ వైతాళికుల శ్రేణిలో ఆయన నిశ్చయంగా అగ్రగణ్యుడు. ఆధునిక తెలంగాణ నిర్మాతలలో, ఆధునిక తెలుగు సారస్వత సౌధ నిర్మాణంలో రామానుజరావు ముఖ్యుడు, ముందు నిలిచినవాడంటే అతిశయోక్తి కాదు. తెలుగు సారస్వతం పట్ల ఆయన ప్రేమాభిమానాలు అపారమయినవి. తాను చదివింది విజ్ఞానశాస్త్రం, అర్థశాస్త్రం, రాజకీయశాస్త్రం, న్యాయశాస్త్రాలని, అభిరుచితో పఠించింది మాత్రం తెలుగు సాహిత్యమని ఆయనేఅన్నారు. సిరిగల ఇంటిలో పుట్టి, తెలుగేతరమయిన చదువులు చదివి, తెలుగు సాంస్కృతిక పునరుజ్జీవనానికి అంకితమయిన వారు రామానుజరావుగారని, ఆయన వంచని తల, చాచని చేయి, మోమాటము లేని మాటతీరున్న అభిమానధనుడని ప్రస్తుతించిన పెద్దలున్నారు. "…. విశ్వవిద్యాలయాల పాలనము, సారస్వత పరిషత్తులాలనము, అకాడమీల చాలనము రామానుజరావు గారి వ్యసనాలు… సారస్వత పరిషత్తును కన్నబిడ్డ కంటె మిన్నగా పెంచినది రామానుజరావుగారు. నిర్వ్యాజంగా తెలుగు వాఙ్మయ రంగానికి మహోపకారం చేసినవారు రామానుజరావు…" అని ఆచార్య బి.రామరాజు ప్రస్తుతించారు. "దేవులపల్లి రామానుజరావు గారి పేరు వినని వారు తెలుగు సాహిత్యలోకంలో ఉండరనే చెప్పవచ్చు… ఆంధ్రసారస్వత పరిషత్తు పక్షాన ఎన్నో ఉద్యమాలు నడిపి రామానుజరావుగారు తెలంగాణంలో తెలుగు దీపం ఆరిపోకుండా రక్షించడమేగాక దానిని దీప్తిమంతం చేసినారు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగును నిర్బంధ పఠనీయాంశంగా చేయడానికి ఎంతో కృషి చేసినారు.." అవి డాక్టర్ రవ్వా శ్రీహరిగారి ప్రశంసావాక్యాలు. సారస్వత పరిషత్తు నిర్వహణలో రామానుజరావు గారికి సన్నిహితులయిన ఆచార్య ఎల్లూరి శివారెడ్డిగారి నివాళి ఇది – "దేవులపల్లి రామానుజరావుగారు నిష్కళంక జీవనులు, అకుంఠిత సాహితీవ్రతులు, ఆంధ్రసారస్వత పరిషత్తు సంస్థాశిల్పులు; విశ్వవిద్యాలయాల, సాంస్కృతిక సంస్థల పాలనానుభవంతో రాశి కెక్కిన రమణీయ స్వభావులు, తెలుగు సంస్కృతీ ఉద్ధారకులు వారు… రామానుజరావుగారు మేధావులు, అత్యున్నత సాహితీ ప్రమాణ చతురులు, వాత్సల్యమూర్తులు, క్రమశిక్షణలో నిష్ఠా గరిష్ఠులు, గుండెనిండ ఆర్ద్రత నిండిన అంతఃసౌమ్యులు, ప్రతిభావంతులకు సదవకాశాలు కల్పించిన ఉదారమూర్తులు, ప్రామాణిక పత్రికా సంపాదకులు, ఉదాత్త రచనాధురీణులు, మేధావివర్గంలో అగ్రశ్రేణిలోనివారు…"

నాటి ఓరుగల్లు, నేటి వరంగల్లు రామానుజరావుగారి పుట్టినిల్లు. వరంగల్లు పట్టణంలోని ఒక సంపన్న భూస్వామి కుటుంబంలో 1917 ఆగస్టు 25వ తేదీన రామానుజరావు జన్మించారు. ఆయన తల్లిదండ్రులు దేవులపల్లి ఆండాళమ్మ, వేంకటా చలపతిరావు. హనుమకొండ కోర్టులో న్యాయవాదిగా, సారస్వత ప్రియుడుగా, సాహిత్యవేత్తగా,

అన్నారు. తాము ఆహ్వానించగానే వచ్చి పానుగంటి లక్ష్మీనరసింహరావు తమ కళాశాలలో మహోపన్యాసం కావించారని రామానుజరావు తమ జ్ఞాపకాలలో రాశారు. ఆ రోజుల్లోనే తిరుపతి వెంకట కవులు తమ కళాశాలకు వచ్చి అవధానం చేశారని, ఆ కార్యక్రమానికి రాయప్రోలు సుబ్బారావు అధ్యక్షత వహించారని, అప్పుడే తనకు రాయప్రోలుతో పరిచయమయిందని రామానుజరావు వివరించారు. కవి రామానుజరావుపై రాయప్రోలు సుబ్బారావు ప్రభావం ప్రసరించింది. విద్యార్థి దశలోనె రామానుజరావు రచించిన కవితలను రాయప్రోలు, తల్లావఝుల శివశంకరశాస్త్రి (తరువాత స్వామి) మెచ్చుకుని ప్రోత్సహించారు. తరువాత మల్లంపల్లి సోమశేఖరశర్మ 1937-38లో నిజామ్ కళాశాల ఆంధ్రసారస్వత సమితి ఆహ్వానంపై వచ్చి ప్రసంగించారు. నిజామ్ ప్రభుత్వం ఆదేశించడంతో 1937లో నిజామ్ కళాశాల ఆంధ్ర సారస్వత సమితి పేరును తెలుగు సారస్వత సమితిగా మార్చారు. పేరు మార్చినా సారస్వత సమితి కార్యక్రమాలు మారలేదు; రామానుజరావు తెలుగు సారస్వత అభిమానం, ఆరాధన ఆగిపోలేదు.

నిజామ్ కళాశాలలో 1934 నుంచి నాలుగు సంవత్సరాలు బి.ఏ. చదువుతూ సారస్వత సేవ చేస్తున్న రోజుల్లోనే హైదరాబాద్ నగరంలో మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకటరంగారెడ్డి, ఆదిరాజు వీరభద్రరావు, ఎన్.కె.రావు తదితర తెలంగాణ ప్రముఖులతో, వైతాళికులతో రామానుజరావుకు పరిచయాలతో ప్రారంభమయి సాన్నిహిత్యం ఏర్పడింది. 1939లో నిజామ్ కళాశాల నుంచి బి.ఏ. డిగ్రీ పొందిన రామానుజరావు వరంగల్లు ఇంటిలోనే రెండు సంవత్సరాలు ఉండి సారస్వత సేవలో తలమునకలయినారు. అప్పటికే ఆయనపై భారతజాతీయ, స్వాతంత్ర్యోద్యమాల ప్రభావం గాఢంగా ప్రసరించింది. అంతకుముందే విద్యార్థిగా హైదరాబాద్‌లో ఆయన శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో గుర్రం జాషువా, తుమ్మల సీతారామమూర్తి చౌదరి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, విశ్వనాథ సత్యనారాయణ, మల్లంపల్లి సోమశేఖరశర్మ, శివశంకర స్వామి ప్రభృత కవి పండితుల ప్రసంగాలు, కవితలు విన్నారు. నిజామ్ కళాశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడు రామానుజరావు హైదరాబాదులో తరచు సురవరం ప్రతాపరెడ్డి గారి గోలకొండ పత్రికా కార్యాలయానికి, మాడపాటి హనుమంతరావుగారి స్వగృహం 'ఆంధ్ర కుటీరా'నికి వెళ్లి ఆ పెద్దలు ముగ్గురితో వారితో సాహిత్య, సామాజిక చర్చలు జరిపేవాడు. హనుమకొండ పాఠశాలలో చదువుతున్నప్పుడు రామానుజరావుకు సహాధ్యాయి కాళోజీ నారాయణరావు. 'కాళోజీ ఉద్యమాల కవి' అని అప్పుడే రామానుజరావు అభిప్రాయపడ్డారు. అనంతరం నాగపూరు న్యాయకళాశాలలో రామానుజరావు, పి.వి.నరసింహారావు సహాధ్యాయులు.

డిగ్రీ చదువు అనంతరం రెండు సంవత్సరాలు వరంగల్లులో ఉన్నప్పుడు రామానుజరావు తెలుగులో రచించిన కవితలు, వ్యాసాలు గోలకొండ అర్ధవారపత్రికలో ప్రచురితమయ్యేవి. సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వాన 1926 జూన్ 10 నుంచి హైదరాబాదులో గోలకొండ అర్ధవారపత్రిక ప్రచురణ ప్రారంభమయింది. గోలకొండ పత్రికలో ప్రచురితమయిన తన ప్రథమ వ్యాసాన్ని మెచ్చుకుంటూ మాడపాటి హనుమంతరావు రాసిన కార్డు రామానుజరావుకు అమితానందం కల్గించింది. అప్పటి నుంచి నిరంతరంగా దాదాపు అరవయి సంవత్సరాలు, చివరి శ్వాసవరకు, రామానుజరావు లేఖిని నుంచి అమృతబిందువులు, ఆణిముత్యాలు, విజ్ఞానపేటికల వంటి కవితలు, వ్యాసాలు, విమర్శలు, వ్యాఖ్యలు, పీఠికలు, సమీక్షలు, రేడియో ప్రసంగాలు, సంపాదకీయాలు, విశ్లేషణలు పుంఖానుపుంఖంగా

మహాసభల అనంతరం కొద్దిరోజులకే వరంగల్లు శబ్దానుశాసనాంధ్ర భాషానిలయంలో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు గారికి ఘనసన్మానం జరిగింది. ఆ సన్మానంలో రామానుజరావు దేశోద్ధారక కాశీనాథుని ప్రసంగం విని పులకితులయినారు. గాంధీ మహాత్ముని నాయకత్వంలో, సారథ్యంలో భారతజాతీయ, స్వాతంత్ర్య ఉద్యమాల మహత్తర అధ్యాయం ప్రారంభమయిన తరుణంలో, హైదరాబాద్ సంస్థానంలో ఏడవ నిజామ్ రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలన ఆరంభమయిన దశలో రామానుజరావు వ్యక్తిత్వానికి, ఆయన సామాజిక దృక్పథానికి రూపకల్పన జరుగసాగింది. భారత స్వాతంత్ర్య, జాతీయ ఉద్యమాల ప్రభావం, ఆసఫ్ జాహీ రాచరిక వ్యవస్థలో హైదరాబాద్ సంస్థానంలో కొనసాగుతున్న అణచివేత, సంస్థానం ప్రజల హక్కులకు, ప్రయోజనాలకు కలుగుతున్న విఘాతం, గ్రంథాలయోద్యమం, ఆర్యసమాజ్ కార్యక్రమాలు రామానుజరావు వ్యక్తిత్వ రూపకల్పనలో ప్రధాన పాత్ర వహించాయి.

నిజామ్ కాలేజ్ విద్యార్థిగా రామానుజరావు కావించిన బహుగ్రంథ పఠనం, అపార అధ్యయనం, సూక్ష్మ పరిశీలన ఆయన మేధను సహస్ర దళాలతో వికసింపజేశాయి. రామానుజరావు నిరంతర గ్రంథ పఠనానికి నిజామ్ కాలేజ్ గ్రంథాలయం ఎంతో ఉపకరించింది. రామానుజరావు గ్రంథ పఠనం జరుపని రోజు లేదంటే అతిశయోక్తికాదు. ఆయన నిత్య పఠనశీలి. ఆంగ్లంలో, తెలుగులో, ఉర్దూలో ప్రాచీన, ఆధునిక సాహిత్య గ్రంథాలనేగాక ఆంగ్లంలో సారస్వత, రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాలపై అనేక గ్రంథాలను ఆయన శ్రద్ధాసక్తులతో నిరంతరంగా పఠించి అధ్యయనం చేశారు. తెలుగు ప్రాచీనకవుల, ఆధునిక కవుల పద్యాలు, గీతాలు అసంఖ్యాకంగా ఆయనకు నోటికి వచ్చేవి. హైదరాబాద్ నుంచి వరంగల్లుకు, అక్కడి నుంచి మా ఊరికి వెళ్ళినప్పుడు ఆయన వెంట పుస్తకాల సూట్ కేసులు ఉండేవి. నిజామ్ కాలేజిలో రామానుజరావుకు చరిత్ర, రాజకీయ శాస్త్రం అధ్యాపకులు సిరుగూరి హనుమంతరావు, ఆంగ్లం అధ్యాపకులు ఆచార్య తణికెళ్ల వీరభద్రుడు, తెలుగు అధ్యాపకులు కురుగంటి సీతారామయ్య, సరిపల్లి విశ్వనాథశాస్త్రి. వీరు వారి వారి విషయాలలో నిష్ణాతులయిన ఆచార్యులు. షేక్స్‌పియర్ ఆంగ్ల నాటకాలపై, సాహిత్యంపై ప్రత్యేక పరిశోధన జరిపి అథారిటీగా పేరొందిన ఆచార్య తణికెళ్ల వీరభద్రుడు అనర్గళవక్త. ఆయన ప్రసంగాలను వినడానికి ప్రపంచ ప్రఖ్యాత ఆంగ్ల కవయిత్రి సరోజనీనాయుడు తన కాలేజీకి వచ్చేవారని రామానుజరావు ఒక సందర్భాన రాశారు. వీరభద్రుడుగారితో రామానుజరావుకు సాన్నిహిత్యం ఏర్పడింది. ఈ సాన్నిహిత్యం అనంతరం ఎన్నో సంవత్సరాలు కొనసాగింది.

విద్యార్థి దశలోనే రామానుజరావు తమ కళాశాలలో, బయటి వేదికలపై సర్వేపల్లి రాధాకృష్ణ, సర్ సి.వి.రామన్, సర్ సి.పి. రామస్వామి అయ్యర్, తేజ్ బహద్దూర్ సప్రూ, కట్టమంచి రామలింగారెడ్డి, భారత జాతీయోద్యమ నాయకుడు సత్యమూర్తి, ప్రసిద్ధ న్యాయవాది భూలాభాయిదేసాయి, సోషలిస్టు మేధావి ఆచార్య నరేంద్ర దేవ్, సరోజనీనాయుడు, జాతీయవాది సయ్యద్ హుసేన్ తదితరుల ప్రసంగాలు విని ఉత్తేజితుడయినాడు. నిజామ్ కాలేజిలోని 'ఆంధ్ర సారస్వత సమితి' పక్షాన రామానుజరావు, ఆయన మిత్రులు ప్రముఖ తెలుగు కవులు, పండితులను కళాశాలకు ఆహ్వానించి వారి ప్రసంగాలను వినేవారు. సికిందరాబాదులో 'సత్యహరిశ్చంద్ర' నాటక ప్రదర్శనకు వచ్చిన బలిజేపల్లి లక్ష్మీకాంతకవిని కళాశాలకు ఆహ్వానించారు. ఆయన ప్రసంగం, పద్య పఠనం రామానుజరావును, ఆయన మిత్రులను ముగ్ధపరచింది. బలిజేపల్లి లక్ష్మీకాంతకవి రాగయుక్తంగా చదివిన భవభూతి ఉత్తర రామచరిత్రను విని రామానుజరావు ఉప్పొంగి పోయారు. ఉత్తర రామచరిత్ర తనకు చాల ఇష్టమయిన కావ్యమని రామానుజరావు

ప్రతాపరెడ్డి గారికి కుడి భుజంగా నిలిచి, మతోన్మాదుల బెదిరింపులను లెక్క చేయకుండా రామానుజరావు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించడం విశేషం. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి ప్రోత్సాహంతో బుక్కపట్నం రామానుజాచార్యులు 1942లో, హైదరాబాదులో 'తెలంగాణ' దినపత్రిక ప్రచురణ ప్రారంభించారు. ఆ పత్రిక సంపాదకత్వంలో చేరుమని రామానుజరావును మాడపాటి హనుమంతరావు కోరారు. నాగపూర్ న్యాయ కళాశాలలో విద్యార్థిగా ఉన్న రామానుజరావు 'తెలంగాణ' పత్రిక సంపాదకత్వంలో చేరలేక పోయారు. అయినప్పటికీ, ప్రతి వారం 'తెలంగాణ' పత్రికలో రామానుజరావు గారి సాహిత్య విమర్శలు ప్రచురితమయ్యేవి. రామానుజరావు జీవితంలో 1942 మరచిపోలేని సంవత్సరం. బొంబాయిలో 1942 ఆగస్టు మొదటివారంలో భారతజాతీయకాంగ్రెస్ క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించనున్న తరుణంలో గాంధీ మహాత్ముని దర్శనం కోసం రామానుజరావు, ఆయన మిత్రులు కొందరు వార్ధా ఆశ్రమానికి వెళ్లారు. "గాంధీజీ దివ్య తేజస్సుతో ఒక ఋషివలె, ఆయన ఆశ్రమం ఒక ఋషి ఆశ్రమం వలె కన్పించి పులకితులం అయినా"మని రామానుజరావు తమ జ్ఞాపకాలలో రాశారు. గాంధీజీ దర్శనం తరువాత రామానుజరావులో స్వాతంత్ర్యభావాలు, జాతీయస్ఫూర్తి, దేశభక్తి, సేవానురక్తి మరింత పెల్లుబికినాయి. ఉద్యోగాల జోలికి పోకుండా సారస్వతసేవకు, సమాజసేవకు తన జీవితాన్ని అంకితం చేయాలని రామానుజరావు నిర్ణయించారు. అదొక మహాసంకల్పం. క్రమశిక్షణ, సమయపాలన, విశేషించి సంస్థల డబ్బు వినియోగంలో కఠిన నియమాలు పాటించడం, ప్రజా సంస్థలకు సుస్థిరమయిన పునాదులు నిర్మించడం తాను మాడపాటి హనుమంతరావుగారి నుంచి నేర్చుకున్న అత్యుత్తమ పాఠాలని రామానుజరావు అన్నారు. ఈ పాఠాలను అక్షరాల అనుసరిస్తూ రామానుజరావు తమ ఆధ్వర్యంలోని సారస్వత, సాంస్కృతిక, విద్యా, వైజ్ఞానిక సంస్థలను తీర్చిదిద్దారు.

నాటి నిజామ్ ప్రభుత్వం గస్తీనిషాన్ (ప్రభుత్వ ఉత్తరువు ఆజ్ఞ 53)తో హైదరాబాద్ సంస్థానంలో, విశేషించి తెలంగాణ ప్రాంతంలో ప్రజల ప్రాథమిక హక్కులకు, భావప్రకటనా స్వాతంత్ర్యానికి కల్గిస్తున్న విఘాతం రామానుజరావుకు ఖేదం కల్గించింది. తెలంగాణ ప్రజలలో సామాజిక, సాంస్కృతిక, రాజకీయ చైతన్యం కల్గించదానికి, రాచరికపాలన అక్రమాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలను జాగృతపరచి చైతన్యవంతులను చేయడానికి విస్తృత స్థాయిలో విద్యావ్యాప్తి జరుగాలని, మాతృభాష తెలుగు పట్ల గౌరవం పెరుగాలని రామానుజరావు దృఢంగా సంకల్పించారు. ఈ సంకల్పానికి అనుగుణంగా ఆయన అత్యంత ధైర్యసాహసాలతో వ్యవహరించి నిర్విరామ కృషి జరిపారు – కంకణధారణ చేసి కదనరంగంలో అడుగుపెట్టారు. విద్యార్థి దశ ముగిసి ఒక కవిగా, రచయితగా తెలుగు సారస్వత లోకానికి పరిచయమవుతున్నప్పుడు రామానుజరావు వరంగల్లు శబ్దానుశాసనాంధ్ర భాషానిలయానికి కార్యదర్శి; ఆయన ఆధ్వర్యంలో 1944లో, వరంగల్ నగరంలో, శబ్దానుశాసనాంధ్ర భాషానిలయం రజతోత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రంథాలయోద్యమ పితామహుడు గాడిచెర్ల హరిసర్వోత్తమరావు రజతోత్సవాలను ప్రారంభించారు. అంతకుముందు హైదరాబాదులో 1943 మే 26వ తేదీన స్థాపితమయిన ఆంధ్రసారస్వత పరిషత్తుతో రామానుజరావుకు అనుబంధం ఏర్పడింది. మరుసటి సంవత్సరం, 1944లో, వరంగల్లులో ఆంధ్ర సారస్వత పరిషత్తు వార్షిక సభల నిర్వహణలో రామానుజరావు ప్రముఖ పాత్ర నిర్వహించారు. వార్షిక సభల సందర్భాన వరంగల్లు కోటలో కవి

వెలువడి తెలుగు సరస్వతికి అమూల్య ఆభరణాలుగా భాసించాయి - అవి విలువయిన సంకలనాలుగా ప్రచురితమయినాయి. వాటిలో ముఖ్యమయినవి కవితల సంకలనం 'పచ్చతోరణం', వ్యాసాల సంపుటం 'సారస్వత నవనీతం' వంటివి. రామానుజరావు లేఖిని నుంచి వెలువడిన కవితలు సంఖ్యలో కొద్దివయినా (పచ్చతోరణం సంకలనంలోని కవితలు ఇరవయి) సాహిత్య సౌందర్యంలో, సాహిత్య ప్రమాణాలలో చాలా గొప్పవి. విద్యార్థి దశ దాటుతున్నప్పుడు మొదలయి 1940-1954 పద్నాలుగు సంవత్సరాల కాలంలో, మధుర కవితాఖండికలతో, అమూల్యమయిన, పరిశోధనాత్మకమయిన వ్యాసాలతో రామానుజరావు లేఖిని సహస్ర దళాల విరులను, సౌరభాలను వెదజల్లింది. రామానుజరావు కవితలలో పదలాలిత్యం, భావసౌకుమార్యం ప్రత్యేకతలు; తెలుగు భాషాభిమానం, తెలంగాణ గ్రామీణ రామణీయకత, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు ఆయన కవితలలోని విశిష్ట గుణగణాలు. ప్రాచీన, ఆధునిక తెలుగు సారస్వత సాగరాలను ఆయన మథించినారన్న సత్యం, వస్తు వైవిధ్యం రామానుజరావు సాహిత్య వ్యాసాలలో స్పష్టంగా కన్పిస్తాయి. కవిత్రయంలో ఒకరయిన తిక్కన సోమయాజి, భాగవత కవీంద్రుడు బమ్మెర పోతన పట్ల రామానుజరావు అభిమానం, గౌరవం అపారమయినవి. ఆయన అమూల్య వ్యాసాలు, ప్రసంగాలు, రేడియో ప్రసంగాలు, పీఠికలు, ఉపోద్ఘాతాలు, పరిచయవాక్యాలు, ఇతర రచనలు విజ్ఞాన పేటికలు.

1955 నుంచి సారస్వత పరిషత్తు, సాహిత్య అకాడమీ, విశ్వవిద్యాలయాలు తదితర సంస్థల నిర్వహణ, నిర్మాణ, సారథ్య బాధ్యతలతో సమయం లభించక పోయినప్పటికి రామానుజరావు సారస్వత సృష్టి నిలిచిపోలేదు. 'పచ్చతోరణం' కవితాసంకలనం మాధుర్యానికి, షడ్రుచులకు 'ఉపసేచని' అందిస్తూ రాయప్రోలు సుబ్బారావు గారు అన్నారు- "....రామానుజరావు గారి పాకము నుంచి రెండు మూడు గిన్నెల రుచి చూపడానికి ముందు పెట్టాను. ఈ కవి కావ్య కృషి వదలడం తెలంగాణపు తేనె మాగాణికి తీరని కొరత కాక తప్పదు. అయినా వేమన అన్నట్లు గంగగోవు పాలు గరిటెడైననేమి?..." నాటి మహాకవుల, మహాపండితుల హృదయాలను అలరించి మెప్పుపొందినవి రామానుజరావు పచ్చతోరణం కవితలు. పింగళి లక్ష్మీకాంతం గారు రామానుజరావుకు రాసిన ఒక లేఖలో "మీ కవిత్వము మిక్కిలి సరళముగా, సుందరముగా ఉన్నది. ఎట్టి గంభీర భావమునైనను మీరు తేలికగా రెండు మాటలలో వ్యక్తము చేయగలరు. పలుకుబడియా జాతీయమై తెలుగుదనమును ప్రస్ఫుటము చేయుచున్నది..." అన్నారు. ఇది 1952లో లక్ష్మీకాంతంగారు చేసిన ప్రశంస. తరువాత 1953లో వేలూరి శివరామశాస్త్రిగారు "....పచ్చతోరణము ఎన్నిటికిని పచ్చతోరణమే గాక పచ్చల తోరణము..." అని అన్నారు. అదే సంవత్సరం మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు వ్యక్తపరచిన అభిప్రాయం ఇది- "పచ్చతోరణము నిజముగా ఎప్పటికి కాంతిచెడని, పచ్చదనము మాయని, నవ్యత వసివాడని పద్యాల పచ్చతోరణమే... అన్నీ అప్పుడే వికసించి పరిమళము వెదజల్లే మల్లెపూల వలె ఉన్నాయి...". రామానుజరావుగారి ఒక వ్యాససంపుటి 'తెనుగు సాహితి'పై రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారి పరిశీలనాత్మక వాక్యాలు ఇవి- "ఈ గ్రంథము మీ హృదయ సౌకుమార్యమును, లోతును ప్రకటించుచున్నది. గుణమును గ్రహించి చెప్పుటయందు మీకు గల పక్షపాతము విమర్శకులు నేడు అనుకరింపవలసిన విషయము. తెలంగాణమునందు ఇంత గొప్ప తెలుగు జీవితవర్చస్సున్నదని మేమెరుగము. దానిని ఇంత సానుభూతితో వెలుపరిచి మీరు చేసిన యుపకృతి మరువరానిది...".

తన మొదటి వ్యాసం ప్రచురితమయిన గోలకొండ పత్రిక దినపత్రికగా ప్రచురితమవుతున్నప్పుడు సురవరం

దేవులపల్లి రామానుజరావు గారి
సాహిత్యోపన్యాసాలు - సామాజిక దృక్పథం

- గంట్యాల ప్రసాద్

25 ఆగష్టు 1917 నాడు దేవులపల్లి రామానుజరావుగారు వరంగల్లులో జన్మించారు. బి.ఏ; ఎల్.ఎల్.బి. చదివారు. ఉద్యోగాన్ని కోరుకోలేదు. సమాజాభ్యున్నతిని కాంక్షించారు. సాహిత్య ఉద్యమ చైతన్యానికి ఊపిరిలూదారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేశారు. 'ఆంధ్ర సారస్వత పరిషత్తు'ను స్థాపించారు. నేడది 'తెలంగాణ సారస్వత పరిషత్తు'గా మారినది. కవిగా, విమర్శకుడిగా, బహుభాషాకోవిదుడిగా, విద్యావేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, కార్యదక్షుడిగా తెలంగాణాన్ని సుసంపన్నం చేసిన మహనీయుడు ఆయన.

దేవులపల్లి రామానుజరావుగారు తాను చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా, నిర్భయంగా చెప్పగల ధీరుడు. ఆయా సందర్భాలలో వీరు చేసిన సాహిత్యోపన్యాసాలు నాటి, నేటి సామాజిక, సాంఘిక, రాజకీయ, భాషా సంబంధిత స్థితిగతులకు అద్దం పడతాయి.

ఫిబ్రరి 1978 నెల్లూరి ఉపన్యాసం :

డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారి కోరిక మేరకు దేవులపల్లి రామానుజరావుగారు నెల్లూరుకు వెళ్లారు. అక్కడ వీరు చేసిన ఉపన్యాసం తెలంగాణలో వెల్లివిరిసిన సాహిత్యానికి, కవులకు మహోన్నత స్థానాన్ని ప్రదానం చేసింది. ముఖ్యంగా సమైక్యవాదంగా వీరి ఉపన్యాసం సాగినా, ఒక ప్రక్క ప్రత్యేక తెలంగాణవాద బీజాన్ని వీరే వేసినట్లైనది. తెలంగాణ కవులలో స్వాభిమానాన్ని మరింతగా పురికొలిపినట్లయింది. అయినా తెలుగు భాషను మాట్లాడేవారంతా ఒక్కటే అని నిరూపించారు.

తెలంగాణలో కవులు లేరన్న మాటను తిప్పికొట్టడానికై సురవరం ప్రతాపరెడ్డిగారు 354 మంది తెలంగాణ కవులను గోలకొండ కవుల సంచికలో పరిచయం చేశారు. అదే విధంగా దేవులపల్లివారు కూడా నిజాం పాలనలో మ్రగ్గిన తెలంగాణలో ఆంధ్ర ప్రాంతంలో వచ్చినన్ని సాహిత్య ప్రక్రియలు రాలేదన్నారు. దానికి ఉర్దూ రాజభాష కావడం ప్రధాన కారణంగా వివరించారు. కాని ఎందరో కవులు అపురూపమైన, అజరామరమైన ఎన్నో రచనలను చేశారని, వారందరిని ఈ సభలో కొనియాడారు.

తెలంగాణలో వెలువడిన పత్రికలను, వాటి ప్రత్యేకతలను వివరించారు. గోలకొండ, తెనుగు, నీలగిరి, సుజాత వంటి పత్రికల కృషిని వివరించారు. ఆంధ్రనగరమైన హైదరాబాద్‌లో తెలుగు భాష అజ్ఞాతవాసం చేయవలసి వచ్చిందని ఎంతగానో వాపోయారు. జిల్లాలలో పల్లెటూర్లల్లో తెలుగు సజీవంగా ఉన్నందుకు సంతోషించారు. ఈ సందర్భంగా కవులకు, ముఖ్యంగా పత్రికా రచయితలకున్న సామాజిక దృక్పథం చాలా గొప్పదని వివరించారు.

సమ్మేళనం కోసం ఏర్పాటయిన వేదికను మతోన్మాదులు తగులబెట్టి బూడిదచేశారు. సురవరం ప్రతాపరెడ్డి, రామానుజరావు ఎంత మాత్రం భయపడకుండా ఆ బూడిద కుప్పమీదనే కవిసమ్మేళనం నిర్వహించారు. దాశరథి తన కవితా గానంతో ఆ వేదికపై గర్జించారు. తరువాత సంవత్సరాలలో దాశరథి కవితాసంకలనం 'అగ్నిధార'కు రామానుజరావు ఆవేశపూరితమయిన పీఠిక రచించారు. 1945లో వరంగల్లు వచ్చిన నిజామ్ రాజ్యం ప్రధానమంత్రి సర్ మీర్జా ఇస్మాయిల్‌ను శబ్దానుశాసనాంధ్ర భాషానిలయంలోనికి ఆహ్వానించి ఆయన మెప్పుపొందిన సాహసవంతుడు రామానుజరావు. మతోన్మాదుల అమానుష హత్యాకాండతో మొత్తం తెలంగాణం, ముఖ్యంగా వరంగల్లు ఒక అగ్నిగుండంగా మారినప్పుడు, 1946లో వరంగల్లు నడిబొడ్డునుంచే రామానుజరావు 'శోభ' మాసపత్రికను ప్రచురించడం మరో సాహసం.

ఏబది సంవత్సరాల సామాజిక, సారస్వత సేవామయ జీవితంలో రామానుజరావు ఎన్నో సవాళ్లను, సమస్యలను సాహసవంతంగా ఎదుర్కొని సఫలీకృతులయినారు. సారస్వత, సాంస్కృతిక, విద్యా, వైజ్ఞానిక రంగాలలో ఆంధ్రసారస్వత పరిషత్తు ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, అధ్యక్షులుగా, మూడు పర్యాయాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం తాత్కాలిక వైస్ ఛాన్సలర్‌గా, రాజ్యసభ సభ్యులుగా, ఇతర అనేక సంస్థల మార్గదర్శిగా రామానుజరావు విజ్ఞానజ్యోతులు వెలిగించారు. హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయం స్థాపనలో, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం విస్తరణలో, అధ్యక్షులుగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పటిష్టతలో, హైదరాబాదులో మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో, 1962లో రవీంద్రనాథ్ టాగోర్, మహాకవి గురజాడ శతజయంతి ఉత్సవాల నిర్వహణలో రామానుజరావు ప్రముఖ పాత్ర నిర్వహించారు. అంజుమనె తరఖి ఉర్దూ ప్రముఖుడయి రామానుజరావు ఉర్దూ విద్యాసంస్థల ఉన్నతికి, ఉర్దూ భాషాభివృద్ధికి అపార కృషి జరిపారు. ఉర్దూ భాషలో రామానుజరావు తెలుగు సారస్వత చరిత్ర రచించారు. హైదరాబాద్ రాష్ట్రంలో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం కైవసం చేసుకోవడానికి వేసిన పథకాన్ని రామానుజరావు కన్వీనరుగా ఏర్పడిన కమిటీ తీవ్రంగా ప్రతిఘటించి విజయం సాధించింది. రామానుజరావు కార్యదర్శిగా ఏర్పాటయిన మరో కమిటీ ఉస్మానియా విశ్వవిద్యాలయం కోర్సులలో తెలుగు భాషను ప్రవేశపెట్టడానికి కృషి జరిపి విజయం సాధించింది. తెలంగాణ విద్యా, వైజ్ఞానిక, సారస్వత వికాసంలో రామానుజరావు నిర్విరామ కృషితో నిర్వహించిన పాత్ర మరువలేనిది. 1993 జూన్ 8వ తేదీన, 76వ ఏట, హైదరాబాద్ నగరంలో దివంగతుడయిన రామానుజరావు చిరస్మరణీయుడు.

ఉర్దూపై సంస్కృత భాషా ప్రభావం :

ఈ ప్రసంగ వ్యాసం 13మే 1977 నాడు రేడియోలో ప్రసారమైంది. 14వ శతాబ్దిలో గోలకొండ, బీజాపూర్ రాజుల ఆదరణలో ఉర్దూ చాలా అభివృద్ధి చెందింది. అప్పటి రాజభాషయైన ఫారసీగాని, విద్వాంసుల భాషయైన సంస్కృతముగాని సైనికులకు తెలియనందువల్ల వీరి మధ్య వ్యవహారభాషగా ఉర్దూ రూపొందింది. అందుకే దీన్ని 'లష్కరి' (సైనిక కంటోన్మెంట్ భాష) అని కూడా పిలుస్తారు. సంస్కృత భాష నుండి ఉర్దూలోకి వెళ్ళిన అనేక భాషా పదాలను దేవులపల్లివారు ఈ వ్యాసంలో వివరించారు.

ఉదా : పితృ – ఫిదర్

ఫల – ఫల్

జల – జల్ మొదలగునవి ఇంకా ఎన్నో ఉన్నాయి.

కాళిదాసు రచించిన 'విక్రమోద్వశీయం' నాటకాన్ని మహమ్మద్ అజీజ్ మీర్జా 1907లో ఉర్దూ భాషలోకి అనువాదం చేశారు. ఈ విధంగా తెలుగు, సంస్కృత గ్రంథాలు ఉర్దూలోకి అనువాదమయ్యాయి. ప్రేమచంద్, బ్రిజ్ నారాయణ్ చకో బస్త్, కిషన్‌చందర్, ఉపేంద్రనాథ్, దేవేంద్ర సత్యార్థి మొదలైన వారి గ్రంథాలనేకం తెలుగులోకి అనువాదం అయ్యాయి.

ఉర్దూ భాషకు సేవ చేసిన తెలుగువారు :

ఈ ప్రసంగం 14 అక్టోబర్ 1977 నాడు రేడియోలో ప్రసారమైంది. ఈ ప్రసంగంలో తెలుగువారు ఉర్దూభాషకు చేసిన సేవను రామానుజరావుగారు వివరించారు.

రాజరాజేశ్వరరావు నలభై గ్రంథాలను ఉర్దూలో వ్రాసినారు. 1895 – 1935 మధ్యలో ఉర్దూ, ఫారసీ, ఫారసీ – ఉర్దూ, అరబ్బీ, ఉర్దూ ఫారసీ, ఉర్దూ, అరబ్బీ, ఫారసీ నిఘంటువులు వచ్చాయి. 1887లో ఉర్దూ, అరబ్బీ, ఫారసీ, సంస్కృతాంగ్ల భాషలలోని సమానార్థక పదాలను చేర్చిన నిఘంటువును గద్వాల మహారాణిగారు ప్రకటించారు. విజయనగర సంస్థానాధిపతులు ఆనందగజపతిగారు దానిని అచ్చువేయించారు. వీరు 'ఆస్గర్' అనే కావ్యం రాసినట్లు తెలుస్తున్నదని చెప్పిన దేవులపల్లివారు ఇటు చరిత్ర పరిశోధనను వివరిస్తూనే నిఘంటువుల ఆవశ్యకతను కూడా తెలియజేశారు.

డా॥ జీనత్, కొండా వెంకట రంగారెడ్డి, మాడేట రామప్ప, దాశరథి, సి.నారాయణరెడ్డి, కె.గోపాలకృష్ణారావు వంటివారు అనేక పుస్తకాలను తెలుగు నుండి ఉర్దూలోనికి, ఉర్దూ నుండి తెలుగులోనికి అనువాదాలు చేశారు.

తెలుగు సాహిత్యానికి మహమ్మదీయులసేవ.

ఇది రేడియో ప్రసంగం. 16 ఏప్రియల్1978 నాడు ప్రసారమైంది. దీనిలో కులాలకు, మతాలకు అతీతమైనది సాహిత్యమని దేవులపల్లివారు వివరించారు. భారతీయ భాషలలో తెలుగు రెండవ స్థానంలో ఉంది. "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని కొనియాడబడింది.

బ్రౌన్ నుండి కుతుబ్‌షాహీల వరకు చేసిన సాహిత్య కృషిని ఈ ప్రసంగం వివరించింది. అమీన్‌ఖాన్‌కు పొన్నగంటి తెలుగన్న తన 'యయాతి చరిత్ర'ను అంకితమిచ్చాడు. ఉమర్ అలీషాగారు 'మణిమాల' పేరుతో నాటకం రాశారు. ఉమర్‌ఖయాంను తెలుగులోకి అనువదించారు. ఖాసీంగారు, షేఖ్‌దావూద్‌గారు, శ్రీమతి

1921లో తెలంగాణాలోని తెలుగు వారందరిని ఏకం చేసే గొప్ప సంఘటన జరిగింది. హైదరాబాదులో కార్వే పండితుని అధ్యక్షతను జరుగుతున్న సభలో తెలుగు భాషకు జరిగిన అవమానానికి ప్రతిఘటనగా 'ఆంధ్రజన సంఘం' స్థాపించబడినది. ఈ సంఘం తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసింది. క్రమక్రమంగా ఈ సంఘమే ఆంధ్రోద్యమంగా బలపడింది. దీని స్థానంలోనే 1943లో మరో సంస్థ వచ్చింది అదే ఆంధ్రసారస్వత పరిషత్తు. ఇది ఆంధ్ర జనసంఘం ఆశయాలతోనే పని చేసింది. 1900 నుండి 1950 వరకు జరిగిన గ్రంథాలయోద్యమాన్ని గురించీ, 1 నవంబర్ 1956 నాడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడు వరకు తెలంగాణలో వచ్చిన సామాజిక మార్పుల క్రమాన్నీ ఈ సభలో దేవులపల్లివారు వివరించారు.

తెలుగు సాహిత్యం :

ఈ వ్యాసం నల ఉగాది ప్రత్యేక సంచికలో ప్రచురితమైనది. తెలుగు సాహిత్యం ఎప్పుడు మొదలైనది? అన్న ప్రశ్నకు జవాబుగా దేవులపల్లి రామానుజరావుగారు ఈ వ్యాసాన్ని రాశారు. తెలుగు ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది. మూలద్రావిడ భాష నుండి ఏవిధంగా విడివడి అభివృద్ధి చెందినదో ఇందులో తెలిపారు. క్రీ.శ. 6, 7వ శతాబ్దాల కాలంలోని శాసనాలలో మనకు దొరికిన పద్యాలను, పదాలను వివరించారు. దీని ద్వారా తెలుగుభాష ప్రాచీనతను నిరూపించే గట్టి ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నం ద్వారా తెలుగు మాట్లాడేవారిలో స్వాభిమానాన్ని, తెలుగు వారంత ఒక్కటే అనే భావనను మేల్కొలిపారు.

రామానుజరావుగారు 11వ శతాబ్దం – నన్నయ్య కాలం – నుండి 13వ శతాబ్దం – ఎర్రన కాలం – వరకు సంస్కృతిపరంగా, భాషాపరంగా జరిగిన పరిణామ క్రమాన్ని ఈ వ్యాసంలో చక్కగా వివరించారు.. 11వ శతాబ్ది నుండి 19వ శతాబ్దము వరకు ఫ్రెంచి భాష, సాహిత్యములకు జనులలో ఉన్న స్థానాన్ని 16, 19 శతాబ్దాల మధ్య తెలుగు భాష అందిపుచ్చుకున్నదని వివరించారు.

1775 నుండి 1875 వరకు తెలుగు సాహిత్య చరిత్రలో క్షీణయుగమనుటకన్న సుషుప్తి యుగమనుట మంచిదని, 1875 తరువాత తెలుగు జాతియందు, సాహిత్యమందు నూతన చైతన్యం వచ్చిందని దేవులపల్లివారు వివరించారు.

తెలుగు భాషపై ఫారసీ, ఉర్దూల ప్రభావం :

ఈ వ్యాసం రేడియో ప్రసంగం. ఇది 8 జూన్ 1976 నాడు ప్రసారమైంది. మహమ్మదీయుల దండయాత్రల మూలంగా భారతదేశానికి వారి భాషలు వలస వచ్చాయి. అలా వచ్చిందే ఫారసీభాష.

తెలుగుకు, సంస్కృత భాషకున్న సంబంధం అతి పురాతనమైనది. ఫారసీ, సంస్కృతాలు ఏక కుటుంబానికి చెందిన భాషలు. ఫారసీ, అరబ్బీ, సంస్కృతాలతోపాటు ఇతర భారతీయ భాషల ప్రభావంతో 'ఉర్దూ' భాష రూపొందిందని రామానుజరావుగారు తెలిపారు. ఇది రేఖ్తాగా ప్రారంభమై హిందూస్థానీగా నామాంతరం చెంది, నెమ్మదిగా ఉర్దూగా పరిణమించింది. ఉర్దూకు జన్మస్థానం దక్కన్ అని బలంగా ఉన్న ఒక అభిప్రాయాన్ని తెలిపారు.

మహమ్మదీయ రాజుల పాలన వల్ల తెలుగు భాషలో అనేక ఉర్దూ, ఫారసీ భాషాపదాలు చేరాయి. దీని ద్వారా సమాజంలోను, సంస్కృతిపైన ప్రభావం పడిందని దేవులపల్లివారు తెలిపారు. కవులు కూడా తమ రచనలలో యథేచ్ఛగా 'ఉర్దూ' పదాలను వాడారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని ఆస్థానకవిగా నియమించిందని, ఆంధ్రభాష ఉన్నంతవరకు విశ్వనాథ సత్యనారాయణగారు ఉంటారని రామానుజరావుగారు వివరించారు. వీరి రచనల ప్రభావం రచయితల మీద అతిబలంగా పడిందని ఉదహరించారు.

వృత్తి పదకోశాల నిర్మాణావశ్యకత

ఇది రేడియో ప్రసంగం. 17నవంబర్,1976 నాడు ప్రసారమైంది. దేవులపల్లివారు పదకోశాల నిర్మాణ ఆవశ్యకత నేటి సాహిత్యరంగానికి అత్యవసరమని వివరించారు.

ముఖ్యంగా వృత్తిపనులు, వాటికి సంబంధించిన పదాలు కనుమరుగవుతున్న ఈ తరుణంలో వాటికి సంబంధించిన పదకోశాలు తయారు చేయాలన్నారు. శాస్త్ర, సాంకేతిక 'వ్యవసాయ' ప్రాంతాలవారీగా పదకోశ నిర్మాణం జరగాలన్నారు. నూతన పద సృజన వేగవంతం కావాలి, లేనిచో భాష కుంచించుకుపోతుంది. అనేక ఇతర భాషాపదాలు చేరడం వల్ల అసలైన భాష కనుమరుగవుతుందన్నారు. భాషలోని మాధుర్యం, నుడికారం, యాస మొదలైనవి పోయి సరికొత్త సంకర, అయోమయ భాష పుడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

దేవులపల్లి రామానుజరావుగారి సాహిత్యోపన్యాసాలు నాటి సాంఘిక, సామాజిక, భాషా, సాహిత్యాంశాలను వివరిస్తూనే నేడు మనం అనుసరించవలసిన, చేయవలసిన పనులను ఉద్బోధిస్తున్నాయి. ముందుతరాలకు మనం అందించవలసిన సాహిత్య సంపద ఏమిటో గుర్తించుమంటున్నాయి.

దౌలత్‌బేగం వంటి వారెందరో తెలుగు భాషకు సేవచేశారు. ఖురాన్‌కు మౌలానా అబుల్ కలాం అజాద్‌గారి వ్యాఖ్యానాన్ని తెలుగులో అనువాదం చేశారు. ఈ విధంగా మతవైషమానలు ప్రజలలో ప్రబలకుండా కాపాడినారు.

నల్లగొండ జిల్లా రచయితల సభల ప్రారంభోపన్యాసం.

రామానుజరావుగారు 1976 మేలో ఈ ఉపన్యాసం చేశారు. ఈ ప్రసంగంలో రచయితల సభలు అత్యవసరమని, జాతీయ సమగ్రాభివృద్ధికి ఈ కార్యక్రమాలు దోహదపడుతాయని వివరించారు. నల్లగొండ జిల్లాలో సాహిత్యచైతన్యం బాగున్నదని ప్రశంసించారు.

సర్వజ్ఞసింగ భూపాలుడు రసార్ణవసుధాకరానికి, మాధవరావు రమణీయం పేరుతో రామాయణానికీ వ్యాఖ్యానాలు రచించారని, ఇటువంటి మహనీయులు నల్లగొండలో ఉన్నారన్నారు. నా అభిప్రాయాలను మీమీద రుద్దడం నా అభిమతం కాదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రచయితలు వేగం పుంజుకోవాలని కోరారు. జనం నాడి పట్టినవాడే రచయిత అని తెలిపారు. స్వేచ్ఛను గూర్చి మాట్లాడే రచయితలలో అనేకులు రాజకీయ వ్యవస్థలోని వందిమాశధులకు ఏమాత్రం తీసిపోరని వివరించారు. చాలామంది అవకాశాలకు బానిసలని తెలిపారు. రచయితలు, కవులు ప్రజల పక్షం నిలిచి పోరాడాలన్నారు.

కడప జిల్లా రచయితల సంఘం

18నవంబర్,1977 నాడు కడపజిల్లా రచయితల సంఘం నాల్గవ మహాసభలు జరిగాయి. ఈ సభలో ప్రారంభోపన్యాసం దేవులపల్లి రామానుజరావుగారు చేశారు. దానిలో కడపజిల్లా విశిష్టతను తెలిపారు. 6వ శతాబ్దం నాటి శాసనాలను గురించి వివరించారు. ప్రౌఢదేవయలు, బుక్కరాయులు వంటివారు పాలించిన నేల ఇది అని తెలిపారు. కవిచక్రవర్తి రామరాజభూషణుడి పేరుతో జరుగుతున్న సాహిత్యవేదికను గూర్చి వివరించారు. మనం చేస్తున్న రచనలు ఎంతవరకు దేశాభివృద్ధికి, లోకకళ్యాణానికి ఉపయోగపడుతున్నాయో ఆలోచించాలన్నారు.

గాంధీజీ సారస్వతమూర్తి

3అక్టోబర్, 1977 నాడు గాంధీజయంతి సందర్భంగా జరిగిన కవిసమ్మేళనంలో దేవులపల్లివారు అధ్యక్షోపన్యాసం చేశారు. ఇది కృష్ణాజిల్లా అవనిగడ్డలో జరిగింది. "నా 50 వేల సైన్యం కన్న మహాత్ముడు అతి శక్తివంతు"డని అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్‌మౌంట్ బాటన్ అన్నాడన్నారు. అటువంటి మహాత్ముని గురించి అనేక విషయాలు దేవులపల్లివారు వివరించారు. ఈ సందర్భంగా తుమ్మల సీతారామమూర్తిగారి గురించి, వారి రచనల గురించి తెలియజేశారు.

నే నెరిగిన అనంతకృష్ణ శర్మగారు

1977లో ఈ వ్యాసం వచ్చింది. దీనిలో దేవులపల్లివారు అనంతకృష్ణ శర్మగారు చేసిన సాహిత్య సేవను, భాషాసేవను, వారి అవిరళ కృషిని వివరించారు. తనకు అనంతకృష్ణ శర్మగారితో ఏర్పడిన స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. "ఒక్కమాటలో చెప్పాలంటే విద్వన్మణి మండలిలో దివ్యమణి అనంతకృష్ణ శర్మగారు" అని మురిసిపోయారు.

నా దృష్టిలో విశ్వనాథ సాహితీ వ్యక్తిత్వము

మే1978లో విశ్వనాథ సాహితీ సంచికలో కాకతీయ విశ్వవిద్యాలయం వారు ఈ వ్యాసాన్ని ప్రచురించారు. నవలా రచయితగా, నాటక కర్తగా, కథానికా రచయితగా, విమర్శకుడిగా, ఉపాధ్యాయుడిగా, ఉపన్యాసకుడిగా వాఙ్మయరంగంలో విశ్వనాథ వారు సాధించక విడిచిపెట్టిన ప్రక్రియ లేనేలేదని దేవులపల్లివారు కొనియాడారు.

వారు పద్యరచన ప్రారంభించిన రోజుల్లో తెలుగునాట భావకవిత్వ ధోరణులు రెక్కలు విప్పుకొని విహరిస్తున్నాయి. భావకవిత్వంలోని పలు కీలకమైన అంశాల్లో ఒకటి గతవైభవ స్మృతి. పారతంత్ర్య శృంఖలాల్లో మగ్గిపోతున్న భరతజాతిని మేల్కొలిపే క్రమంలో మన పూర్వుల ఘనతను కీర్తించి స్ఫూర్తి నందించే దిశగా భావకవిత్వం సాగింది. మన సంస్కృతీ వైశిష్ట్యాన్ని, మన జాతివీరుల త్యాగాలను గుర్తుచేస్తూ లోకానికి కొత్త ఊపిరి లూదాలన్న లక్ష్యంతో ఎందరెందరో భావకవులు తమ తమ కవిత్వాలను ప్రజా పక్షం చేస్తున్నారు. ఆ కాలంలోనే కవిత్వరంగంలో అడుగుపెట్టిన శ్రీ రావు గారు తమ కవితా సంపుటిలో నాటి ఓరుగల్లు దయనీయస్థితిని కళ్ళకు కట్టిస్తూనే ఒకనాటి వైభవ స్థితిని వర్ణిస్తూ దాని ఔన్నత్యాన్ని కీర్తించారు. ఇట్లాంటి పలు ఖండికలు యీ "పచ్చతోరణం"లో చోటు చేసుకోవడం వారికి భావకవిత్వంపై ఉన్న మక్కువను, దాని ప్రయోజనంపై ఉన్న గురుత్వాన్ని తెలుపుతున్నాయి. కాకతీయుల నాటి పరిపాలనా విధానము నాటి కాలాన్ని స్వర్ణయుగం చేసింది. ప్రసిద్ధ పరిపాలకులు పుట్టిన నేల, వీరమూర్తుల పుట్టిల్లు, విద్యానాథుని వంటి ఆలంకారికునికి జన్మనిచ్చిన నేల, తిక్కన మహాకవి తన మహాభారతాన్ని అధికారానికి దూరమైన తమ ప్రభువును సింహాసనస్థుని చేసిన సంఘటన ఇక్కడే చోటుచేసుకున్నాయి. పలు ప్రక్రియల్లో ప్రథమునిగా కీర్తినందిన పాల్కురికి సోమనాథునికి, ప్రతి తెలుగువాని నాలుకపై నర్తించే మందార మకరంద ధారా సదృశాలైన పద్యములు అందించిన పోతన్న వెలసిన పుణ్యభూమి. ఇంతటి మహోన్నత చరిత్ర నేపథ్యం కలిగిన ఈ "ఓరుగల్లు" స్మృతి నాటి, నేటి పాఠకులకొక స్ఫూర్తి.

ఈ లఘుకావ్యంలోనే రామానుజరావుగారు భారతీయ సమాజంలోని అన్ని కోణాలనూ దర్శింపజేశారు. ఆనాటి స్వాతంత్ర్యోద్యమం దేవులపల్లివారిలో ఒక నూత్న ఉత్తేజాన్ని కలిగించింది. స్వాతంత్ర్యోద్యమ రథసారథియైన గాంధీ మహాత్ముని పై వారికి గొప్ప గౌరవం. అందుకే "మహాత్ముడు" అనే ప్రత్యేక శీర్షికతో గాంధీజీ ఘనతను తెలియజేస్తూ మన జాతి బానిసత్వంలో పడిపోవడానికి విచారిస్తూ

పాశ్చాత్య సంస్కృతీ ప్రాభవంబున గదా
మన పరిశ్రమలెల్ల మంట గలిసె
పరదేశపాలన భాగ్యంబునన్ గదా
మన విభేదంబులు ఘనములయ్యె
ఆంగ్లేయ రాజ్యంపుటండను మనవారు
పౌరుషంబెరుగని పందలైరి
పారతంత్ర్యము మెక్కు భారతీయులు నేడు
కూటికి గతి లేక కుములుచుంద్రు

ఇంకనెన్నాళ్ళు భరియింతు మీ విదేశ
పాలనము బుద్ధివచ్చెను చాలునింక
చెంపలను గొట్టుకొని చెంత జేరినాము
నీదు సారథ్య సౌభాగ్య మాదరింప

అని మనవాళ్ళ బాధలను బాపి పరాయి ప్రభుత్వంపై పోరాడే నిమిత్తం ఉద్యమసారథిగా రమ్మని మహాత్ముని అర్థించిన కవి వీరు.

పచ్చ పచ్చని పద్య దీధితులు

- గన్నమరాజు గిరిజా మనోహరబాబు

'ఆంధ్ర నగరీయని' అల్లారు ముద్దుగా
  పిలిచె విద్యానాథుడెలమి నీమె
అల్లుని స్వేచ్ఛకై నెల్లూరి నెఱజాణ
  పఠియించె నిచటనే భారతంబు
జాను తెనుంగున శైవ ప్రబంధముల్
  మొలకెత్తి యిచటనే మొగ్గదొడిగె
సుందర మందార సుమదామమొక్కటి
  పోతన గ్రుచ్చె నీ పొలమునందు

ఆర్ద్రహృదయాన నెందరో ఆంధ్ర కవులు
ఆలపించిరి యిచటనే ఆత్మగీతి
తలచినంతనె మేనెల్ల పులకరించు
అక్కటా! నాటి శోభ యేమాయె నేడు

(పచ్చతోరణము - దేవులపల్లి రామానుజరావుగారు)

రామానుజరావుగారి ఈ పద్యం తన స్వస్థలమైన ఓరుగల్లును గురించే అయినా ఇది మొత్తం తెలంగాణా ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే పద్యం.

కీ.శే. దేవులపల్లి రామానుజరావు గారు తెలుగు నేలపై వెలిగిన తెలుగు తేజం. ఒక గొప్పపాలనాదక్షునిగా, శక్తివంతమైన రచయితగా పాఠకులందరికీ పరిచితులే. కాని వారు తమ కలాన్ని కవిత్వం దిశగా కూడా సారించి ఒక చక్కని పద్యకావ్యాన్ని కూడా అందించారు. దానికి "పచ్చ తోరణం" అని పేరు పెట్టడంలోనే గొప్ప ప్రతిభ ప్రదర్శించారు. లోకమంతా పచ్చగా ఉండాలన్న కాంక్ష మాత్రమే గాకుండా, ఇంటికి పచ్చతోరణాన్ని అలంకరించడం శుభప్రదం. మానవాళికి శుభం జరగాలన్న గాఢమైన ఆకాంక్షతో కలంపట్టిన దేవులపల్లి రామానుజరావుగారు తొట్టతొల్త అందించిన కవితల ఇక్షుఖండం "పచ్చతోరణం" కావ్యం.

వారు రచించిన పలు గ్రంథాలలో పద్యకవితా రచన ఇదొక్కటే కావడం మరో విశేషం. కవికి ఉండవలసిన లోకరీతి, లోకనీతి పుష్కలంగా ఉన్న రామానుజరావుగారు ఒక్కకవితా సంకలనంతోనే కవిత్వరంగం నుంచి నిష్క్రమించి, విస్తృతమైన సాహితీ సేవారంగానికి అంకితమై సాహితీ ప్రియంభావుకులకు ఏడుగడగా నిలిచిపోవడం తెలుగు సాహితీప్రియులు చేసుకున్న అదృష్టం.

అని ప్రశ్నించడం కవిలోని మానవీయకోణాన్ని ఆవిష్కరిస్తూ ఉంది. విభజించి పాలించడంలో నేర్పరులైన ఆంగ్లేయులు మన దేశంలో హిందూ ముస్లిం భావాలను రెచ్చగొట్టి విభజించే ప్రయత్నం చేయడం భారతీయుల పాలిటి శాపంగా మారింది. అందుకే

భరతజనయిత్రి సంతోష భరితగాగ
హిందు ముస్లిములనెడి భేదంబులేక
భారతీయులమేమని పలుకజాలు
భాగ్యమది యెన్నడేని సంప్రాప్తమగునె?

అని వేదన చెందారు. సోదర భావం దెబ్బతిని భారతీయుడనే భావానికి దూరమై నిరంతరం హింసలో కాలం గడుపుతూ మతకలహాలను సృష్టిస్తున్న ఈ దేశప్రజలలో భారతీయులమనే భావం ఎప్పుడొస్తుందో నన్న ఒకానొక నైరాశ్యం కవిలో కనిపిస్తుంది. నాటి దేశస్థితి యొక్క దారుణ దృశ్యాన్ని వీరి పద్యాలు సాక్షాత్కరింపజేస్తున్నాయి.

దేశం పట్ల నిబద్ధత కలిగిన దేవులపల్లి రామానుజరావుగారి మూర్తిమత్వానికి దర్పణం పట్టే కవితాసంపుటి "పచ్చ తోరణము".

దేశమే నీవుపాసించు దేవదేవి
అవనియంతయు ప్రేమమయంబునీకు
మధుర మధురము తెలుగు నీ మాతృభాష
ధన్యుడవు నీవు నీ జన్మధన్యమయ్యె.

ఈ పద్యమొక్కటి చాలు రామానుజరావుగారికి తన జన్మభూమి పైనున్న మక్కువ, తన మాతృభాషపై ఉండే మమకారం ఎంత గాఢమైనదో తెలుసుకోవడానికి దేశాభిమానమంటే దేశప్రజల పై మమకారం. ఆ మమకారం పుష్కలంగా కలిగి ఉన్న ఈ కవి తన కవితా సంపుటిలోని అత్యధిక ఖండికలలో దానిని గురించే చెప్పడం గమనార్హం.

కేవలం దేశభక్తికి సంబంధించిన కవితలు మాత్రమే గాక కాపుకన్నె వంటి పలు కవితలు వారిపై భావకవిత్యోద్యమ ప్రభావాన్ని తెలుపుతూ వెలుగుతున్నాయి. ఆంధ్ర భోజుడుగా కీర్తినందిన సాహితీ సమరాంగణ సార్వభౌముని ఆముక్తమాల్యద. కావ్యాన్ని ఒక ఖండికలో నిక్షేపించి ఆ కావ్య సౌరభాన్ని పాఠకుల గుండెల్లో గుబాళింపచెయ్యడం పచ్చతోరణములోని మరో విశేషం. దేశ భాషలలో తెలుగు లెస్స యైనదిగా ప్రశంసించిన ఆ రాయలవారి తెలుగు కావ్యంలోని 'లెస్స' దనాన్ని ఘనంగా అక్షరబద్ధం చేశారు రామానుజరావుగారు.

రాయప్రోలు సుబ్బారావుగారు, పింగళి లక్ష్మీకాంతంగారు, వేలూరి శివరామశాస్త్రి గారు మొదలైన సాహితీ ప్రముఖులు దేవులపల్లివారి కవిత్వపు ఘనతను గుర్తించి ప్రశంసించడం వారిలోని "కవి"కి ఘనమైన పట్టాభిషేకం. కవిత్వ మర్మాలు తెలిసిన మహాకవుల మెప్పుదల పొందిన కీ.శే.దేవులపల్లి రామానుజరావుగారు కవితా వ్యవసాయాన్ని చాలించుకొని తమ దృష్టిని తెలుగు సాహిత్యసేవ దిశగా మళ్ళించడం ఒక విధంగా ఉత్తమ కవితారంగానికి నష్టదాయకమే అయినా, విమర్శరంగంలో, నిర్వహణా రంగంలో తమదైన ముద్రవేసి భాషా యోషకు వారందించిన కానుకలు అజరామరాలు. ఆంధ్ర సారస్వతపరిషత్తు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీల ద్వారా తమ జీవితకాలమంతా తెలుగు భాషకే ముడుపుకట్టి సేవచేసిన శ్రీ దేవులపల్లి రామానుజరావుగారి శతజయంతి ప్రతి తెలుగువారికి గొప్ప స్ఫూర్తినిస్తుందన్నది తిరుగులేని సత్యం.

చీర సింగారములు జేసి సిగ్గువీడి
గొప్ప పదవులయందున గుల్కికూయు
పురుష భామామణుల యింటి తరుణులందు
ఖడ్గతిక్కన భార్యలొక్కరును లేరె?

అని చురకలు కూడా అంటించారు. జాతి స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేయవలసిన సమయంలో నిస్తేజులై, స్ఫూర్తి లేనివారై ప్రవర్తించడం మన ధర్మంకాదన్న సత్యాన్ని బలంగా చెప్పారు. ఈ ఆంగ్లేయపాలన అంతమొందే వరకు విశ్రాంతి లేదంటూ

తెల్లవారల రాజ్యంబు తెల్లవాఱు
దనుక ఆకలిదప్పుల దలపలేము

అనడంలో వారిలోని స్వాతంత్ర్యకాంక్ష యెంతటిదో తెలుస్తున్నది.

21 ఖండికలతో పరమ రసవంతంగా ఉండి తెలుగు కవిత్వపు జిలుగులను వెదజల్లే యీ ఖండకావ్యంలో నాటి దేశస్థితి కళ్ళకు కట్టేరీతిలో దర్శనం యిస్తుంది. స్వాతంత్ర్యం యీ దేశానికి యెంత ముఖ్యమైనదో చెబుతూ

బహుళ దారిద్ర్య రోగంపుబాధ చేత
చివికి కృశియించి చీదర చెందియున్న
భారతీయుల దుస్థితి బాపుకొఱకు
అరయ స్వాతంత్ర్యమొక్కటే ఔషధంబు

అనే నిర్ణయానికి రావడం కవిలోని స్వాతంత్ర్య కాంక్షా బలిమిని తెలుపుతుంది.

సంఘసేవయే సర్వమని, దేశభక్తియే ధర్మమని
మాతృదేవికి ప్రాణ ధనముల నివాళులొసగిన
త్యాగమూర్తుల, కార్యశూరుల వీర గాథలు
కావ్యగానము చేయరమ్మా! కవీంద్ర

అంటూ కవుల కర్తవ్యాన్ని గుర్తు చేశారు. సంఘసేవ, దేశసేవ అతిముఖ్యమైన ధర్మాలుగా చెప్పి ఆ ధర్మాలకు కట్టుబడి మాతృదేవికి తమ జీవితాలను అంకితం చేసిన త్యాగమూర్తుల ఘనతను గానం చెయ్యడమే కవి కర్తవ్యంగా భావించడం ద్వారా దేవులపల్లి వారిలోని దేశభక్తి ద్యోతకమవుతుంది.

మానవత్వం మనిషి ప్రధాన ధర్మం. కాని మానవత్వాన్ని మంటగలిపి సమాజద్రోహులై మతకలహాల మారణకాండకు తెరయెత్తే వారిని గురించి చెబుతూ

నరులు మృగముల కన్న హీనస్థితి, తమ
మానవ ప్రేమయను మాట మంటగలిపి
మతము పేరిట జేసెడి మౌఢ్యములకు
చెదరి పోవక యుండునా హృదయమెట్లు?

నల్లగొండ గూర్చి అద్భుత ప్రసంగం చేసిన ఆ సభలో రావి నారాయణరెడ్డిగారు – దాశరథి, జి.కృష్ణ, కొండపల్లి శేషగిరిరావు, చీమకుర్తి, శ్రీ లక్ష్మణమూర్తి వంటి పెద్దలెందరో వుండి– ప్రసంగించి సమ్మానములందటం మరుపురాని సన్నివేశం. దీన్ని ఆనాడు పత్రికలు తలా ఒకరకంగా విశ్లేషించినాయి. వాటిని నేను రామానుజరావుగారికి చూపిస్తే – ఇది మన తెలుగువారి 'వార్తాహారత్వం' అని ఒక నవ్వు నవ్వినారు.

మరొకటి – సాహిత్య ఎకాడమి కార్యాలయంలో పాండురంగయ్యగారు, దేవేందర్‌గారే వుండేవారు. ఆ ప్రాంతానికి పనిమీద వెళ్లిన మేము వీరి దగ్గర కూర్చొని విశేషాలను తెలుసుకుంటూ విశ్రాంతి తీసుకునేవారం. ఒకనాడు రామానుజరావుగారు ఒక పెద్ద మనిషితో కటువుగా ఫోన్లో మాట్లాడుతూ – మీకు ఆ పద్ధతిలో బిల్లు ఈయబడదు. మళ్లీ సవరించి పంపండి – అన్నారు. ఇదంతా ఏమిటి అంటే ఢిల్లీలో వున్నత పదవిలో వున్న ఒక ప్రముఖ వ్యక్తి అప్పటికే హైదరాబాదులో వుంటూ – ఒకనాడు సాహిత్య ఎకాడమీ ఇ.సి. సమావేశానికి వచ్చి తాను ఢిల్లీ నుండి విమానంలో వచ్చి నగరంలోని ఒక హొటల్లో బస చేసినట్టు బిల్లు పెట్టినాడు. దాన్ని రామానుజరావుగారు చూచి "అయ్యా! మీరిప్పటికే ప్రభుత్వ అతిథి మర్యాదలతో వుండి, ఒక్క పూట ఎకాడమీ సమావేశానికి వచ్చి దీనికొరకే వచ్చినట్టు బిల్లు పెట్టడం – సరిగాదు. ఇది కూడా ప్రభుత్వధనం. మీకు కేవలం రూల్సు ప్రకారం ఒకరోజు మీటింగ్ ధనమేయిస్తాం" అనటం– అట్లే చెల్లింపు చేయటం వారికే చెల్లింది. వేరే వ్యక్తి ఆ సీటులో వుంటే 'దాసోహం' అనేవాడే కదా!

రామానుజరావుగారి 'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు' అనే పుస్తకాన్ని నేను (1983 ఆగస్టు మూసీ) సమీక్షిస్తే దాన్ని చదివి, ఎప్పుడో నేను కలిస్తే "నేను చెప్పని విషయాలు చాలా వున్నాయి. చెప్పి పెద్దల మనస్సును బాధింపచేయటం ఎందుకు? పునర్ముద్రణ జరిగితే చూద్దాం" అన్నారు. సారస్వత పరిషత్‌వారు 2015లో ఈ గ్రంథాన్ని పునర్ముద్రించినారేగాని మార్పుల చేర్పుల (అనుబంధంగా) పద్ధతిని వారు చేయలేదు.

కాళోజీ నారాయణరావుగారు తన 'నా గొడవ'లో 'దయ్యాలగూడెం రాముని తమ్ముడు. తమ్ముడు బోయాడు వట్టి నూకలకు' అని – రామానుజరావు – నూకల నరోత్తమరెడ్డిల మైత్రీబంధాన్ని వ్యంగ్యంగా చెప్పిన దాన్ని గూర్చి చాలా చక్కగా చెప్పేవారు. పర్సా వేంకటేశ్వరరావుగారు నల్లగొండ కలెక్టర్‌గా వుండి ఎంతో ప్రఖ్యాతులైనారు. ఆయన కవి. చక్కని పద్యరచయిత. వారిని గూర్చి మా నాయనగారు (రాఘవాచార్యులుగారు) ఏదో సందర్భంలో 'పరసాకుల వార్నిధి వెంకటేశ్వరా' మకుటంతో చెప్పిన పద్యాల్లో కొన్ని రామానుజరావుగారికి కంఠస్థంగా వుండేవి. పద్యాలశైలి ఆకర్షించి కలెక్టర్‌గారి ద్వారా వీటిని సేకరించినట్టు నాకు వారు చెప్పినా ఏ ఒక్క పద్యాన్ని గాని నేను రక్షించుకోలేకపోయినాను. ఆనాడు వెంకటేశ్వరరావుగారి ద్వారా మా నాయనగారి ప్రతిభను తెల్సుకున్న రామానుజరావుగారు ఎప్పుడైనా నన్ను నవ్వుతూ మీరు గొప్ప 'పండితపుత్రు'లనేవారు. అది వారి నిష్కర్ష. 'పద్యతోరణం' అనే గ్రంథం కావచ్చు ప్రాతముద్రణలో రామానుజరావుగారు పరసావారు కలిసి దిగిన ఫొటో కలది– మాయింట్లో వుండేది. దానిలోని పద్యాల్లో –

కాబోలు నియ్యది కాకతీయులొకప్డు

కరకు నెత్తుటికత్తి కడుగుచోటు... మొదలైనవి ఇప్పటికీ కాస్తా గుర్తులో వున్నాయంటే ప్రాథమిక దశలో మమ్ములను ఆకర్షించిన పద్యాల్లో ఇవి చేరినట్లేగదా!

నేను తెలిసిన రామానుజరావుగారు

– డా॥ శ్రీరంగాచార్య

'పూనియొకింత తెల్గునకు పుణ్యము చేయదొడంగిరేనియున్
ధ్యానము చేయుడీ సుమహితంబగు నామము పెక్కుసార్లు 'రా
మానుజ'యన్న మానమదమత్సరదూషితులైన వారికిన్
జ్ఞానమువచ్చు, స్వార్థమది చచ్చు, పవిత్రత హెచ్చుటబ్రమే' (ఉత్పల సత్యనారాయణాచార్యులు)

శ్రీ రామానుజరావుగారికి నేను 1969 సంవత్సరం నుండి పరిచయంలో వున్నాను. అప్పటికే పత్రికల్లో వచ్చే నా సాహిత్య వ్యాసాలను శ్రద్ధగా చదివి, ఎప్పుడైనా నేను వారిని దర్శించినప్పుడు వాటి బాగోగులను నిష్కర్షగా చెప్పేవారు. 1969–70 సంవత్సరం తెలంగాణ వుద్యమంలో తిరుగుతూ – ఉద్యమ సంబంధ వ్యాసాలను వ్రాస్తూ సమైక్యవాదులను విమర్శించే నా పద్ధతి వారికి నచ్చక వివిధ సందర్భాల్లో కటువుగానే మందలించిన 'వీరసమైక్యవాది' రామానుజరావుగారు. ఎందుకోగాని వారు క్రొత్తగా స్థాపించిన ప్రాచ్యకళాశాలలో అధ్యాపకునిగా నన్ను రమ్మంటే ఆనాటి నా పరిస్థితిలో వారి ఆదేశాన్ని కాదన్నందుకు కాస్తా 'గు(రు'గానే వుండేవారు. ఐనా సాహిత్య ఎకాడమీకి నా ద్వారా కొన్ని పుస్తకాల పరిష్కరణ బాధ్యతలప్పగించి – వాటిని సక్రమంగా – సకాలంలో నేను పూర్తి చేసినందుకు ఎంతో అభినందించి, ఆశీర్వదించిన దాని ఫలం – నేటికీ నేను సాహిత్య మార్గానుగామిత్వంలో వున్నాను. రామానుజరావుగారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ పదవులు నిర్వహించినప్పుడు రెండు పర్యాయాలు మా 'పాలెం ప్రాచ్యకళాశాల' జటిల సమస్యలను ప్రత్యక్షంగా తెల్పితే వెంటనే పరిష్కరించిన తీరు ఆ కళాశాల పురోభివృద్ధికి ముఖ్యకారణమైంది. దేవులపల్లి వారిని గూర్చి పెద్దలు ఎన్నో రీతుల వ్యాసాలు వ్రాస్తుంటారు. ఐతే వారి ధీరధిషణా రీతులు వ్యక్తం కావటానికి రెండు మూడు సన్నివేశాలను తెల్పుతాను.

శ్రీ బి.ఎన్.శాస్త్రిగారు నల్లగొండ మండల (జిల్లా) సర్వస్వాన్ని 9.4.1987 తేదీనాడు నల్లగొండలో ఆవిష్కరించే కార్యక్రమానికి రామానుజరావుగారు అధ్యక్షులు. గవర్నర్ కుముద్‌బెన్ జోషి గ్రంథావిష్కర్త. రామానుజరావుగారినీ, వారితోపాటు సభలో పాల్గొనే పెద్దల్లో ఒకరైన ఇరివెంటి కృష్ణమూర్తిగారినీ కార్లో తీసుకువచ్చే బాధ్యతను శాస్త్రిగారు నాకప్పగించినారు. సమావేశం ఉదయవేళలోనే ఏర్పాటు చేసినారు కాబట్టి మేము తొందరగానే బయలుదేరినా చౌటుప్పల్‌లో మా ప్రయాణ వాహనం మొరాయించడం వల్ల క్షుత్పిపాసాది బాధలనధిగమించి ఆలస్యంగా నల్లగొండ చేరినాము. అప్పటికే గవర్నర్‌గారి అధ్యక్షతన కార్యక్రమం జరుగుతుంటే కాసేపు చూచిన రామానుజరావుగారు – గవర్నర్‌తో ఇంగ్లీషులో మాట్లాడి ధష్టించి ఆమెను దించి తాను అధ్యక్షుడై గొప్పగా కార్యక్రమం నిర్వహించి,

రామానుజరావుగారి ఆత్మీయతా స్మృతులు

– ఆచార్య ఎస్వీ రామారావు

కీ.శే.దేవులపల్లి రామానుజరావుగారు సారస్వత సాంస్కృతిక మూర్తిగా నాకు ఎంత సుపరిచితులో, వ్యక్తిగతంగా అంత ఆత్మీయులు. ఆ ఆత్మీయత వల్లనే వారి కుటుంబంతో బాంధవ్యం కూడా ఏర్పడింది. వారి తమ్ముడు దేవులపల్లి ప్రభాకరరావుగారి భార్య నా శ్రీమతికి స్వయానా చిన్నమ్మ. వనపర్తి ప్రాంతంలో పేష్కారుగా పనిచేసిన సూగూరు కిషన్‌రావుగారి కుమార్తెల్లో పెద్ద కూతురు (శకుంతల)ను మా మామగారు సంబరాజు నరసింహారావుగారు, రెండవ అమ్మాయి సుశీలను, ఆమె అకాల మృతితో నాలుగవ అమ్మాయి ప్రమీలను మా గురువుగారైన కె.గోపాలకృష్ణారావుగారు, చివరి పుత్రికను (విమల) ప్రభాకరరావుగారు వివాహమాడారు. ఆవిధంగా సంబరాజు నరసింహారావు, కోవూరు గోపాలకృష్ణారావు, దేవులపల్లి ప్రభాకరరావు షడ్డకులైనారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యాలయ ఉద్యోగి ఆవంత్స కిషన్‌రావుగారు ప్రభాకరరావు – విమల సంబంధాన్ని కుదుర్చగా, మాటేటి రామప్పగారి ఆశీస్సులతో నేను, రామానుజరావు గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ పెళ్లి ఆల్వాల్ శ్రీ వేంకటేశ్వర స్వామి గుడిలో నిరాడంబరంగా జరిగింది. ఈ సందర్భంలోనే నారాయణగూడ న్యూసైన్స్ కాలేజీ వెనుక భవనంలో ఉంటున్న రామానుజరావుగారు మాకుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన విందు భోజనం నాకు బాగా గుర్తుంది.

మా కుటుంబ సభ్యులకు పరిషత్తు పరీక్షలతో గల సంబంధం ప్రస్తావన కూడా ఇక్కడ అవసరమే అనుకొంటాను. పరిషత్తు స్థాపన జరిగిన తొలి రోజుల్లోనే కేతేపల్లి గ్రామం (వనపర్తి జిల్లా పానుగల్లు మండలం)లో మా మామగారు పరిషత్తు పరీక్షా వ్యవస్థాపకులుగా కేంద్రాన్ని నిర్వహించారు. మా అత్త, చిన్నమ్మలు, గ్రామ వయోజనులు ఈ కేంద్రంలో ప్రాథమిక, మాధ్యమిక పరీక్షలు రాసి అక్షరాస్యులైనారు. ఇప్పుడు 90 ఏళ్ల వయసులో ఉన్న మా చిన్నమ్మ ఈ విషయాన్ని తరచుగా గుర్తు చేస్తుంది. నిజాం కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులుగా ఉన్న కె.గోపాలకృష్ణారావుగారు పరీక్షా పర్యవేక్షకులుగా ఈ కేంద్రానికి వచ్చేవారు.

నేను పుట్టి పెరిగిన వనపర్తి సంస్థానంతో కూడా రామానుజరావుగారికి గాఢమైన అనుబంధం ఉంది. సురవరం ప్రతాపరెడ్డిగారు గోలకొండ పత్రిక నుంచి తప్పుకొన్నాక (1947), అది వనపర్తి రాజా రామేశ్వరరావు యాజమాన్యంలోకి వచ్చింది. ఆయన బంధువులైన నూకల నరోత్తమరెడ్డిగారు పత్రిక సంపాదకులుగానే కాక పరిషత్తు అధ్యక్షులుగానూ కొనసాగారు. నూకలతో ఉన్న స్నేహం వల్ల కొంతకాలం రామానుజరావుగారే గోలకొండ పత్రిక సంపాదకీయాలు రాసేవారు.

రామానుజరావుగారు పాల్గొన్న ఎన్నో సభలకు నేను హాజరయ్యేవాణ్ణి. వారి ప్రసంగం – కదలిక వింత గొల్పేవి. పుట్టపర్తి వారిని గూర్చి అహోబిలం మఠంవారు ఒకస్మారక సంచికను (1991 మార్చినెల) వేస్తే దాంట్లో 'అసాధారణ ప్రతిభావంతుడు పుట్టపర్తి' అనే వ్యాసాన్ని ఏదో ఒకరకంగా వ్రాసి వి.పి.రాఘవాచార్యులవారికి చేరిస్తే వారూ నేనూ కలిసి దానికి మెరుగులుదిద్ది సంచికలో వేస్తే – దాన్ని చదివిన తరువాత వారు ఎంతో సంతోషించి "అచ్చం ఇది నా వచనమే" అన్న విషయం వారి మంచితనానికి నిదర్శనం.

ఇక రామానుజరావుగారు సంసారబంధాలకన్నా సాహితీ బంధాల్లోనే చిక్కుపడిన బక్క మనిషి గ్రంథాలయ, సాహిత్య, సాంస్కృతిక ఉద్యమాల సారథి. దాదాపు 30 పుస్తకాలను అంకితం పొందినాడు. ఎన్నో గ్రంథాలకు, సంచికలకు గొప్ప అభిప్రాయాలను వ్రాసినాడు. ఎప్పుడూ కూడా పొగడ్తలకు, పూలదండలకు, శాలువాలకు దూరంగా వున్న వ్యక్తిత్వం. ఆయన స్పర్శాసుఖం పొందని తెలుగు కలంధారులు లేరంటే అతిశయోక్తి గాదు. అక్షరకల్పవృక్షమైన ఈయనపైన అఖిలాంధ్ర కవులు వివిధ సాహిత్య ప్రక్రియల పక్షులవలె ఆ వృక్షం మీద వ్రాలి కలకలారావాలు చేసినవి. ఆయన సాలప్రాంశు సాహిత్యమూర్తి, తనపైన ఒకరి వ్రేలుపడని కర్పూరకళిక వంటివాడు. నిత్య చైతన్యమూర్తి. రామానుజరావుగారంటే సారస్వత పరిషత్తు, సాహిత్య ఎకాడమీ, ఇవి అభేదాలు. ఇంతటి వ్యక్తిత్వం గల వారిని మళ్లీ చూస్తామా!

'ఏతే సత్పురుషాః పరార్థఘటకాః స్వార్థం పరిత్యజ్య యే...' (పరోపకార పద్ధతి –4)

అని ఇటువంటి వారిని గూర్చే భర్తృహరి అన్నాడు.

'ఎంత వారినైన నెదిరించితివెకాని
పదవి నెంచి తలను వంచలేదు.
సాయపడుటెగాని సాయమ్ముకోరవు
కవుల పాలి కల్పకమ్ము నీవు' (దాశరథి)

వ్యాసం చదివి దగ్గరకు పిలిచి మెచ్చుకొన్నారు. సినారె పర్యవేక్షణలో 'తెలుగులో సాహిత్య విమర్శ – అవతరణ వికాసములు' అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టం పొందిన నా సిద్ధాంత గ్రంథం అచ్చయిన సందర్భంలో (1975) పరిషత్తు పక్షాన నా గ్రంథావిష్కరణ సభకు అధ్యక్షత వహించి సభను నిర్వహించారు.

రామానుజరావుగారు రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శిగా కూడా వ్యవహరించటం వల్ల, రవీంద్రభారతి ప్రాంగణంలోని కళాభవన్‌లో ఉన్న అకాడమీ కార్యాలయానికి కూడ వెళ్లి తరుచుగా కలుస్తుండేవాణ్ణి. బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్న సాహిత్య అకాడమీకి అనుబంధమైన సలహాసంఘంలో సభ్యుడిగా ఉండే అవకాశం (1979–83) కల్పించారు. అంతేకాదు – వారి ఆశీస్సులతో ఆంధ్రసారస్వత పరిషత్తు కార్యవర్గ సభ్యుడిగా, పరిషత్తు ప్రచురణల సంపాదకుడుగా నేటివరకూ కొనసాగుతున్నాను. పరిషత్తు రజతోత్సవ (1976), స్వర్ణోత్సవ (1994), సప్తత్యుత్సవ (2013) సంచికల్లోనూ, సాహిత్య అకాడమీ రజతోత్సవ సంచిక (తెలుగులో పరిశోధన–1983)లోనూ నా వ్యాసాలు ముద్రితమైనాయి.

రామానుజరావుగారి హయాంలో ప్రారంభమైన పరిషత్తుతో గల గాఢానుబంధం, పి.యు.సి. నుండి పి.హెచ్.డి వరకు ప్రత్యక్ష గురువైన ఆచార్య సి.నారాయణరెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్న తరుణంలో కూడా అలాగే కొనసాగుతున్నది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించి ప్రగతి పథంలో కొనసాగుతున్న సందర్భంలో తెలంగాణ సాహిత్య సదస్సుల్లోనూ, వ్యాస సంకలనాల్లోనూ ఆసక్తితో పాల్గొంటున్నాను. నా విమర్శ వ్యాససంపుటి (విమర్శక వతంసులు–2011) వారి సంపాదకత్వంలో పరిషత్తు ప్రచురణగా వెలువడింది.

సాహితీ చైతన్యమూర్తిగా, సంస్థానిర్వహణ దక్షులుగా బరంపురం నుంచి చెన్నపురి వరకూ గల తెలుగు సమాజానికి విశిష్ట సేవలు అందించిన దేవులపల్లి రామానుజరావుగారి ప్రతిభా పూర్ణతను ఎంత కొనియాడినా తక్కువే అవుతుంది. వారి శతజయంతి ఉత్సవ సందర్భంగా వారితో నాకు గల ఆత్మీయతా స్మృతులను స్మరించుకొనే అవకాశం కల్పించిన ఉత్సవకమిటీ కార్యవర్గానికి నా కృతజ్ఞతాభినందనలు.

రాజా రామేశ్వరరావుకు సంతానం లేకపోవడం వల్ల కృష్ణదేవరావును (ప్రస్తుతం నారాయణగూడలోని ఓరియంట్ లాంగ్‌మన్స్ ప్రచురణ సంస్థ యజమాని) దత్తత తీసుకొని మా స్వగ్రామం శ్రీరంగాపురంలోని రంగనాయకస్వామి క్షేత్రంలో దత్తత స్వీకార ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ మొ॥ దూర ప్రాంతాల నుండి పలువురు ప్రముఖులు అసంఖ్యాకమైన కార్లలో ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అలా వచ్చినవారిలో నాకు ఆప్తులైన రామానుజరావుగారు, మాజీ కేంద్రమంత్రి ఎస్.జయపాల్‌రెడ్డి (నిజాం కళాశాలలో నా సహాధ్యాయి) కూడా ఉన్నారు. ఉత్సవం చూద్దామని గుడికి వెళ్లితే వారిరువురూ నాకు ఎదురుపడి మీ ఇల్లు చూద్దామని మా ఇంటికి వచ్చి ఆతిథ్యం స్వీకరించారు. తర్వాత నేను వారి కారులోనే వనపర్తి వెళ్లి రాజభవనం ఆవరణలో ఏర్పాటుచేసిన రాజాగారి విందులో పాల్గొని తిరిగి వచ్చాను. రాజా రామేశ్వరరావు తమ ప్యాలెస్‌లోని గ్రంథాలయ భాండాగారాన్ని ఆంధ్ర సారస్వత పరిషత్తుకు విరాళంగా ఇచ్చారు. రామానుజరావుగారికి వనపర్తి రాజాగారితో గల అనుబంధం వల్ల వారి శతజయంతి ఉత్సవాలు నూత్నంగా ఏర్పాటైన వనపర్తి జిల్లా కేంద్రంలో కూడా జరుగటం సముచితమని భావిస్తున్నాను.

వైయక్తికమైన ఈ ఆత్మీయతా స్మృతులను అలా ఉంచితే, సారస్వత పరిషత్తుతో – దానికి కార్యదర్శి, అధ్యక్ష పదవుల్లో ఉన్న రామానుజరావుగారితో నాకు సుమారు ఆరు దశాబ్దాల సారస్వతానుబంధం ఉంది. 1960 ప్రాంతంలో నిజాం కళాశాల విద్యార్థిగా ఉన్నపుడు అంతర్ కళాశాల వ్యాసరచన పోటీలు కాలేజీ సమీపంలోని పరిషత్తు హాలులో జరుగుతుండేవి. వాటిలో నేను పాల్గొని బహుమతులు పొందాను. పరిషత్తు హాలు వెనుక ఉన్న ఆవరణలో ఏర్పాటైన సాహిత్య అకాడమీ, సారస్వత పరిషత్తు సభలకు తరుచుగా వెడుతుండటం వల్ల ఎందరో సాహితీవేత్తల ఉపన్యాసాలు వినే భాగ్యం నాకు లభించింది. రామానుజరావుగారి గదిలో రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, పుట్టపర్తి నారాయణాచార్యులు, మరుపూరి కోదండరామిరెడ్డి, గడియారం శేషశాస్త్రి మున్నగు మహానుభావులను దర్శించి సంభాషించే అదృష్టం కూడా దక్కింది.

రామానుజరావుగారితో నాకు సన్నిహిత పరిచయం ఏర్పడటానికి కారకులు పరిషత్తు కార్యదర్శిగా ఉన్న గడియారం రామకృష్ణశర్మగారు. పాలమూరు జిల్లా ప్రసిద్ధ అలంపూరు క్షేత్రోద్ధారకులైన శర్మగారు 1965లో వనపర్తి తాలూకా కేంద్రంగా నేను స్థాపించిన జిల్లా సాహిత్య సమితి 'జ్యోతిర్మయి'కి ముఖ్య హితవాదిగా ఉండి మా సాహిత్య కార్యక్రమాలను ఎంతో ప్రోత్సహించారు. ఆ సందర్భంలోనే మహాకవి దాశరథితో పరిచయం కలుగటం నా అదృష్ట విశేషం.

ఆరోజుల్లో సాహిత్య అకాడమీ గుర్తింపు పొందిన సాహిత్య సంస్థల నుండి ప్రతినిధులుగా నియమితులైన వారు అకాడమీ కార్యవర్గ సభ్యులుగా కొనసాగే అవకాశం ఉండేది. రామానుజరావుగారి కోరికపై దాశరథిగారిని మా సంస్థ ప్రతినిధిగా ప్రతిపాదించగా ఆయన అకాడమీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. ఆనాటి నుంచి దాశరథి నన్ను 'తమ్ముడూ' అని పిలుస్తూ సోదర ప్రేమను వ్యక్తం చేసేవారు. 1972లో జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ప్రప్రథమంగా మేము నిర్వహించిన పాలమూరు జిల్లా రచయితల మహాసభలకు దేవులపల్లి రామానుజరావుగారు, గురువుగారు సి.నారాయణరెడ్డిగారు మున్నగువారితో పాటు మద్రాసు నుండి దాశరథిగారు కూడా అతిథులుగా విచ్చేసి సభలను జయప్రదం చేశారు.

నాలోని సాహిత్యాభిలాషను, రచన పట్ల ఆసక్తిని గమనించిన రామానుజరావుగారు నిరంతరం నన్ను ప్రోత్సహిస్తూ ఉండేవారు. ఒకసారి మా గురువుగారు సి.నారాయణరెడ్డి గారికి కేంద్ర సాహిత్య అకాడమి బహుమతి (మంటలూ మానవుడూ) వచ్చినపుడు ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'వచన కవితా కేతనం' శీర్షికతో నేను వ్రాసిన

తళ్లికోట యుద్ధము తరువాత జరిగిన పరిణామమును వివరిస్తూ – "స్వకీయ భూమిని వదలి అతిదీర్ఘ కాలమున ఇతర ప్రాంతములందు తరతరములు వసించియు, స్వీయ ప్రశస్తి కల్పించిన ఉదంతము ప్రపంచమున ఏ ఇతర సాహిత్య చరిత్రలోనూ కన్పించలేదు. ఇది తెలుగువారు గర్వింపదగిన విషయ"మని వ్రాశారు.

మన కళాసంపద – సాహిత్యము అనే వ్యాసం 1964లో చేసిన రేడియో ప్రసంగం. భారతీయ భాషల పట్ల, ఆయా భాషలలోని రచనల యందు వీరికి గల పరిచయము ఇందులో కనిపిస్తుంది. 'మార్గదర్శి – నన్నయభట్టు' అనేది ఇందలి మరొక వ్యాసము. నన్నయభట్టు – దేశకాల పరిస్థితులు, రాజ్యాలు – సామ్రాజ్యాలు – మతాలు, దక్షిణ భారతంలో రాజ్యాలు, తెలుగుదేశం – చాళుక్యులు, రాజరాజ నరేంద్రుడు – తెలుగు భారతం, భారతీయ భాషలు – ప్రారంభ వికాసాలు, తెలుగు భాష – పరిణామం, తూర్పు చాళుక్యులు, తెలుగుకు ప్రోత్సాహం, తమిళ కన్నడ భాషలలో భారతాలు; మొదలైన విషయాలు ఇందు చర్చింపబడినవి. 'లిఖిత సాహిత్యము లేని జాతి నాగరికత లేని జాతిగా భావింపబడుతుంది. ఆ లోపమును పూరించి, జాతి ఔన్నత్యమును నిలిపి, ఆంధ్రులకు ప్రాచీన సాహిత్యము కలదన్న గౌరవమును నిలిపినాడు నన్నయ్య' అని నన్నయను కీర్తించినారు. దేవులపల్లివారు ఇది 1982లో డిసెంబర్‌లో అంతర్జాతీయ తెలుగు సంస్థ పక్షాన పూనాలో చేసిన ప్రసంగం.

14.09.1980 నాడు 'తిక్కన తిరునాళ్ల' సందర్భంలో జరిగిన నెల్లూరు సభలో చేసిన ప్రసంగం – 'నేను గుర్తించిన తిక్కన'. తిక్కన కాలం నాటి రాజకీయ, మత పరిస్థితులు, వాటి ప్రభావం మొదలైన విషయాలను వివరించే వ్యాసమిది. రమ్యమైన నాటకానికి, రమణీయార్థ ప్రతిపాదకమైన కవిత్వానికి ఉండవలసిన లక్షణాలన్నీ తిక్కన భారతంలో ఉన్నాయని, అన్నిటికంటే మించి తిక్కన మానవ కారుణ్య వాదిగా కనిపిస్తాడని, భారతం అవతారికలో కరుణ అనే పదాన్ని ప్రతి సందర్భంలో వాడడం, కరుణరస పోషణకు సంబంధించిన ఘట్టాలలో ఆయన కవిత పరాకాష్ఠను పొందడం యిందుకు నిదర్శనాలని ఈ వ్యాసంలో వివరించారు.

నేను దర్శించిన పోతన అనేది ఇందలి మరొక వ్యాసము. తెలుగులో తిక్కన, పోతన, వేమనలు మహాకవులని ఇందులో పేర్కొన్నారు. కవిత్వ సృష్టికి తిక్కనకు లభించిన సహాయ, సహకారాలు పోతనకు లభించలేదని పేర్కొన్నారు. ఎఱ్ఱాప్రగడ, శ్రీనాథుడు వంటి తెలుగు కవులకు రెడ్డి రాజుల ఆదరణ, ప్రోత్సాహము లభించినవని, పోతన సాహిత్య రంగంలో అడుగుపెట్టే నాటికి వర్ణవ్యవస్థ వేళ్లు పాతుకొని పోయినదని ఈ వ్యాసంలో వివరించారు.

శ్రీనాథుని భీమేశ్వర పురాణము, కాశీఖండము భక్తి సంపన్నములని, పోతనామాత్యుని భాగవతములో భక్తితో పాటు శృంగారరసము వెల్లివిరియుచున్నదని 'శృంగారకవి పోతన' అనే వ్యాసంలో వివరించారు. శృంగార రస చిత్రణము నందు పోతనతో శ్రీనాథుడు సమానుడు కాడని పేర్కొన్నాడు. దీనికి ఉదాహరణలుగా అవతారిక యందలి 'క్షోణితలంబునన్ నుదుర సోకగ మ్రొక్కి నుతింతు సైకత శ్రోణికి..." అను పద్యమును, వామన చరిత్ర యందలి 'ఆదిన్ శ్రీసతి కొప్పుపై, తనువుపై, అంసోత్తరీయంబుపై...' అనే పద్యమును, గజేంద్రమోక్షము నందలి 'సిరికిం జెప్పడు... వివాద ప్రోత్థిత శ్రీకుచోపరి చేలాంచలము' మొదలైన పద్యాలను పేర్కొన్నారు. ఆంధ్ర శృంగార కవులలో పోతనది అగ్రతాంబూలమని, తెలుగు భక్తి కవులలో పోతన మున్నెన్నదగినవాడని వ్రాశారు.

'సూరన కళాపూర్ణోదయము' అనేది ఇందలి మరొక ముఖ్య వ్యాసము. శృంగారరస పోషణమున నిగ్రహము మరియు సభ్యతలను పాటించిన కవులలో సూరన కాళిదాసు స్థాయికి చెందినవాడని, తన కథలోని నాయికా నాయకులను నిర్ణయించుకొనుటలోనే ఆయన ప్రత్యేక ప్రతిభ ప్రదర్శితమైనదని ఈ వ్యాసంలో పేర్కొన్నారు.

తెలుగు సాహిత్యానికి నీరాజనం
'తెనుగు సాహితి'

– డా॥ బి.రాములు

"తెలగాణమ్మున ఆంధ్రభారతిని బందీచేసి ఆంధ్రప్రజా
వళి కంఠమ్ముల నొక్కియుంచిన తరిన్ భాషాభిమానోగ్ర కా
హళి మ్రోయించి, నిరంకుశుండగు నవాబల్లాడగా, వాడ వా
డల సాహిత్య జయధ్వజమ్మిడిన ప్రోడా! వీర రామానుజా."

దాశరథి తన 'కవితా పుష్పకం' గ్రంథాన్ని దేవులపల్లి రామానుజరావు గారికి అంకితమిస్తూ చెప్పిన పద్యమిది.

25.08.1919 నేడు వరంగల్‌లో జన్మించిన దేవులపల్లి రామానుజరావు గారు పచ్చతోరణము, మూగబిడ్డ, వ్యాసమంజూష, బంకించంద్ర చటర్జీ జీవితము, తెలుగుసీమలో సాంస్కృతిక పునరుజ్జీవనము, మన దేశము, ఆదిమవాసులు, తెలుగుసీమ, జవహర్‌లాల్ నెహ్రూ, గౌతమబుద్ధుడు, యాభై సంవత్సరాల జ్ఞాపకాలు – మొదలైన గ్రంథాలు రచించారు. 'శోభ' అనే పత్రికను కూడా నడిపారు.

'తెనుగు సాహితి' అనేది రామానుజరావుగారి వ్యాస సంపుటి. ఈ గ్రంథానికి తొలి పలుకు వ్రాస్తూ వీరన్న మాటలు గమనించదగినవి. "సుమారు ఒక అర్ధ శతాబ్ది కాలంలో పలు సందర్భాలలో చేసిన వ్యాసంగం ఈ 'తెనుగు సాహితి'. బోధన, అధ్యయనం– ఈ రెండింటితో సంబంధం లేకున్నా కేవలం సారస్వతాభి రుచితో మాత్రమే పరిశీలించిన ఒక సహృదయుని భావనలే ఇందులోని వ్యాసాలు. చదివినది విజ్ఞానశాస్త్రం, అర్థశాస్త్రం, రాజకీయ శాస్త్రం. పిమ్మట న్యాయశాస్త్రం. అభిరుచితో పఠించినది సాహిత్యం. ఆ అభిరుచికి ప్రతిబింబమే ఈ సంపుటం".

ఈ వ్యాస సంపుటిలోని వ్యాసాలను పరిశీలిస్తే రామానుజరావుగారి లోతైన సాహిత్య పరిచయం, చరిత్ర యందు వారికి గల గాఢ పరిచయం అవగతమవుతాయి. 'తెనుగు సాహితి' ప్రథమ ముద్రణలో 28 వ్యాసాలు కలవు. 1991లో మరికొన్ని వ్యాసాలు కలిపి 44 వ్యాసాలతో ఆంధ్ర సారస్వత పరిషత్తు వారు దీనిని ప్రచురించారు. ఇందులోని ప్రతి వ్యాసము వైవిధ్యమైనదే. తెలుగులో తొలి సమాజ కవులు, నేను గుర్తించిన తిక్కన, నేను దర్శించిన పోతన, స్వర్గీయ చలం అనే వ్యాసాలు 1982లో వచ్చిన 'ఉపన్యాస తోరణము'లో మొదట ప్రకటించబడినవి.

'తెలుగు సాహిత్యం' అనేది ఈ 'తెనుగు సాహితి'లోని మొదటి వ్యాసము. 1974లో తెలుగు సంస్కృతి 'నల' ఉగాది సాంస్కృతిక ఉత్సవాల ప్రత్యేక సంచికకోసం వ్రాసిన వ్యాసం. ప్రాఙ్నన్నయ యుగము నుండి క్షీణ ప్రబంధ యుగము వరకు వెలువడిన తెలుగు సాహిత్యంపై గల రాజకీయ ప్రభావమును రేఖామాత్రంగా వివరించే వ్యాసమిది.

'నవ్య సాహిత్యమున వీర కావ్యములు' అనేది మరొక ప్రత్యేకమైన వ్యాసము. భారతము తరువాత మనవారికి వీరరసము నెడ కొంత వైముఖ్యము కలిగినదని, నాటి నుండి నేటి వరకును పలనాటి వీరచరిత్ర మొకటి దప్ప మన సాహిత్యమున ఎన్నదగిన వీర కావ్యము మరియొకటి రచింపబడలేదని చెప్పారు. ఆధునిక కాలంలో వచ్చిన శివభారతము, రాణాప్రతాప సింహ చరిత్రము మొదలైన వీరరస కావ్యముల ప్రస్తావన ఈ వ్యాసమునందు కలదు.

పైన పేర్కొన్న వ్యాసములే కాకుండా ఇంకా ఇందులో తృణకంకణము, వేయి పడగలు, మునిమాణిక్యం గారి కాంతం, దీక్షితులుగారి వటీరావు, స్త్రీల పాటలలోని కవిత్వము, వాఙ్మయము-జాతీయోద్యమ ప్రభావము, తెలంగాణ సాహితీ వికాసము, రచయితల కర్తవ్యము, స్వర్గీయ చలం, స్వాతంత్ర్యానంతర సాహిత్యము, కళ, తెలంగాణ సాహితీ వికాసము, మహాత్ముని సమకాలికులు, గాలిబ్ జీవిత విశేషాలు, గాంధీజీ సారస్వతమూర్తి, తెలుగులో వెలువడిన స్వీయచరిత్రలు, తెలుగు వైతాళికులు - సురవరం ప్రతాపరెడ్డి, జార్జి బెర్నార్డ్‌షా మొదలయిన వ్యాసాలు కలవు.

ఇందలి వ్యాసాలను పరిశీలిస్తే రామానుజరావుగారి అధ్యయనం ఎంతలోతుగా సాగిందో తెలుసుకొనవచ్చును. ప్రాచీన, ఆధునిక ప్రక్రియలలో వారికి గల పాండిత్యం, చరిత్రను వారు అధ్యయనం చేసినతీరు, వారికి ఉన్న అలంకార శాస్త్రాల పరిచయం అవగతమవుతాయి. సుదీర్ఘమైన ఉపోద్ఘాతాలు లేకుండా, ఆయన కవుల పద్యాలను ఎక్కువగా ఉదాహరించకుండా, నేరుగా విషయంలోకి వెళ్లి చిన్న చిన్న వాక్యాలలో ఆయా కవుల, రచయితల రచనలలోని విశేషాలను వివరించడం వీరి విమర్శన పద్ధతి. పద్యమా, గద్యమా, వ్యక్తుల గురించా, జానపద సాహిత్యమా అనే తేడా లేకుండా ప్రతి అంశాన్ని వారెంత శ్రద్ధతో అధ్యయనం చేశారో ఈ 'తెనుగు సాహితి'లోని వ్యాసాలను చదివితే తెలుస్తుంది. వ్యాస శీర్షికలోనే తాను చెప్పాలనుకున్న విషయం బోధపడేలా ఉండి, నేరుగా విషయ వివరణలోనికి వెళ్లి, వివరించడం వీరి ప్రత్యేకత.

"1775 మొదలుగ 1875 వరకు నడచిన నూరేండ్లను తెలుగు సాహిత్య చరిత్రలో క్షీణ యుగముగ కొందరు పేర్కొనిరి. కాని దానిని సుషుప్తి యుగమని అనుట సమంజసమనిపించును. ఆధునిక యుగమునకు అనుగుణమగు నూత్న రీతిని సంతరించుకొనుట కనువుగా తనకు తెలియకుండగానే సమర్థతను తెలుగు సాహిత్యము ఆ సుషుప్తి కాలమున ఆర్జించుకొనినది". (తెలుగు సాహిత్యం. పుట 7)

"భారతదేశంలో ఎక్కువ భాగాన్ని పరిపాలించిన రాజులలో హర్షుడే చివరివాడు" (మార్గదర్శి నన్నయభట్టు - పు.20) "సూరన అయిదుతీరుల శృంగారమును - చిత్రించినాడట. కాని పోతన అరువది రీతుల శృంగారమును చిత్రించినాడు". (శృంగారకవి పోతన - 68 పుట.) మొదలైన వాక్యములను పరిశీలిస్తే సాహిత్య విమర్శలో వీరి లోతైన అధ్యయన మెంతటిదో మనం గుర్తించవచ్చు.

'ముద్దుపళని – రాధిక' అనే వ్యాసంలో ఆంధ్ర కవయిత్రులలోనే కాక, పెద్దన, తిమ్మన, సూరనలను ముగ్గురిని విడిచి పెట్టినచో, ఆంధ్ర ప్రబంధ కర్తలందరిలోను ముద్దుపళని అద్వితీయ అని, తెలుగు భాషలోని శృంగార సాహిత్యమున 'రాధికా సాంత్వనము'నకు విశిష్ట స్థానము కలదని పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో శృంగారము కొంతమేర మీరిన మాట సత్యమే. కాని కావ్యమే శృంగార ప్రధానమైనప్పుడు యీ విషయమై ఆక్షేపణ గావించుటలో ఔచిత్యము లేదని సమర్థించినారు.

క్షేత్రయ్య పదాలలో దక్షిణ నాయకుడు, స్వీయనాయిక అని, పూవులులేని కొప్పులు గాని, జడలు గాని ఆకాలమున లేవేమోనని, చెక్కిళ్ళమీద కస్తూరికా మకరికలు దిద్దుకొనుట, గళము మీద గంధము అలదుకొనుట ఈ నాయికలు అనుదినము చేసికొను అలంకార విశేషములు అని 'క్షేత్రయ్య నాయికలు' అనే వ్యాసంలో వివరించారు.

'తెలుగులో తొలి సమాజకవులు' అనేది ఇంకొక గొప్ప వ్యాసము. భక్తి, తత్త్వము సమాజ కవుల రచనలలో ప్రముఖంగా కనిపిస్తున్నవని, తెలుగుదేశంలో పాల్కురికి సోమనాథుడు, కృష్ణమాచార్యుడు, అన్నమయ్య, వేమన, వీరబ్రహ్మం, సిద్ధప్ప మొదలైన కవులు యిటువంటి భావాలను ప్రచారం చేశారని ఈ వ్యాసంలో వివరించారు. ఉదారమైన భావాలు ఎన్ని ప్రకటించినను, వీరిలో కొందరు స్త్రీలను గర్హించినారని, ఇది శోచనీయమని, కబీరు, వేమన, పోతులూరి వీరబ్రహ్మం వంటి వారి రచనలలో యిందుకు ఉదాహరణలు కలవని పేర్కొన్నారు.

1943–44 సంవత్సరాలకు మధ్య హైద్రాబాద్ నుండి వెలువడిన 'తెలంగాణా' దినపత్రికకు వ్రాసిన నాలుగు వ్యాసాలు 'నవ్యకవితా నీరాజనము' అను పేరుతో ఈ తెనుగు సాహితి వ్యాససంపుటిలో చేర్చారు. కవిస్రష్ట, నవయుగోదయము, ఖండ కావ్యములు, అభ్యుదయ యుగము అనేవి ఆ నాలుగు వ్యాసములు.

భావోద్రేకమననేమియో యెరుగని శుష్కహృదయులు కవులెన్నటికిని కాజాలరని, హృదయము భావప్రపూర్ణమై రసార్ద్రమై విలసిల్లినప్పుడే కవి కుమారుని లేఖినీ ముఖమున ముత్యాల వర్షము కురిసి సాహితీక్షేత్రమును సస్య శ్యామలము గావించునని 'కవిస్రష్ట'లో వివరించినారు. భావనాశక్తి ఏ రూపమున ప్రత్యక్షమైనను దానికి ప్రోత్సాహకారణము ఉద్రేకమేనని, పరమ పవిత్రమగు వైదికావేశమే నన్నయ కావ్య మహత్వమునకు హేతువని వివరించారు. నీతిని బోధింపక పోయినంత మాత్రమున నొక కావ్యమును రసప్రపంచము నుండి బహిష్కరించుట రసిక సమ్మతము కాదని తమ అభిప్రాయమును వ్యక్తీకరించారు.

నవ్యకవుల రచనలు ఆంగ్లభాషా దాస్య పరిణామములు, తదనుకరణలును సరళములని చెప్పుట తప్పని, ఈ రచనలలో తెలుగుదనము మూర్తీభవించినదని, ఆంగ్లభాష కొంతవరకు వీరి కవితాశక్తికి దోహదమొనరించినదని 'నవయుగోదయము' వ్యాసంలో వివరించారు. ఉత్సాహము, ఆవేశము, ఉద్రేకము నవ్య కవితకు ముఖ్య లక్షణములని, ఆవేశసాగరమును నిగ్రహ సహాయమున నీదువాడు కావ్యకర్త అని, ఏ సహాయమును లేక ఆవేశమే వైపున నీడ్చిన ఆవైపునకు తిరుగువాడు భావకవి అని, కావున కథా చమత్కారము, వర్ణనా నైపుణ్యము, పాత్రపోషణ నవ్యకావ్యములందు అంతగా కానరావని వివరించారు.

రాయప్రోలు, విశ్వనాథ, బసవరాజు, బాపిరాజు, కృష్ణశాస్త్రి మొదలైన భావకవుల ఖండ కావ్యముల ప్రస్తావన గల వ్యాసం 'ఖండ కావ్యములు'. శ్రీశ్రీ, నారాయణబాబు, పఠాభి, దాశరథి మొదలయిన అభ్యుదయ కవుల రచనలను ప్రస్తావించిన వ్యాసం 'అభ్యుదయ యుగము'.

తలఒగ్గేవారు కాదు. తమ ఆత్మాభిమానానికి కించిత్తు క్షతి కన్పించినా సహించేవారు కాదు. నిర్మొహమాటంగా తమ అభిప్రాయాన్ని చెప్పేవారు. వారి జీవితకాలంలో వారినెన్నో పదువులు వరించినాయి. అవన్నీ అప్రయత్నంగా వచ్చినవే. "వినా దైన్యేన జీవనమ్" అంటే శ్రీరామానుజరావుగారిదే.

శ్రీ రామానుజరావుగారికి నాపై వాత్సల్యం ఉండేది. వారి సోదరులు శ్రీ దేవులపల్లి ప్రభాకరరావుగారూ నేనూ సహాధ్యాయులం కావడం వల్ల వారితో పరిచయం క్రమంగా బలపడింది. నా సాహిత్య అధ్యయనాన్ని వారు నిండు మనస్సుతో ప్రోత్సహించినారు. శ్రీ రామానుజరావుగారు తమకు సాధ్యమైన సాహాయ్యాన్ని నిస్సంకోచంగా చేసేవారు. తమకు ఇష్టంకాని పనినెవరైనా కోరితే నిర్మొహమాటంగా త్రోసి పుచ్చేవారు. వారు తమ సర్వస్వాన్నీ ఆంధ్ర సారస్వత పరిషత్తుకే అర్పించినారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలంగాణా సారస్వత పరిషత్తుగా అవతరించినా, శ్రీరావుగారు నిర్దేశించిన మార్గంలోనే అది ప్రయాణిస్తుంది. తెలంగాణ సారస్వత పరిషత్తునకు జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, డాక్టర్ సి.నారాయణరెడ్డిగారు అధ్యక్షులుగా ఉండటం భాగ్యవిశేషం. శ్రీరామానుజరావుగారికి భక్తిపూర్వక శ్రద్ధాంజలి.

శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు

– డా॥ శ్రీ పెరుంబూదూర్ లక్ష్మణమూర్తి

తెలంగాణా సాంస్కృతిక వికాసానికి ప్రారంభకులైన మహానుభావులలో శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు చిరస్మరణీయులు.

శ్రీరావుగారి వ్యక్తిత్వం విశిష్టమైంది. భూస్వామి కుటుంబంలో జన్మించిన శ్రీరావుగారు తమ జీవితకాలమంతా నిరాడంబరంగా హుందాగా జీవించినారు. నిజాం రాష్ట్రంలో ఆకాలాన అంత ఉన్నతంగా ఆంగ్ల విద్యాభ్యాసం (బి.ఏ. ఎల్.ఎల్.బి.) చేసిన వారు అరుదుగా ఉండేవారు. అప్పటి పట్టభద్రులకు ఉన్నతోద్యోగం అనాయాసంగా లభించేది. ఐనా శ్రీరావుగారు ఉద్యోగాన్ని ఆశించలేదు. వారి స్వతంత్ర ప్రవృత్తి కది రుచింపలేదు.

శ్రీరావుగారు ఇంగ్లిష్ భాషలో, ఉర్దూ భాషలో సమధిక పాండిత్యాన్ని సమార్జించినవారు. కాని వారికి తెలుగు భాషపై మక్కువ గొప్పది. తెలుగు సాహిత్యాన్ని కూలంకషంగా అధ్యయనం చేసినారు. పోతనగారి శ్రీమద్భాగవతం వారి అభిమాన గ్రంథం. పోతనగారి పద్యాలను పుంఖానుపుంఖంగా తమ సాహిత్యోపన్యాసాల్లో ఉదాహరించేవారు. నిజాం పాలనలో ఉర్దూ రాజభాషగా ఉండటం మూలాన తెలుగునకు ప్రాధాన్యం ఉండేది కాదు. మరాఠీ, కన్నడ భాషల ప్రభావమూ ఎక్కువగానే ఉండేది. తెలుగు భాషా సాహిత్యాలు క్షీణదశకు చేరుతాయని శ్రీరావుగారు కలత చెంది, ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. అదే ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించడం. నగరం–హైదరాబాదు – నడిబొడ్డున ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యాలయం ఉన్నా, తెలంగాణా ప్రాంతంలో ప్రతి పల్లెకూ దాని ప్రభావం విస్తరించింది. పరీక్షలను నిర్వహిస్తూ, సాహిత్య కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తూ నిద్రాణమైన తెలుగు భాషాభిమానాన్ని తెలంగాణంలో పునర్జాగృతం చేసినవారు శ్రీదేవులపల్లి రామానుజరావుగారు. వారిది అకుంఠితమైన దీక్ష. 1950 నుండి హైదరాబాదులో నిర్వహింపబడిన తెలుగు సాహిత్య కార్యక్రమాలన్నీ ఆంధ్ర సారస్వత పరిషత్తు మూలాన్నే సంపన్నమైనాయి. డిగ్రీలులేని పాండిత్యం వన్నెకు రాక మారుమూల పల్లెల్లో జీవనం సాగిస్తున్న విద్వాంసులెందరో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహించిన పరీక్షల మూలంగా సాహిత్యాన్నీ, సాహిత్య చరిత్రనూ శాస్త్రీయంగా అధ్యయనం చేసినారు. ప్రవేశ, విశారద పరీక్షలలో కృతార్థులై, ప్రభుత్వం గుర్తించినందున, పాఠశాలలలో ఉపాధ్యాయ వృత్తిని పొందినారు. నిర్దుష్టంగా, నిష్కళంకంగా పరీక్షలను నిర్వహించేవారు. ఇన్నేళ్ళు గడిచినా, ఇప్పటివరకు ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యకలాపాలు విమర్శలకు గురికాలేదు. ఇట్లాంటి నిష్కళంకమైన సుదీర్ఘచరిత్ర మరే సాహిత్య సంస్థకూ లేదేమో! ఆంధ్ర సారస్వత పరిషత్తు ఇంతపటిష్టంగా నెలకొనడానికి శ్రీదేవులపల్లి రామానుజరావుగారి వ్యక్తిత్వమే కారణం. వారిని వేలెత్తి చూపినవారు లేరు.

శ్రీరామానుజరావుగారు నిరీహులు. అందుకే వారు జీవితాంతం నిర్భీకులు. వారి ప్రతి నిర్ణయం ప్రజాహితం కోసమే. స్వార్థచింతనం లేదు. అందుకే ఎవరు ఎన్ని అడ్డంకులను కల్పించినా, లెక్క చేసేవారు కాదు. ఎవరికీ

పుణ్యక్షేత్రాలు : మనదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను చెప్పారు. వాటిల్లో బుద్ధగయ, కాశీ, పూరీజగన్నాథం, తిరుపతి, మధుర, కంచి, రామేశ్వరం, భద్రాచలం మొదలైన పుణ్యక్షేత్రాలుగా పేర్కొన్నారు. గంగానదీ తీరంలో ఉన్న కాశీకి బనారస్ అనే పేరుకూడా ఉన్నట్లు చెప్పారు.

రామదాసు, తులసీదాసు, త్యాగరాజు, కబీరుదాసు, మీరాబాయి, పోతన్న మొదలైన గొప్ప భక్తులు జన్మించిన భూమి అని కొనియాడారు.

చూడదగిన ప్రదేశాలు : మనదేశంలో చూడదగిన ప్రదేశాలను కూడా వీరు ఈ పుస్తకంలో పొందుపరిచారు. వాటిల్లో ఆగ్రాలోని తాజ్ మహల్ (ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటి)ను, ఢిల్లీలో కుతుబ్‌మీనార్, మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాలోని అజంత, ఎల్లోరా గుహలు చిత్ర, శిల్ప కళతకు ప్రసిద్ధి చెందినవి. వరంగల్లులోని వేయిస్తంభాలగుడి, ఓరుగల్లు కోట, రామప్పగుడి, అమరావతి, హంపి, విజయనగరాలను పేర్కొన్నారు.

నగరాలు : మనదేశంలో ఉన్న గొప్పనగరాలను, వాటి ఉనికిని, ప్రత్యేకతలను చెప్పారు. వాటిల్లో కలకత్తా, బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూర్, కాన్పూర్, అహమ్మదాబాదు, అలహాబాదు, భువనేశ్వర్ మొదలైనవి ఉన్నాయి.

పరిశ్రమలు, గనులు : మనదేశంలో ఉన్న పరిశ్రమలను, గనులను కూడా పేర్కొన్నారు. జంషెడ్పూర్, తాతానగర్, భిలాయ్ మొదలైన ఉక్కుకర్మాగారాలు, రబ్బరు, వస్త్రపరిశ్రమలే కాకుండా దేశరక్షణకు కావలసిన ఆయుధాలను తయారు చేసుకునే ఆయుధపరిశ్రమలు కూడా మనదేశంలో ఉన్నాయన్నారు. చిన్న, కుటీర పరిశ్రమలతో మనదేశం పారిశ్రామికంగా ముందడుగు వేస్తుందన్నారు.

గనులు : మనదేశంలో బంగారం, బొగ్గు, మాంగనీసు, అభ్రకం మొదలైన గనులున్నాయన్నారు. కాశ్మీరులో కుంకుమపువ్వు దొరుకుతుందన్న విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు.

పాడిపంటలు : ఇక్కడి పాడిపంటలకు లోటులేదన్నారు. దట్టమైన అడవులు, సారవంతమైన నేలలు, వ్యవసాయానికి అవసరమైన పశుసంపద, నదులు, చెరువులు, మనదేశంలో చాలా ఉన్నాయన్నారు. ఇక్కడి పాడిసంపద అద్భుతంగా ఉందని గర్వంగా చెప్పుకున్నారు.

వరి, గోధుమ, పత్తి, నువ్వులు, వేరుసెనగలు, జొన్న, మొక్కజొన్న, కందులు, ఆముదాలు, చెరుకు మొదలైన పంటలు మనదేశంలో బాగా పండే పంటలుగా పేర్కొన్నారు.

భాక్రానంగల్ డామ్, నాగార్జునసాగర్ డామ్, తుంగభద్రాడామ్, గోదావరి బ్యారేజ్, కృష్ణా బ్యారేజ్, కోయినా ప్రాజెక్ట్‌లను మనదేశంలోని పెద్ద డామ్‌లుగా పేర్కొన్నారు. విద్యుచ్ఛక్తి తయారుచేసే నదీ ప్రాజెక్ట్‌లను కూడా చెప్పారు.

జాతి నిర్మాతలు : మనదేశంలో ప్రాచీన కాలం నుంచి ఆధునికయుగం వరకు పుట్టిన మహానుభావులను, మనదేశం అభివృద్ధి పథంలో నడవడానికి వారు చేసిన కృషిని కొనియాడారు. అటువంటి వారిలో దాదాభాయి నౌరోజీ, బాలగంగాధర్‌తిలక్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్‌పటేల్, రాజారామ్ మోహనరాయ్, ఈశ్వర చంద్రవిద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం వంటి వారిని పేర్కొన్నారు.

మనదేశం - తెలుగుసీమ

- డా॥ బడుగుల వనిత

దేవులపల్లి రామానుజరావు గారు 1917 ఆగస్టు 25 వరంగల్లు పట్టణానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేశాయిపేట గ్రామంలో జమిందారీ కుటుంబంలో వేంకటాచలపతిరావు–ఆండాళమ్మలకు పెద్దకుమారుడిగా జన్మించారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. భాషా సంస్కృతులతోపాటు, రాజకీయరంగంలో కూడా తెలంగాణ ప్రజలకు చిరపరిచితులు. నిస్వార్థంగా భాషాసేవలో పాల్గొని తన జీవితకాలాన్ని గడిపారు.

వీరు రాసిన అనేక గ్రంథాల్లో 'మనదేశం – తెలుగుసీమ' అనేది ఒకటి. ఇది 28 పేజీల పుస్తకం. మనదేశం, తెలుగు ప్రాంతాల చరిత్ర సమగ్రంగా, సంగ్రహంగా నిక్షిప్తం చేయబడిన చారిత్రికగ్రంథం. ఇందులో మనదేశం, తెలుగుసీమ అనే రెండు ఉపశీర్షికలున్నాయి. ముందు మనదేశం గూర్చి చెప్పి, ఆ తరువాత తెలుగు ప్రాంతాన్ని గూర్చి చెప్పారు. కాబట్టి ఆ వరుసలోనే ఈ గ్రంథశీర్షికను పెట్టారు.

దేశసరిహద్దులతో పుస్తకాన్ని ప్రారంభించి భారతదేశ ఉనికిని చెప్పారు. ఇక్కడి భౌగోళికస్వరూపాన్ని 1. హిమాలయ పర్వతాలు 2.గంగాసింధు మైదానం 3.దక్షిణపీఠభూమి 4.తీరమైదానాలుగా విభజించవచ్చునని చెప్పి వీటి ప్రత్యేకతలను వివరించారు.

రాజులు చక్రవర్తులు : భరతుడు పాలించడం వల్ల మనదేశానికి భారతదేశం అనే పేరువచ్చిందని పేర్కొంటూ భారతదేశాన్ని పరిపాలించి రాజులను, చక్రవర్తులను గూర్చి చెప్పారు. భరతుని మొదలు శివాజీ, శ్రీకృష్ణదేవరాయలు, ఝాన్సీలక్ష్మీబాయి వరకు ఎంతో మంది గొప్పరాజులకు మనదేశం పుట్టినిల్లన్నారు.

కవులు : మనదేశంలో అతి ప్రాచీనమైన విలువైన సాహిత్యముందన్నారు. వేదాలను, సంస్కృత కవులను వారి రచనలను పేర్కొన్నారు.

మతాలు : అనేక మతాలకు నిలయమైంది భారతదేశం. ఇది ఒక ఉపఖండం అనే విషయాన్ని వీరు ఇక్కడ స్పష్టంగా నిరూపించారు. భారతదేశంలో వైదికమతం (వేదాలకు సంబంధించింది) ప్రాచీనమైందిగా పేర్కొన్నారు. బౌద్ధ,జైనమతాలను గూర్చి చెబుతూ వాటికి సంబంధించిన ఆయా క్షేత్రాలను ప్రస్తావించారు.

మతకర్తలు : మనదేశంలో జన్మించిన మతకర్తలను పెర్కొన్నారు. వారిలో శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు మొదలైన మతకర్తలను పేర్కొంటూ వీరి మతాలను వైదికధర్మాన్ని అనుసరించినవిగా చెప్పారు. వీటన్నింటిని కలిపి హిందూమతమన్నారు.

పంజాబ్‌లో సిక్కు మతాన్ని స్థాపించిన గురుగోవింద్ సింగును గూర్చి చెప్పారు. మనదేశంలో పుట్టిన మతాలే కాకుండా విదేశీ మతాలైన మహ్మదీయ, క్రైస్తవ మతాలను అనుసరించే వారుకూడ మనదేశంలో ఉన్నారని పేర్కొన్నారు.

ప్రకృతిసంపద : ఇక్కడి దట్టమైన అడవులను, వాటి వల్ల కలిగే లాభాలను పేర్కొన్నారు. తెలంగాణలోని – ఆదిలాబాదు, వరంగల్లు, మహబూబ్‌నగరు జిల్లాల్లో దట్టమైన అడవులున్నాయన్నారు. తెలుగుసీమలో వన్యమృగ సంపద తగినంతగా ఉందన్నారు. రాగి, పింగాణి, సీసం, వెండి, బొగ్గు, సున్నపురాయి, మాంగనీసు, అభ్రకం, గంధకం మొదలైన ఖనిజాలు ఇక్కడ ఉన్నట్లు పేర్కొన్నారు. వజ్రాలు కూడా లభిస్తున్నాయి అన్నారు.

పరిశ్రమలు : తెలుగుదేశంలో చాలా ముఖ్యమైన పరిశ్రమలున్నాయన్నారు. వాటిలో – నిజామాబాద్ జిల్లా బోధన్‌లో చక్కెర ఫ్యాక్టరీ, సిర్పూరు, రాజమండ్రిలలో కాగితపు ఫ్యాక్టరీలు, విజయవాడ వద్ద సిమెంటు ఫ్యాక్టరీ, వరంగల్లు, హైదరాబాదుల్లో బట్టల మిల్లులను పేర్కొంటూ ఇవే కాకుండా హైదరాబాదు చుట్టూ ఉన్న పరిశ్రమలను కూడా పేర్కొన్నారు. కుటీరపరిశ్రమలైన అద్దకం, అల్లిక, పట్టు, పీచు, బీడీలు, తాటి బెల్లం వంటి వాటిని కూడా చెప్పారు. కర్నూలు ప్రాంతం జంపుఖానాలకు ప్రసిద్ధి అన్నారు.

సాహిత్యం : ఇక్కడ వచ్చిన సాహిత్యాన్ని నన్నయ మొదలు ఆధునిక కవులైన గురజాడవంటి వారివరకు పేర్కొన్నారు. వారిలో శ్రీకృష్ణదేవరాల ఆస్థానంలోని కవులను, చేమకూర వేంకటకవి, తాళ్లపాక కవులను, క్షేత్రయ్య, రామదాసు వంటి కవులను పేర్కొన్నారు.

మహాపురుషులు – వీరులు–మంత్రులు : తెలుగు సీమలో జన్మించిన ఎంతో మంది గొప్పవారిని పేర్కొన్నారు. హాలుడు (ప్రాకృత భాషలో కవిత్వం రాసినాడు), నాగార్జునుడు (బౌద్ధమతవ్యాప్తికి కృషిచేసినాడు), వల్లభాచార్యుడు, అన్నంభట్టు (తర్కశాస్త్రవేత్త), బసవరాజు (ఆయుర్వేద వైద్యుడు – బసవరాజీయం గొప్ప ఆయుర్వేద గ్రంథం), త్యాగరాజు, మల్లినాథుడు, జగన్నాథ పండితుడు మొదలైనవారు వీరిలో ఉన్నారు.

వీరులు : ఖడ్గతిక్కన, అక్కన్న మాదన్నలు (గోలకొండ రాజ్యానికి పెట్టని కోటలు), శివదేవయ్య (కాకతీయుల రాజ్యంలో ముఖ్యమంత్రిగా ఉన్న ప్రజ్ఞాశాలి), తిమ్మరుసు (కృష్ణదేవరాయలకు ప్రధానమంత్రి), తిక్కన్న (మనుమసిద్ధి మంత్రి) వీరిలో కొందరు.

ఆధునికయుగంలోని కందుకూరి వీరేశలింగం, కొమర్రాజు లక్ష్మణరావు, గిడుగు రామమూర్తి పంతులుగారు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, పానుగంటి లక్ష్మీనరసింహం మొదలైన వారిని పేర్కొన్నారు.

దేశభక్తులు : టంగుటూరి ప్రకాశం పంతులు, డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య, మాడపాటి హనుమంతరావు, సర్వేపల్లి రాధాకృష్ణ, జిడ్డు కృష్ణమూర్తి, కోడిరామమూర్తి, నగేష్ (భారత సైన్యాధ్యక్షుడిగా), కటారి రామదాసు (నౌకాదళంలో అత్యున్నత ఉద్యోగి), కట్టమంచి రామలింగారెడ్డి (విద్యావేత్త), ద్వారం వెంకటస్వామి నాయుడు (ఫిడేలు విద్వాంసుడు), మోక్షగుండం విశ్వేశ్వరయ్య (ఇంజనీర్), దామెర్ల రామారావుగారు (చిత్రకారుడు) వంటి వారిని గూర్చి చెప్పారు.

స్వతంత్రభారతంలో విద్య, విజ్ఞానం, కళలు, ఆరోగ్యం, పాడిపంటలు, వ్యవసాయం, నీటిపారుదల, పరిశ్రమలు, వాణిజ్యం మొదలైన రంగాల్లో దేశాభివృద్ధిని గూర్చి చెప్పారు. దారిద్ర్యాన్ని, అనారోగ్యాన్ని, అజ్ఞానాన్ని నిర్మూలించి కుల మత రహితమైన సమసమాజ స్థాపనకు కృషి జరుగుతున్నదన్నారు. తెలుగుభాష గొప్పతనాన్ని చెప్పారు.

తెలుగుదేశానికి గొప్ప చరిత్ర, విజ్ఞానం ఉంది. దాని గొప్పతనాన్ని నిలబెట్టటానికి భావిపౌరులైన బాలబాలికలు కృషి చేయాలి అని చెబుతూ ఈ పుస్తకాన్ని ముగించారు.

జగదీశ్ చంద్రబోస్ (విజ్ఞానవేత్త), మోక్షగుండం విశ్వేశ్వరయ్య, రవీంద్రనాథ్‌టాగూర్, శ్రీమతి సరోజీనీనాయుడు మొదలైన వారిని పేర్కొన్నారు.

తెలుగు సీమ

మనదేశంలో రాష్ట్రాలవిభజన భాషల ఆధారంగా జరిగిందని పేర్కొంటూ హిందీభాషను తప్పిస్తే భారతదేశంలో అందరికన్న తెలుగు మాట్లాడే వారి సంఖ్యనే ఎక్కువన్నారు.

తెలుగురాజులు : తెలుగు వారిది ప్రాచీనమైన జాతి అనీ, వేదాలలో, రామాయణ, మహాభారతాల్లో ఆంధ్రుల ప్రసక్తిని ఉట్టంకించారు. చాళుక్యుల కాలం నుంచి తెలుగు భాషకు రాజపోషణ లభించగా, తెలుగు దేశాన్ని మొత్తంగా పరిపాలించిన తొలితెలుగు చక్రవర్తులు కాకతీయులుగా పేర్కొన్నారు.

తెలుగుదేశాన్ని పరిపాలించిన రాజవంశాలలో ముఖ్యమైనవారిని – శాతవాహనులు, ఇక్ష్వాకులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగరరాజులు, గోలకొండ కుతుబ్ షాహీలు, తంజావూరు నాయకరాజులుగా పేర్కొన్నారు. తెలుగురాజులు చెరువులను తవ్వించి వ్యవసాయాభివృద్ధికి పాటుపడినట్లుగా పేర్కొంటూ వారు తవ్వించిన చెరువులు నేటికీ ఉపయోగంలో ఉన్నాయన్నారు. తెలంగాణాలోని పాకాల, ధర్మసాగరం, లక్నవరం, రామప్ప చెరువులను పేర్కొన్నారు. పాకాల చెరువు కింద పండే ధాన్యం విదేశాలకు కూడా ఎగుమతి చేసేవారట.

కళలు : తెలుగుదేశంలో మంచి శిల్పం, చిత్రకళలు ఉన్నాయన్నారు. వరంగల్లు కోట, భువనగిరి, కొండపల్లి, రాచకొండ, గోలకొండ, హనుమప్పకొండ, వేయిస్తంభాలగుడి, అలంపురంలో బాల బ్రహ్మేశ్వరదేవాలయం, నాగార్జునకొండ అమరావతి స్తూపం, హంపి– విజయనగరం మొదలైనవి తెలుగువారి యొక్క శిల్పకళా ప్రావీణ్యాన్ని చాటుతున్నాయన్నారు.

ఆటలు–పాటలు : తెలుగుదేశం ఆటపాటలకు ఆటపట్టన్నారు. ఇక్కడి తోలుబొమ్మలాటలు, హరికథలు, పగటి వేషాలు, కూచిపూడి నాట్యం మొదలైనవి చెప్పుకోదగ్గవిగా పేర్కొన్నారు. పులిజూదం, చదరంగం, వామనగుంటలు, పచ్చీసు మొదలైన ఆటలు తెలుగు పల్లెల్లో ఇంటింటా కనిపిస్తాయన్నారు.

పుణ్యస్థలాలు–మతాలు : తెలుగుదేశంలో ప్రసిద్ధమైన పుణ్యస్థలాలు చాలా ఉన్నాయని చెబుతూ వాటిలో తిరుపతి, భద్రాచలం, శ్రీశైలం, మంగళగిరి, యాదగిరి, వేములవాడ, కాళహస్తి, సింహాచలం, అన్నవరం వంటి వాటిని పేర్కొన్నారు.

కొలనుపాకలో జైనదేవాలయం గురించి చెప్పి, అమరావతిలో బౌద్ధులు గొప్ప విశ్వవిద్యాలయాన్ని స్థాపించారని, వీరశైవం కూడా తెలుగుదేశంలో బాగా వ్యాపించిందన్నారు. వీరశైవాన్ని ప్రచారం చేసిన పాల్కురికి సోమన్నను కూడా ఇక్కడ ప్రస్తావించారు. విజయనగర రాజుల కాలంలో వైష్ణవ మతం తెలుగుసీమలో ప్రకాశించిందన్నారు.

పాడిపంటలు : ఆంధ్రదేశం అన్నపూర్ణ అన్నారు. గోదావరి, కృష్ణ, తుంగభద్ర, మంజీర మొదలైనవి ఇక్కడి జీవనదులన్నారు. వీటిపై అనేక ప్రాజెక్టులను కట్టి వ్యవసాయాన్ని వృద్ధి చేసుకున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు భారతదేశంలోని గొప్ప ప్రాజెక్టుల్లో ఒకటిగా పేర్కొన్నారు. పెన్న, మునేరు, నాగావళి, వంశధార, నిజాంసాగర్, ఉస్మాన్ సాగర్, డిండి, పోచారం, రాజోలిబండ, పోచంపాడు, శ్రీశైలం మొదలైనవి ఎన్నదగిన ప్రాజెక్టులన్నారు.

వరి, జొన్న, సజ్జ, కందులు, పెసలు, సెనగలు, వేరుసెనగలు, ఆముదాలు, చెరుకు మొదలైనవి తెలుగుసీమలో పండే పంటలు. నిమ్మ, మామిడి, నారింజ, అరటితోటలు తెలుగు దేశంలో విస్తారంగా ఉన్నాయన్నారు. ఆవులు, బఱ్ఱెలు, గొఱ్ఱెలు, మేకలు మనకు పుష్కలంగా ఉన్నాయన్నారు.

అనటంలో కాకతి గణపతిదేవచక్రవర్తి ఆస్థానంలో తన భారతరచనను వినిపించి, మెప్పించి, తిక్కన్న - తనను 'మామా!' అని నోరారా పిలిచే మనుమసిద్ధికి రాజ్యాన్ని ఇప్పించిన చారిత్రకాంశం రేకులు విప్పింది. పై వాటిలో ఏ పేరూ వాడకపోవడం; తిక్కన్నను "నెల్లూరి నెఱజాణ" అని సంబోధించడంలో అంచులు దిద్దుకున్న వ్యంగ్యం తొంగిచూస్తున్నది. పైగా దూరంగా, ఆనాటి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు 'డా.బెజవాడ గోపాలరెడ్డిగారినీ' (ఆయనదీ నెల్లూరే- బుచ్చిరెడ్డిపాలెం కాబట్టి) చమత్కృతి పూర్వకంగా పలుకరిస్తున్నది. అనేక విధాల జాతివైభవ స్మరణం చేస్తున్న ఈ ఖండిక ఆనాటి యుగధర్మమైన భావకవిత్వ వైఖరినీ ప్రతిబింబిస్తున్నది. ఇలాంటిదే మరొక భావ ఖండిక 'ప్రేమగీతములు'.

మరో ఖండికలో -

"అలుక యెఱుగని నీవె నేడలిగితంట
ఎదురుకొన శక్తి గలవారలెవ్వరింక?
సత్యమగు నాగ్రహాగ్నిని సాహసించి
ఆర్పగా శక్యమౌనె అయ్యజునకైన?"

అంటూ జాతి స్వాతంత్ర్యం కోసం విజృంభించిన 'మహాత్ముని' సత్యాగ్రహాన్ని 'సత్యమైన - దేశ నిత్య కళ్యాణాన్ని .. - ఆగ్రహం'గా నిర్వచించడం ఒక కొత్తదనం! పాశ్చాత్య సంస్కృతీ ప్రాబల్యం వల్ల మన దేశీయ పరిశ్రమలన్నీ మంటగలిసినవి, అంతఃకలహాలు పెచ్చుపెరిగినవి, విభజించి పాలించబడి దేశీయ పరిపాలకులు పిరికిపందలైనారు. భారతీయుల కడుపులు అన్నంతో కాక పరదాస్యంతో నిండుతున్నాయి. ఇవన్నీ గాంధీజీ ఆగ్రహానికి కారణాలు - అని సవివరంగా ఒక సీసపద్యంలో సమర్థంగా చిత్రిస్తూ, ముందునిలిచి మార్గదర్శనం చేయుమని మహాత్ముని (ఆయన చేసే చేసిన పని అదే!) అర్థిస్తున్నారు కవి.

భార్యమీది మనసో, శత్రువుల పట్ల వెరపో యుద్ధానికి పెడమొగమై ఇల్లు దారి పట్టిన ఖడ్గతిక్కన స్నానానికి నీళ్ల ప్రక్కన పసుపు ముద్ద పెట్టి, నులకమంచం 'చాటు' పెడుతుంది అతని భార్య చానమ్మ. అంగ్లేయ పాలకుల ప్రలోభాలకూ పదవులకూ, ప్రభావాలకూ లొంగిన స్వజాతి పురుషవీరవర్యులను పై సంఘటన నేపథ్యంగా పురుష భామామణులని సంబోధిస్తూ ఒక గొప్ప పద్యం చెప్పారు రామానుజరావుగారు.

"చీర సింగారములు జేసి సిగ్గువీడి
గొప్ప పదవుల యందున గుల్కి కూయు
పురుష భామామణుల యింటి తరుణులందు
ఖడ్గ తిక్కన భార్యలొక్కరును లేరె?"

అని ఉపాలంభించడంలో అతిహేయమై, ఆత్మగౌరవ రహితమైన, స్వజాతి నిరభిమానమైన, కేవల స్వార్థపూరితమైన 'పడుపుగత్తె'తనం వంటి గుణాన్ని పరమ నికృష్టమని నిరూపించడం జరిగింది ఈ కవితలో.

అదనున వానలు కురియక, అష్టకష్టాలపాలైన ఒక రైతు హృదయ విదారక స్థితిని ప్రత్యక్షరంగా, ప్రత్యక్షం చేస్తున్నది "బీదకాపు' ఖండిక. వెనుకటి రోజుల్లో పంటలు కేవలం వర్షాధారాలు. సమయానికి వాన పడటం నిజంగా భగవంతుని దయే! అది లేనప్పుడు ఎంత 'కృషి' చేసినా ఏమి లాభం?.

తెలంగాణకు కట్టిన పద్యతోరణము 'పచ్చతోరణము'

- ఆచార్య రావికంటి వసునందన్

నిరంతరం సాహిత్య సాంస్కృతిక వికాసం కోసమే పరిశ్రమించిన ఆదర్శ పథగామి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు. సమాజ ప్రతిబింబాలైన, ప్రాతినిధ్యాలైన యాభై ఏళ్ల జ్ఞాపకాలు, తెలుగుసీమలో సాంస్కృతిక పునరుజ్జీవనం, సారస్వత నవనీతం, హైదరాబాద్‌లో స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ జాతీయోద్యమాలు వంటి అనేక కృతుల్లో ప్రత్యేకంగా సురభళించే కవితా సుమహారం 'పచ్చతోరణము' - జాతి నిత్యవికాసం కాంక్షించే రామానుజరావుగారి సుమనోభావ తోరణం.

కవిగా కన్న, సాహిత్య - సాంఘిక విమర్శకులైన ఆయన అసదృశ భావ మరకతమాల 'పచ్చతోరణము' ఇందులో 'మహాత్ముని'పై కవితలున్నాయి. శ్రీ గోదాదేవి (ఆముక్త మాల్యద)తోపాటు 'కాపుకన్నె'కూ తాపడం చేసిన కవితల పచ్చలున్నాయి. దేశభక్తిని, చిప్పిల్లే 'ఓరుగల్లు' (తన జన్మభూమి)తోపాటు, 'ప్రణయగీతాలు', 'తోడికోడలు' పరామర్శలూ, 'మూగబిడ్డ' మౌనవేద భాష్యాలూ, 'అర్ధాంగి' ఆరాధనలూ ఉన్నాయి. అన్నీ కలిసిన ఈ ఖండకావ్యం అఖండ భావజ్యోతులకు దేవాలయం.

'ఆముక్తమాల్యద'ను "పాలవెల్లిని విడివచ్చు పద్మ పగిది" అని పరిచయం చెయ్యడం ఒక రమ్యోపమే కాక - ఆమెకు లక్ష్మీత్వాన్ని ఆపాదించి జరుగబోయే గోదారంగనాయకుల కల్యాణాన్నీ ధ్వనిస్తున్నది.

ఇందులోని "చిలుక కొయ్య, మూర్తము, సిగ్గుమొగ్గలు, కోరికలపంట, పసిడిమొల్క, రసిక సుకుమార మూర్తి" వంటి పదబంధాలు చక్కని నుడికారాల పరీమళాలు.

'ఓరుగల్లు' ఖండిక ఆయన జన్మభూమి కవిత! "స్వర్గాదపి గరీయసి"యైన తన తల్లినేలను పలువిధాల కీర్తించినారు ఇందులో శ్రీ రామానుజరావుగారు.

"ఇచటనే నిల్చి కాబోలు నిందుముఖులు
ఆయుధంబులు పూజించి, యరుగుదెంచు
ఆంధ్రసేనకు కపురంపుటారతులను
ఇచ్చి వారల శౌర్యంబు మెచ్చినారు"

అనే పంక్తుల్లో ఆనాటి సమాజంలోని వీరపూజావిధానం సువ్యక్తమైంది.

"అల్లుని స్వేచ్ఛకై నెల్లూరి నెఱజాణ
పఠియించె నిచటనే భారతంబు"

దేవులపల్లి రామానుజరావుగారి
'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు' : కొన్ని ముచ్చట్లు

– డా॥ వాణీ దేవులపల్లి

తెలుగు సాహిత్య లోకంలో చిరపరిచితులైన డా॥ దేవులపల్లి రామానుజరావుగారు తెలంగాణ సారస్వతపు ముద్దుబిడ్డ. తెలంగాణంలో ఎన్నో ఉద్యమాలు నడిపి తెలుగు భాషా దీపాలను దీప్తిమంతం చేసిన భాషాభిమాని అయిన వీరు మంచి రచయిత. వీరు రచించిన పచ్చతోరణం, నా సాహిత్యోపన్యాసాలు, తెలుగుసీమలో సాంస్కృతిక పునరుజ్జీవనం, తెలుగు సాహితి, యాభైయేళ్ళ జ్ఞాపకాలు మొదలైన గ్రంథాలు వీరి రచనా పటిమకు నిదర్శనాలు.

సాహిత్య సంస్థల నిర్వాహకులుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి దాదాపు 25 సం॥లు కార్యదర్శిగాను, ఉపాధ్యక్షులుగాను, అధ్యక్షులుగాను వుండి ఎన్నో అమూల్యమైన గ్రంథాలను ప్రకటించి దేశంలోనే ఒక విశిష్ట సంస్థగా దానిని తీర్చిదిద్దిన కృషీవలురు వారు.

ఆంధ్ర (ఇపుడు తెలంగాణ) సారస్వత పరిషత్తుకు కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా వుంటూ తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి వారు చేసిన సేవలు ఉత్కృష్టమైనవి. ఎన్నో ఉద్యమాల్లో పాలుపంచుకొని, ప్రభుత్వంతో పోరాడి, తెలుగుభాషకు సముచిత స్థానం సంపాదించారు. ఇవేగాక, తెలుగు అకాడమీ, అంతర్జాతీయ తెలుగు సంస్థ, కేంద్ర సాహిత్య అకాడమీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మొ॥ ఎన్నో సంస్థలకు వివిధ హోదాలలో డా॥ రామానుజరావుగారు అందించిన నిస్వార్థ సేవలు గుర్తుంచుకోదగినవి. గోలకొండ పత్రికా నిర్వాహకులుగా, సుజాత, శోభ (సాహిత్య మాసపత్రికలు) సంపాదకులుగా పత్రికా రంగానికి వీరందించిన సేవలు అమూల్యమైనవి.

విద్యారంగంలో వీరందించిన సేవలకుగాను వీరికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది.

సాంస్కృతిక రంగంలోనూ, విద్యారంగంలోనూ వీరు అనేక పదవులలంకరించి, క్రమశిక్షణతో, నిబద్ధతతో, నిస్వార్థంగా పనిచేసిన గొప్ప వ్యక్తిగా పేరుగాంచారు.

ఈ పత్ర సమర్పణలో నేనెన్నుకున్న అంశం డా॥ రామానుజరావుగారి 'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు' పుస్తకంలోని కొన్ని విషయాలను, వారి జ్ఞాపకాలను మీతో ముచ్చట్లుగా పంచుకోదలచాను. ఈ జ్ఞాపకాలు అప్పటి సమకాలీన సామాజిక, రాజకీయ సమాజస్థితికి అద్దం పట్టాయనడంలో అతిశయోక్తి లేదు.

జ్ఞాపకాలంటేనే పరిమళాల పూలపొదలు. ఆ పొదలను కదిలిస్తే రాలేవి అక్షరసుమాలే! ఓ మనిషి జీవితంలోని అనేక సంఘటనల, అనుభవాల సమాహారం జ్ఞాపకాల నిధి. జ్ఞాపకాలు వ్యక్తి మానసిక స్థితినే గాక, చుట్టూ వున్న సామాజిక, సాంస్కృతిక, రాజకీయాల తీరుతెన్నులు, వాటి ప్రభావాన్ని తెలియజేసే అపురూప సంకేతాలు. వీటి ఆధారంగా వ్యక్తి మూర్తిమత్వాన్ని అంచనా వేయగలిగే గొప్ప సూచికలు.

"ఎన్ని మారులు వేడిన నీశ్వరునకు
కరుణ మామీద నిసుమంత కలుగదయ్యో
భావి జీవన ఫలమిట్లు భగ్నమయ్యో
కంచెయే చేనుమేసిన కలదె దిక్కు?"

అనే పద్యం కాపు నిస్సహాయతను చిత్రిస్తూ, చివరి పాదంలోని సామెత వల్ల అర్థాంతర న్యాసమనే అలంకారంగా రూపుదాలుస్తున్నది. జీవనమంటే 'నీరు'. వాననీరు లేక భావి "జీవనఫలం" భగ్నమైందనటంలో కార్యకారణ సంబంధమే కాక, తెలుగులో చక్కగా ఒదిగిపోయే సంస్కృత శబ్ద సౌరభం కూడా గుబాళించింది.

అలాగే 'నీరాజనము' అనే ఖండికలో రాయప్రోలు సుబ్బారావుగారిని "దానిమ మీది చిల్క" అనడం ఎంతో క్రొత్త ప్రయోగం.

'అనార్కలి', 'సంక్రాంతి', 'ఉగాది', 'తొలకరి' వంటి ఇరవై ఒక్క కవితాఖండికలతో విరాజల్లుతున్న ఈ 'ఖండకావ్యం' ఆధునిక కవిత్వంలోని తొలి ఉద్యమం భావకవిత్వ రీతికి ఒక మంచి ప్రతినిధి. అన్నీ పద్యఖండికలే ఉన్న ఈ "పచ్చతోరణము" రచనా కాలంనాటికి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు బహుశా, 'నడీడు మనిషి'. తోసుకొని వచ్చే భావాభినివేశానికి తీసిపోని తెలుగు సంస్కృత శబ్ద మాగాణం ఇది. న్యాయశాస్త్రంలో ఉత్తీర్ణులైనా న్యాయవాద వృత్తి చేపట్టని ఈ మహనీయుడు కేవల పరహితాకాంక్షి ఐన ఒక మహాత్ముడు. వారి శతజయంతి సందర్భంగా వేలవేల వందనాలు. జోహారులు!

పుస్తకాలు మొదలైనవి కవి పండితులతో పాటు తెలుగు ప్రజలను సాంస్కృతికంగా బంధించి ఉంచినవి" అని తన హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తారు ఈ విశాల హృదయ తెలంగాణా పండితుడు.

అయితే, బ్రిటిష్ పరిపాలనలోని తెలుగు ప్రజలపై లేని నిర్బంధాలు ఎన్నో నిజాం రాష్ట్రంలోని తెలుగు ప్రజల మీద వుండేవి. చివరి నిజాం నవాబు ఉస్మాన్ అలీఖాన్ నిరంకుశ పరిపాలన, దమననీతి, మత దురహంకారం ప్రజల ఉసురు తీసింది. అయితే, ఉస్మాన్ అలీఖాన్ తండ్రి అయిన మహబూబ్ అలీఖాన్ గూర్చి చెబుతూ, రామానుజరావుగారు, ఆయనలో కొన్ని లోపాలున్నప్పటికీ తన ప్రజల పట్ల కుల మత విచక్షణ పాటించని ఆదరాభిమానాలుండేవని అంటారు. "ఆయన పాలనలో ప్రతి సంవత్సరం మూసీనది పొంగిపొర్లి హైదరాబాద్‌ను వరదల్లో ముంచెత్తేది. ఆ సందర్భంలో ఆయన (నవాబు) ఏనుగుమీద ఎక్కి వరదలలో మునిగిపోయిన బీద ప్రజలను చూచి కన్నీళ్ళు కార్చేవాడనీ, ఆ దీనులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించేవాడని విన్నాము" అని రచయిత చెప్పినప్పుడు చదువరుల మనసు ఊరట చెంది నవాబు పట్ల కృతజ్ఞత వెల్లివిరుస్తుంది. అట్లాంటి రాజు పట్ల ఏ ప్రజలకు మాత్రం అభిమానముండదు?! ఆ తరువాత, సుప్రసిద్ధ ఇంజినీయర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి సలహాతో, సహకారంతో మూసీనదికి ఆనకట్టకట్టి గండిపేట చెరువును ఉస్మాన్ సాగర్ పేరుతో నిర్మించి యీ వరదలను నిరోధించడం జరిగిందని చెబుతారు. విశ్వేశ్వరయ్య గారు నిజంగా హైదరాబాద్ ప్రజలకు ప్రాణదాత.

నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ దుర్మార్గ పాలన మరో మెట్టు పైకెక్కి తెలంగాణ ప్రాంత ప్రజల వైజ్ఞానిక వికాసానికి, భాషా వికాసానికి గొడ్డలిపెట్టుగా మారింది. నూటికి తొంభై మంది ప్రజలు మాట్లాడే భాషలను అణగద్రొక్కి, పరిపాలనను మాత్రమే గాక, ఉన్నత విద్యాబోధనను సైతం అల్ప సంఖ్యాకుల భాషలో నడిపించిన నవాబు ప్రపంచానికి మాత్రం ప్రజల మాతృభాషలోనే ఉన్నత విద్యాబోధన, పరిపాలన జరిపిస్తున్నామని ప్రచారం చేసుకునేవాడని అతని ద్వంద్వ నీతిని తెలియజేస్తారు రచయిత. అతని పాలనలో అడుగడుగునా నిర్బంధాలతో నలిగిపోయారు ప్రజలు అని చెబుతూ, సాహిత్య సభలు జరుపుకోవాలన్నా, గ్రంథాలయాలు నడుపుకోవాలన్నా, పత్రికలు నడుపుకోవాలన్నా– ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజల వికాసానికి మేలు కలిగించే ఏ పనిని చేయాలన్నా– ప్రభుత్వ అనుమతి తప్పనిసరై వుండేదనీ, ఆ అనుమతి లభించడం దుర్లభంగా వుండేదనీ వాపోతారు దేవులపల్లివారు.

ఇకపోతే, ఇంగ్లీషు ద్వారా ఉన్నతవిద్యను బోధించే కళాశాల హైదరాబాద్‌లో ఒకే ఒక్కటి వుండేది. అది కూడా మదరాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వుండేది. అందులో 300 సీట్లు మాత్రమే వుండగా, అవి కూడా ఉన్నత వర్గాలకు మాత్రమే దొరికేవి. ఆర్థికంగా, వైజ్ఞానికంగా వెనకబడి వున్న తెలంగాణ ప్రాంత ప్రజలకు నిజంగా ఇది ఓ అశనిపాతమే! ఇక, ఇంగ్లీషు ద్వారా మెట్రిక్యులేషన్ వరకు విద్యను బోధించే హైస్కూలు తెలంగాణలో ఒక్కటే వుండేది. విద్యావ్యవస్థలో తెలుగు భాషకంటూ స్థానమే లేకుండేది. ప్రాథమిక విద్య కూడా తెలుగుభాషలో అందుబాటులో లేని దుస్థితి. ఇంతటి నిర్బంధంలో కూడా నిజాం ఉలిక్కిపడేట్టుగా, జాతీయోద్యమ ప్రభావం ఈ ప్రాంత ప్రజలపై పడటం నిజంగా ఓ గొప్ప పరిణామం. ఈ జాతీయోద్యమాలలో అంతర్భాగాలుగా చోటుచేసుకొన్న సాంస్కృతికోద్యమాలు, ఆంధ్రోద్యమాలు, గ్రంథాలయోద్యమం మొదలైనవి ప్రజల విమోచనానికి, ప్రాథమిక హక్కుల సాధనానికి వైజ్ఞానిక, భాషా వికాసానికి తోడ్పడినవే నంటారు రచయిత.

డా॥ దేవులపల్లి రామానుజరావుగారి 'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు' (1929 నుంచి 1979 వరకు) అనే 140 పేజీల పుస్తకంలో వారి సారస్వత జీవనంలో చోటుచేసుకొన్న అనేక విషయాలను పొందుపర్చారు. అయితే, ఈ జ్ఞాపకాలు అనేక రంగాలకు సంబంధించినవి; అనేక వ్యక్తులకు సంబంధించినవి కూడా! బ్రిటిష్ వలస పాలకుల పాలనలో ఆనాటి దేశ, కాల మాన పరిస్థితులను, స్వాతంత్ర్యోద్యమం, భాషోద్యమం, గ్రంథాలయోద్యమం వంటి అనేక ఉద్యమాలను కళ్ళకు కడుతుందీ పుస్తకం.

1929 నుండి 1979 వరకు, ఈ అయిదు దశాబ్దాలనే తాను ఎన్నుకోవడానికి కారణం వివరిస్తారు రామానుజరావుగారు. ఈ యాభై సంవత్సరాలు ప్రపంచ చరిత్రలోను, భారతదేశ చరిత్రలోను, అతి ముఖ్య ఘట్టాలు చోటు చేసుకొన్నాయని చెబుతూ, "ఈ అయిదు దశాబ్దాలలో ప్రపంచ దేశాలు ఒకదానికి ఒకటి మిక్కిలి దగ్గరగా వచ్చినవి. ఏ దేశంలో ఏ సంఘటన జరిగినా దానిని గూర్చి ప్రపంచమంతా ఆలోచించడం, ప్రభావితం కావడం జరుగుతున్నది; సైన్సు, టెక్నాలజీ ప్రపంచ నాగరికతకు ప్రాతిపదికలుగా స్థిరపడినవి" అంటారు. "ఇంగ్లీషు వారి ఏలుబడి కిందికి వెళ్ళిన భారతదేశం ఈ యాభై సంవత్సరాల కాలంలోనే తిరిగి తన స్వాతంత్ర్యాన్ని సంపాదించుకుంది. గాంధీ మహాత్ముని నాయకత్వ భాగ్యం యీ స్వరాజ్య సముపార్జనకు లభించినది" అని చెప్పుకొస్తారు రామానుజరావుగారు. జవహర్‌లాల్ నెహ్రూ పట్ల కూడా తమ ప్రేమను ప్రకటిస్తూ "1929లో జవహర్‌లాల్ లండన్‌లో చదువుకొని వచ్చిన ఉన్నత విద్యా పారీణుడు; సమస్త ప్రపంచాన్ని సందర్శించి నూతన భావాలు కలిగిన యువకుడు" అంటారు రచయిత.

ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వంలోని, సామంతరాజుల నిరంకుశ పాలనను వివరించే క్రమంలో, అయిదు వందలకుపైగా వున్న స్వదేశ సంస్థానాధిపతులు బ్రిటిష్ ప్రభుత్వపు అడుగుజాడల్లో నడుస్తూ, వారికి విధేయులుగా వుంటూ, తమ ప్రజల మీద దుష్టపాలన కొనసాగించారని చెబుతారు రామానుజరావుగారు.

అయితే, ఇక్కడ సిగ్గుపడాల్సిన అంశం ఏమనగా, బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యక్షంగా పాలించిన ప్రాంతాలలో ప్రజలకున్న సదుపాయాలు కూడా స్వదేశ సంస్థానాల ప్రజలకు లేకపోవడం. ఇలాంటి దుర్భర పరిస్థితులలోనూ, ఆ ప్రజలు స్వాతంత్ర్యోద్యమానికి ప్రభావితమవడం కంటగింపుగా మారింది పాలకులకు. ఇలాంటి సందర్భాలలో ప్రజలను నిష్కర్షగా ఉక్కుపాదాలతో అణచివేసేవారట ఆ సంస్థానాధీశులు. అయితే, ప్రజలకు వెన్నుదన్నుగా నిల్చిన నాయకులుగా గాంధీ మహాత్ముని తర్వాత, జవహర్‌లాల్ నెహ్రూ, షేక్ అబ్దుల్లా, డాక్టర్ పట్టాభి సీతారామయ్య మొ॥వారు పేర్కొనదగిన వారు– అంటారు రచయిత. ఆ సమయంలో ఈ స్వదేశ సంస్థానాలకు సర్ అక్బర్ హైదర్, సర్ మీర్జా ఇస్మాయిల్, సర్ సి.పి.రామస్వామి అయ్యర్ వంటి మేధావులు, పరిపాలనాదక్షులు ప్రధానమంత్రులుగా వుండి, ఇంగ్లీషు ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తేవారు. ఈ స్వదేశ సంస్థానాలలో హైద్రాబాదు, మైసూరు, కాశ్మీరు, తిరువాన్‌కూర్‌కొచ్చిన్, బరోడా, బికనీర్ మొదలైనవి ఉండేవట. అప్పుడు భాషా రాష్ట్రాలు ఇంకా ఏర్పడలేదు. అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాలలో 13 జిల్లాలు మదరాసు రాష్ట్రంలోను మిగతా పది జిల్లాలు హైదరాబాద్ రాష్ట్రంలోను ఉండేవి. ఈ విధంగా తెలుగు ప్రజలు మూడింట రెండు వంతులు ప్రత్యక్షంగా బ్రిటిష్ పాలనలోనూ, ఒక వంతు నిజాము నవాబు నిరంకుశ పరిపాలన క్రింద ఉండేవారు– అని చెబుతూ "అయినప్పటికీ తెలుగు ప్రజల పరస్పర సాంస్కృతిక సంబంధాలు ఎన్నడూ తెగిపోలేదు. నాటకాలు, అవధానాలు, గ్రంథాలయాలు,

అని తెలుగువాని చిత్తవృత్తిని చిత్రించాడంటారు రచయిత.

ఇంకో విద్యాధిక యువకవి –

సీ. "ఒకవంక ఆంగ్లేయ సుకుమారి యిచ్చగిం
పుల తోడ వలపింపదలుచుచుండ
మనసులో దాగుడుమూతలాడుచు ఉర్దూ
భాషావనిత వలల్ బరచుచుండ
అప్సరోభామిని నంచు సంస్కృత కాంత
పాలిండ్లు పొంగార పైబడంగ
తగుదునమ్మా యంచు వగలాడి గ్రామ్యంపు
కులుకు మిటారి తళ్కులు నటింప

తే.గీ. హింది కన్యను పెండ్లాడుమీ యటంచు
పెద్దలందరు బలవంత పెట్టనకట!
చిన్నతనమున నుండి నెచ్చెలిగ నున్న
తెలుగు కన్నియ ముద్దులు దీర్చుటెపుడొ"

అని ఆనాటి అన్యభాషా వ్యామోహాన్ని రమ్యంగా వెల్లడించారట. నిజానికి ఉర్దూభాష హిందూ ముస్లింల సమైక్యతకు చిహ్నం. ఆ భాష రమ్యమైన భాష. ఆ భాష పట్ల ఇతర భాషలు మాట్లాడేవారికి వ్యతిరేకత లేదు. కానీ, చిట్టచివరి నిజాం ఆ భాషా ప్రచారానికి అనుసరించిన విధానాల వల్ల, ఆ భాషను ముఖ్యంగా ఇస్లాం మతంతో ముడిపెట్టడానికి చేసిన కుటిల ప్రయత్నం వల్ల, మరీ ముఖ్యంగా ప్రజల భాషలను అణచివేయడానికి పన్నిన పన్నాగాల వలన ఆ కాలంలో ఉర్దూ పట్ల విముఖత యేర్పడిందే తప్ప, ఉర్దూ భాషా సాహిత్యానికి తదనంతరం ఎలాంటి వన్నె తగ్గలేదని రామానుజరావుగారి మాటల వల్ల తెలుస్తోంది.

హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలపై జాతీయోద్యమాల ప్రభావం గూర్చి మాట్లాడుతూ రచయిత అప్పుడు హైదరాబాదు సంస్థానం ఒక ద్వీపకల్పంగా ఉండేదనీ, మదరాసు, బొంబాయి, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో అనుసంధానించబడి వుండటం చేత ఆ రాష్ట్రాల జాతీయోద్యమాల ప్రభావం ఇక్కడి ప్రజల మీద పడి జాతీయోద్యమ వ్యాప్తికి కారణమైందంటారు. ఆ విధంగా ప్రజలలో స్ఫూర్తినీ, జాగృతినీ కలుగజేసినవి ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, ఆర్యసమాజం, జాతీయ భావాలు కలిగిన పత్రికలు, సాహిత్య సమావేశాలు మొదలైనవిగా చెప్పుకోవచ్చు. నిజానికి ఆంధ్రోద్యమం మొట్టమొదట సాంస్కృతిక ఉద్యమంగానే ప్రారంభమైంది. 1921వ సం॥లో వివేకవర్ధని కళాశాల ఆవరణలో పూనాలోని కార్వే విశ్వవిద్యాలయానికి స్థాపకులై, గొప్ప విజ్ఞానిగా, విద్వాంసుడుగా పేరు పొందిన కార్వే పండితుని అధ్యక్షతలో జరిగిన ఓ సమావేశంలో మహారాష్ట్రులు, కన్నడులు, తెలుగువారు పాల్గొన్నారు. ఆ వేదిక మీద అప్పుడు టేక్‌మాల్ రంగారావు గారు అనే ఒక న్యాయవాది తెలుగులో మాట్లాడటానికి ఉద్యుక్తులవగా సభికులు చప్పట్లు చరచి ఆయన ఉపన్యాసాన్ని కొనసాగనీయలేదట. అప్పుడు తెలుగువారు ఆ సభ నుండి నిష్క్రమించగా, అదే రోజు రాత్రి హైదరాబాద్ ఆంధ్ర ప్రముఖులు సమావేశమై "ఆంధ్ర జనసంఘము"ను

ఈ సందర్భంగా, ప్రజలలో నిజాం అణచివేసిన మాతృభాషా వికాసం, ఆనాటి దుర్భర పరిస్థితుల గూర్చి ప్రజాకవి కాళోజీ ఇలా ప్రశ్నించారు.

"తొంబదితో పది సమమను తురకలెక్కది యెన్నాళ్ళు?
పోలీసు టండను దౌర్జన్య శక్తులు పోషణ పొందే దెన్నాళ్ళు?
నల్లగొండలో నాజీ శక్తుల నగ్న నృత్యమింకెన్నాళ్ళు?"

అతని నిరంకుశత్వాన్ని ఎదిరిస్తున్న ప్రజల చైతన్యాన్ని అణగదొక్కడానికి నిజాం నవాబు రజాకార్ ఉద్యమాన్ని ప్రోత్సహించి, ఖాసీం రజ్వీ సేనలతో ప్రజల్లో తీవ్ర భయోత్పాతాన్ని సృష్టించాడు. స్త్రీలపై అత్యాచారాలను, పిల్లలతో సహా ప్రజలపై ఘోర అకృత్యాల నాచరించి హత్యలు చేయడానికీ వెనుకాడలేదు. వరంగల్ కోటలో రజాకార్ల తూటాలకు బలైన మొగిలయ్య, డాక్టర్ నారాయణరెడ్డి ఉదంతాలు ప్రజల వెన్నుల్లో వణుకు పుట్టించడమే కాదు మరోవైపు తీవ్ర ధిక్కారాన్నీ పాదుకొల్పాయి.

మరోవైపు, ఉర్దూలో మొత్తం పరిపాలన నిర్వహించి, ఉర్దూ ద్వారా ఉన్నత విద్యను బోధించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన నిజాం, ఉర్దూ భాషలో పారిభాషిక పదాల నిర్మాణానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసినాడని చదివినప్పుడు ఎవడబ్బసొమ్మని ఈ నిజాం తన మతదురహంకారానికి ఇంత ప్రజాధనం వెచ్చించాడని చదువరులు క్రోధంతో రగిలిపోతారు. అతని పాలనలో కవులకూ, రచయితలకూ ప్రోత్సాహం శూన్యం. ఆ రోజుల్లో మఖ్దూమ్ వంటి మహాకవి వున్నాడంటే, నిజాంను వ్యతిరేకించి, ప్రతిఘటించి తన వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకొని కొనసాగిన కలంగానే చెప్పుకోవాలి.

తెలుగువారు తెలుగు భాష మాట్లాడడమే నేరంగా పరిగణించే ఆ భయంకర పరిస్థితులలో పెండ్లి, పేరంటాలలో కూడా తెలుగువారు బంధుమిత్రులతో పరస్పరం ఉర్దూలోనే మాట్లాడుకునే వారంటే నిర్బంధ స్థాయిని అర్థం చేసుకోవచ్చు. అంతెందుకు, ఆంధ్రోద్యమ నాయకులు కూడా వారు కల్సుకున్నప్పుడు పరస్పరం ఉర్దూలోనే సంభాషించుకోవడం తనకు బాగా జ్ఞాపకం అంటారు దేవులపల్లి రామానుజరావుగారు.

ఈ క్రమంలో ఆ రోజుల్లోని తెలుగువారిని గురించి అనేక మంది కవులు కవిత్వమల్లారు. మచ్చుకు కొన్ని :

ప్రజాకవి కాళోజీ గారు –

"ఏ భాషరా? నీదిఏమి వేషమురా?
ఈ భాష యీ వేష మెందుకోసమురా?"

అని మందలిస్తే,

మరో కవి –

"హాలీయంచును, గాలిబంచును సదా
యెక్బాలెపోషాయరిన్
చాలాచాలా నఫీసులుట్టిపడ మాషాల్లా రచించెన్ గదా"

'దినచర్య' డైరీలోని విషయాలు చదివినప్పుడు తెలంగాణ కవుల, రచయితల పట్ల ఆయన కన్పరిచిన చిన్నచూపు చదువరులను దిగ్భ్రాంతికి గురి చేస్తుంది. ఆ డైరీలో ఆయన ఇలా వ్రాసుకున్నారు. "వరంగల్ వచ్చాక నాకు రెండు పూటల భోజనానికి కరువులేదు గానీ; నా సాహిత్య క్షుత్-పిపాస-సాహిత్య ఆకలి - తీరడం లేదు. సాహిత్యకారుల సావాసం లేక ఛస్తున్నా" అని. (కాళోజీ ముచ్చట్లు- పేజి 113).

వరంగల్‌లోని గొప్ప సాహిత్యకారులైన గార్లపాటి రాఘవరెడ్డిగారు గానీ, గొట్టుముక్కల రాధాకిషన్ రావుగారు గానీ, ఉదయరాజు శేషగిరిరావు గారు గానీ, చొల్లేటి నరసింహశర్మగారు గానీ, నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్యులు గారుగానీ ఆయన కంటికి ఆనలేదు. "ఈ ప్రాంతంలోనే బతికి, ఈ ప్రాంతంలోనే మరణించి, ఈ ప్రాంతమన్నా, ఈ ప్రాంతం భాష అన్నా ప్రేమలేకపోయినా ఈసడింపు - ఎద్దేవా చేయడం భరించరాని విషయం" అని కాళోజీగారు చెప్పినట్లుగా నాగిళ్ళ రామశాస్త్రి గారు తన "కాళోజీ ముచ్చట్లు"లో చెబుతారు (పేజి-113).

ఇదీ రమణాచార్యులు గారి ద్వంద్వ ప్రమాణం. ఆ రోజుల్లో పైన చెప్పినట్లుగా తెలుగుభాష వివిధ ప్రాంతాల ప్రజలను ఒకే వేదికపై నిలిపింది. హైదరాబాద్‌లో తెలుగుభాషాభిమానులు అనేక 'దర్బారు'లు నిర్వహించేవారు. ఇందులో ముఖ్యులు డాక్టర్ పి.వి.రమణయ్యగారు, మందుముల నరసింహరావుగారు, సరోజిని నాయుడు గారి కుమారుడు డాక్టర్ జయసూర్యగారు.

మాడపాటి హనుమంతరావుగారు తెలంగాణ వైతాళికులు, ఆంధ్ర పితామహులు - అని చెబుతూ రచయిత, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ స్థాపనను ప్రోత్సహించిన కొమర్రాజు లక్ష్మణరావు గారే తెలంగాణలో గ్రంథాలయోద్యమ వ్యాప్తికి కారణభూతులనీ, హనుమకొండలోని 'రాజరాజనరేంద్రాంధ్ర భాషా నిలయం', వరంగల్‌లోని 'శబ్దానుశాసన గ్రంథాలయం' ఇంకా ఇతర పట్టణాలలోని గ్రంథాలయాలు లక్ష్మణరావుగారి ప్రేరణతో, ప్రోత్సాహంతో స్థాపించబడినవే అంటారు. రాజరాజనరేంద్రాంధ్ర భాషానిలయం స్థాపించబడిన రోజులలో మాడపాటి హనుమంతరావుగారు హనుమకొండలోని విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఒక చిన్న ఉద్యోగిగా వుండేవారట. కానీ, వారిలో అణిగివున్న దేశసేవాభిలాషతో ఆ ఉద్యోగాన్ని విడిచి, లక్ష్మణరావు గారిచే ప్రభావితులై, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని చేపట్టి, ఆంధ్రోద్యమాన్ని, గ్రంథాలయోద్యమాన్నీ, ఇంకా ఇతర జాతీయోద్యమాలలో చురుకైన పాత్రను నిర్వహించి అనేక మంది యువకులను ఉద్యమాలతో మమేకం గావించిన గొప్ప ఉద్యమకర్త హనుమంతరావుగారు. తమను కూడా ఆ విధంగా ప్రభావితం గావించి, గొప్ప ప్రేరణ నిచ్చిన వ్యక్తి, శక్తి మాడపాటి గారే - అని వినమ్రంగా చెప్పుకుంటారు రామానుజరావుగారు. ఆనాటి వారి ప్రోత్సాహమే, ఇంటి దగ్గర చేసుకోగలిగే వ్యవసాయము కాదనుకొని, ఉద్యోగ అవకాశమూ వదులుకొని, న్యాయవాద వృత్తినీ చేపట్టక, తన పూర్తి కాలాన్నీ, జీవితాన్ని సాంస్కృతిక కార్యకలాపాలకు వినియోగించడానికి కారణమైందని చెప్పే రామానుజరావుగారు తెలుగు భాషా వికాసానికి సారస్వత అభివృద్ధికి చేసిన సేవలు అజరామరం.

ఆ రోజుల్లో ప్రజలను జాగృతపరచే దిశగా నెరపిన ఉద్యమాలలో పత్రికా రంగం పాత్ర విశేషమైనది. వరంగల్ సమీపంలోని ఇనుగుర్తి గ్రామవాస్తవ్యులైన ఒద్దిరాజు రాఘవరంగారావుగారు, ఒద్దిరాజు సీతారామ చంద్రరావుగారల సారథ్యంలో నడిపిన 'తెనుగు' పత్రిక, నల్లగొండ నుండి 'నీలగిరి' పత్రిక, హైదరాబాద్ నుండి 'గోలకొండ' పత్రిక మొ॥ పత్రికలు నిద్రాణమైన జాతిని జాగృతపరచిన కృషి చారిత్రాత్మకం. ఈ పత్రికల ప్రస్థానం ఓ మహోజ్జ్వల అధ్యాయం అని వర్ణిస్తారు రామానుజరావుగారు.

స్థాపించారని తెలియజేస్తారు రచయిత. ఈ సంఘానికి జీవగర్ర మాడపాటి హనుమంతరావుగారు. క్రమంగా, "ఆంధ్ర జనసంఘము" "ఆంధ్ర మహాసభ"గా మారి ప్రజల హక్కుల కొరకు పోరాడే సంస్థగా రూపొందింది. ఈ పోరాటం తీవ్రత దాల్చి, "ఆంధ్రమహాసభ" రెండుగా చీలిపోయి, 1. జాతీయ మహాసభ 2. కమ్యూనిష్టు మహాసభగా రూపాంతరం చెందింది. (పేజి-11) జాతీయ మహాసభకు మాడపాటి హనుమంతరావుగారు సారథ్యం వహిస్తే, కమ్యూనిస్టు మహాసభకు రావి నారాయణరెడ్డి గారు సారథ్యం వహించారు.

హైదరాబాద్‌లో 1901 సంౢలో కొమర్రాజు వేంకట లక్ష్మణరావు గారి ప్రోత్సాహంతో, మునగాల రాజాగారు, రావిచెట్టు రంగారావుగారు మొదలగు పెద్దల సహాయంతో స్థాపితమైన శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం ఆ రోజులలో తెలుగువారి సమస్త సాంస్కృతిక కార్యకలాపాలకు కొలువై వుండేదని చెబుతారు రచయిత. తెలుగువారిలో భాషా చైతన్యానికి, వికాసానికి పట్టుకొమ్మగా నిల్చిన ఈ గ్రంథాలయాభివృద్ధికి కృషి చేసినవారిలో సురవరం ప్రతాపరెడ్డిగారు, ఆదిరాజు వీరభద్రరావు గారు, కోదాటి నారాయణరావుగారు మరెందరో ప్రముఖులు, భాషాభిమానులు వున్నారని తెలుస్తోంది.

ఆ రోజుల్లో హైదరాబాద్‌లో ఒకే ఒక పుస్తక విక్రయశాల కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం పొరుగున వుండేదట. దానిని నడిపిన నాంపల్లి గౌరీశంకరవర్మ గారు జాతీయవాదులు; రాష్ట్రమంతటికీ తెలుగు పుస్తకాలను సమకూర్చిన భాషాసేవకులు.

రక-రకాల పూలన్నిటినీ గుదిగుచ్చే దారంలా, తెలుగు భాష అనేక ప్రాంతాల ప్రజలను ఒక్క తాటి మీదకు తెచ్చినట్లుగా, తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే వేదికను పంచుకున్నట్లు కన్పించినప్పటికీ తెలంగాణ ప్రాంత కవులు, రచయితల పట్ల వారి వేష భాషల పట్ల చులకన భావం వుండేదని అనేక సందర్భాలు ఋజువు చేశాయి.

ఉదాహరణకు దూపాటి వేంకట రమణాచార్యులు అనే కవి గూర్చి మాట్లాడుకోవడం ఇక్కడి సందర్భం.

"శేషాద్రి రమణకవులలో ఒకరై, తెలంగాణ గ్రామాలన్నీ తిరిగి ఇక్కడి పూర్వ, ఆధునిక సాహిత్యాలను పూర్తిగా గుర్తించిన పండితులు దూపాటి వేంకట రమణాచార్యులవారు" (పేజి-79-80)

ఆయన ప్రతాపరెడ్డిగారికి ఓ సందర్భంలో ఈ క్రింది పద్యరూపంలో వున్న సందేశాన్ని పంపించారట.

"గోలకొండ కవుల కుసుమముల్ సమకూర్చి
దండగుచ్చె మా ప్రతాపరెడ్డి
అందుతావు లీను అలరు సమర్పింప
బడయమైతి మకట భాగ్యరేఖ"

"ఇందులో ఆచార్యులవారికి తాము తెలంగాణవాసిని కాకపోతినే అని ఆవేదన ఉన్నట్లు స్పష్టమౌతున్నది" (పేజి.79-80) అని రామానుజరావుగారు చెబుతూ, ఆ రోజులలో తెలంగాణకు చాలా సన్నిహితంగా వచ్చిన కవిపండితులలో ఆచార్యులవారు ప్రముఖులు అని అంటారు. అయితే, ఇదే రమణాచార్యులవారు బ్రతుకుదెరువు కోసం వరంగల్లుకు వచ్చి, ఇక్కడే ఉపాధ్యాయుడిగా వుంటూ, ఇక్కడి శాసనాలు, గుళ్ళు, గోపురాలపై పరిశోధన గావించి, ఇక్కడే స్థిరపడి తుదిశ్వాస వరకు ఇక్కడే జీవించారట. ఆయన మరణానంతరం ప్రకటించిన ఆయన

"అవనిపై జరిగేటి అవకతవకలు జూచి
ఎందుకో నా మదిని ఇన్ని ఆవేదనలు!
....
తప్పు దిద్దగలేను, దారి జూపగలేను
తప్పు చేసినవాని దండింపగా లేను
కష్టపడువారలను కాపాడగా లేను
ఎందుకో నా మదిని యిన్ని ఆవేదనలు!!"

సామాన్యుని కష్టాలను చూచి 'చెమ్మగిల్లిన కన్ను'గా పేరున్న కాళోజీ ఆవేదన యిది. అందుకే "కాళోజీ ఓ గొప్ప ప్రజాకవి" అంటారు రామానుజరావుగారు. మరోకవి పొట్లపల్లి రామారావుగారు వరంగల్ సమీపంలోని తాటికాయల గ్రామ వాస్తవ్యుడని చెబుతూ "నిరాడంబర జీవనానికి, చిత్తశుద్ధికి ఆయన ప్రతిబింబం" అంటారు రచయిత. కవిత, కథానిక, వ్యక్తి చిత్రణ మొ॥ అనేక వాఙ్మయ ప్రక్రియలలో ఆరితేరినప్పటికీ ప్రచారమున ఇష్టపడక, పల్లెటూరిలో ప్రశాంత వాతావరణంలో వ్యవసాయమే వృత్తిగా వుంటూ సాహిత్యం వెలువరించిన గొప్ప వ్యక్తి - అని చెబుతారు రామానుజరావుగారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు విశిష్టతను తెలియజేస్తూ రామానుజరావుగారు, "ఏ ప్రత్యేక సాహిత్య సంప్రదాయానికి కట్టుబడిన సంస్థ కాదు యిది. అతి ప్రాచీనమైన సాహిత్యానికి, అతి నవీనమైన సాహిత్యానికి సుస్వాగతమిచ్చి, ప్రోత్సహించే విశాల భావపూరితమైన సంస్థ" అంటారు. (పేజి-52). వారన్నట్టుగానే, పరిషత్తు కేవలం సమావేశాలు, సభలు జరిపి, పుస్తక ప్రచురణ కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాక, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు నడుంకట్టి ముందుకు సాగింది అనేది సుస్పష్టం.

పరిషత్తు సూర్యుని తేజోకిరణాల ప్రసరణ వలె పల్లెపల్లెకు వెలుగును పారించిందని బూర్గుల రామకృష్ణారావుగారు, పరిషత్తు కృషి ఒక చరిత్రకు కావలసినంత ఆధార సామాగ్రిని కూర్చినదని మాడపాటి హనుమంతరావుగారు వ్యాఖ్యానించారని చెప్పుకుంటారు రామానుజరావు గారు. (పేజి-55)

తెలంగాణా పునర్వికాస మహోద్యమంలో వైతాళికులైన సారస్వత మూర్తులు మాడపాటి హనుమంతరావుగారు, సురవరం ప్రతాపరెడ్డిగారు, ఆదిరాజు వీరభద్రరావుగారు, బూర్గుల రామకృష్ణారావుగారు, పులిజాల హనుమంతరావుగారు వంటి వారి సాన్నిహిత్యం వల్ల ఉత్తేజితులైనప్పటికీ రామానుజరావు గారు తనదైన ముద్రతో రచనా వ్యాసంగంలోగానీ, రాజకీయ రంగంలోగానీ తమకంటూ ఓ సుస్థిర స్థానాన్ని పదిలపర్చుకున్నారు.

ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు తూమాటి దొణప్పగారన్నట్టు "కట్టమంచి రామలింగారెడ్డి, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, పూతలపట్టు శ్రీరాములురెడ్డి, రొక్కం లక్ష్మీనరసింహం దొర, సురవరం ప్రతాపరెడ్డి, పైడి లక్ష్మయ్య, బెజవాడ గోపాలరెడ్డి, మున్నగు ఉదాత్త సంస్కృత సంపన్నుల ఉపన్యాసాలలో కొట్టవచ్చినట్లు కనిపించే విలక్షణమయిన మాండలిక స్పర్శ దేవులపల్లి వారి రచనలలోనూ, ప్రవచనంలోనూ ప్రపారించి ఒక వింత హొయలును వెలారిస్తుంటుంది."

తెలుగుభాష జీవించి వున్నంత కాలం భాషాసేవకు, సాహిత్యానికి రామానుజరావుగారు అందించిన సేవల తాలూకు జ్ఞాపకాలు జీవించే వుంటాయి.

ఆంధ్ర సారస్వత పరిషత్తు తొలి అధ్యక్షులు లోకనంది శంకర నారాయణరావుగారు, మలి అధ్యక్షులు సురవరం ప్రతాపరెడ్డిగారు. పరిషత్తు మొదటి కార్యదర్శి బిరుదు వెంకట శేషయ్యగారు. పోలీసు చర్య జరిగే వరకు వారే ప్రధాన కార్యదర్శిగా వుండి పరిషత్తును చక్కగా తీర్చిదిద్దారు. సారస్వత పరిషత్తు మొదటి వార్షికోత్సవం వరంగల్‌లో 1944లో మూడు రోజులపాటు జరిగింది. ఉదయరాజు రాజేశ్వరరావు గారు ఆహ్వానసంఘ అధ్యక్షులుగా, కాళోజీ నారాయణరావుగారు ఆహ్వాన సంఘ కార్యదర్శిగా సభలు విజయవంతమయ్యాయి. అప్పుడే వరంగల్ కోటలో కవి సమ్మేళనం కోసం వేసిన పందిరిని రజాకార్లు తగులబెట్టినారు. అయినప్పటికీ జంకక, దాని పక్కనే కవిసమ్మేళనం నిర్వహించుకోవడంలో కవులు సఫలీకృతమైనట్టు తెలియజేస్తారు దేవులపల్లివారు. ఈ సమావేశంలోనే తెలంగాణలోని ప్రాచీన వాఙ్మయాన్ని, ఆధునిక వాఙ్మయాన్ని వివరించే పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసే బాధ్యతను వారికి అప్పగించడం జరిగిందని సంతోషం వ్యక్తం చేస్తూ, ఆ సభలోనే చిన్న వయసులో పరిషత్తు కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యానని వివరిస్తారు రచయిత. ఆ బంధము తదనంతరం దృఢతరమై అవినాభావసంబంధంగా మారిందని చెప్పినప్పుడు, తరువాతికాలంలో పరిషత్తుకు వారు చేసిన సేవలు, పరిషత్తును శాఖోపశాఖలుగా విస్తరించి తెలుగు భాషకు, సాహిత్యానికి, ప్రతిభకు వారు పట్టంకట్టిన విధానం చదువరులకు అవగతమౌతుంది.

వరంగల్‌లోని శబ్దానుశాసన గ్రంథాలయానికి కార్యదర్శిగా పనిచేసిన రామానుజరావు గారికి 1944వ సం॥లో దీని రజతోత్సవ సభలు నిర్వహించే అవకాశం కలిగింది. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శిగా వారికి ఆంధ్ర ప్రాంతం వారి అనేక కవిపండితులతో మమేకమయ్యే సదవకాశం దొరికింది. ఈ సభలకు అధ్యక్షులుగా రాయప్రోలు సుబ్బారావుగారు రాగా, సభలను గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు ప్రారంభించారట. శివశంకరస్వామి గారు, వేదాల తిరువెంగళాచార్యులగారు, జమ్మలమడక మాధవ రామశర్మగారు మున్నగువారు ఈ సభలలో పాల్గొన్నారని తెలుస్తోంది. ఇలాంటి కవుల విస్తార పరిచయాలు రామానుజరావుగారిలోని సారస్వత వెలుగులకు మెరుగులు దిద్ది వారిలోని రచనా వ్యాసంగానికి పదును పెట్టిందని చెప్పుకుంటారు. రామానుజరావుగారిది మూర్తీభవించిన గొప్ప వ్యక్తిత్వం. అందరినీ కలుపుకొనిపోయే, స్నేహించే, ప్రేమించే తత్వం అని వారి జ్ఞాపకాలలో మనకు తారసిల్లిన అనేక సాహితీమూర్తుల సాంగత్యం వల్ల అది పరిఢవిల్లిన విధానం వల్ల తెలుస్తుంది.

"ఉన్నత ఆదర్శానికి, భాషాభిమానానికి, దేశాభిమానానికి విలువ గల ఆరోజుల్లో" నిరంతర, నిస్వార్ధ సేవలతో పరిషత్తును తీర్చిదిద్దిన రామానుజరావుగారు జీవన చరమాంకం వరకూ పరిషత్తే ఆశ, శ్వాసగా జీవించి భాషా, వాఙ్మయాలకు అందించిన సేవలు చిరస్మరణీయం.

తెలంగాణలో సాహిత్య పత్రికలు లేని లోటును పూడ్చడానికి "శోభ" అనే సాహిత్య మాస పత్రికను వరంగల్ 1946 సం॥లో ప్రారంభించి కొంతకాలం నిరాటంకంగా కొనసాగించారు రామానుజరావుగారు. ఈ పత్రికకు మాడపాటి హనుమంతరావుగారు, సురవరం ప్రతాపరెడ్డిగారి సహకారమే గాక, నల్లగొండ మిత్రుల తోడ్పాటు కూడా లభించిందంటారు దేవులపల్లి. ఈ పత్రిక నడపడంలో కాళోజీ నారాయణరావుగారు, పొట్లపల్లి రామారావుగారు వీరికి అండగా నిలిచారు. హైస్కూలులో తన సహాధ్యాయి అయిన కాళోజీగారి గూర్చి చెబుతూ "అతను ఆంధ్రోద్యమం, స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం మొ॥ ఉద్యమాలలో పాల్గొన్న స్వాతంత్ర్యయోధుడు. కల్లాకపటం తెలియని నిజాయితీపరుడు" అంటారు. ఆయన వ్యక్తిత్వాన్ని తెలిపే కవితను ఉటంకిస్తూ –

ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, విశ్వనాథ సత్యనారాయణ మొదలగు పెద్దల మెప్పులతో ఆయన రచనా వ్యాసంగం నిర్విఘ్నంగా, నిర్విరామంగా సాగినది. వరంగల్‌లో ఒక సమావేశంలో మాట్లాడుతూ విశ్వనాథ సత్యనారాయణగారు "నా రచనలు చదివి అర్థం చేసుకోవడం సాధ్యమయ్యే పని కాదు – అట్లా అర్థం చేసుకున్నవారు తెలుగుదేశంలో కొందరే ఉన్నారు. ఆ కొందరిలో మీ ఊరి వారొకరు. ఆయనే దేవులపల్లి రామానుజరావు" అని ప్రశంసించినారు. వరంగల్‌కు వచ్చిన కవి పండితులందరు మాతాతగారి యింటికి తప్పక వస్తుండేవారు. మా తాతగారికి తెలుగు భాషాసాహిత్యాలు అంటే ఇష్టం. కవి పండితులను ఆదరించేవారు. బాపు 'శోభ' పత్రికను ఒక సంవత్సరము కొంత విరామంతో మరి రెండు సంవత్సరాలు సంపాదకుడుగా సమర్ధవంతంగా నిర్వహించినాడు. 'మీజాన్' పత్రిక ద్వారా 'ఏక శిలానగర శిలాఫలక కలకలశోభా విభావరి' అన్న బిరుదును పొందినాడు. ఆయన రచించిన 'సారస్వత నవనీతము', 'పచ్చతోరణము' మొదలగు రచనలు పలువురి ప్రశంసలు పొందినవి.

బాపుకు న్యాయవాద వృత్తి పట్ల ఎనలేని గౌరవం, మమకారం ఉండేవి. కానీ అప్పటి నిజాం రాష్ట్రంలో తరిగిపోతున్న తెలుగు భాషా స్రవంతి ఇంకి పోరాదనే తపన, తెలుగుదీపం కొడగట్టరాదనే కోరిక ఆయనను కదిలించివేసినవి. అప్పటి గ్రామాలలో నిరక్షరాస్యత, తద్వారా ప్రజలలో కలిగిన అజ్ఞానం ఆయనను అమితంగా ఆలోచింపజేసినవి. 1947కు ముందు ప్రజలను మేలు కొలిపిన సంస్థలు మూడు.

1. ఆంధ్ర మహాసభ
2. మహారాష్ట్ర మహాసభ
3. కర్నాటక మహాసభ

బాపు 'ఆంధ్రమహాసభ' ఉద్యమ ఆశయాలను, విధానాలను బలపరుస్తూ వీలు కలిగినప్పుడల్లా ఆ సభలలో పాల్గొనేవాడు. అన్ని ఉద్యమాలతో పాటు తెలుగు భాషాభివృద్ధి ఉద్యమంలో ఉత్సాహంతో పాల్గొన్నాడు.

చిన్నప్పటి నుండి ఆయనకు పఠనాసక్తి మెండు. అతివేగంతో ఎన్నో పుస్తకాలు పఠించేవాడు. ధారణాశక్తి గణనీయమైనది. ఇంట్లో మాటల సందర్భంలో సందర్భానుసారంగా, సమయానుకూలంగా, ఎన్నో "కొటేషన్స్" ఎన్నో గ్రంథాల నుండి ఉటంకించేవారు. ఇది ఆయన సద్యస్ఫురణకు తార్కాణం. మమ్మల్ని సెలవులలో ఉత్తమ గ్రంథాలు చదవమని ప్రోత్సహించేవారు. మా యింట్లో విరివిగా పుస్తకాలు అందుబాటులో ఉండేవి. ఇది ఒక రకంగా మనోవికాసానికి మాకు ఆయనిచ్చిన స్ఫూర్తి, ప్రేరణ. కొన్ని సందర్భాలలో కొన్ని వ్యాసాలు నాకు డిక్టేట్ చేస్తే నేను రాస్తుండే దాన్ని. తెలుగులో తప్పులు దొర్లితే ఆయన సహించేవారు కాదు. ఆయన తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మూడు భాషలలో అనర్గళంగా భాషించగల వక్త. రమ్యమైన ఉర్దూ భాషపై అభిమానం. ఉర్దూలో తెలుగు సాహిత్యచరిత్రను రచించినారు. ఆంగ్లభాషలో ఆయనకు అద్భుతంగా ప్రసంగించగల ప్రావీణ్యం ఉండేది. సంస్కృతభాషపై అభిమానం మెండు. భాషాదురభిమానాలు లేక అన్ని భాషల, మతాలపైన అభిమానం కలిగి సకల భారత దృక్పథం కలిగిన హైదరాబాదు సంస్కృతి పట్ల మక్కువ యెక్కువ.

బాపు ఆంధ్ర సారస్వత పరిషత్తుకు సారథ్యం వహించిన తరువాత రాష్ట్రమంతటా పరీక్షలు నిర్వహించి ఎంతోమంది యువతకు భాషాపరిజ్ఞానం కల్పించినాడు. సంస్థ బాధ్యతలను చేపట్టినప్పటి నుండి దానిని ఒక బలమైన సంస్థగా రూపొందించినాడు. ఆయన కార్యదక్షత, విధి నిర్వహణ గురించి, అలంపూరు సారస్వత పరిషత్తు

మా నాన్నగారు
డా॥ దేవులపల్లి రామానుజరావు
స్మృతి పథంలో

- యం. విమల

మా నాన్న డా॥ దేవులపల్లి రామానుజరావును మేము 'బాపు' అని పిలిచేవాళ్ళం. ఆయన వరంగల్ సమీప గ్రామంలో 25 ఆగస్టు 1917వ సంవత్సరములో ఆండాళమ్మ, వేంకటాచలపతిరావు దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించినాడు. మాది సిరిసంపదలతో తులతూగిన భూస్వామ్య కుటుంబము. ఆయనకు నలుగురు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళ్ళు. ఇద్దరు కుమార్తెలు (సుజాత, విమల), ఒక కుమారుడు (సుధాకర్‌రావు). చిన్న వయస్సులోనే మేనమామ కూతురు తాయమ్మతో వివాహం జరిగింది. ఆమె సహనశీలి, సద్గుణ సంపన్నురాలు. మాది సమష్టి కుటుంబము. అమ్మ కుటుంబ సభ్యుల పట్ల తన బాధ్యతలు సక్రమంగా, సంతృప్తికరంగా నిర్వహించినది. ఎవరి నుండి ఏమీ ఆశించని వ్యక్తిత్వం ఆమెది. 95 సంవత్సరాలు పూర్తి చేసుకుని శారీరకంగా బలహీనమై ప్రస్తుతం హైదరాబాదులో స్థిరపడిన మా తమ్ముడు సుధాకర్ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటూ 17 మే 2017 సం॥లో స్వర్గస్థురాలయినది. బాపు శతజయంతి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న సందర్భంలో మాతృవియోగం మాకు ఖేదాన్ని కలిగించింది.

తెలుగు సాహిత్యలోకంలో బాపు పేరు తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. 'జగమెరిగిన బ్రాహ్మణునికి జందెమేల' అన్నట్లు తెలుగు సాహిత్య లోకానికి ప్రత్యేకంగా ఆయనను పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఆయన జ్ఞానపిపాస, ఆశయాలు, ఆదర్శాలు, జీవనసరళికి ఆయన రచించిన 'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు' దర్పణం వంటిది. ఒకరకంగా అది ఆయన స్వీయచరిత్రే అవుతుంది.

ఆయన బాల్యం, ప్రాథమిక విద్య వరంగల్ నగరంలో గడిచింది. తరువాత 1935-39 మధ్య మదరాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న నిజాం కళాశాలలో చేరి బి.ఏ. డిగ్రీ, నాగపూర్ విశ్వవిద్యాలయం నుంచి లా డిగ్రీ తీసుకున్నారు. ఆనాటి సమర్ధవంతమైన గురువుల శిక్షణను పదేపదే గుర్తుకు తెచ్చుకునేవారు. ముఖ్యంగా గణితశాస్త్రాన్ని బోధించే అరుణాచలశాస్త్రి గారి పట్ల ప్రత్యేక అభిమానం చూపించేవారు. విద్యార్థిగా ఉన్నప్పుడు శ్రీమతి సరోజినీ నాయుడు విద్యార్థి సంఘాలలో ప్రసంగిస్తూ విద్యార్థులను మంత్రముగ్ధులను చేస్తూ జాతీయోద్యమం వైపు ఆకర్షితులను చేసే ఉపన్యాసాలు ఆయనను ఉత్తేజపరిచేవి. స్వామి రామానందతీర్థ, ఆయనను అనుసరించిన ఆంధ్రోద్యమ నాయకులు కొందరితో ఆయనకు తగినంత పరిచయముండేది. వయోభేదం లేకుండా అందరితో సన్నిహితంగా మెలిగేవారు. విద్యార్థిదశలోనే సహజ ప్రతిభ గలవాడు కావడంతో సురవరం

ఆ ప్రభావం కొంతపడినదని చెప్పక తప్పదు. చివరి దశలో వరంగల్‌లో చిన్నతోట పెంచుకొని ప్రకృతికి దగ్గరగా ప్రశాంతంగా జీవించాలనే ఆయన కోరిక నెరవేరలేదు.

మా తమ్ముడు సుధాకర్ ఉద్యోగరీత్యా వరంగల్‌లో స్థిర నివాసం యేర్పరచుకున్నాడు. మా అక్క కుటుంబం పిల్లల చదువులు ముగిసే వరకు వరంగల్‌లోనే ఉండేవారు. అయినా తెలంగాణ సారస్వత పరిషత్తు, వివిధ విద్యా, సాంస్కృతిక, సాహిత్య సంస్థలతో ఆయనకున్న అనుబంధం వలన బాపు హైదరాబాదు వదలలేకపోయినాడు. అందువలన హైదరాబాదులో నాకు ఆయనతో యెక్కువ కాలం కలిసి ఉండే అవకాశం కలిగింది.

క్రమశిక్షణ, సమయపాలన విషయంలో ఖచ్చితంగా ఉండేవాడు. ఆయనతో కలిసి పనిచేసిన వారి మీద కూడ దాని ప్రభావం కొంత పడినది. మా యింట్లో క్రమశిక్షణ విధిగా పాటించేవాళ్ళం. అవసరమైతే కఠినంగా ప్రవర్తించేవాడు.

ఐశ్వర్యం, ధనధాన్యాల వైపు ఆయన దృష్టి పోలేదు. నిరాడంబర జీవితంలోనే ఆయనకు సంతృప్తి, సంతోషం లభించేవి. ఎంత దూరమైనా రిక్షాలోనే తిరిగే వాడు. నా వివాహానికి పూర్వం మా యింట్లో అవసరానికి మించి యేవస్తువూ కొనేవాళ్ళం కాదు. ఇంట్లో పిల్లలతో ఆహ్లాదంగా, సరదాగా గడిపేవారు. ఎంత ప్రేమ, చనువు చూపించినా ఇంటా, బయటా అందరము ఆయన పట్ల భయభక్తులతో మెలిగేవాళ్ళం. ప్రేమగా పలకరిస్తూనే అవసరమైనప్పుడు ఆయన పలుకు దారుణాఖండల శస్త్రతుల్యము. మనసు నవనీతము.

కుల, మత భేదాలు పాటించేవారు కాదు. బీదల పట్ల ఆయనకు అపరిమితమైన కరుణ, జాలి. మా ఇంట్లో యెప్పుడూ ఇద్దరు, ముగ్గురు బీదపిల్లలకు ఆశ్రయమిచ్చి విద్యార్జనను ప్రోత్సహించి వీలైనంతవరకు వారి అర్హతలకు తగ్గట్లు జీవనోపాధి కల్పించేవారు. వారిలో కొంతమంది ఉన్నత పదవులలో రాణించినారు. బాపు వద్దకు సహాయార్థం పలువురు వచ్చేవారు. ఎవరినీ కించపరచకుండా వీలైనంత వరకు సహాయం చేసేవారు. ఇప్పటికీ బాపు సహాయం పొందిన ఎంతో మంది అభిమానులు మాకు అప్పుడప్పుడు ఎదురవుతూ ఆయనను జ్ఞాపకం చేసుకుంటారు.

బంధువుల కంటే స్నేహితులనే హితులుగా యెంచి వారితో కష్టసుఖాలు పంచుకున్నారు. చుట్టుప్రక్కల వారిని ఆప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలను విచారించే వారు. ఆయన స్వయంగా రచనలు చేయడమేకాక ఎన్నో కృతులను అంకితం అందుకున్నారు. అభిమానులు ప్రేమతో అంకితమిచ్చిన కృతి కుసుమాలు ఆయన స్నేహశీలతకు మచ్చుతునకలు. కొందరితో అభిప్రాయభేదాలున్నా అవి స్నేహానికి అడ్డువచ్చేవి కావు.

ఆడపిల్లల చదువులు నిర్లక్ష్యం చేసే ఆ రోజులలో నాకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వము ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్వాధీనం చేసుకోవాలనుకున్నప్పుడు ప్రజా నాయకులతో కలిసి ముందంజవేసి ఉస్మానియా యూనివర్సిటీని తెలంగాణకు దక్కేలా చేసిన ఘనత ఆయనకు దక్కింది. అదే యూనివర్సిటీ నుండి నేను ఎమ్.ఎస్‌సి. (మాథమాటిక్స్) డిగ్రీని తీసుకోవడం నాకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సెక్రటరీగా ఉన్న సమయంలో ఉత్తమ గ్రంథాలను చౌక ధరకు ప్రచురింపజేసి సామాన్యులకు సాహిత్య పరిచయం అందుబాటులో ఉండే సదవకాశం కల్పించినారు. ఏ విషయాన్నైనా కూలంకషంగా ఆలోచించి స్పష్టమైన, ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకునేవారు.

సభలను ప్రభుత్వ అనుమతి లేకుండానే డా॥ సర్వేపల్లి రాధాకృష్ణను సభలకు ఆహ్వానించి, ఆ సభలు మహావైభవంగా జరుపుకోవడం గురించి మల్లంపల్లి సోమశేఖరశర్మగారు "అఖిలాంధ్రదేశంలో అంతటి పని చేసి చూపించిన సంస్థ, అంత మహావైభవంగా సారస్వత పరిషత్తు సభలు అంత భారీ యెత్తున, అంత జయప్రదంగా జరిపిన సంస్థ ఒక్క సారస్వత పరిషత్తు సంస్థే. ఇది యెంత మాత్రం అతిశయోక్తి కాదు" అని జాబు ద్వారా తమ అభిప్రాయం తెలిపినారు. అలంపూరు వంటి చిన్న గ్రామంలో అంత గొప్ప యెత్తున సభలు జగజ్జేజీయమానంగా జరిపారంటే అది చాలా విశేషం. ప్రశంసా పాత్రమైన విషయం.

బాపు ప్రాతఃకాలం నాలుగున్నరకే లేచి సూర్యోదయానికి ముందే కాలకృత్యాలు పూర్తిచేసి మీగడ రంగు పట్టు ధోవతి, ఉత్తరీయం ధరించి ఆ పెద్ద వరండాలో పచార్లు చేస్తూ ఆదిత్య హృదయం, ముకుందమాల శ్లోకాలు, భారత, భాగవతాలలోని వందల పద్యాలు నిశ్చల హృదయంతో మైకు అవసరంలేని తనదైన ప్రత్యేకమైన కంచు కంఠంతో ఇంట్లో ప్రతిధ్వనించేటట్లు చదివేవారు. కుటుంబ సభ్యులపట్ల వాటి ప్రభావం ఇంకా గోచరిస్తున్నది. పుణ్యక్షేత్ర సందర్శనాలు, విహారయాత్రల పట్ల ఆయనకు అంతగా ఆసక్తి లేదు. ప్రభాత సమయంలో ఆధ్యాత్మిక చింతన ఆయన ధీశక్తిని, ఆత్మ విశ్వాసాన్ని సుసంపన్నం చేసింది.

ధనుర్మాసంలో తెల్లవారుజామున చన్నీటి స్నానాలు చేస్తూ సదాచార, సంప్రదాయ, సంపన్న కుటుంబంలో జన్మించి, తన చిన్నప్పుడు వరంగల్ 'సీతారామస్వామి కోవెల'లో మా కుటుంబం తగు పూజలు వైభవంగా జరిపిన జ్ఞాపకాలు, తీరిక సమయంలో వారి నాయనమ్మ భారత, భాగవతాలు చదువుతూ పురాణ కాలక్షేపం చేసేదనీ మాకు చెప్పేవారు.

బాపు మిత భోజనం ఇష్టపడేవాడు. పాలు, పెరుగు ఆయనకు గిట్టేవి కావు. బత్తాయి, జామపండ్లు ఇష్టపడేవాడు. కొన్నిరోజులు మధ్యాహ్న భోజనం తరువాత 'పాన్' వేసుకునే అలవాటు ఉండేది. భోజనానంతరం రెండు గంటలు విశ్రాంతి తీసుకునేవారు. ఆయన స్నేహితులను, పరిచయస్తులను, అపరిచయస్తులను ఎవరినీ ఇంట్లో కలవకపోయేవాడు. ఎక్కువ సమయం తన విలువైన కాలాన్ని వెచ్చించిన సారస్వత పరిషత్తులోనో, సాహిత్య అకాడమీ ఆఫీసు కళాభవన్‌లోనో తీరికగా కలిసేవారు.

ఆయన విద్యాభ్యాసము ఇంగ్లీషులో జరగడం వలన తనను ఇంగ్లీషులో షేక్స్‌పియర్, తెలుగులో భారత, భాగవతాలు ప్రభావితం చేసినవంటారు. 'జననీ జన్మభూమిశ్చ – స్వర్గాదపి గరీయసీ'. ఆయనకు స్వస్థలమైన వరంగల్ పట్ల ప్రత్యేక అభిమానం ఉండేది. 'మా ఊరు ఓరుగల్లు' అను విషయంపై ఆయన చేసిన రేడియో ప్రసంగం యెప్పటికీ మరువరానిది. అక్కడ దేవాలయాలు, కోటల శిథిలాల గతవైభవ చిహ్నాలు చూసినప్పుడు ఆయన మనసు కలవరపడేది. బాపు రాసిన 'కాకతీయులొకప్డు కరకునెత్తుటి కత్తికడుగుచోటు" అను పద్యము దీనికి నిదర్శనము. కాకతీయ సామ్రాజ్య పాలకులపై అభిమానముతో మా అమ్మాయిని ఆయన 'రుద్రమాంబ' అని పిలిచేవాడు. ఎన్ని పనుల వత్తిడిలో తీరికలేకుండా ఉన్నా నెలలో కొన్ని రోజులు వరంగల్‌లో గడిపేవారు. మనుమలు, మనుమరాళ్ళతో అవ్యాజ ప్రేమానురాగాలు పంచుకున్నాడు. వరంగల్‌లో మనుమలతో కలిసి వాహ్యాళికి (Walking) వెళ్ళేవాడు. ఆ సమయంలో ఆసక్తికరమైన అనేక అంశాల మీద ఉత్సాహంగా చర్చించేవారు. పిల్లల మీద

"తెలుగు తోటలో సాంస్కృతిక వసంతంలో వివిధ రచనా ప్రసూనాలను పూయించిన వాడు, సరసుడు, సహృదయుడు, రసాభిజ్ఞుడు, కుల, మత వర్గ విభేదరహితుడు, కార్యదక్షుడు, దీక్షాకంకణబద్ధుడు, ఆడి తప్పనివాడు, వెనుకడుగులేని వాడు, సూక్ష్మగ్రాహి, చతురవక్త, సజ్జీవనప్రవక్త, నాకు అత్యంత ఆత్మీయుడు." (బోయి భీమన్న)

"ఎంత వారినైన యెదిరించితివె గాని,
పదవినెంచి తలను వంచలేదు
సాయపడుటెగాని సాయమ్ముగోరవు
కవుల పాలిటి కల్పకమ్మునీవు
స్వాతిచినుకుకున్న స్వచ్ఛమౌ హృదయమ్ము
మధువు కన్న నెంతో మధురవాక్కు
వజ్రధారకన్న పదునైన శేముషి
మిత్రులందు ప్రాణమిత్రమీవు." (దాశరథి)

"తెలుగుల గుండె లందిచట తేజము గ్రుంకిన యట్టివేళలో
వెలుగులు పాదుకొల్పె, నిలిపెన్ మన యాంధ్రికి దేవళంబులన్
తెలుగు పొలాలలో పెనిచె దీక్షగ నెన్నిటినో కలమ్ములన్
హలములుగా కదల్చి నవహారి హిరణ్మయ వాఙ్మయమ్ములన్" (గుంటూరు శేషేంద్రశర్మ)

"వారి వాగ్ధోరణి, వారి నిర్మలస్వభావము, వారి వైదుష్యము నన్నెంతో ప్రభావితుణ్ణి చేసివేస్తుంది. ఇంతటి నిరాడంబరత, నిశ్చలత గల వ్యక్తిత్వం యింతవరకు మరొకటి నాకు కనిపించలేదు. ఒక బీద హరిజన కాంగ్రెస్ కర్తను ఇంతటి విద్యావేత్త ఆదరించటము చూచి ఆనందముతో నేనెంతో మురిసిపోయేవాణ్ణి. నా అదృష్టానికి గర్వించేవాణ్ణి.

(నములకంటి జగన్నాథం)

"చరిత్రలో మైత్రికి
చిహ్నంగా నిలిచె వ్యక్తి
నేటి భారత జవాన్ తూటాకంటే
సూటైన మాట గల వ్యక్తి
తెలుగు సాహితీ రంగంలో రక్తికి
ముక్తి కలిగించిన వ్యక్తి" (పోతుకూచి సాంబశివరావు)

"ఆయన మాటలు ఉచ్చరించడంలో ఒక ఊపు, ఒక విరుపు, ఒడుపు ఒకవింత చేర్పు ఉంది. హృదయరంజకంగా మాట్లాడుతాడు. పొట్టివాడె అయినా తనకంటే చాలా పొడుగైన వాళ్ళ యెదుట నిటారుగా నిలబడే శక్తి ఈయనకు ఉంది. నిలబడి ధైర్యంగా మాట్లాడగలడు. నిలబడటం అంటే ఊరికే నిలబడటం కాదు. మనిషి పెరుగగలడు. ఎంత ఎత్తుకు కావాలంటే అంత యెత్తుకు పెరుగగలడు. ఈయన దగ్గర ఇంకో విచిత్రం ఉంది. ఎదుటనున్న వ్యక్తి ఎంత యెత్తో అంత యెత్తుకు మాత్రమే పెరిగి ఊరుకోడు. ఆయనకంటె ఇంకో పది అడుగులు పైకి యెదిగి అక్కడి నుంచి క్రిందికి చూస్తాడు చిరునవ్వులు కురిపిస్తూ." (మునిమాణిక్యం నరసింహారావు)

జీవితంలో ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా ఏమాత్రం నిరాశా, నిస్పృహలు చెందక స్థిరచిత్తంతో యెదుర్కొన్నారు. ఎవరికీ తలవంచని ఆత్మగౌరవం, గుండె నిబ్బరం గల వ్యక్తి బాపు. ఒకసారి ఆయనకు కోపాన్ని తెప్పించే చర్చలు కొనసాగుతుండగా ఆయన ఆగ్రహావేశాలతో లేచి నిలబడిన సందర్భంలో "కూర్చుంటే వసిష్ఠుడు, నిలబడితే విశ్వామిత్రుడు" అని ఛలోక్తి విసిరినారట డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు.

మహాత్ముల సాన్నిధ్యాన్ని మనసారా వాంఛించిన బాపు భారతజాతిని జాగృతం చేసిన మహనీయుడు మహాత్మాగాంధీని సందర్శించే నిమిత్తం స్నేహితులతో కలిసి వార్ధాకు వెళ్ళి ఆయన దర్శనభాగ్యంతో పులకాంకితుడైనాడు.

తరువాత కాలంలో ఆయన రచనావ్యాసంగం వైపు అంతగా దృష్టి మరల్చలేదు. ఆయన రచనలమీద మచ్చుకు కొందరి అభిప్రాయాలు.

"ఉత్తమ రచనలను చదివిన చిత్త విశ్రాంతి ననుభవించినాను" – (రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ)

"పోతన్న, క్షేత్రయ్య, సూరన్న, ముద్దుపళని – వీరికి సంబంధించిన చిత్రణం సాటిలేనిది. వారి మీద రచనలు కొందరు చేశారు. కానీ మీ రచనలు అమోఘములు. మిమ్మల్ని మిక్కిలి ప్రశంసిస్తున్నాను." (శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి)

"పలుకుబడిలో జాతీయమై తెనుగుదనమును ప్రస్ఫుటము చేయుచున్నది." (పింగళి లక్ష్మీకాంతము)

మీ పద్య గద్యరచన మీ హృదయమువలె స్వచ్ఛమై మీ ప్రతిభను వేనోళ్ళ వ్యక్తం చేస్తున్నది. మీ నవనీత కావ్యము పేరుకు దగ్గ భాషను ప్రోవుచేసుకొని మెత్తగా, కమ్మగా సాగినది." (జాషువా)

"మీ నవనీతమిట్టే కరిగి హృదయమునకు వాజము కలిగించినది. పచ్చతోరణము యెప్పటికీ పచ్చతోరణమే గాక పచ్చల తోరణము." (వేలూరి శివరామశాస్త్రి)

బాపు అంతర్జాతీయ తెలుగు సంస్థ మొదలగు అనేక సంస్థలకు అకుంఠిత దీక్షతో అవిరళకృషి చేసినారు. ఆయన నిర్వహించిన పదవులు, రచించిన గ్రంథాలు, కృతిగొన్న గ్రంథాలు, జీవిత విశేషాలు శ్రీ టి.శ్రీరంగస్వామి గారు రచించిన "దేవులపల్లి రామానుజరావు – ఒక రేఖాచిత్రము"లో వివరంగా విశదీకరించబడినవి ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీ 1990 మే 19వ తేదీనాడు వీరికి డాక్టరేటు పట్టాను యిచ్చి గౌరవించినది.

ప్రాచీనాంధ్ర కవులలో తిక్కన, పోతన, వేమన ఆయన అభిమానకవులు. ఆయనకు జీవితమంతా అండదండగా నిలిచిన ప్రాణ స్నేహితుడు మాటేటి రామప్పగారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ బాపు "నేను హింసాత్మక ఉద్యమాలు ఇష్టపడను. రచనలలో సహితం హింసా ప్రబోధము నాకు నచ్చదు. నేను అభ్యుదయ దృక్పథం గల మితవాదిని. గోపాలకృష్ణ గోఖలే పట్ల అభిమానం కలవాడిని. సామ్యవాద సమసమాజ స్థాపన నా ఆశయం. అందుకు అనుగుణమైన రచనలను ఆహ్వానిస్తున్నాను" అని తెలియజేసినాడు.

కొందరు ప్రముఖులు కొన్ని సందర్భాలలో ఆయనను గురించి తెలిబుచ్చిన అభిప్రాయాలు యిందు పొందుపరుస్తున్నాను.

"భవదీయ విశ్వాసపాత్రుడు అనడం చేతా వాతా లేనివారు.
35 యేళ్ళకుపైగా సన్నిహితంగా యెరిగిన నేను ఆయనను
'అజాతశత్రువు' అనలేను గానీ 'అతీత శత్రువు' అని నితాంత స్వరంతో
చాటగలుగుతాను." (డా॥ సి.నారాయణరెడ్డి)

మహనీయుల జీవితాలకు దర్పణం పట్టిన దేవులపల్లి వ్యాసాలు

– డా॥ వి.వీరాచారి

తెలంగాణ భాషా – సాహిత్య సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమకారుల్లో డా॥ దేవులపల్లి రామానుజరావుగారు తలమానికం వంటివారు. ఆయనది విశిష్టమైన వ్యక్తిత్వం. బహుముఖీన ప్రతిభ. అకుంఠితదీక్ష దక్షత గల కార్యకర్త. పరిపాలనా ధురంధరుడు. క్రమశిక్షణకు మారుపేరు. సభల్లో పాల్గొనే కవులు – రచయితలతో పాటు ఆ సభలో కుర్చీలు వేసే శ్రామికున్ని గుర్తుంచుకొని అభినందించే సహృదయుడు. చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు అన్నట్లు "చుట్టూర వున్న చీకటిని చూస్తూ తిడుతూ కూర్చునే కన్న ఒక చిరుదివ్వెను వెలిగించడం మేలు" అన్న భావానికి ప్రతిరూపంగా నిలచిన వాడు మన దేవులపల్లి రామానుజరావుగారు.

తెలంగాణ ప్రాంతంలో ఉర్దు రాజభాషగా చెలామణి అవుతున్న నిజాం కాలంలో తెలుగుభాషా సాహిత్య సంస్కృతుల పరిరక్షణకు కంకణం కట్టుకున్న ఆనాటి మహనీయుల్లో దేవులపల్లి రామానుజరావుగారు ఒకరు. ముఖ్యంగా ఆంధ్ర సారస్వత పరిషత్తుకు పర్యాయపదంగా నిలిచినవాడు. కాబట్టి తెలంగాణ సారస్వత పరిషత్తువారు డా॥ దేవులపల్లి రామానుజరావు శతజయంతి ఉత్సవంలో భాగంగా నవంబర్ 27, 2016న వరంగల్లులో ఒకరోజు సదస్సును నిర్వహించడం అభినందనీయం. ఈ సదస్సులో దేవులపల్లివారు రచించిన "గౌతమబుద్ధుడు – జవహర్లాల్", 'వేగుజుక్కలు' వ్యాస సంపుటాలపై పత్ర సమర్పణ చేయడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ సారస్వత పరిషత్తు వారికి కృతజ్ఞతలు.

'తెలుగుసాహితి' పేరుతో నలభైనాలుగు వ్యాసాలతో 1991లో వీరి మరొక వ్యాస సంపుటిని కూడా ఆంధ్ర సారస్వత పరిషత్తు వారు ప్రచురించారు. నాకు నిర్దేశించిన పరిధిలోనికి ఈ వ్యాస సంపుటి రాదు. కాబట్టి నా పత్రాన్ని 'గౌతమబుద్ధుడు – జవహర్లాల్', 'వేగుజుక్కలు' ఈ రెండు వ్యాస సంపుటాలకే పరిమితం చేస్తున్నాను.

'గౌతమబుద్ధుడు – జవహర్లాల్' వ్యాససంపుటిని ఆగష్టు 1980లో ఆంధ్రసారస్వత పరిషత్తు వారు ప్రచురించారు. అరవైనాల్గు పేజీల ఈ వ్యాససంపుటిని పరిశీలిస్తే విషయపరంగా మనం మూడుభాగాలుగా విభజింపవచ్చు. మనిషి పుట్టుక చావు మధ్యలో ఉండే జీవితంలో దుఃఖం ఎందుకుంటుందో తెలుసుకోడానికి గౌతమబుద్ధుడు రాజ్యాన్ని, భార్యాబిడ్డలను, ఇంటిని వదలి అర్ధరాత్రి అన్వేషకుడుగా బయలుదేరాడు. సర్వదుఃఖాలకు కోరికలే కారణం. "ఈ చరాచర జగత్తు అంతా పంచభూతాత్మకమైంది. ప్రేమ, కరుణ, అహింస – ఈ మూడింటిని జీవితంలో అలవరకుకొని సుఖజీవనం సాగించండి. బుద్ధంశరణం గచ్ఛామి సంఘం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి" అని బోధించిన

"మూర్తి యెంత చిన్నదో కీర్తి అంత పెద్దదై చేయి తిరిగిన సవ్యసాచి. పాత్రికేయుడుగా, భావుకుడైన కవిగా, ఉపన్యాసకుడుగా, విద్యాశాఖా నిర్వాహకుడుగా, తాను పాల్గొన్న ప్రతి పనిలో తమ సామర్థ్య కీర్తిని ప్రస్ఫుటంగా ముద్రించినారు. తమ కవితా సంకలనము 'పచ్చతోరణము'ను గుణగౌరవం చేత పచ్చల తోరణంగా చేసినారు." (మరుపూరు కోదండరామిరెడ్డి)

"ఎందరో సాహితీపరుల్ని ఉత్తేజపరిచినారు. 'యువతను ప్రభావితం చేసినారు. ఆంధ్ర సారస్వతపరిషత్తును భిన్నభిన్న మనః ప్రవృత్తులవారికీ, భిన్న భిన్న మతాలవారికి, అభిమతాల వారికి, భిన్న అభిరుచులవారికి కూడలి స్థలంగా తీర్చినారు. అక్కడ సాహిత్యమతం తప్ప మరే మతానికి తావులేదు. అక్కడ కవితారసం తప్ప మరే రస ప్రవృత్తికి ఆస్కారం లేదు. ఎంతటి కవి చక్రవర్తి అయినా పరిషత్తు నీడపడగానే తలవంచి మన తల లూపింపవలసినదే. అక్కడ ఒక గంటసేపు కూర్చుంటే చాలు వేయి సంవత్సరాల తెలుగు సాహిత్య చరిత్ర మనకనులముందు కదలాడినట్లుంటుంది." (పేర్వారం జగన్నాథం)

"నిండయిన విగ్రహము, భూ
ఖండమ్ముల నేలజాలగల ప్రస్ఫుటతే
జుండగు 'దేవులపలి' కుల
మండనుడిల భోగ భాగ్యమహిమము గనుతన్" (జ్ఞానానందకవి)

పరోపకారమే ధ్యేయంగా గల ఆయన ఆశ్రితులకు ఉచితరీతిన సహాయం చేసేవాడు. ప్రతిభ, పాండిత్యం సహజంగానో స్వయంకృషితోనో రావాలి. దక్షత గల వారిని, అర్హులను యేమూలనున్నా ప్రోత్సహించి, ఆదరించాలనే ఆయన తపన. ఆయన విమర్శలకు జడిసేవాడు కాదు – నిజానికి పట్టించుకునేవాడే కాదు. సత్కార్య నిర్వహణలో పట్టుదల, అకుంఠితదీక్షలతో సఫలీకృతుడై 'ఖలులు తిట్టిరటంచు కలతపడనేల' అనే మహామనీషి ఆయన.

1943వ సంవత్సరంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపన జరిగినది. అప్పటినుండి ఆ సంస్థతో యేర్పడిన సంబంధం ఆయనకు యావజ్జీవ సంబంధంగా పరిణమించినది. తెలంగాణ సారస్వత పరిషత్తు సంస్థ పటిష్టమైన కార్య నిర్వాహకవర్గం ఆధ్వర్యంలో సర్వతోముఖాభివృద్ధి చెంది 'వజ్రోత్సవం' జరుపుకోవడం ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుంది. సారస్వత పరిషత్తు ఆయన జన్మ దినాన్ని పురస్కరించుకొని ప్రతిసంవత్సరము ఒక ప్రసంగాన్ని నిర్వహించి వక్తను సన్మానించడం అభినందనీయము. ఇది ఆయన విలువైన జీవితానికి ఘనమైన సత్కారం.

ఆయన జీవితకాలంలో ఒక్కరోజు కూడ అస్వస్థతతో పడుకోవడం నేను చూడలేదు. బాపు చివరి దశలో కొంత అస్వస్థతకు గురియై బర్కత్‌పురాలోని మా స్వగృహంలో చికిత్స తీసుకుంటూ విశ్రాంతి తీసుకున్నారు. సారస్వత పరిషత్తు కవి, పండితులు, భాషాభిమానులకు ఆలవాలమై, సమర్ధవంతుల సారథ్యంలో 'దేశ భాషలందు తెలుగులెస్స' అన్నట్లు దేశమంతా తెలుగు పరిమళాలు గుబాళించాలనే ఆయన అంతిమ కోరిక. 1993 జూన్ 8వ తేదీన ప్రశాంతంగా నిరాసక్తంగా చూస్తూ మా హృదయాలను కలవరపరిచి బాపు భగవత్ సన్నిధిని చేరి శాశ్వతంగా మాకు భౌతికంగా దూరమైనారు. 2016 ఆగస్టు 25వ తేదీన ప్రారంభించి ఆయన శతజయంతి ఉత్సవాలను దిగ్విజయంగా జరిపిస్తున్న తెలంగాణ సారస్వత పరిషత్తు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ముగిస్తున్నాను.

గౌతమబుద్ధుడు వ్యాసంలో దేవులపల్లివారి నిర్మాణపరమైన ఎత్తుగడను చూడండి. "అదియీనాటి మాట కాదు. చాలా సంవత్సరాల క్రింద జరిగిన సంగతి. రెండు వేల అయిదు వందల సంవత్సరాల క్రిందటి ముచ్చట" అంటూ వ్యాసాన్ని ప్రారంభించారు. ఎత్తుగడలోనే చదువరులకు ఉత్కంఠతను కలిగించారు. అది ఏనాటి మాట? ఎవరిని గురించి చెబుతున్నమాట?– అనే ప్రశ్నలు పాఠకునిలో విషయాసక్తిని పెంచుతాయి. చదువాలన్న ఉత్సాహాన్ని కలిగిస్తాయి. సాధారణంగా ఇలాంటి ఎత్తుగడలు సృజనాత్మక ప్రక్రియకు చెందిన కథ, నవల వంటి ప్రక్రియల్లో కనిపిస్తాయి. ఈ శిల్పాన్ని దేవులపల్లి వారు వ్యాస ప్రక్రియలో వాడుకున్నారు. వ్యాసాన్ని కళాత్మక ప్రక్రియగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా సరళ వాక్యాలతో వ్యాసాలు రాయటంలో దేవులపల్లి దిట్ట.

ప్రశ్నించడం అనేది ప్రగతికి సోపానం. ప్రశ్నించే తత్వం లేని మనిషి బతుకులో ఎదుగుబొదుగు ఉండదు. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా జీవిస్తాడు. సిద్ధార్థునిలో ప్రశ్నించే తత్వం ఉంది కాబట్టే బుద్ధుడు అయ్యాడు. అసూర్యంపశ్యగా పెరిగిన సిద్ధార్థుడు ఒక రోజు బయట ప్రపంచాన్ని చూసి "నేను, నా భార్య, నా కుమారుడు" అందరూ జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ముసలివాళ్ళం కావలసిందేనా?– అని తన రథసారధి చెన్నుని ప్రశ్నించాడు. అలాగే రోగగ్రస్తుడైన పేదవాడు, కాటికి తీసుకెళ్తున్న శవం, జీవితంపై విరక్తి కలిగి సన్యసించిన వ్యక్తి – ఇలా నాలుగు సంఘటలను చూసిన సిద్ధార్థునిలో ప్రపంచాన్ని గురించి తెలుసుకోవాలన్న జిజ్ఞాస కలిగి ఇల్లు విడిచి వెళ్లాడని రచయిత సిద్ధార్థుని జీవితంలో జరిగిన సంఘటనను సూటిగా చెప్పారు.

జ్ఞాన తృష్ణ చేత దేశసంచారం చేస్తున్న సిద్ధార్థుడు గయలోని బోధి వృక్షం క్రింద అలసట చేత పడిపోయాడు. దేవుని పూజించడానికై సుజాత అనే స్త్రీ పాలు పండ్లు తీసుకొని అటువైపుగా వెళ్లుతూ సిద్ధార్థుని పరిస్థితికి చలించి, ఆ పాలు పండ్లను ఆయనకు ఆహారంగా పెట్టి తేరుకునే విధంగా చేసింది. ఈ విషయాన్ని గ్రహించిన సిద్ధార్థునిలో 'భూతదయకు మించిన దైవంలే'దనే భావన పురుడుపోసుకొన్నది. తనకు సుజాత చేసిన సపర్యల వల్ల ఆయనలో ఈ జ్ఞానోదయం కలిగి బుద్ధుడుగా మారి అష్టాంగ మార్గంలో బౌద్ధమతాన్ని విశ్వ వ్యాప్తం చేశాడు. రక్తపాతం లేని, రాని సమాజం కోసం పరితపించాడు– అనే విషయాన్ని రచయిత సూటిగా చెబుతూ బుద్ధునికి అశోకుడు ఎలాంటి వాడో ఆధునికయుగంలో బుద్ధుని బోధనలతో ప్రేరేపితుడైన గాంధీజీకి నెహ్రూ అలాంటివాడే అని ఒక్క వాక్యంతో సమన్వయం చేసి నెహ్రూ వ్యక్తిత్వాన్ని మన ముందు ఆవిష్కరించాడు.

అంతేకాదు బుద్ధుడు పుట్టింది వైశాఖ పౌర్ణమినాడు. ఆయన మరణించింది కూడా అదేరోజు. యాదృచ్ఛికమే కావచ్చు గాని ఆయనకు సుజాత ద్వారా జ్ఞానోదయం అయింది కూడా అదే రోజు కావడం విశేషం అంటారు. ముఖ్యంగా ఆయన ఈ వ్యాసంలో 'బుద్ధునికి జ్ఞానోదయం అనుభవం వల్ల కలిగిందే తప్ప ఏ దైవశక్తి వల్ల కాదు' అనే విషయాన్ని చెప్పడం గమనార్హం.

జవహర్లాలు నెహ్రూ వ్యాసాన్ని మాత్రం రచయిత సూటిగా ప్రారంభించారు. 'జవాహర్' అనగా రత్నం. నహర్ అనే హిందీ పదానికి తెలుగులో నది అని అర్థం. కాశ్మీరు పండిట్ వంశానికి చెందిన నెహ్రూ కుటుంబం వలస వచ్చి ఢిల్లీ ప్రాంతంలోని ఒక నదీ తీరాన జీవించడం మూలంగా వీరి కుటుంబానికి నెహ్రూ అనే ఇంటిపేరు వచ్చింది అంటూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ పేరులోని పదాల అర్థాలను పరిచయం చేసి, మన దేశంలోనే కాదు

బుద్ధుని జీవిత విశేషాలతో కూడిన పెద్ద వ్యాసం మొదటిది. స్వల్పంగా తేడా తప్ప రెండో వ్యాసం కూడా ఈ కోవకు చెందిందే.

జవహర్లాల్ నెహ్రూ సిరిసంపదలతో తులతూగుతున్న కుటుంబంలో పుట్టాడు. పాశ్చాత్య దేశాల్లో ఉన్నత చదువులు చదివాడు. లాయర్‌గా సుఖమయ జీవితాన్ని గడపవచ్చు. అయినా నెహ్రూ ఆ బాటలో నడవలేదు. బుద్ధుడు, క్రీస్తు బోధనలను జీర్ణించుకొని, సూర్యుడస్తమించని బ్రిటిషు సామ్రాజ్యంపై సత్యాగ్రహ ఆయుధాన్ని ప్రయోగించి, వారి సామ్రాజ్య పునాదుల్ని కదలించిన జాతిపిత గాంధీజీ అడుగుజాడల్లో నడిచాడు. కుటుంబానికి దూరంగా అనేక సందర్భాల్లో కఠోరమైన జైలు జీవితాన్ని గడిపాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాద సంకెళ్ల నుండి భారతమాత విముక్తిపొందగానే ఈ దేశ మొదటి ప్రధానిగా, అలీన ఉద్యమ నిర్మాతగా తనదైన వ్యక్తిత్వాన్ని నిలుపుకున్న జవహర్లాల్ జీవితాన్ని చిత్రించిన వ్యాసం రెండవది.

అయితే తేడా ఒక్కటే. బుద్ధుని వ్యాసం క్రీ.పూ.నికి చెందిన విషయాన్ని జవహర్లాల్ వ్యాసం క్రీ.శ.లో ఆధునిక యుగానికి సంబంధించిన విషయాన్ని చిత్రించింది. ఇంకో గమనింపదగిన విషయం ఏమిటంటే ఈ ఇద్దరు మహాపురుషులు భారతదేశానికి చెందినవారు.

ఇక మూడో విభాగం 'మహనీయుల మహితోక్తులు' శీర్షికన భాష, జాతి, ప్రాంత భేదాలు లేకుండా రాసిన నాలుగు లఘు వ్యాసాలున్నాయి. అవి 1. హజ్రత్ ఖ్వాజా మొయినోద్దీన్ చిష్తి, 2. మహ్మద్ ప్రవక్త, 3. గాలిబ్, 4. చార్లెస్ ఫిలిప్స్‌బ్రౌన్. ఈ నాలుగు వ్యాసాలు కూడా విషయపరంగా వైవిధ్యాన్ని కలిగి ఉన్నాయి. మొదటి రెండు వ్యాసాలు మానవులకు జీవన్ముక్తిని కలిగించడం కోసం జీవితాంతం బోధనలు చేసిన మహనీయులకు సంబంధించినవి. మూడో వ్యాసం పారసీక కవికి, నాల్గో వ్యాసం రచయిత – పరిశోధకుడు, పరభాషీయుడైనప్పటికి తెలుగు భాషాసాహిత్యాలకు జీవం పోసిన ఆంగ్లేయ నిజాయితీ అధికారి సి.పి.బ్రౌన్ జీవిత విశేషాలకు సంబంధించింది.

వ్యాసం విషయపరమైందే అయినా వ్యాసరచన కూడా ఒక కళే. ఎందుకంటే 'విషయం' ఒక్కటే అయినా అవసరం, ఉపయోగం, సందర్భాన్ని బట్టి వ్యాస స్వరూపం మారుతుంది. సారం మారదు. ఉదాహరణకు వినోద వ్యాసాలున్నాయనుకోండి వాటి నిర్మాణం వేరు. ఇక్కడ విషయం కన్నా విషయాన్ని ఆహ్లాదకరంగా చెప్పడం ముఖ్యం. సామయిక వ్యాసాల్లో విషయం ముఖ్యం. పుస్తక సమీక్షవ్యాసాలు విహంగ వీక్షణంగా ఉండాలి. వ్యక్తుల గురించి రాసేప్పుడు అతిశయోక్తులకు, అవాస్తవాలకు తావు ఇవ్వకుండా రాయాలి. వాటి పరిధి పరిమితిని బట్టి విషయవింగడింపు, విశ్లేషణ ఉండాలి. రచయిత వైయక్తిక అభిప్రాయాలకు ఇక్కడ తావు ఉండకూడదు.

దేవులపల్లి రామానుజరావుగారు రాసిన 'గౌతమబుద్ధ – జవహర్లాల్', 'వేగుజుక్కలు' – ఈ రెండు వ్యాస సంపుటాలు ఈ కోవకు చెందినవి. ముందుగా గౌతమబుద్ధ – జవహర్లాల్ వ్యాస సంపుటిని పరిశీలిద్దాం.

'కొండ అద్దమందు కొంచమై ఉండదా' అని వేమన అన్నట్లు చూడడానికి ఈ పుస్తకం చిన్నదే అయినప్పటికీ ఇందులో రెండు పెద్ద వ్యాసాలు, నాలుగు చిన్న వ్యాసాలు మొత్తం ఆరు వ్యాసాలున్నాయి. ఈ వ్యాసాల శీర్షికలను చదువుతుంటేనే దేవులపల్లి రామానుజరావుగారిలో ఉన్న వస్తు పరిజ్ఞానం, మంచి ఎక్కడున్నా కుల మత ప్రాంత భాషా భేదాలను చూడకుండా గ్రహించాలి అన్న సహృదయత మనకు కనిపిస్తాయి.

"వీరేశలింగము ధనవంతుడుకాడు, విశ్వవిద్యాలయాల్లో గొప్ప డిగ్రీలను బడసిన విద్యాధికుడుకాడు. తక్కువ ఆదాయంతో, ఎక్కువ చాకిరీతో, కటకటలతో, కష్టములతో జీవితము గడచు ఉపాధ్యాయవృత్తి ఆయనది. అయినప్పటికి, సకల సౌకర్యములు, సిరిసంపదలు, విద్యావిజ్ఞానము కలిగినవారు నెరవేర్చలేని మహాకార్యములను ఆయన సాధించినారు".

ఈమాటలు కందుకూరి వీరేశలింగము పంతులు వ్యాసం లోనివి. ఇది మూడు పేజీల పరిధిలోని వ్యాసం. ఈ ఒక్క పేరా చాలు కందుకూరి వ్యక్తిత్వాన్ని అంచనా వేయడానికి. అదేవిధంగా సంకల్ప బలం ఉన్నవారు ఈ లోకంలో సాధించలేనిది ఏదీలేదన్న చారిత్రక సత్యాన్ని కూడా దేవులపల్లి మనముందుంచారు.

'కొమర్రాజు వేంకటలక్ష్మణరావు' వ్యాసంలోని చివరి పేరాను చూడండి. "ఆధునికాంధ్ర వాఙ్మయసౌధమునకు మూల స్తంభములు అయిదు. 1. వీరేశలింగం 2. కొమర్రాజు లక్ష్మణరావు 3. పండితారాధ్యుల నాగేశ్వరరావు 4. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి 5, గురజాడ అప్పారావు" అని ప్రతిపాదన చేశారు. పైకి చూడడానికి ఇన్ని నాలుగు, అయిదు వాక్యాలే కావచ్చు. కానీ ఈ వాక్యాలను మామూలువారు రాయలేరు. విస్తృతమైన అధ్యయనం చేసినవారికే ఇది సాధ్యం. కడివెడు మజ్జిగను చిలికితేనే పిడికెడు వెన్న వస్తుంది.

అలాగే 'ముట్నూరి కృష్ణారావు' వ్యాసంలో "కృష్ణారావుగారికి విశిష్టమైన వ్యక్తిత్వము కలదు. కృష్ణారావుగారు కృష్ణా పత్రికలో పూర్తిగా లీనమైపోయారు. ఈ విధంగా పత్రికతో అద్వైతము కలుగజేసుకొనిన పత్రికా రచయిత ఆంధ్రులలో లేరు" అంటారు రామానుజరావుగారు. 'కట్టమంచి రామలింగారెడ్డి' వ్యాసంలో దేవులపల్లివారి నిష్పాక్షికమైన తీర్పు ఎలా ఉందో చూడండి.

"డాక్టర్ రెడ్డిగారు గొప్ప మేధావి, విద్యావేత్త, నిజముగా వీరితో సమానమైన శేముషీధురంధరులు, విజ్ఞానులు మనదేశమున మిక్కిలి అరుదనియే చెప్పవలెను. కాని రాజకీయ రంగమున డాక్టరు రెడ్డిగారు చేసిన శాఖా చంక్రమణము వలన వారి శక్తి సామర్థ్యములకు తగినంత కీర్తి వారికి లభించుటగాని, దేశమునకు వారి వలన తగినంత మేలు కలుగుట గాని జరగలేదు" అంటారు.

'గాడిచర్ల హరి సర్వోత్తమరావు' వ్యాసంలో "విజ్ఞానం, శీల సంపద, త్యాగనిరతి ముప్పిరిగొన్న మహనీయ వ్యక్తిత్వం స్వర్గీయ గాడిచర్ల హరి సర్వోత్తమరావుగారిది" అంటూ వ్యాసం ఎత్తుగడలోనే ఆయన వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా రావిచెట్టు రంగారావుగారిని గురించి రాస్తూ "ఎందరో మహానుభావులు అను త్యాగరాజ మాటలు అందరికి తెలిసినవే. అయితే మహానుభావులైన వారు అందరికి తెలిసినవారు కారు. కీర్తిని కోరక, డబ్బును ఆశించక, పదవులకై ప్రాకులాడక కర్తవ్య పరాయణులైన వారి సంఖ్య ఎప్పుడూ తక్కువగానే ఉంటుం"దంటూ రావి చెట్టు రంగారావుగారు ఆ కోవకు చెందినవారు అని ఈ వ్యాసంలో నిరూపించారు.

ఈ విధంగా కనిష్ఠంగా రెండు పేజీలకు తగ్గకుండా గరిష్ఠంగా నాలుగు పేజీలకు మించకుండా మహనీయుల వ్యక్తిత్వాలను హేతుబద్ధంగా ఆవిష్కరించే వ్యాసాలను రాయటంలో దేవులపల్లి రామానుజరావు ఆయనకు ఆయనే సాటి నిరంతర అధ్యయనం, తన చుట్టూవున్న సమకాలిక సహచరులతో కలిసి ప్రత్యక్షంగానో పరోక్షంగానో పనిచేసిన అనుభవం, తాను పరిశీలించిన సామాజిక జీవితం నేపథ్యంగా ఆయన వ్యాసాలు రూపుదిద్దుకున్నాయి. కాబట్టి ఈ వ్యాసాలు భావితరాల అధ్యయన పరులకు దిక్సూచికలు అనడంలో సందేహం లేదు.

ప్రపంచంలోని గొప్ప వారందిరిలోనూ నెహ్రూ రత్నం వంటివాడు అని సమన్వయం చేశాడు. సిరిసంపదలతో తులతూగుతున్న నెహ్రూ ఎలా జాతీయనాయకుడిగా ఎదిగారో ఆయన జీవితంలోని ప్రధాన ఘట్టాలను తీసుకొని జవహర్లాల్ నెహ్రూ సమగ్రవ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించడానికి ఈ రెండు వ్యాసాలు దోహదపడతాయన్నమాట అతిశయోక్తికాదు.

ఈ సంపుటిలోని మిగతా నాలుగు వ్యాసాలు రేడియోకోసం రాసిన ప్రసంగ వ్యాసాలు. చాలమందికి ముద్రణకు సంబంధించిన వ్యాసాలకు రేడియోప్రసంగ వ్యాసాలకు తేడా తెలియదు. విశ్వవిద్యాలయాల్లో పనిచేసే కొందరు ఆచార్యులుకూడా ముద్రణ వ్యాసాల్లాగా 'పైన చెప్పిన విధంగా, కింద పేర్కొన్న విధంగా' అనే మాటలను ప్రసంగ వ్యాసాల్లో వాడుతుంటారు. ఇంకోవిషయం ముద్రణ వ్యాసం పఠితకు సంబంధించింది. రేడియోప్రసంగ వ్యాసం శ్రోతకు సంబంధించింది. పఠితకు తాను ఒకసారి చదివిన వ్యాసంలోని అంశం అర్థం కాకపోతే తిరిగి చదువుకునే అవకాశం ఉంటుంది. శ్రోతకు ఆ అవకాశం ఉండదు. వినగానే విషయం వెంటనే అర్థం కావాలి. అందుకు అనుగుణంగా మెళకువలు ప్రదర్శిస్తూ రేడియో ప్రసంగవ్యాసాన్ని రచయిత రాయవలసి ఉంటుంది. ముద్రణ వ్యాసంలాగే ధ్వని సంబంధమైన ప్రసంగాన్ని కూడా సూటిగానూ, ఉత్కంఠభరితంగానూ రాయవచ్చు. ఎలారాసిన ఫరవాలేదు. కానీ శ్రోతను తన ప్రసంగానికి కట్టిపడేయాలి. దేవులపల్లి రామానుజరావుగారికి ప్రసంగ వ్యాసాలకు సంబంధించిన ఈ శిల్పం తెలుసు.

అదేవిధంగా ముద్రణ వ్యాసానికి 'స్థలం' ఎంత ముఖ్యమైందో ప్రసంగవ్యాసానికి 'కాలం' కూడా అంత ముఖ్యమైనది. మచ్చుకు దేవులపల్లి రాసిన చార్లెస్‌ఫిలిప్బ్రౌన్ వ్యాసం ఎత్తుగడ చూడండి.

"ఆయనది తెలుగు సీమకాదు. ఆయన మాతృభాష తెలుగుకాదు. ఆయన వృత్తి తెలుగు భాషా సంస్కృతులకు సంబంధించిందికాదు"- అంటూ వ్యాసాన్ని ఉత్కంఠభరితంగా రాస్తూ, తెలుగుభాషా, సాహిత్యాల వికాసానికి బ్రౌన్ చేసిన కృషిని ఎవ్వరూ చేయలేదని ప్రతిపాదన చేశారు. ఈప్రతిపాదనతో కూడిన విషయాన్ని వింటున్న మనలో తప్పనిసరిగా ఆత్మ విమర్శ మొదలవుతుంది. తెలుగువారమై ఉండి కూడా బ్రౌన్ చేసిన కృషిలో పావుభాగమైనా మనం చేయలేకపోతున్నామే అనే ఆవేదన మొదలవుతుంది.

శ్రీదేవి పబ్లికేషన్స్‌వారు జనవరి 1986లో 'వేగుచుక్కలు' వ్యాస సంపుటిని ప్రచురించారు. దీనిలో పదివ్యాసాలు ఉన్నాయి. అవి 1. కందుకూరి వీరేశలింగం పంతులు 2.కొమర్రాజు వేంకట లక్ష్మణరావు 3. ముట్నూరి కృష్ణారావు 4. కట్టమంచి రామలింగారెడ్డి 5. గురజాడ అప్పారావు 6. కాశీనాథుని నాగేశ్వరరావు 7.గాడిచర్ల హరి సర్వోత్తమరావు 8. రావిచెట్టు రంగారావు 9. మాడపాటి హనుమంతరావు 10. సురవరం ప్రతాపరెడ్డి. ఈ పదిమంది వ్యక్తులు సామాన్యులు కారు. ఒక్కొక్కరు వివిధ రంగాల్లో నిష్ణాతులు. వ్యష్టిప్రయోజనం కన్నా సమిష్టి ప్రయోజనానికి, సమాజ అభివృద్ధికి జీవితాంతం పాటుపడిన వ్యక్తులు. అందుకే దేవులపల్లివారు ఈవ్యాస సంపుటికి 'వేగుచుక్కలు' అని పేరు పెట్టారు.

రావిచెట్టు రంగారావు, మాడపాటి హనుమంతరావు - ఈ రెండు వ్యాసాలు రేడియోకోసం రాసినవి. మిగతా ఎనిమిది వ్యాసాలు శోభ సాహిత్యమాస పత్రికలోనూ, తెలుగువాణి, కళాసౌరభం సాహిత్యపత్రికలోనూ ప్రచురణ పొందినాయి.

అని నమ్మకం లేక వెళ్ళి కలిసినాను. "నన్ను జె.బాపురెడ్డిగారు పంపించారు" అన్నాను. వెంటనే పరిషత్తు ఆఫీసు మేనేజర్ హరి కిషన్‌రావు గారిని పిలిచి ఈయనకు టి.పి.టి. సీటు నిమిత్తం అడ్మిషన్ ఫీజు రూ.125/- తీసుకొని రసీదు ఇవ్వుమని చెప్పినారు. అప్పుడు నా ఆనందానికి అవధులు లేవు. ఉద్యోగం పొందినంత సంతోషం కల్గింది. ఇది నా మొదటి పరిచయంగా డా॥ దేవులపల్లి రామానుజరావుగారి ముందు నిలబడ గల్గినాను.

1975 సం॥లో పరిషత్తులో తెలుగు పండిత శిక్షణ పూర్తి చేసిన తరువాత 1976 సం॥లో నా వివాహం జరిగింది. 1977 సం॥లో తెలుగు పండిట్ గ్రేడు-2గా వరంగల్లు జిల్లా హన్మకొండ పట్టణంలో ఒక ప్రైవేటు పాఠశాలలో రూ.125/- నెలసరి వేతనంతో పనిచేస్తూ ఆంధ్రసారస్వత పరిషత్తు వారి అనుమతితో మొదటి 100 మంది ప్రాథమిక పరీక్షార్థులతో ప్రభుత్వోన్నత బాలికల పాఠశాల పెట్రోల్‌పంపు పరీక్షా కేంద్రంగా పరీక్షలు నిర్వహించాను. తరువాత ప్రాథమిక, ప్రవేశ పరీక్షార్థులతోను, మళ్ళీ తరువాత పరీక్షలకు ప్రాథమిక, ప్రవేశ, విశారద పూర్వోత్తర భాగముల పరీక్షార్థులు 100 మంది 200, 300, 400, 500 - 1000 మంది అభ్యర్థులు వివిధ పరీక్షలకు హాజరైనారు. సెప్టెంబర్ / అక్టోబర్, ఫిబ్రవరి/ మార్చి బ్యాచ్‌లలో అదే సంఖ్యలో హాజరు పరిచినాను. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో సుమారు 30 కేంద్రాలలో ఆరు నెలలకొకసారి ఈ పరీక్షలు నిర్వహించేవారు. అన్ని పరీక్షాకేంద్రాల పరీక్షార్థులు ఒక ఎత్తు - వరంగల్లు పరీక్షా కేంద్రం ఒక ఎత్తుగా రామానుజరావుగారు భావించేవారు. అభ్యర్థులను ఆయా పరీక్షలు వ్రాయించుటకు సంఖ్యను వృద్ధి చేయుటయేగాక పరీక్షాశుల్కం వలన పరిషత్తుకు ఆర్థికంగా వరంగల్లు కేంద్రం దోహదపడింది. ఎప్పటికీ ఇదే విధంగా ఉండాలని రామానుజరావుగారు సూచించేవారు. ఆ మధ్యలో కొంతకాలం పరిషత్తు పండిత శిక్షణ కళాశాల నడవలేదు. దాంతో మా పరీక్షా కేంద్రంలో విశారద, డి.ఓ.ఎల్ పరీక్షలు రాసిన తర్వాత మా భవిష్యత్తు ఏమిటి? అని పరీక్షార్థులు ఆవేదన చెందారు. వారి బాధను అర్థం చేసికొని వెంటనే సుమారు 200 పోస్టుకార్డులు తెచ్చి అధ్యక్షుల వారి పేరిట ప్రభుత్వం వారిని ఒప్పించి, పండిత శిక్షణ కళాశాలను తిరిగి ప్రారంభించుమని పోస్టుకార్డుల ఉద్యమం చేశాను. అవి వారికి అందాయి. మేనేజర్ హరికిషన్‌రావుగారి టేబుల్‌పై ఉన్నాయి. అవి చూచిన డా॥ దేవులపల్లి రామానుజరావుగారు కోపంగా నన్ను చూస్తూ "ఉత్తరాల ఉద్యమముతో పనులు జరుతాయా" అని గంభీరమైన స్వరంతో అన్నారు. స్వయంగా నాతో మాట్లాడితే ఆలోచించేవాణ్ణి అని, ఇకముందు ఇలా జరగడానికి వీల్లేదు అని అన్నారు. తెలుగు పరీక్షలకు పూర్వ వైభవం రావాలనే ధ్యేయంతో 2-3 నెలలలో పరిషత్తు తెలుగు పండిత శిక్షణ కళాశాలను పునఃప్రారంభించేందుకు ప్రభుత్వం నుండి అనుమతి తెప్పించి, అనుకున్నది సాధించారు రామానుజరావుగారు.

ఏయే కేంద్రాలనుండి ఎంతమంది పరీక్షార్థులు హాజరగుచున్నారు. ఎంతమొత్తం ఫీజు వసూలు అవుతున్నది- మొదలగు విషయాలను రామానుజరావుగారు పరిషత్తు మేనేజరు హరి కిషన్‌రావుగారిని అడిగి తెలుసుకొనేవారు. వరంగల్లు కేంద్రం ఒక ప్రత్యేక ఆకర్షణగా ఉండేది. ఎందుకంటే మన ఈ పరిషత్తుకు గుండెకాయలాంటి మా సెంటర్ అభ్యర్థుల సంఖ్యలోను, ఫీజు వసూలులోను మిగతా కేంద్రాలకంటే ముందంజలో ఉండేది. ఇదే క్రమంలో ఒక సం॥లో బంధువుల, మిత్రుల, సహ ఉద్యోగుల, గ్రామీణప్రాంతపు వారి పిల్లల కొరకు సుమారు 10 మంది అభ్యర్థుల

కళావేత్త

డా॥ దేవులపల్లి రామానుజరావుగారు

- వర్ధమాను వెంకటయ్య

మా స్వగ్రామం గబ్బెట అప్పట్లో జనగామ తాలూకా వరంగల్లు జిల్లా. నేను 1970, 1971 సంవత్సరాల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి తెలుగు ఎంట్రెన్సు యస్.యస్.సి విద్యార్హతలతో ఉద్యోగాన్వేషణ కొరకు హైదరాబాదు బయలుదేరినారు. అప్పట్లో 1968, 1969 సం॥లలో నల్గొండ జిల్లా పరిషత్తులో తెలుగు విశారద, తెలుగు ఎంట్రెన్సు, తెలుగు డిఓయల్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకొన్నవారికి గ్రేడు-2 తెలుగుపండిట్ ఉద్యోగ అవకాశాలు ఇచ్చారు. కాని నేను 1970 సం॥లో ఉత్తీర్ణుడనైనాను. అందుకే అవకాశం రాలేదు. నల్గొండ జిల్లా పరిషత్తులో పనిచేసే మా బంధువు ఒకరు "నీవు తెలుగు విశారద మరియు డిఓయల్‌తో తెలుగు పండిట్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని వస్తే ఉద్యోగం ఇప్పిస్తా"నని అన్నారు. అందుకే ఈ టిపిటి చేయాలని తలంపుతో తెలుగు ఎంట్రెన్సు అర్హతతో టీచర్ అవకాశం కొరకు హైదరాబాదులో ప్రైవేట్ స్కూల్‌లో ప్రయత్నించాను. అకాశం దొరకలేదు. చివరకు బాలానగర్‌లో "కార్డకెమ్" కెమికల్ ఇండస్ట్రీలో లాబ్ అటెండర్‌గా దినసరి వేతనం రోజు రు. 2.50 పై. చొప్పున ఉద్యోగంలో చేరి 1974 సంవత్సరంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలుగు విశారద, ఇదే సం॥ 1974లో ఎక్స్‌టర్నల్‌గా తెలుగు డిఓయల్ పరీక్షలలో ఉత్తీర్ణుడనై 1975 సం॥లో ఆంధ్రసారస్వత పరిషత్తు తెలుగు పండిత శిక్షణ కళాశాలలో ప్రవేశము కోసం దరఖాస్తు చేసినాను. మా సమీప గ్రామము కోడూరు వాస్తవ్యులు నల్లా యాదగిరిరెడ్డిగారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సైకాలజీ రీడర్‌గా పని చేస్తుండేవారు. సెలవు రోజులలో వారిని అప్పుడప్పుడు కల్సి "నాకు ఉద్యోగం ఇప్పించండి" అని అడిగేవాణ్ణి. ఒక రోజు క్యాంపస్‌కు వెళ్ళి నా టి.పి.టి అడ్మిషన్ గురించి వివరించాను. డా॥ దేవులపల్లి రామానుజరావుగారు పరిషత్తు అధ్యక్షులు. మీరు తలచుకుంటేనే నాకు సీట్ వస్తుంది అని యాదగిరిరెడ్డిగారిని ప్రాధేయపడినాను. అప్పట్లో టి.పి.టిలో సీటు రావడం అంటే ఉద్యోగం చేరినట్లుగా భావించాలి. నా బాధను అర్థం చేసుకొన్న డా॥ యన్.యాదగిరిరెడ్డిగారు చిన్న చీటీ రాసి నన్ను డా.జె.బాపురెడ్డిగారి వద్దకు పంపారు. అప్పుడు జె.బాపురెడ్డిగారు ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రత్యేకాధికారిగా పనిచేస్తున్నారు. మరుసటి రోజు డా॥ యన్.వై.రెడ్డిగారు జెప్పిన ప్రకారం జె.బాపురెడ్డిగారిని కల్సినాను. వారు ప్రశ్నల వర్షం కురిపిస్తూ "నీ పేరేమిటి? మీది ఏ ఊరు? డా॥ యన్.వై.రెడ్డిగారు మీకు ఎలా తెలుసు" ఇంకా అనేక ప్రశ్నలు అడిగిన అనంతరం డా॥ దేవులపల్లి రామానుజరావుగారికి ఫోన్‌చేసి మాట్లాడినారు. "ఫలానా టైమ్ వరకు వెళ్ళి పరిషత్తులో రామానుజరావుగారిని కలువు" అని చెప్పి పంపించారు. అయినా ఆ పరిస్థితులలో నాకు సీటు వస్తుంది

పదవులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగాను, తెలుగు విశ్వవిద్యాలయం సిండికేటు సభ్యులుగాను, 2-3సార్లు కేంద్ర విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ సభ్యులుగాను పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, అధ్యక్షులుగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా తెలుగు అకాడమీ పాలనా మండలి సభ్యునిగా, ప్రపంచ తెలుగు మహాసభలకు కోశాధికారిగా, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ సంచాలకులుగా తమ అమూల్యమైన సేవలు అందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చి వేయడానికి జరిగిన ప్రయత్నాలను వమ్ము చేయడంలోను, అందులో వున్న తెలుగు భాషను నిర్బంధ భాషగా ప్రవేశ పెట్టడంలోను ఆయన సమిష్టిగా సాధించిన ఫలితం ఈనాడు మన మందరం అనుభవిస్తున్నాము. శ్రీరామానుజరావుగారి ప్రోత్సాహంతో మహాకవులుగా, గ్రంథకర్తలుగా, కళాప్రపూర్ణులుగా, ఆస్థాన కవులుగా, ఉత్తమోత్తమ బహుమతిగ్రహీతలుగా వెలసిన యువకవులు, రచయితలు ఎందరో ఉన్నారు.

డా॥ దేవులపల్లి రామానుజరావుగారు సంఘసంస్కరణాభిలాషి, నిష్కళంక జాతీయవాది, సంస్కృత, ఆంధ్రములతోపాటు ఇంగ్లీషు, ఫారసీ, ఉర్దూ భాషలలో ప్రావీణ్యం గల పండితులు. అనేక విషయాలను గూర్చి సంపూర్ణమైన విజ్ఞానమును సంపాదించిన మేధావి. మంచి వక్త, విమర్శకుడు, పరిశోధకుడు, ఆంధ్ర వాఙ్మయానికి అనుపమానమైన భక్తితో సేవలందించిన భాషాభక్తుడు. ఇన్ని సుగుణాలు గల డా॥ రామానుజరావుగారిని "తెలుగు సారస్వత ప్రపంచం"లో తెలుగు వైతాళికుడుగా గుర్తించి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు 19.5.1990 నాడు వారికి డాక్టరేటు పట్టా ఇచ్చి, గౌరవించారు. శ్రీరామానుజరావుగారు వెలువరించిన గ్రంథాలు సుమారు 19, సంపాదకత్వం వహించినవి 5, అంకితం తీసుకొన్నవి సుమారు 30 వరకు ఉన్నాయి.

దరఖాస్తు ఫారములను తెలుగు పండిత శిక్షణ కళాశాలలో ప్రవేశం కొరకు వరంగల్లు కేంద్ర వ్యవస్థాపకులుగా నేను డా॥ దేవులపల్లి రామానుజరావుగారికి స్వయంగా ఇచ్చి పరిషత్తుకు నేను చేస్తున్న సేవలను దృష్టి యందుంచుకొని వీరందరికి టి.పి.టిలో సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినాను. కాని రామానుజరావుగారు మాత్రము ఏవైన నాల్గు ఫారములు తీసి ఇవ్వు వారికి సీటు కేటా ఇస్తానని అన్నారు. నేను ససేమిరా వినలేదు "ఇస్తే ఈ 10 మందికి సీటు ఇవ్వండి. లేదా ఎవ్వరికీ ఇవ్వవద్దు" అన్నాను. "వీరికి సీటు ఇస్తే ప్రస్తుతం నేనే ఫీజు చెల్లించి వారు ఇచ్చినప్పుడే తీసుకోవాలి ఇది యథార్థం. సీటు కొరకు వీరి నుండి ఎలాంటి డబ్బులు నేను వసూలు చేయలేదు. ఒకవేళ అలాంటిది మీకు తెలిస్తే ఏ శిక్షకైనా నేను సిద్ధం. సీటు వస్తే కాలేజీలో వారు చేరిన తరువాత ఒక్కొక్కరిని పిలిచి తెల్సుకోండి" అన్నాను. ఆ రోజు సాయంత్రం 6 గంటల తరువాత నన్ను పిలిచి ఈ పదిమంది టి.పి.టి ప్రవేశ రుసుము రూ.250/- చొ॥ చెల్లించుమని పరిషత్తు మేనేజర్ హరికిషన్‌రావుగారికి ఒప్పచెప్పారు. ఈ సందర్భంలో మొదట కోపానికి వచ్చి నా శాంతముతో కరుణతో సీట్లు ఇచ్చారు. నేను 1977 నుండి వరంగల్లు పరీక్షా కేంద్రం నుండి వివిధ స్థాయిల తెలుగు పరీక్షలు వ్రాయిస్తూ పరిషత్తుకు సేవ చేస్తున్నందుకు గుర్తింపుగా నా ఈ విన్నపాన్ని మన్నించారని భావిస్తున్నాను.

పరిషత్తుకు నేను వెళ్ళినా రామానుజరావు గారిని కల్సి వరంగల్లు విశేషాలు కాసేపు ముచ్చటించుకొనేవారము. రామానుజరావుగారు వరంగల్లుకు ఎప్పుడు వస్తారో తెలుసుకొని వరంగల్లులోని శ్రీ దుర్గేశ్వరస్వామి దేవాలయంలోని, బ్యాంకు కాలనీ దేశాయిపేటలోని వారి బంధువుల ఇంటికి వెళ్ళి చాలాసేపు మాట్లాడేవాణ్ణి. పై సందర్భాలను పురస్కరించుకొని, 1977-1991 వరకు పరిషత్తుకు చేసిన సేవలకుగాను 1991 సం॥ కార్యవర్గంలో ప్రత్యేక ఆహ్వానితునిగా నాకు స్థానం కల్పించారు.

రామానుజరావుగారు తేది 25.8.1917 నాడు వరంగల్లు పట్టణానికి 8 కిలోమీటర్ల దూరములోని దేశాయిపేట గ్రామములో వెంకటా చలపతి, ఆండాళమ్మల ప్రథమ సంతానంగా జన్మించారు. వరంగల్లులోని ఎల్లమ్మ బజారులోని ఇంటి వద్దనే నాలుగవ ఫారం వరకు గడిచింది. నాలుగవ ఫారం చదువుకొనే నిమిత్తం హన్మకొండలోని "కాలేజి మేట్ హైస్కూల్‌లో చేరారు. ఇదే తర్వాత మల్టీ పర్పస్ హైస్కూల్‌గాను, ప్రస్తుతం జూనియర్ కళాశాలగాను రూపాంతరం చెందింది. రామానుజరావుగారు మద్రాసు విశ్వవిద్యాలయము నుండి పట్టభద్రులైనారు. తరువాత నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి ఎల్.ఎల్.బి పట్టాను పొందినారు. ఆ కాలంలో తెలుగుసాహిత్యంలో అభిలాష కలుగడంతో వరంగల్లులో 'శోభ' పత్రికను స్థాపించి నడిపించారు. విద్యాభ్యాసం తరువాత కొంతకాలం గ్రంథాలయోద్యమమునకు తమ సేవలందించారు. 1941 సం॥లో వరంగల్లులోని శబ్దానుశాసన ఆంధ్రభాషా నిలయానికి కార్యదర్శిగా పనిచేశారు. 1942 సం॥లో తెలంగాణ పత్రికకు సాహిత్య వ్యాసములు పంపుతుండేవారు. 1945-46 సం॥లో వరంగల్లు యువజన కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు. సురవరం ప్రతాపరెడ్డిగారి గోలుకొండ పత్రికలో ఉపసంపాదక పదవిని అలంకరించి తన అభిప్రాయాలను నిర్భయంగా అందులో ప్రతిబింబింపజేశారు. 1960-62 సం॥లలో సాహిత్య ప్రతినిధిగా రాజ్యసభ సభ్యులుగా పనిచేసినారు. 1950-1979 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెనేట్ సభ్యుడుగా, సిండికేటు మెంబర్‌గా, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా, ఆక్టింగు వైస్ ఛాన్సలర్‌గా మూడుసార్లు

ఉజ్జీగా సాహిత్యరంగంలో నిలబడిన మరో మహనీయుడే కొమర్రాజు లక్ష్మణరావుగారు. వీరు సాహిత్యరంగానికి చేసిన సేవకు ఏ బిరుదు ఇచ్చినా అతని వ్యక్తిత్వాన్ని, అతని కృషిని ప్రతిబింబింప చేయవని పెద్దలు పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు కొరవడిన ఆ కాలంలో వారు సహస్ర బాహుడు, సహస్రనేత్రుడై చేసిన కృషి అనితరసాధ్యమనిపిస్తుంది.

దేవులపల్లివారు కొమర్రాజు వారి జీవనరేఖా చిత్రాన్ని, భాషాసేవను రేడియో ప్రసంగ పరిధిలో అద్దంలో చందమామ మాదిరిగా వ్యక్తం చేశారు.

తెలుగు, హిందీ, ఇంగ్లీషు, కన్నడ, మరాఠీ భాషల్లో లోతైన పాండిత్యాన్ని సంపాదించిన కొమర్రాజు వారు తెలుగు వచన రచనకొక స్వరూపాన్ని తెచ్చిపెట్టిన రచయిత, భాషా వికాసానికి, పరిశోధనకు, తొలిసారి తెలుగులో విజ్ఞాన సర్వస్వ రూపకల్పనకు పాదులు తీసిన మహనీయుడు, వీరి జీవితకాలంలో విజ్ఞాన సర్వస్వాలను మూడు సంపుటాలుగా వెలువరించారు. రెండు వేల పేజీలలో వేయి వ్యాసాలు ప్రకటించారు. భాష, గణితము, ధర్మశాస్త్రం, కళలు, సాహిత్యం ఇట్లా అనేక అంశాల సముదాయ రచనలవి. ఈ వ్యాసాలు ఆయన మేధాశక్తికి, వైదుష్యానికి ప్రతీకలు.

ఒకదీపం అనేక దీపాలనున వెలిగించగలదు. అంత మాత్రాన దాని కాంతిని అది తగ్గించుకోదు. కొమర్రాజు వారి జీవితం ఇటువంటిదేనని దేవులపల్లివారు ఈ ప్రసంగంలో ప్రశంసించారు. ఆంధ్రలో పుట్టి, తెలంగాణలో ఎదిగి, మహారాష్ట్రలో విస్తరించిన అపురూప వాఙ్మయసేవకుడు కొమర్రాజువారు.

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపన, గ్రంథాలయ ఉద్యమం, విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి ఏర్పాటు మొదలైన అనేక అంశాలపైన వీరి ముద్రను ఈ ప్రసంగంలో మనకు దేవులపల్లివారు పరిచయం చేస్తారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావు, మాడపాటి వంటి వారికి కూడా మార్గదర్శనం చేసిన ఘనత కొమర్రాజుకు దక్కిందని అంటారు రామానుజరావుగారు.

మరో ప్రసంగం ప్రపంచ ప్రసిద్ధ ఉర్దూకవి గాలిబ్ గురించినది. గాలిబ్ ఫారసీభాషా వ్యామోహి అయినా, ఫారసీ భాషలో ప్రామాణిక రచనలు ఎన్నో చేసి విమర్శకుల ప్రశంసలు పొందినా ఉర్దూ కవిగానే ప్రసిద్ధుడు. ఉర్దూ భాషలో గాలిబ్ కవితకున్న ప్రభావం మరో కవి కవిత్వానికి లేదు. కవిత్వంతో పాటు ఉర్దూలో వచన రచనకూ ఒరవడి దిద్దినవాడు గాలిబ్. ప్రత్యేకంగా వచన రచనలు చేయకపోయినా గాలిబ్ తన మిత్రులకు రాసిన లేఖలే వచన రచనకు నిదర్శనంగా నిలిచాయి. ఈ ఉత్తరాలలో గాలిబ్ వ్యక్తిత్వం వ్యక్తమవుతున్నది. ఉర్దూ వాఙ్మయంలో అన్నిటికన్నా రసవంతమైన ప్రక్రియ గజల్. ఈ గజల్ రచనలో సర్వోత్తముడు గాలిబ్. ఉర్దూ వాఙ్మయంలో గాలిబ్ తెలుగులో శ్రీనాథుని వంటి వారని దేవులపల్లి వారు పేర్కొంటారు. గాలిబ్ జీవితకాలంలోను, అనంతరం కూడా అనేక పర్యాయాలు ప్రచురితమైన ఆయన కవితాసంపుటి దీవాన్ ఎ-గజల్. దేవులపల్లివారి ప్రసంగం ద్వారా గాలిబ్ కవిత్వం, వ్యక్తిత్వం ఎంతటి ప్రతిభావంతమైనవో మనం అర్థం చేసుకోవచ్చు.

ఏ దేశంలోనైనా, ఏకాలంలోనైనా సమస్త ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా భావించిన మహానుభావులు కారణజన్ములే అని చెప్పాలి. నిరుపేదలను, నిర్భాగ్యులను ఆత్మీయులుగా భావించి వారి కష్టాలను తమ కష్టాలుగా

సహృదయుని సంభాషణ

- కోట్ల వెంకటేశ్వరరెడ్డి

జీవితంలో స్థిరపడటానికి, కీర్తిని సంపాదించడానికీ, పాలనా పగ్గాలు చేపట్టడానికీ, మరీ ముఖ్యంగా ధనార్జనకు అనేక దారులు తనముందున్నా సాహిత్య సేవా మార్గాన్ని ఎన్నుకున్న సహృదయుడు, నిర్మల మనస్కుడు, స్నేహశీలి దేవులపల్లి రామానుజరావుగారు. తాను చేపట్టిన ఏ పనినైనా అత్యంత సమర్థవంతంగా నిర్వహించి లోకకల్యాణం కోసం శ్రమించిన సాహిత్య శ్రమజీవి. ఆనాటి ఎంతోమంది కవులను, రచయితలను, రాజకీయవేత్తలను సమన్వయ పరచి నిజాం రాష్ట్రంలోను, ఆ తరువాత హైదరాబాదు, ఆంధ్రరాష్ట్రాలలోను తెలుగు భాషా సేవచేసిన మహనీయుడు. ఇప్పుడున్న రెండు తెలుగు రాష్ట్రాలలో ఆనాడు తెలుగుసాహిత్య వికాసానికి నిజాయితీగా కృషి సల్పిన మహనీయుడు, ప్రాతః స్మరణీయుడు దేవులపల్లివారు.

వీరి శతజయంతి ఉత్సవంలో మీ ముందు పాలు పంచుకోవడం నాకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. తెలంగాణ వైతాళికునిగా, మన ప్రాంత, మన భాషాభిమానిగా దేవులపల్లి వారిని సంస్మరించుకోవడం ఇప్పటి పరిస్థితుల్లో మరింత సందర్భోచితమైంది. ఈ అవకాశాన్ని తెలంగాణ సారస్వత పరిషత్తు కల్పించినందుకు పరిషత్తుకు, అధ్యక్షులు మహాకవి ఆచార్య సి.నారాయణరెడ్డి గారికి, ఆచార్య ఎల్లూరి శివారెడ్డిగారికి, కార్యదర్శి డా॥ జె.చెన్నయ్యగారికి ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటూ...

నాకిచ్చిన అంశం దేవులపల్లి రామానుజరావుగారు "నా రేడియో ప్రసంగాలు". ఒకప్పుడు రేడియో ఒక్కటే సకల జనుల సామాజిక మాధ్యమం. రేడియోలో పాటలు, ప్రసిద్ధరచయితల ప్రసంగాలు వినేందుకు చెవికోసుకునే వాళ్ళను చూసిన జ్ఞాపకం ఇప్పటికీ నాలో పచ్చగానే ఉంది. ఆ స్వర్ణయుగంలో దేవులపల్లి వారు అనేక అంశాలపైన విభిన్నమైన ప్రసంగాలు చేశారు. పలు సందర్భాలలో 14 వైవిధ్య భరితమైన అంశాలపై వారు ప్రసంగించారు. ఆ ప్రసంగాలు గాలివాటమైనవి కావు. సాహిత్య, సామాజిక విలువలతో కూడినవి. ఇవి మనమంతా వెనక్కి వెళ్ళి బేరీజు వేసుకోవడానికి పనికి వచ్చే ప్రసంగాలు. వీటిని ఆనాటి ఆంధ్రసారస్వత పరిషత్ 1976లో సంకలనంగా తీసుకవచ్చింది. 118 పేజీలు గల ప్రసంగ వ్యాసాల సంకలనం ఇది.

పరిశోధకుల, కవుల జీవిత విశేషాలు, రాజకీయవేత్తల వ్యక్తిత్వ పరిచయాలు, తెలుగు భాషా విశిష్టత, మన దేవాలయాల్లోని శిల్పకళా పరిచయం, స్వాతంత్ర్యానంతర సాహిత్య వికాసం, నగరచరిత్ర, స్థలపురాణం, ఓరుగల్లు, నల్లగొండ, మహబూబ్‌నగర్‌జిల్లా రచయితల సభల్లో చేసిన ప్రసంగాలు ఎన్నో ఈ సంకలనంలో వున్నాయి.

ఈ పుస్తకంలోని తొలి ప్రసంగం కొమర్రాజు లక్ష్మణరావుగారిపై చేసింది. సాహిత్య, సంస్కరణ రంగాలలో వీరేశలింగంగారు ఆంధ్రరాష్ట్రమంతా విశ్వరూప ప్రదర్శన చేస్తున్న రోజులవి. వీరేశలింగంగారి సమకాలికునిగా, సమ

నిస్వార్థ చింతనకు నిలువెత్తు నిదర్శనం
డాక్టర్ దేవులపల్లి రామానుజరావు

- ఎం.వెంకటేశ్వర్లు

మహాత్మాగాంధీ వంటి రాజకీయ నాయకులను, మదర్ తెరిసా వంటి సంఘ సేవకులను చూసినాము. ఆ కోవలోనే పయనించిన ప్రముఖ సాహితీవేత్త డా.దేవులపల్లి రామానుజరావు.

తెలుగు తల్లి దరహాసాన్ని
తెలుగు భాష తియ్యందనాన్ని
తెలుగు సాహిత్య సౌరభాలను
తెలుగు బిడ్డ ఆవేషాన్ని రంగరించి
రచించిన వర్ణచిత్రం రామానుజరావు

అని ప్రముఖ కవి డా.జె.బాపురెడ్డి అత్యంత సముచితంగా వర్ణించారు.

వరంగల్ జిల్లా బొల్లికుంటలో ఒక సంపన్నమైన జమీందారీ కుటుంబంలో 25 ఆగస్టు 1917న జన్మించారు. వీరికి వరంగల్ జిల్లాలో వేయి ఎకరాల భూమి వుండేది. ఆ రోజులలో వీరు చెప్పుకోదగ్గ దేశ్‌ముఖ్‌లు. విద్యార్థిదశ నుండే మాతృభాషపై మమకారం ఏర్పరుచుకుని తెలుగు భాషా వికాసానికి, ఔన్నత్యానికి పాటుపడిన ఒక గొప్ప సాహితీ స్వాప్నికుడు.

ఆయన కాలంలో సారస్వత పరిషత్తు ఒక స్వర్ణయుగంలా వుండేది. సాహితీ మూర్తులైన జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు డా.విశ్వనాథ సత్యనారాయణ, డా.సి.నారాయణరెడ్డి, డా.రావూరి భరద్వాజ, డా.దాశరథి, ఆరుద్ర, శ్రీశ్రీ, కాళోజి, రాయప్రోలు సుబ్బారావు, మునిమాణిక్యం నరసింహారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, తాపి ధర్మారావు, మరుపూరి కోదండరామిరెడ్డి, బోయి భీమన్న, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి వంటి మహా పండితుల తాకిడితో సారస్వత పరిషత్తు ప్రాంగణం అప్పటినుండే కళకళలాడుతూ కనిపిస్తూ వస్తున్నది. ఆయనను దర్శించని, కలవరించని పండితులు, కవులు, రచయితలు ఉండరు. అంతేకాదు వారిని కలవని ముఖ్యమంత్రులు కూడా లేరనడం అతిశయోక్తి కాదు. విశ్వనాథ సత్యనారాయణ, ఆరుద్ర, గడియారం రామకృష్ణశర్మ వంటి వారు హైదరాబాద్‌కు వచ్చినప్పుడల్లా గంటల తరబడి రామానుజరావు గారితో సాహితీ వాతావరణంలో గడిపేవారు.

1953వ సంవత్సరంలో ఆలంపూర్‌లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలుగు మహాసభలకు అప్పటి ఉపరాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ మహాసభలు జరుగుతున్న సమయంలో రామానుజరావు గారికి తెలుగు భాష, సంస్కృతి పట్ల వున్న శ్రద్ధాసక్తులను గమనించిన డా.రాధాకృష్ణన్ గారు

భావించి మానవ సేవను మాధవసేవగా ఆచరించిన మహనీయులు ముగ్గురు 1. బుద్ధుడు, 2. క్రీస్తు, 3. మహాత్మాగాంధీ – అని పేర్కొంటూ 'మహాత్ముని సమకాలికులు' అనే వ్యాసంలో అంటారు దేవులపల్లివారు.

ఈ ప్రసంగ వ్యాసంలో రస్కిన్, టాల్‌స్టాయిల రచనల, బైబిల్, భగవద్గీత మొదలైన గ్రంథాల ప్రభావంతో మహాత్మునికి ఉదార ఆశయాలు అలవడినవి అన్నారు రామానుజరావుగారు. దాదాభాయి నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలే, తిలక్, ఫిరోజ్‌షా, ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్ (సరిహద్దు గాంధీ), రాజగోపాలాచారి మొదలైన మహనీయుల మీద పరస్పర ప్రభావం ఎలా ఉందో 'మహాత్ముని సమకాలికులు' అనే ప్రసంగంలో విపులంగా వివరిస్తారు.

దేవులపల్లి వారి ప్రసంగాలలో 'లాల్‌బహదూర్‌శాస్త్రి' వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేది మరోటి.

భారత రాజకీయాలలో గాంధీజీకాలంలో మహానాయకులు అనేకులు పుట్టారు. ఆ మహనీయుల వ్యక్తిత్వాల కలయిగా జన్మించిన మహనీయుడుగా శాస్త్రిగారిని రామానుజరావుగారు పేర్కొంటున్నారు. రాజేంద్రబాబువలె లాల్‌బహుదూర్ అజాత శత్రువు, సర్దార్‌పటేల్ వలె వ్యవహారదక్షత, నిర్వహణకౌశలం కలవాడని కీర్తిస్తారు. భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి జీవితాన్ని ధారపోసిన నిస్స్వార్థజీవి, అత్యంత సాధారణ మానవునిలా జీవితాన్ని కొనసాగించిన, గర్వించదగిన ప్రధానమంత్రి లాల్ బహదూర్‌శాస్త్రిగారిని దేవులపల్లివారు ప్రశంసించారు.

అదేవిధంగా లాలాలజపతిరాయ్ మీద చేసి ప్రసంగం కూడా సాధికారిక మైనది. వ్యక్తుల వ్యక్తిత్వాల మీదనే కాక దేవులపల్లి రామానుజరావు శిల్పకళమీద, స్వాతంత్ర్యానంతర సాహిత్యం గురించి. ఓరుగల్లు స్థలపురాణం గురించి చక్కటి రేడియో ప్రసంగాలు చేశారు.

ఇంకా ఈ ప్రసంగాల్లో ఈతరం సాహిత్యకారులు చదివి స్ఫూర్తి పొందదగినవి మరికొన్ని ఉన్నాయి. ఏ విధమైన సౌకర్యాలు అందని, లేని ఆకాలంలో ఆనాటి కవులు, పరిశోధకులు, విమర్శకులు తెలుగు సాహిత్యాన్ని ఉద్ధరించిన వైతాళికులు చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని మనం ముందుకు సాగే విధంగా, ప్రేరకంగా రామానుజరావుగారి ప్రసంగాలు ఉన్నాయి. 1968లో జరిగిన ఓరుగల్లు రచయితల మహాసభలో చేసిన అధ్యక్షోపన్యాసం, 1970లో జరిగిన నల్లగొండ జిల్లా రచయితల మహాసభల అధ్యక్షోపన్యాసం, 1972లో జరిగిన మహబూబ్‌నగర్ జిల్లా రచయితల సభలో చేసిన దేవులపల్లి అధ్యక్షోపన్యాసం మనకు అత్యంత స్ఫూర్తిమంతంగా ఉంటాయి. అమూల్యమైన ఈ రేడియో ప్రసంగంల్లో నిజాయితీ ఉంది. ఇవి ఏ విధమైన భేషజం లేని సహృదయుని సంభాషణలా సాగుతాయి. వీటిని అందరూ చదివి ఆనందించాలని, ఆలోచించాలని, ఆవిధంగా రామానుజరావుగారి వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవాలని సాహితీ పిపాసువులకు, సాహిత్య అభిమానులకు నా విజ్ఞప్తి.

పాటు కొందరు ప్రభుత్వాధికారులు కూడా భావించారు. కాని రామానుజరావుగారికి అత్యంత సన్నిహితుడైన ఆచార్య కె.వెంకటరామయ్య గారి పేరును రామానుజరావుగారు ప్రతిపాదించారు. ఏ మాత్రం ప్రయత్నించినా అవలీలగా ఈ పదవి రామానుజరావుగారికే దక్కేది. ఆయన అనుకుంటే ఆయనకున్న అపారమైన పలుకుబడి, పరిచయాలతో ఎన్నో పదవులు లభించేవి.

కేంద్ర ప్రభుత్వం 1952 సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని "హిందీ విశ్వవిద్యాలయం"గా మార్చాలని నిర్ణయించినప్పుడు ఆ నిర్ణయాన్ని అమలు కాకుండా అప్పటి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా.డి.ఎస్.రెడ్డి, శ్రీమతి సరోజినీ నాయుడు కుమారుడైన యం.ఎస్.జయసూర్య వంటి విద్యావేత్తలు ఇతర మేధావులతో కలిసి తీవ్రంగా ప్రతిఘటించి విజయం సాధించారు. ఏమాత్రం పట్టు విడిచినా ఉస్మానియా విశ్వవిద్యాలయం పరులపాలై ప్రస్తుత రూపురేఖలతో వుండేది కాదు.

అంతర్జాతీయ తెలుగు సంస్థ, తెలుగు భాషాసమితి, తెలుగు అకాడెమీ, లలితకళా అకాడెమీ, సంగీత నాటక అకాడెమీ వంటి సంస్థలతో వారికి అనుబంధం వుండేది. ఆంధ్ర సారస్వత పరిషత్తు గ్రంథాలయంలో కొన్ని దశాబ్దాలుగా వున్న తాళపత్ర గ్రంథాలను మరింత భద్రపరచవలసిన అవసరం వుందని భావించి ఆ గ్రంథాలను రాష్ట్ర పురావస్తు శాఖకు అప్పగించినారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తులో 1968 మహాత్మాగాంధీ స్మారక తపాలా బిళ్ళను ఆవిష్కరించిన సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి పరిషత్తు ప్రాంగణంలోకి ప్రవేశించిన వెంటనే ఆ సభకు సంబంధం లేని రామానుజరావుగారి గురించి వాకబు చేసి, ఆయన వచ్చేంతవరకు మెట్లపైనే నిలబడి రామానుజరావుగారు వచ్చిన తరువాతనే ఆయనతో పాటు సభా మందిరంలోనికి ప్రవేశించినారు. ఆ రోజులలో రామానుజరావుగారంటే అంత గౌరవం, గుర్తింపు వుండేది. ఆయన వ్యక్తిత్వానికి ఇది ఒక ఉదాహరణ.

జనవరి 1974వ సంవత్సరంలో రవీంద్రభారతిలో జరిగిన రామానుజరావుగారి ఉపన్యాస కార్యక్రమంలో శ్రీ పి.వి.నరసింహారావుగారు ప్రసంగిస్తూ వారిద్దరూ కలిసి నాగపూర్‌లో న్యాయశాస్త్రాన్ని చదువుకున్న రోజులను గుర్తుచేసుకున్నారు. వీరిద్దరూ ఒకే గదిలో వుంటూ కళాశాలకు వెళ్తూ వుండేవారట. రామానుజరావుగారు నాగపూర్‌లో తెలుగు సాహితీసభలు జరిగిన ప్రతీసారి వెళ్దాం రమ్మని బలవంతం చేసి తీసుకెళ్ళేవారని పి.వి.నరసింహరావు గారు గుర్తు చేసుకున్నారు. రామానుజరావు గారి తండ్రి గారైన దేవులపల్లి వెంకట చలపతిరావుగారి గురించి మాట్లాడుతూ పి.వి.నరసింహారావు "ఏందిరా నరసింహారావు ఈ రామాంజరాయుడు వకాలత్ చేయమంటే సాహిత్యం సాహిత్యం అని పట్టుకుంటడు" అని అనేవారని చెప్పారు.

డా.దేవులపల్లి రామానుజరావుకు 50 సంవత్సరాలు ఆంధ్ర సారస్వత పరిషత్తుతో అనుబంధం వున్నా ఏమాత్రం పారితోషికం ఆశించలేదు. 76వ ఏటి వరకు సాహితీ సేవ చేస్తూ అత్యున్నత స్థానాల్లో వున్న ముఖ్యమంత్రులు, మంత్రులతో, ప్రభుత్వ ఉన్నతాధికారులతో గాఢ పరిచయం వున్నా కనీసం సొంత ఇల్లు కూడా సమకూర్చుకోలేకపోయిన రామానుజరావుగారు ఆంధ్ర సారస్వత పరిషత్తుకు కోట్ల రూపాయల ఆస్తి సమకూర్చినారు.

డా.రామానుజరావుగారు పదవులకొరకు ఎవరినీ ఆశ్రయించలేదు. అందుకనే మహాకవి దాశరథి ఆయనకు 'కవితాపుష్పకం' అను గ్రంథాన్ని అంకితం ఇస్తూ "సాయమ్ము చేయుటే కానీ సాయమ్ము కోరవు" అనని అన్నారు.

ఆయనతో అనుబంధం, ఆత్మీయత పెంచుకున్నారు. అవకాశం వచ్చినప్పుడల్లా వీరి మధ్య సాహితి చర్చలు జరుగుతుండేవట. రామానుజరావుగారు వారి స్నేహితుల ముందు అప్పుడప్పుడు రాధాకృష్ణన్ గారి గురించి చెపుతూ ఆయన ధ్వనిని అనుకరిస్తూ మాట్లాడేవారు. రాధాకృష్ణన్ గారి భాష, అనర్గళంగా ప్రసంగించే తీరు ఆయనకు బాగా నచ్చింది.

డా.రామానుజరావుగారి రాజకీయ స్నేహబృందంలో మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వేంకట నరసింహరావు, మాజీ ఉపముఖ్యమంత్రులు జవ్వాది వేంకట నర్సింగరావు, కొండా వేంకటరంగారెడ్డి, మాజీ మంత్రులు నూకల రామచంద్రారెడ్డి, టి.హయగ్రీవాచారి, బచ్చు వేంకట గురుమూర్తి, వల్లూరి బసవరాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ, డా.ఎం.ఎస్.రాజలింగం, కోదాటి నారాయణరావు, నూకల నరోత్తమరెడ్డి వంటి వారు ముఖ్యులు. ఆంధ్రప్రాంతం నుండి డా.బెజవాడ గోపాలరెడ్డి, డా.దామోదరం సంజీవయ్య, తెన్నేటి విశ్వనాథం, భాట్టం శ్రీరామమూర్తి, డా.సి.డి.దేశముఖ్ దంపతులు, డా.దుర్గాభాయ్ దేశముఖ్, డా.డి.ఎస్.రెడ్డి, ఎస్.బి.పి.పట్టాభిరామారావు సోదరులు మొదలగు వారున్నారు. ప్రముఖ ముస్లిం నాయకులైన అక్బర్ ఆలి ఖాన్, మఖ్దూం మొహియుద్దీన్, కమాలుద్దీన్ అహ్మద్ మొదలైన వారు వీరి ఆప్తమిత్రులలో కొందరు.

అప్పుడప్పుడు డాక్టర్ రామానుజరావుగారు వారి సన్నిహిత మిత్రులతో గంటల తరబడి మాట్లాడుకుంటున్న సమయంలో మధ్య మధ్య సంగీత విరామం వలే అప్పటి అఖిల భారత కమిటీ అధ్యక్షులు దామోదరం సంజీవయ్యగారు కొన్ని పద్యాలు చదివి వినిపించేవారు.

సంస్థల నిర్మాణంలో, నిర్వహణలో అత్యంత సమర్థులు రామానుజరావుగారు. బొమ్మను గీసి ప్రాణం పోయడంలో ఆయన సిద్ధహస్తులు. ఈ విషయంలో ఆయన దక్షత చాలా మందికి మార్గదర్శకంగా నిలుస్తుంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి, డా.పుల్లెల శ్రీరామచంద్రుడు, డా.ప్రమోద్ గణేష్‌లాలే, అప్పటి దక్షిణ మధ్య రైల్వేలో ఆర్థికశాఖాధిపతిగా ఉన్న ఏ.వి.సుబ్రహ్మణియన్ గారి వంటి వారితో కలిసి సురభారతి సంస్థ ఆవిర్భావానికి అంకురార్పణ గావించారు. ఈ సంస్థ భవన నిర్మాణానికి కొంత స్థలాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సేకరించినారు. అప్పటి ఉస్మానియా విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు నూకల నరోత్తమరెడ్డి ఈ స్థల సేకరణకు తోడ్పడ్డారు. ఈ సంస్థకు, మంచి మానవతావాది, భాషాప్రియులు, మాజీ ప్రధాన న్యాయమూర్తులు ఎల్.నరసింహారెడ్డిగారు అధ్యక్షులుగా వుండడం చాలా ముదావహం.

డాక్టర్ రామానుజరావుగారు నగర గ్రంథాలయ సంస్థకు పుష్కరకాలం అధ్యక్షులుగా వున్నారు. వారి హయాంలో హుస్సేన్ సాగర్ నడుమ ఉన్న అనువైన స్థలంతో పాటు మరెన్నో ప్రదేశాలలో గ్రంథాలయాలను స్థాపించి జంట నగరాలలో గ్రంథాలయ విస్తరణకు ఎంతో కృషి చేసినారు. చాలామంది బీద విద్యార్థులకు ఈ గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడేవి. వారి తరువాత అధ్యక్ష బాధ్యతలను తీసుకున్న మాజీ హైదరాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఎం.భోజిరెడ్డి గారు తరచుగా రామానుజరావు గారిని కలిసి గ్రంథాలయాభివృద్ధికి తగిన సలహాలను తీసుకునేవారు. రామానుజరావుగారి అభిప్రాయాలను స్వీకరించి అమలు చేసేవారు.

వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు కృషి చేసిన ప్రముఖులలో రామానుజరావు ముఖ్యులు. విశ్వవిద్యాలయ స్థాపన తరువాత రామానుజరావు గారు ప్రప్రథమ ఉపాధ్యక్షులుగా నియమించబడతారని అందరితో

1952వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికలలో రామానుజరావుగారు ఖమ్మం నియోజకవర్గం నుండి శాసనసభకు పోటి చేసినారు. ఆ ఎన్నికలలో విజయం వరించనందున అప్పటినుండి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. రాజకీయాలంటే ఆసక్తి లేదు కాని అద్భుత అవగాహన ఉండేది. రాజకీయ ఫలితాలను, ప్రభావాన్ని పసిగట్టే శక్తి వారిలో కనిపించేది. రాజకీయ రంగంలో అత్యున్నత స్థానంలో ఉన్న రాజారామేశ్వరరావు, ఎస్.బి.పి.పట్టాభి రామారావు గారు, అమ్మన్న రాజా వంటి వారు తరచుగా రామానుజరావు గారి సలహాలు తీసుకునేవారు. లోక్‌సభలో భాషా సంస్కృతిక విషయాలు చర్చకు వచ్చినపుడు వారు రామానుజరావు గారిని కలుసుకునేవారు.

ప్రత్యక్షంగా రాజకీయాలతో సంబంధం లేకున్నా రామానుజరావుగారు రాజకీయ పరిజ్ఞానంలో ఎప్పుడు ఎవరికీ తీసిపోలేదు.

భారత రాష్ట్రపతి వి.వి.గిరి గారు హైదరాబాదులో విడిది చేసిన సమయంలో వారి సన్నిహితుడైన ఉప్పులూరి కాళిదాసు గారి ద్వారా రామానుజరావు గారిని రాష్ట్రపతి నిలయానికి ఆహ్వానించి తెలుగు భాషాభివృద్ధికి జరుగుతున్న జరగవలసిన కార్యక్రమాలను చర్చించారు. ఈ వ్యాసకర్త రామానుజరావు గారితో ఆయన సహాయకుడిగా రాష్ట్రపతి నిలయానికి వెళ్ళడం జరిగింది. శ్రీమతి సరస్వతిబాయి గారు రచించిన పుస్తకం కూడా రామానుజరావుగారి ఆధ్వర్యంలో ఆవిష్కరించబడింది.

ప్రతిరోజు ఉదయం నాలుగున్నర గంటలకే నిద్ర లేచి స్నానాదులు ముగించుకుని ఇంటి ఆవరణలో తిరుగుతూ భారతంలోని రామాయణంలోని పద్యాలు చదువుతుండేవారు. వారికి 'శ్రీ రాఘవం దశరథాత్మజమప్రమేయం' అనేది వారికి చాలా ఇష్టం.

రవీంద్రనాథ్ టాగూర్ శతజయంతి ఉత్సవాలకు కూడా రామానుజరావు గారే కోశాధికారి. ఈ ఉత్సవాలు అప్పటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అధ్యక్షతన జరిగినవి. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రచురించిన సంచికలో ఎంతో విలువైన సమాచారాన్ని పొందుపరిచారు. ఇందులో కొన్ని వ్యాసాలు విద్యార్థులకు బోధనాపరంగా ప్రయోజనాన్ని చేకూర్చగలవు. ఈ ఉత్సవ కమిటీలో విద్యాశాఖామంత్రి ఎస్.పి.బి.పట్టాభిరామారావు, ఆరోగ్య శాఖ మంత్రి పి.వి.జి.రాజు, ఆంధ్ర యూనివర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వి.ఎస్.కృష్ణ, వెంకటేశ్వర యూనివర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఎస్.గోవిందరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ డి.ఎస్.రెడ్డి, ఐఏఎస్ అధికారులైన ఎల్.ఎస్గుప్త, సి.నరసింహం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ ఆర్.ఎస్.ఛటర్జీ, ఆంధ్రజ్యోతి సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావు, రాయప్రోలు సుబ్బారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి వంటి వారు ఉన్నారు. 22 మంది అతిరథ మహారథులతో కూడుకున్న ఈ సంఘంలో రామానుజరావుగారు మాత్రమే తెలంగాణ ప్రాంతీయుడు. ఆయన వ్యక్తిత్వానికి ఇదొక నిదర్శనం.

తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలిత కళా అకాడమీలను రద్దు చేసిన తరువాత రామానుజరావు ఈ రద్దును వ్యతిరేకించారు. వీరి సాహితీ సేవను ప్రశంసిస్తూ ఈ సంస్థలను తెలుగు విశ్వవిద్యాలయంలో విలీనం చేసి కావాల్సిన మార్పులు చేసి మరింత పటిష్టంగా నిర్వహించడానికి కృషి చేస్తానని దానికి డా.బెజవాడ గోపాల్‌రెడ్డి,

రామానుజరావుగారు ఎవరికి ఫోన్ చేసినా, కలిసినా ఆయన పట్ల వున్న గౌరవంతో పనులు జరిగిపోయేవి. ఎవరి మాట ఖాతరు చేయని కీర్తిశేషులు ఇ.వి.రామిరెడ్డి, ఎం.వి.రాజగోపాల్ వంటి ఉన్నతాధికారులు కూడా రామానుజరావుగారి మాటలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు.

డాక్టర్ రామానుజరావుగారు గాంధేయవాది. ఖాదీ వస్త్రాలే తప్ప ఖరీదైన దుస్తులు ఖాతరు చేయని ఖ్యాతి ఆయనది. ఆయన ఇంట్లోనైనా, కార్యాలయంలోనైనా ఎక్కువమంది హరిజన యువకులే వుండేవారు. ఆయన ప్రతిరోజు తిరిగిన గుర్రపు బండి, రిక్షా నడిపిన వారు హరిజనులే. హరిజనులతో కలిసి భోజనం చేసేవారు. ఆయనకు కులమతాల పట్ల ఏ మాత్రం వివక్షాభావం లేదు.

డా.రామానుజరావు గారికి కవి పండితులు ఆర్థిక సమస్యల్లో వుండటం చాలా బాధాకరంగా వుండేది. అందుకే ఇటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రముఖ పండితులకు ఆంధ్ర సారస్వత పరిషత్తు పక్షాన కొంత ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించి ఆ ప్రక్రియను ప్రారంభించినారు. అలా సహాయం అందుకున్న వారిలో శ్రీ తాపి ధర్మారావు, మునిమాణిక్యం నరసింహారావు వంటి పండితులు ముఖ్యులు. ఈ సందర్భంలో మునిమాణిక్యం గారు తన "మనహాస్యం" అను గ్రంథాన్ని రామానుజరావు గారికి అంకితం చేస్తూ ఈ విధంగా అన్నారు.

> "మూలను పడివున్న నన్ను
> ముందుకు గొని తెచ్చినారు,
> పండిత పరిషత్తు లోన
> ప్రాతినిధ్యం ఇచ్చినారు.
> ముసలి వయసులో తీరని
> ముచ్చటలను తీర్చినారు".

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పక్షాన అప్పటి విద్యాశాఖ మంత్రి మేకా రంగయ్య అప్పారావుగారి సూచనల మేరకు ప్రాచీన సాహిత్య గ్రంథాలను ముద్రించి ఒక్క రూపాయి ధరకే విక్రయించి అందరికి అందుబాటులో ఉంచినారు. ఈ ప్రచురణలతో ఆయన అందరి మన్ననలను పొందినారు. ఈ పుస్తకాల ఆవిష్కరణ తరువాత ఆంధ్ర సారస్వత పరిషత్తు పుస్తక విక్రయ విభాగం ముందు సాహితీ ప్రియులు బారులుతీరి పుస్తకాలు కొనుగోలు చేసినారు. సాహితీ ప్రియులందరికి ఈ గ్రంథాల లభ్యతే లక్ష్యంగా ప్రచురించడం జరిగింది.

ఆంధ్ర ప్రాంతీయులతో చాలా స్నేహంగా వుండే రామానుజరావుగారు తెలంగాణ పట్ల అపారమైన అభిమానం, ఆరాటం, శ్రద్ధ కనపరిచేవారు. రామానుజరావు గారికి తెలంగాణ పండితులపై కూడా ప్రత్యేక శ్రద్ధ వుండేది. ఆంధ్ర సారస్వత పరిషత్తులో "ఆంధ్ర" అనే పదం వున్నా కార్యవర్గంలో, ట్రస్ట్‌లో నూటికి నూరుపాళ్ళు తెలంగాణ ప్రాంతం వారికే ప్రాధాన్యత కల్పించినారు.

విన్నంత... కన్నంత

– డా॥ అమ్మంగి వేణుగోపాల్

నేను పరిషత్తు సభా ప్రాంగణంలోనికి ప్రవేశించేటప్పటికి మునిమాణిక్యం నరసింహారావుగారు మాట్లాడుతున్నారు.

"నేను మొదటిసారి రామానుజరావుగారిని చూసినప్పుడు భయపడ్డాను. ఇన్నేండ్ల తర్వాత ఇప్పుడు ఆ భయం కొంత తగ్గినమాట నిజమే అయినా, పూర్తిగా తగ్గలేదు. నా భయానికి కారణం వారి చేతికర్ర" అందరూ నవ్వారు. అది మునిమాణిక్యం వారి 'హాస్యరసం' గూర్చిన గ్రంథావిష్కరణ సభ. ప్రధానవక్త ఆచార్య దివాకర్ల వెంకటావధానిగారు. వేదిక మీద రామానుజరావుగారు ఉన్నారు.

మాటేటి రామప్పగారు రామానుజరావుగారి బాల్యస్నేహితులు, సహాధ్యాయులు కావటం వల్ల చొరవతో ఛలోక్తులు విసిరేవారు. పరిషత్తులోనే జరిగిన ఒక సభలో "రామానుజరావుకేం. ఆయన దొరవారు. జమీందారుబిడ్డ. నేను బీదరికంలో పుట్టి పెరిగినవాణ్ణి. నేను కాలినడకన స్కూల్‌కు వస్తే, ఆయన టాంగాలో వచ్చేవాడు." ఈ ధోరణిలో సాగేది వారి ఉపన్యాసం. రామానుజరావుగారు చిద్విలాసంగా చేతికర్ర ఊపుతూ అల్పసంతోషిలాగా కనిపించేవారు. వారిది తామరాకు మీది నీటిబొట్టు వంటి వ్యక్తిత్వం అనిపిస్తుంది.

నా మొదటి కవితా సంపుటి 'మిణుగురు' (1980) ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథి రామానుజరావుగారే. గురువర్యులు సి.నారాయణరెడ్డిగారికి అంకితమైన ఆవిష్కరణ సభ అప్పుడు పరిషత్తు కార్యదర్శిగా వున్న ఆచార్య కె.కె.రంగనాథాచార్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి కార్యదర్శిగా వున్న డా.ఇరివెంటి కృష్ణమూర్తిగారు, డా.తిరుమల శ్రీనివాసాచార్యులవారు సభలో పాల్గొన్నారు. నేను పుస్తకాన్ని రెండు మూడు రోజుల ముందే అందజేయటం వల్ల "పుస్తకం పూర్తిగా చదవటం వీలవుతుందో లేదో. సభను నడుపుదాం" అన్నారు రామానుజరావుగారు.

ఆసఫ్ జాహీ నిజాంలు ఉర్దూకు ప్రాముఖ్యం ఇవ్వడంతోపాటు తెలుగును అణగదొక్కే ఎత్తులు కూడా వేశారు. అజ్ఞానం, అవిద్య తెలంగాణ జమీందార్ల దోపిడీకి అనుకూల అంశాలే. అయితే, మధ్యతరగతి వర్గానికి చెందిన భాగ్యరెడ్డివర్మగారు, మాడపాటి హనుమంతరావుగారు, సురవరం ప్రతాపరెడ్డిగారు ఇంకా ఇతర విద్యాధికులు ఈ పరిస్థితిని ఎదిరించడానికి పూనుకున్నారు. ఆంధ్ర జనసంఘం (1921) క్రియాశీలంగా వ్యవహరించి కొన్నివేల బడులను, గ్రంథాలయాలను స్థాపించింది. ఈ బృహత్ కార్యక్రమాన్ని శ్రమజీవి అయిన కార్యకర్త దృష్టితో అర్థం చేసుకొని ముందుకు తీసుకుపోయిన వారు దేవులపల్లి రామానుజరావుగారు. అంటే ఆంధ్రజన సంఘం వారసత్వాన్ని

డా.దేవులపల్లి రామానుజరావు గార్ల సహాయ సహకారాలు తీసుకుంటానని హామి ఇచ్చి ఎన్.టి.రామారావుగారు వారిని ఒప్పించారు.

ఈరోజు రామానుజరావుగారు జీవించి వుంటే సాహిత్య అకాడమీని పునరుద్ధరించారని తెలుసుకుని ఎంతో ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గారిని అభినందించి ఆశీర్వదించేవారు.

డాక్టర్ మాడపాటి హనుమంతరావు గారి చివరి రోజులలో రామానుజరావు గారిని రప్పించుకుని పరిషత్తు, సాహిత్య అకాడమీ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. రామానుజరావుగారు ఇచ్చిన సమాధానం వెలిబుచ్చిన అభిప్రాయాలతో హనుమంతరావుగారు సంతృప్తి చెందినారు. మాడపాటి హనుమంతరావు గారి గృహం పరిషత్తుకు సమీపంలో వుండటం వల్ల నడుచుకుంటూ వెళ్లినారు.

డాక్టర్ రామానుజరావుగారు తెలుగు నాటి అన్ని జిల్లాల్లోనే కాకుండా తెలుగు ప్రజలు నివసిస్తున్న ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో కూడా పర్యటించి తెలుగు రచయితల సంఘాలలో తరచుగా పాల్గొనేవారు వారి ప్రసంగాలు భావితరాలవారికి పరిశోధనా పత్రాల రూపంలో ఉండేవి. వారి ప్రసంగాలలో తెలంగాణ పదప్రయోగం, పదజాలం తొణికిసలాడేది. దానికి తోడూ ఆయన కంఠం కూడా చాలా గంభీరంగా వుండేది. ఆయన ఉపన్యాసాలలో చాలా భాగం మైక్‌తో సంబంధం లేకుండానే సాగిపోయేవి. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో విద్యుత్సరఫరా ఆగిపోతే, సభికుల్లో కొందరు ఆయనకు మైక్ అవసరం లేదని వ్యాఖ్యానించేవారు.

డాక్టర్ రామానుజరావుగారు ఆయన చివరి రోజులలో ఆంధ్ర సారస్వత పరిషత్తుకు సరైన, సమర్థుడైన వారసుని కొరకు అన్వేషణ ప్రారంభించినారు. సమగ్రంగా పరిశీలించిన తరువాత పదిలంగా భద్రపరుచుకున్న ఆ భావనను బహిర్గతం చేసి తెలుగు సాహిత్యంలో హిమాలయ పర్వతం లాంటి మహామనీషి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డిగారిని ఎంచుకొని, ప్రతిపాదించినారు.

డాక్టర్ రామానుజరావుగారి ఆశయాలను అమలు పరిచి ఆయన కలలను సాకారం చేసి పరిషత్తును విజయపథంలో నడిపించినన కీర్తిశేషులు డాక్టర్ సి.నారాయణరెడ్డి చిరస్మరణీయులు.

పరిషత్తు ఏడున్నర దశాబ్దాలుగా స్థిరంగా, సువ్యవస్థితంగా నిలిచిందంటే డా.దేవులపల్లి రామానుజరావు నిస్వార్థకృషి ముఖ్య కారణం. ఆయనకు నా శతజయంతి నివాళి.

తిమించితే దులిపే వదలిపెడతాడు. ఒకమాట అనడు, ఒకమాట పడడు. ఆహారంలో వలెనే స్నేహంలో కూడా మితి ఎరిగినవాడు" అంటున్నారు. పై మాటల్లో రామానుజరావు అభిమానశీలి అనీ, వ్యవహారదక్షులనీ తెలుసుకోగలుగుతాము.

రామానుజరావుతో అంతగా పరిచయం లేనివారు, సాహిత్యరంగం పట్ల వారికి వున్న లోతైన పరిజ్ఞానాన్ని అంచనా వేయటంలో పొరపాటు పడతారు. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు 1953లో హైదరాబాదులో సాహిత్య ప్రసంగం చేయటానికి తొలిసారి వచ్చిన సందర్భం. అధ్యక్షస్థానంలో వున్న రామానుజరావుగారు తనను సభకు ఎట్లా పరిచయం చేస్తారోనన్న సంశయబుద్ధితో వున్నప్పుడు, "అప్పటి నా రచనలన్నీ చదివిన సంస్కారంతో, ఆధునికాంధ్ర కవిత్వపు మర్మజ్ఞతతో నేను నివ్వెరపోయేలా నన్ను పరిచయం చేశారు" అన్నారు (అక్షరదీపం, పే. 26).

"ఒక నిరాడంబరమైన వ్యక్తి, ఎట్టి సాహిత్య దర్జా వెలిగించనివాడు, అధ్యక్ష పీఠానికి వచ్చాడు. ఆయన్ని చూచి నేనేమీ 'ముద్రితుణ్ణి' కాలేదు. సాదాసీదా మనిషి" అని కూడా అన్నారు ఇంద్రగంటివారు. వారు 'impress' కాకపోవటానికి 'నిరాడంబరంగా' వుండటం, 'దర్జా వెలిగించక పోవటం' కారణాలు. వారితో కలిసి పనిచేసిన ఇతరులు కూడా వారి నిరాడంబరమైన మూర్తిమత్వాన్ని ప్రశంసాపూర్వకంగా పేర్కొన్నారు. సారస్వత పరిషత్తు ఆవరణలో వారు ఒక కార్యకర్తగా కనిపించేవారే తప్ప, అధ్యక్షునిగా ఎప్పుడూ ప్రవర్తించలేదు. ప్రధానగేటు దాటిన తర్వాత ఎడమవైపు చిన్నకుటీరం వేసుకొని ఒక సాధారణ వ్యక్తిలాగా వారు ఉండటం ఈ వ్యాసకర్త స్వయంగా చూసిందే.

"రావుగారు పార్లమెంటు మెంబరయినా, తాత్కాలిక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులయినా అధికార దర్పమెరుగని వ్యక్తి. దీక్ష, పట్టుదల, నిజాయితీ గల నిరాడంబర వ్యక్తి" అని ఇల్లిందల సరస్వతీదేవిగారు అంటున్నారు (అక్షరదీపం, పే. 32)

సంస్కృత భాషా వ్యాప్తికి పట్టుకొమ్మగా గుర్తింపు పొందిన 'సురభారతీసమితి' స్థాపనలో రామానుజరావు గారిది కీలక భూమిక అని తెలుసుకోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆ సమితికి అధ్యక్షులైన జస్టిస్ అల్లాడి కుప్పుస్వామిగారికి కుడి భుజంగా, ఉపాధ్యక్షులుగా వ్యవహరించి ఉన్నతస్థాయి సేవలందించారు. (అక్షరదీపం, పే. 88)

ఆబిద్ఆలీఖాన్గారు రాసిన లఘువ్యాసంలో రామానుజరావుగారి వ్యక్తిత్వానికి సంబంధించిన మరోకోణం తెలుస్తుంది. ఉర్దూ మాతృభాషగా వున్న వారి కంటే రామానుజరావుగారికి ఎక్కువ ఉర్దూ సాహిత్య పరిజ్ఞానం వుందంటున్నారు ఆబిద్ఆలీఖాన్గారు. 'అంజుమన్-తరఖీ-ఉర్దూ' సంస్థ ద్వారా ఉర్దూ అభివృద్ధికి రామానుజరావుగారు ఎంతో సేవ చేశారని వారంటున్నారు. అంతేకాదు –

"Shri D.RamanujaRao is a shining example of the world famous Hyderabad culture" (అక్షరదీపం, పే. 82) అని కూడా అంటున్నారు. అన్ని కులాల, వర్గాల, మతాల ప్రజలను సమానంగా ప్రేమించటమనే హైదరాబాదు సంస్కృతికి ఎవరైనా ఒక తేజోవంతమైన ప్రతినిధి కాగలిగారంటే వారు పరిపూర్ణ వ్యక్తిత్వం సాధించారన్నమాట.

ఆచరణలో ముందుకు తీసుకుపోయింది ఆంధ్రమహాసభ. ఆంధ్రమహాసభ వారసత్వాన్ని ముందుకు తీసుకుపోయిన వారు రామానుజరావుగారు. రామానుజరావుగారు జమీందారీ ఫాయాకు చెందినవారే అయినా, చదువులతల్లి ముందు తలవంచి తనకంటె వెనకటి తరం వారు వెలిగించిన విద్యాదీపం ఆరిపోకుండా, వారు వెలిగించని చోట్లలో వెలిగిస్తూ కార్యదక్షతతో ముందుకు సాగిపోయారు. సాహిత్య చైతన్యం, విద్యాచైతన్యం రెండూ రెండు కండ్లుగా భావించి సారస్వత పరిషత్తు విధానంగా రూపకల్పన చేసిన వారు రామానుజరావుగారే. 1944లో వారు కార్యవర్గంలో చేరి క్రమంగా ప్రధానకార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా సేవలందించారు. పరిషత్తు ఆధ్వర్యంలో ఓరియంటల్ కళాశాలను నడుపుతూ తెలంగాణలోనే గాక, సీమాంధ్ర ప్రాంతాలలో కూడా విశారద వంటి సారస్వత పరిషత్తు పరీక్షలు నిర్వహించిన ఘనత వారికే దక్కుతుంది. పరిషత్తు పుణ్యమా అని కొన్ని వేలమందికి ఉపాధి లభించింది. అందుకే "తెలంగాణలో మారుమూల ఉన్న ఏ గ్రామస్తుడిని అయినా – దేవులపల్లి రామానుజరావు ఎవరని అడిగితే – "సారస్వత పరిషత్తు పక్షాన పరీక్షలు నడిపించి మా గ్రామాలలో అందరికీ చదువు నేర్పించినవారు వీరే కదండీ" అంటారు. మరి కొందరిని అడిగితే "మమ్మల్ని ఓరియంటల్ కాలేజీలో చేర్పించి టీచర్లుగా చేసింది వారేగా" అంటారు" అంటున్నారు ఇల్లిందల సరస్వతీదేవిగారు. (అక్షరదీపం, పే.29).

1948లో పోలీసుచర్య అనంతరం నిజాం పదవీచ్యుతుడైన తర్వాత, అదివరకే నిజాంచేత నియమింపబడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్–చాన్సలర్ అలీయావర్‌జంగ్ కుట్రపూరితంగా ప్రవర్తించాడు. విశ్వవిద్యాలయాన్ని తెలుగువాళ్ళకు దక్కకుండా చేయాలనే దుర్బుద్ధితో దక్షిణాదిలో హిందీ విశ్వవిద్యాలయంగా మార్చే ప్రయత్నం చేశాడు. అప్పుడు రామానుజరావుగారు కన్నడ, మరాఠీ ప్రముఖులతో 'సిటిజన్స్ కమిటీ'ని ఏర్పాటుచేసి తీవ్రంగా ప్రతిఘటించారు. హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారికి తెలంగాణకు పొంచివున్న ప్రమాదాన్ని వివరించి, ఆ వైస్–చాన్సలర్‌ను విదేశాలకు పంపించే ఏర్పాటు చేశారు. అట్లా వారు తెలంగాణకు చేసిన మేలు ఎంతో గొప్పది.

పరిషత్తుకు బొగ్గులకుంటలో స్థలసేకరణ చేయటమైతే నేమి, శాశ్వత భవనాల నిర్మాణమైతేనేమి, వార్షిక గ్రాంట్లను ప్రభుత్వం నుండి రాబట్టటమైతేనేమి ఏకవ్యక్తి సైన్యంగా రామానుజరావుగారు సమర్థతతో సాధించినవే.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1957లో ప్రారంభమైన నాటినుండి బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షులుగా, రామానుజరావుగారు కార్యదర్శిగా వుంటూ వచ్చారు. గోపాలరెడ్డిగారు 1982లో పదవి నుండి తప్పుకున్న తర్వాత రామానుజరావుగారు అధ్యక్షులయ్యారు. రోజువారీ అకాడమీ కార్యక్రమాలను నడిపిస్తూనే, తక్కువ ధరకు గ్రంథ ప్రచురణ చేయించి ముఖ్యంగా ప్రాచీన సాహిత్యానికి మేలు చేశారు.

జీవితాన్ని కాచివడ బోసినవారు కావటంతోపాటు, మనుషులను అంచనా వేయటంలో మంచి తీర్పరి కావటం వల్ల ఏకకాలంలో రెండు సంస్థలను నడపటం తేలికయింది. ముదిగొండ వీరభద్రమూర్తిగారు –

"రామానుజరావు కన్నా గొప్పవారు లేరు అని అనను గాని హోదాలో ఎంత గొప్పవాడయినా సంభాషణాక్రమంలో అపశ్రుతి వినిపించిందా వెంటనే దానిని ముందుంచటంలో ఈయన వెనుదీయరు. శ్రు

అతీత శత్రువుగా సహృదయంతో ఆలింగనం చేసుకున్నారు. ప్రసిద్ధ సాహిత్యవేత్త, సంస్కృత, వ్యాకరణ పండితులు ఆచార్య రవ్వా శ్రీహరిగారు "అభినందనమ్" పేరుతో అక్షరమాలను అలంకరించారు. దేవులపల్లివారు సారస్వత పరిషత్‌కు చేసిన సేవలను సంస్కృతంలో మెచ్చుకున్నారు. రామానుజరావుగారి సంపూర్ణ సాహిత్యాన్ని ఆవిష్కరించే ప్రయత్నాన్ని డాక్టర్ శ్రీరంగస్వామి చేశారు. 'దేవులపల్లి రామానుజరావు' పేరుతో రాసిన ఈ వ్యాసం వారు రాసిన గ్రంథాల గురించి, నిర్వహించిన సాహిత్య కార్యక్రమాల గురించి, చేపట్టిన పదవుల గురించి, పత్రికా నిర్వహణను గురించిన విశేషాలను తెలుపుతుంది. తెలంగాణ భాషా సాహిత్య, సాంస్కృతిక ఉద్యమానికి వేగుచుక్కై, నిలిచిన తీరును స్వామిగారు ప్రశంసిస్తారు. గోలకొండ పత్రికకు ఇరవై ఏళ్ళు సంపాదకీయాలు రాసి ఆనాటి రజాకార్ల దమననీతిని, తెలంగాణ భాషా వైభవాన్ని, ప్రభుత్వ నిరంకుశ జాడ్యాన్ని ఎలుగెత్తి చాటారన్నారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి వెన్నుదన్నై నిలిచి అకాడమీకి వైభవం తీసుకొచ్చారన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తుకు కార్యవర్గ సభ్యునిగా, కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా చేసిన సేవలను ప్రస్తుతించారు. తను నమ్మిన సిద్ధాంతానికి పాటుపడిన వ్యక్తిగా, శోభ, సుజాత పత్రికల సంపాదకుడిగా వీటిని నిర్వహించిన తీరును ప్రశంసిస్తారు. రామానుజరావు నిర్వహించిన వివిధ పదవులను పేర్కొన్నారు. ఆయన రచనాశైలిని పేర్కొంటూ పలు వచనాలను, పద్యాలను ఉదాహరణలతో వివరించిన తీరు ఆకట్టుకుంటుంది. రామానుజరావుగారు రాసిన పలు పరిశోధన వ్యాసాలను పరామర్శిస్తూ "విమర్శకుడిగా ఆయనది నిశితమైన పరిశోధనా ధోరణి" అని స్వామిగారు మెచ్చుకుంటారు. రామానుజరావుగారు కేవలం తెలుగు సాహిత్య వికాసానికే కాక సాంస్కృతిక పునరుజ్జీవనానికి కూడా పడిన శ్రమను, అవిరళ కృషిని, అకుంఠిత దీక్షా పటిమను స్వామిగారు కొనియాడడం దేవులపల్లి వారి వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చి వేయడానికి జరిగిన ప్రయత్నాలను వమ్ముచేయడంలో తెలుగు భాషను నిర్బంధ భాషగా ప్రవేశపెట్టడంలో ఆయన సాధించిన ఫలితాలను ఈ వ్యాసంలో రచయిత పేర్కొంటారు. రామానుజరావుగారు వెలువరించిన గ్రంథాల వివరాలను, సంపాదకత్వం వహించిన గ్రంథాలను, అలంకరించినన విశ్వవిద్యాలయ, అకాడమీ పదవులను, వివిధ సంస్థల నిర్వహణ బాధ్యతలను చేపట్టి వాటిని ఎలా విజయవంతంగా నిర్వహించారో తెలుపడంతో వ్యాసానికి నిండుదనం చేకూర్చినట్లయింది.

తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎల్లూరి శివారెడ్డిగారు రామానుజరావుగారి వ్యక్తిత్వాన్ని కీర్తిస్తూ రచించిన 'మరపురాని మనస్వి' వ్యాసం రామానుజరావుగారి ఆశయాలను, అభిరుచులను పట్టి చూపిస్తుంది. వారి వ్యక్తిత్వాన్ని గూర్చి చెబుతూ "సమయపాలనకు, నియమపాలనకు నిబద్ధు"లంటూ ప్రశంసించిన తీరు వ్యాస పరిమళాన్ని తెలియజేస్తుంది. సురవరం ప్రతాపరెడ్డిగారి గ్రంథాలు వెలువడటానికి ప్రధాన కారకులు దేవులపల్లి అంటూ మెచ్చుకుంటారు. ఏ విషయంపైనైనా సాధికారికంగా, సందర్భోచితంగా ప్రసంగించడం దేవులపల్లి ప్రత్యేకత అంటూ వారి గళాన్ని, వాక్చాతుర్యాన్ని అభినందిస్తారు. నిజాం పాలనలో గుడ్డిదీపంలాగా మినుకుమినుకుమనే తెలుగును ప్రకాశమానం చేసిన దేవులపల్లి వారి కృషిని ప్రశంసిస్తారు. అంతేకాదు తెలుగు భాషా పీరక్షల నిర్వహణలోనూ, సాహిత్య ఉపన్యాసాలను ఏర్పాటు చేయడంలోనూ, ఉత్తమ గ్రంథాలను ప్రచురించడంలోనూ, పండిత శిక్షణ కళాశాలను నడపడంలోనూ, ప్రాచ్యకళాశాలను నిర్వహించడంలోనూ, పరిశోధకుల కోసం గ్రంథాలయాన్ని నడపడంలోనూ దేవులపల్లివారి బహుముఖీన చతురతను తెలియజేసిన తీరు ప్రశంసార్హమైనది. దేవులపల్లివారు ఉదాత్త జీవితానికి ప్రతీక అని, సంస్కృతి, సాహిత్య పోషణకు ఆధారభూమిక అని శివారెడ్డిగారు అభినందిస్తారు.

తెలంగాణ భాషావికాసదీప్తి
డాక్టర్ దేవులపల్లి రామానుజరావుగారు

- డా॥ భీంపల్లి శ్రీకాంత్

తెలంగాణ భాషా చైతన్యానికి, సాహిత్య వికాసానికి పాదులు వేసినవారు దేవులపల్లి రామానుజరావుగారు. కొడిగట్టుకుపోతున్న తెలంగాణ భాషా సాహిత్యాల వైభవాన్ని తన భుజస్కంధాలపై వేసుకుని మళ్ళీ దేదీప్యమానంగా వెలిగేటట్లు చేసిన వైతాళికుడు రామానుజరావుగారు. తెలంగాణ భాషా, సంస్కృతుల పరిరక్షణకు పాటుపడిన మహనీయుడు రామానుజరావుగారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తుకు పట్టుగొమ్మై తెలంగాణ వాఙ్మయ వికాసానికి ఎనలేని సేవ చేసిన రామానుజరావుగారి బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా ఆయన అభినందన సంచిక రూపుదిద్దుకుంది. యాభై ఏళ్ళకు పైగా పరిషత్తుకు చేసిన సేవలను స్మరిస్తూ ఈ అభినందన సంచికను 'దేవులపల్లి రామానుజరావు అభినందన సమితి' 'అక్షరదీపం' పేరుతో వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ సంచికలో రామానుజరావుగారి బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా పదిమంది సారస్వత ప్రముఖులు రాసిన వ్యాసాలు రామానుజరావుగారి గొప్పదనాన్ని తెలియజేస్తాయి. తెలంగాణ భాషా సాహిత్య వికాసానికి ఆయన చేసిన సేవను స్మరిస్తాయి. సారస్వత సేవలో తరించి, పలువురికి ఆదర్శంగా ఎలా నిలిచారో సహచర మిత్రుల స్పందనలు తెలుపుతాయి. రచయితగా, కవిగా ఎలా వెలుగొందారో, సాహిత్య సంస్థలను ఎలా నిర్వహించారో ఆయన కార్యదక్షతను తెలియజేస్తాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి, ఆంధ్ర సారస్వత పరిషత్‌కు చేసిన సేవలను కొనియాడుతాయి. పత్రికా రంగానికి చేసిన నిబద్ధతను చాటిచెప్పుతాయి. భాషా, సాహిత్య రంగాలకే కాక విద్యారంగానికి కూడా కృషి చేసిన అంకితభావాన్ని అక్షరాలతో అభిషేకిస్తాయి. ఏ బాధ్యత అప్పజెప్పినా నిస్వార్థంతో చేసి అందరి ఆదరాభిమానాలను పొందిన అజాతశత్రువు రామానుజరావుగారు.

కవిగా, రచయితగా, సాహిత్య సంస్థల కార్యదక్షుడిగా, నిర్వాహకుడిగా, పత్రికా సంపాదకుడిగా, విద్యావేత్తగా, విమర్శకుడిగా, పరిపాలకుడిగా, భాషా, సాంస్కృతిక పరిరక్షకుడిగా వైవిధ్య భరితమైన పాత్రలను పోషించిన రామానుజరావుగారి సారస్వత జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని ఈ అభినందన సంచిక అద్దంలా భాసింపజేస్తుంది.

జ్ఞానపీఠ అవార్డ్ గ్రహీత, పద్మవిభూషణ్, మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డిగారు 'అతీత శత్రువు' పేరుతో స్పందించిన తీరు రామానుజరావుగారి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సూక్ష్మంలో మోక్షంగా తలపింపజేశారు. రామానుజరావుగారి మూర్తిమత్వాన్ని అభివ్యక్తీకరిస్తూ పరిశీలన, నిబద్ధత, పరిపాలనా నిపుణత కల్గిన కార్యదక్షులని కొనియాడారు. రచయితగా కన్నా సారస్వత సంస్థల నిర్వహణలో అందె వేసిన చేయి అన్నారు. ఆయనను సినారె

పత్రికా రంగానికి 'శోభ' తెచ్చిన దేవులపల్లి రామానుజరావు

– సంగిశెట్టి శ్రీనివాస్

తెలంగాణలో తెలుగు సంస్కృతి, సాహిత్యానికి అంతగా ఆదరణలేని కాలంలో సురవరం ప్రతాపరెడ్డి అన్నీ తానే అయి విద్యాలయాలు, విజ్ఞాన, సాహిత్య సంస్థలు ఏర్పాటు చేసిండు. గ్రంథాలయోద్యమంతో పాటు పత్రికా రంగానికి సేవ చేసిండు. ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించిండు. ఎమ్మెల్యేగా కూడా సేవలందించిండు. ప్రతాపరెడ్డి వత్తివేసి వెలిగించిన దీపానికి తొలి దశలో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం రూపంలో ఆదిరాజు వీరభద్రరావు, రాజా నాయని వెంకటరంగారావు, రచయితలుగా బూర్గుల రామకృష్ణారావు తదితరులు నూనె పోసి కాపాడింద్రు. అయితే ఈ సాహితీ దీపం కొడిగట్టకుండా తన రెండు చేతుల్ని అడ్డుపెట్టి తన సమస్థ శక్తి యుక్తుల్ని వెచ్చించిన మార్గదర్శి దేవులపల్లి రామానుజరావు. తన రెండు చేతులు అడ్డుపెట్టి తెలుగు సాహిత్యాన్ని, సంస్థలను, తెలుగు భాషను కాపాడే దిశలో అనేక సార్లు ఆయన చేతులు కాల్చుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చి ఉత్తర–దక్షిణాదిల మధ్యన వారధి ఏర్పర్చాలని నెహ్రూ ప్రభుత్వం 1950వ దశకంలో ఆలోచన చేస్తే దాన్ని ఆయన సమర్థవంతంగా అడ్డుకున్నారు. దాంతో వారికి కంటయ్యారు. సురవరం ప్రతాపరెడ్డి మాదిరిగానే దేవులపల్లి రామానుజరావు కూడా అడ్వకేటు విద్యనభ్యసించినప్పటికీ ప్రాక్టీస్ చేయలేదు. అది ఒక సారూప్యం. అలాగే ప్రతాపరెడ్డి మాదిరిగా గ్రంథాలయోద్యమంలో, పత్రికారంగంలో చురుగ్గా పాల్గొన్నాడు. సంస్థలు నిర్వహించడమే గాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు దశాబ్దాల పాటు తెలుగు భాషా, సాహిత్యాల కోసం తన సర్వశక్తులను వినియోగించిన కార్యశీలి. ఈ శత జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడమంటే ఆరుదశాబ్దాల తెలంగాణ భాష, సాహిత్యాలను అందుకు తోడ్పడ్డ సంస్థల కృషిని స్మరించుకోవడమే. దేవులపల్లి రామానుజరావు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ ఏర్పాటు మొదలు అది తెలుగు విశ్వవిద్యాలయంలో లీనమయ్యే వరకు అంటే దాదాపు మూడు దశాబ్దాలు ఆ సంస్థ నిర్వహణలో కీలక పాత్ర పోషించిండు. అంతేగాదు కేంద్ర సాహిత్య అకాడెమీలోనూ, కేంద్ర సాహిత్య అకాడెమీ తెలుగు విభాగంలోనూ ఆయన విశిష్టమైన సేవలందించారు. గ్రంథాలయోద్యమంలో కూడా రామానుజరావు చురుగ్గా పాల్గొన్నారు. వరంగల్‌లో శబ్దానుశాసనాంధ్ర గ్రంథాలయ నిర్వహణలో పాల్గొన్నారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యుడిగా కూడా రెండేండ్లు పనిచేసిండు. తెలంగాణలో ఆయన ప్రమేయం లేని సాహిత్య సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. ఉర్దూ–తెలుగు వారధిగా పనిచేసిండు. సాహిత్య అకాడెమీ తరపున వందల పుస్తకాలు వెలువడడానికి కృషి చేసిండు. నిజానికి రామానుజరావు ఒక వ్యక్తిగా కన్నా నాలుగున్నర దశాబ్దాలు ఒక సంస్థలా ఇంకా చెప్పాలంటే సంస్థల సమాఖ్యగా పనిచేసిండు.

దేవులపల్లి రామానుజరావు తండ్రి దేవులపల్లి వెంకటాచలపతిరావు వరంగల్ కేంద్రంగా శేషాద్రి వెంకటరమణ కవుల్లో ఒకరైన దూపాటి వెంకటరమణాచార్యులుతో కలిసి 'కాకతీయ' గ్రంథమాలను స్థాపించారు. దీని తరపున

మూర్తిమత్వంలో చిన్నవాడుగా, కీర్తిమంతంలో పెద్దవాడుగా వెలిగిన దేవులపల్లివారి గురించి మరుపూరు కోదండరామరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాలతో మనం ఏకీభవించకుండా ఉండలేము. 'ఒక నిండు మనిషిని గురించిన మదింపు' అంటూ ఆయన రాసిన వ్యాసం దేవులపల్లి వారి వ్యక్తిత్వానికి హారతి పట్టింది. ప్రసిద్ధ శాసన, సాహిత్య పరిశోధకులు, గడియారం రామకృష్ణశర్మగారు 'దేవులపల్లి రామానుజరావు గారు పత్రికా రచయిత' అంటూ రాసిన వ్యాసంలో దేవులపల్లి పత్రికారంగ కృషిని తెలిపారు. శోభ, సుజాత, గోల్కొండ పత్రికలలో వారు రాసిన సంపాదకీయాలు ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పడతాయన్నారు. నిరంకుశ నిజాంపాలనను, తెలుగు భాషా సాహిత్యాల దీనదశను, ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలను దేవులపల్లి నిజాయితీగా ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేశారని కీర్తిస్తారు. పత్రికా నిర్వహణను దేశసేవా కార్యంగా భావించి దేవులపల్లి పత్రికలను నిర్వహించారని కొనియాడారు. సామాజిక వార్తలనే కాదు, సాహిత్య వ్యాసాలను కూడా రచించారన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ప్రసిద్ధ జానపద పరిశోధకురాలు డాక్టర్ నాయని కృష్ణకుమారి గారు దేవులపల్లి వారి 'పచ్చతోరణం' ఖండకావ్యంపై చక్కని వ్యాసాన్ని రచించారు. 'కాల్పనిక కవితా హర్మ్యానికి కట్టిన పచ్చతోరణము' అనే వ్యాసంలో పచ్చతోరణమును కాల్పనిక ఖండకావ్యంగా అభివర్ణించారు. ఈ పచ్చతోరణంలో గ్రామీణ జీవనాన్ని, రైతులజీవితాన్ని, పండుగల ప్రాశస్త్యాన్ని తెలిపే పద్యఖండికలున్నాయంటూ దేవులపల్లి కవితాప్రతిభను ప్రశంసించారు. ప్రసిద్ధ జానపద పరిశోధకులు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య పేర్వారం జగన్నాథం దేవులపల్లిని 'సకలకళావేత్త, సకలజనప్రియుడు' అని పొగుడుతూ దేవులపల్లి తెలుగు సాహిత్యంలో చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదంటూ కీర్తించారు. ప్రాచీన, ఆధునిక సాహిత్య ప్రక్రియలను అధ్యయనం చేసి సాధికారికమైన రచనలను చేశారన్నారు. ఏది రాసినా హృద్యంగా, సరళసుందరంగా చెప్పడం దేవులపల్లి ప్రత్యేకత అని కొనియాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఆచార్య మదుపు కులశేఖరరావుగారు దేవులపల్లిని 'సంప్రదాయకవి' అంటూ రాసిన వ్యాసంలో రామానుజరావుగారు సంప్రదాయ బద్ధంగా మాట్లాడినట్లుగానే ఆయన కావ్యాలు కూడా సరళంగా ఉంటాయని అన్నారు. ప్రముఖ చారిత్రక పరిశోధకులు జి. వెంకటరామారావుగారు 'సాంస్కృతిక చరిత్రకారుడుగా డా. దేవులపల్లి' అంటూ దేవులపల్లి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి కృషి సల్పిన చరిత్రకారుడని కీర్తించారు. దేవులపల్లి తన 'యాభై యేళ్ళ జ్ఞాపకాలు'లో పలు సాంఘిక, చారిత్రక పరిణామాలను గ్రంథస్థం చేశారన్నారు. ఇందులో రాష్ట్ర, దేశ సంఘటనలను సందర్భోచితంగా ప్రస్తుతించారన్నారు. అది అందరూ చదవదగ్గ గొప్ప గ్రంథమని మార్గదర్శనం చేశారు. ప్రసిద్ధ సాహితీవేత్త, విమర్శకులు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం 'విమర్శకుడుగా డాక్టర్ దేవులపల్లి రామానుజరావుగారు' అంటూ రామానుజరావు విమర్శాప్రస్థానాన్ని కొనియాడారు. అనేక ప్రాచీన, ఆధునిక సాహిత్య ప్రక్రియల గూర్చి సప్రమాణిక వ్యాసాలను రచించారన్నారు. పద్యంలో కానీ, విమర్శలో కానీ పాఠకునికి అర్థమయ్యేరీతిలో దేవులపల్లివారి అభివ్యక్తీకరణ ఉంటుందన్నారు. ఉత్తమ విమర్శకుడికి ఉండవలసిన లక్షణాలన్నీ దేవులపల్లికి ఉన్నాయన్నారు. దేవులపల్లి విమర్శలో సాధికారికత ఉంటుందన్నారు. న్యాయాధికారి తీర్పుల్లాగా ఉ ంటూనే ఆయన శైలి చక్కగా చదివిస్తుందన్నారు.

ఈ సంచిక చివరలో దేవులపల్లి గారితో 'ముఖాముఖి' ఉంది. ఆచార్య తిరుమల, సీతాశరత్‌చంద్ర దేవులపల్లి వారిని ఇంటర్వ్యూ చేసిన వివరాలున్నాయి. ఇందులో రామానుజరావు అభిరుచులు, వ్యక్తీకరణలు, లక్ష్యాలు, ఆశయాలు, సాహిత్య విషయాలు ఉన్నాయి. అంతేకాదు, దేవులపల్లికి ప్రముఖుల రాసిన లేఖలు కూడా ఇందులో ఉన్నాయి.

తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక పునరుజ్జీవనానికి జీవితాంతం పాటుపడిన నిస్వార్థ సాహిత్యజీవి రామానుజరావుగారు. తెలంగాణ సారస్వత వైశిష్ట్యాన్ని నలుదిశలా చాటిచెప్పిన వారు తెలంగాణ వైతాళికుడు అయిన దేవులపల్లివారు నిత్యస్మరణీయులు.

చల్లినది. సాహితీ మేఖల వారు, నల్లగొండ సారస్వత పరిషత్తు వారు, సాధన సమితి వారు మాకు పెట్టని కోటలై యున్నారు. విద్వద్వదర్యులు రసిక శేఖరులునగు పర్సా వెంకటేశ్వరరావు మాకు అండయై నిలచి యున్నారు. కావుననే మా బరువు కొంత తగ్గుచున్నది. ఆంధ్రుల సంవత్సరాది కొక విశిష్టత కలదు. ఈ సంవత్సరాదిలో జగత్తున కొక క్రొత్త శకమావరించు చున్నది. ఎండిన వృక్షములు చిగురించు చున్నవి. ఇన్నాళ్ళ నుంచి యెచటనో దాగిన కోకిల కంఠము నేటితో మరల మాధుర్యమొలకించుచున్నది. వసంతము సకల ప్రాణి లోకమునందొక నూత్న చైతన్యము కలిగించుచున్నది. వ్యవసాయ కార్యకలాపమునకు అంకురార్పణ జరుగుచున్నది. మా సారస్వత వ్యవసాయము గూడ యిప్పుడే ఆరంభమగుట 'శోభ'కొక విలక్షణమగు 'శోభ'" అని ఆ పత్రిక తొలి సంచికలో రాసిన సంపాదకీయంలో దేవులపల్లి రామానుజరావు అభిప్రాయపడ్డారు. ఎలాంటి వివక్ష లేకుండా సాహిత్యమే ప్రధానాంశంగా పత్రికను వెలువరిస్తామని అందులో హామీ ఇచ్చిండు. అప్పటి వరకు ఎక్కువగా పత్రికలూ, సాహిత్యమూ హైదరాబాద్ చుట్టూతా తిరిగేది. శోభ పత్రిక ప్రధానంగా జిల్లాల నుంచి వచ్చిన రచయితలు, కవులకు అధిక ప్రాధాన్యత నిచ్చింది. నల్లగొండ నుంచి సాహితీ మేఖల సభ్యులకు, వరంగల్ నుంచి కాళోజి, మహబూబ్‌నగర్ నుంచి గడియారం రామకృష్ణశర్మ, మెదక్ నుంచి వెల్దుర్తి మాణిక్యరావు ఇట్లా జిల్లాల వారికి అత్యంత ప్రాధాన్యత నిచ్చిండు. నిజానికి శోభ పత్రిక మూలంగా తెలంగాణలోని జిల్లా కేంద్రాల్లో సాహిత్యానికి మంచి వెన్నుదన్ను దొరికిందని చెప్పొచ్చు. ఈ పత్రికలోనే మొదటి రచనలు వెలువరించిన పైడిమర్రి వెంకటసుబ్బారావు లాంటి వారు తర్వాతి కాలంలో కథలు, కవిత్వం వెలువరించిండ్రు. 'ప్రతిజ్ఞ' సుబ్బారావుగా ఈయన ఇవ్వాళ ప్రసిద్ధి. రామానుజరావు ప్రయత్నానికి మాడపాటి హనుమంతరావు లాంటి పెద్దల ఆశీర్వాదం కొండంత అండగా ఉండింది.

పత్రికను ప్రోత్సహిస్తూ మాడపాటి హనుమంతరావు పంపించిన అమర సందేశమును తొలి సంచికలో ప్రచురించారు. అందులో ఇలా పేర్కొన్నాడు. "మిత్రవర్యా, శోభ యను తెనుగు మాసపత్రికను విఖ్యాత చారిత్రక రంగమగు ఆంధ్రనగరము నుండి ప్రకటింప సాహసించిన తమ యుద్యమము ఉదాత్తమైనది. ఈ విషయమున తమరు త్యాగము నవలంభించుట గొప్ప విషయము. తమకు దైవానుగ్రహము వలన అలవడిన సారస్వతాభిరుచియు, తమ పాండిత్యమును, నిసర్గమును ధారలమునగు తమ శైలియు తమరు పూనిన కార్యమున కపరిమితముగా తోడ్పడి తమ యుద్యమమును విజయవంతముగా జేయునని నమ్ముచున్నాను. తమరీ పనిని పట్టుదలతో నిర్వహింతురు గాక! హితైషి, విధేయుడు మాడపాటి హనుమంతరావు' అని రాసిండు. చండూరుకు చెందిన సాహితీమేఖలకు చెందిన కవి, కథకుడు ధవళా శ్రీనివాసరావు శోభను ఇలా ఆశీర్వదించారు.

"శోభ యను మాట వీనుల సోకినంత
పులకరించె తెలంగాణ పుణ్యభూమి
ఈ యుగాదియె తెలుగునాడింట యింట
శోభ వెలయించి రసముల చూఱలిచ్చు" (శోభ ప్రారంభ సంచిక)

సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు వెలువడ్డాయి. 1944 ఆ ప్రాంతంలో ఈ గ్రంథమాల చురుగ్గా పనిచేసింది. తూము రామదాసు వంటి పండితులు రాసిన సాహిత్యాన్ని, సమర్థ రామదాసు మొదలైన సాహిత్యం ఈ గ్రంథమాల తరపున వెలువడింది. గ్రంథాలయోద్యమంలో కూడా ఈయన చురుగ్గా పాల్గొన్నాడు. ఒక వైపు తండ్రి నడిపించిన గ్రంథమాల, గ్రంథాలయోద్యమం మరోవైపు వరంగల్‌లోని సాహిత్య వాతావరణం దేవులపల్లి రామానుజరావుని సాహిత్యం వైపు ఆకర్షింపజేసింది. హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో డిగ్రీ చదువుతున్న కాలంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావుల దోస్తానా ఆయన్ని సాహిత్యరంగానికి కట్టిపడేసింది. చదువులు పూర్తయిన తర్వాత వరంగల్‌లో అడ్వకేటుగా ప్రాక్టీసు ప్రారంభించకుండా రామానుజరావు హైదరాబాద్‌లో సారస్వత పరిషత్తు కార్యక్రమంలో పాల్గొన్నాడు. సారస్వత పరిషత్తు స్థాపన నాటి నుంచి చనిపోయే వరకు ఆ సంస్థను ప్రాణప్రదంగా కాపాడిండు, ఎదిగించిండు. అయితే ఈ వ్యాసంలో జర్నలిస్టుగా, పత్రికా సంపాదకుడిగా అందించిన సేవల గురించి చర్చించుకుందాం! తెలంగాణలో తొలి సాహిత్య పత్రిక 1927–30 మధ్యకాలంలో 'సుజాత' పేరిట నడిచింది. దీనికి పేరుకు మాత్రం పసుమాముల నృసింహశర్మ ఉన్నప్పటికీ ప్రత్యక్షంగా బాధ్యతలు నిర్వహించింది సురవరం ప్రతాపరెడ్డి. ఆ తర్వాత అడుసుమిల్లి వెంకట దత్తాత్రేయశర్మ తదితరులు 'ఆంధ్రశ్రీ' పేరిట ఒక సాహిత్య పత్రికను వెలువరించాడు. అలాగే అభ్యుదయ రచయితల సంఘానికి అనుబంధంగా రాచమళ్ళ సత్యవతీదేవి 'తెలుగుతల్లి' పేరిట ఒక సాహిత్య మాస పత్రికను 1945–46 ఆ ప్రాంతంలో వెలువరించారు. అయితే ఈ పత్రిక మూతపడడంతో తెలంగాణలో సాహిత్య పత్రిక లేకుండా పోయింది. ఈ లోటుని పూరించడానికి దేవులపల్లి రామానుజరావు 1947 ఏప్రిల్ రెండున ఉగాది రోజు 'శోభ' అనే సాహిత్య మాసపత్రికను స్థాపించిండు. కేవలం స్థాపనే గాకుండా సంపాదక బాధ్యతలు కూడా నిర్వహించాడు. నిజానికి ఈ పత్రికను స్థాపించడం ఒక సాహసంగా చెప్పాలి. అప్పుడప్పుడే రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. పత్రికల కోసం న్యూస్ ప్రింట్ అప్పటికీ కోటా ఆధారంగా కేటాయించబడుతోంది. మరోవైపు తెలంగాణలో తెలుగువారి అక్షరాస్యతా శాతం 6–7కి మించిలేదు. మీదు మిక్కిలి నిజాం ప్రభుత్వ ఆంక్షలు. అంతేగాకుండా రామానుజరావు కాంగ్రెస్ వాదిగా ప్రసిద్ధి. అభ్యుదయ వాదులందరూ తెలంగాణ సాయుధ పోరాటంలో భాగస్వాములయ్యిన కాలమది. ఈ దశలో పత్రిక తీసుకురావడమంటే కచ్చితంగా సాహసమనే చెప్పొచ్చు. అదీ వరంగల్ కేంద్రంగా పత్రికను తీసుకు రావడమంటే శక్తికిమించిన పని. పత్రిక వరంగల్ నుంచి వెలువడ్డప్పటికీ ముద్రణ మాత్రం హైదరాబాద్‌లో జరిగేది. తొలిదశలో 1947 ఏప్రిల్ నుంచి ఒక సంవత్సరం పాటు ఈ పత్రిక వెలువడింది. ఆ తర్వాత కొద్ది రోజులు మూత పడి మళ్ళీ హైదరాబాద్ కేంద్రంగా పున: ప్రారంభమయింది. ఈసారి రెండేండ్లు నడిచింది. మొత్తం మీద పత్రిక మూడేండ్లు నడిచింది. ఆ పత్రిక ఆనాటి యువతరానికి గొంతుక నిచ్చింది. ఉద్యమాల ఊపు, ప్రభావం ఆనాటి కవులపై గాఢంగానే ఉ ండింది. ఈ ప్రభావంతో రాసిన రచనలను శోభ ప్రచురించింది. 1947 ఉగాది రోజున ప్రారంభమయిన ఈ పత్రిక ఉద్దేశ్యాలను, స్థాపనకు దారితీసిన పరిస్థితులను ఇలా పేర్కొన్నాడు. "ఒకనాడు ప్రసంగ వశమున నేడు తెలంగాణమునకున్న ముఖ్యమైన కొఱతలలో మాస పత్రిక యొకటి అని ఆంధ్ర పితామహులగు శ్రీ మాడపాటి హనుమంతరావు గారు వచించి యుండిరి. ఆనాటి వారి యాదేశము మా యుత్సాహమునకు దోహద మొనరించినది. పూజ్యులగు శ్రీ సురవరము ప్రతాపరెడ్డి గారు, మందుముల నరసింగరావు గారు, రాయప్రోలు సుబ్బారావుగారు మా యుద్యమమును ప్రోత్సహించి యాశీర్వదించినారు. నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు మాపైన శుభాక్షతలను

ప్రచురణ, నిర్వహణ గోల్కొండ పత్రిక కార్యాలయానికి మారింది. పత్రిక హైదరాబాద్ కు మారిన తర్వాత పత్రిక సైజులోనూ మార్పు వచ్చింది. డెమీ సైజ్‌నుంచి క్రౌను సైజుకు మారింది. శోభ పత్రిక అన్ని సంచికలు ఆణిముత్యాలే అని చెప్పొచ్చు. గురజాడ అప్పారావు అంటే దేవులపల్లికి వల్లమాలిన అభిమానం. అందుకే ఆయన ముఖచిత్రంగా శోభ పత్రిక 1950 నవంబర్ సంచికను వెలువరించారు. ఇందులో పాకాల వెంకట రాజమన్నార్ రాసిన 'సాహిత్య సింహావలోకనం', దూపాటి వేంకటరమణాచార్యులు రాసిన 'బ్రౌన్ దొరవారు', 'నిజాం రాష్ట్ర శిల్ప సంపద', పాతూరి నాగభూషణం 'సంచార గ్రంథాలయము' అనే వ్యాసాలు ఉన్నాయి. అలాగే ఒద్దిరాజు సీతారామచంద్రరావు రాసిన బాలవిజ్ఞాన మంజూష, పోతుకూచి సుబ్రహ్మణ్య శాస్త్రి కావ్యజగత్తు, అంబటిపూటి వెంకటరత్నం 'ప్రభువు' అనే వ్యాసాలున్నాయి. ఇతర భాషల్లో ప్రచురితమైన సాహిత్యాన్ని తెలుగు వారికి పరిచయం చేసే ఉద్దేశ్యంతో వాటిని తర్జుమా చేయించి అచ్చేసేవారు. శ్రీవత్స, కాళోజి నారాయణరావు తదితరులు హిందీ, మరాఠీల నుంచి తెనిగించేవారు. బెంగాలీ భాషలో ప్రచురితమైన ఒక గీతాన్ని డి. రామలింగం 'నావికుని గీం' పేరిట తెలుగులోకి తర్జుమా చేసిండు. ఈ గీతం 1951 నవంబర్ శోభ సంచికలో చోటు చేసుకుంది. అలాగే ఇల్లిందల సరస్వతీదేవి రాసిన 'గళ్ళులుంగీ' అచ్చయింది. "ప్రచారము ఒల్లక ప్రశాంతమైన పల్లెటూరి వాతావరణంలో జీవితాన్ని సాహిత్యమునకు అంకితము చేసిన, సరసుడు పొట్లపల్లి రామారావు. శోభకు ఆయన యిచ్చిన సహకారము అమూల్యమైనది. శోభ వ్యాసకర్తలలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు మొదలైన వారుకూడా ఉండేవారు. యువకవి దాశరథి తొలి రచనలు "శోభ"లో ప్రకటితమైనవి. శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి తొలి రచనలు శోభలో ప్రకటితమైనవి. ఆంధ్రప్రాంత కవి పండితుల రచనలను శివశంకరస్వామి గారు సేకరించి నాకు పంపుతుండేవారు. కాళోజి నారాయణరావు కవితలు, పొటపల్లి రామారావు, భాస్కరభట్ల కృష్ణారావు, నందగిరి ఇందిరాదేవి, బూర్గుల రంగనాథరావు, వెల్దుర్తి మాణిక్యరావు, ధరణికోట శ్రీనివాసులు మొదలైన వారి రచనలు శోభలో ప్రకటితమైనవి. సాహితీమేఖల కవులు శోభకు తమ రచనలచేత అలంకరించినారు. శోభ ఆంధ్ర–తెలంగాణల మధ్య వంతెనగా ఉండేది." అని రామానుజరావు తన స్వీయచరిత్రలో పేర్కొన్నారు. అయితే దాశరథి తొలి రచనలు అంతకు ముందే 'తెలుగుతల్లి' పత్రికలో ప్రచురితమైన విషయాన్ని ఇక్కడ గుర్తించాలి.

పత్రికలో ఆయుర్వేదానికి సంబంధించిన, గ్రంథమాలలకు సంబంధించిన అడ్వర్టయిజ్‌మెంట్లుండేవి. వీటితో పాటుగా సినిమా అడ్వర్టయిజ్‌మెంట్స్ కూడా ఇందులో ఉండేవి. పత్రిక హైదరాబాద్‌కు మారిన తర్వాత దాని నిర్వహణలోనూ, ప్రచురణలోనూ దేవులపల్లి రామానుజరావు సహాధ్యాయి గోలకొండ పత్రిక సంపాదకులు నూకల నరోత్తమరెడ్డి ఆర్థికంగా ఆదుకునేవారు. ఈ పత్రికకు పోషకులుగా హైదరాబాద్ రాజ్యంలోని బీడ్ జిల్లా డిప్యూటి కలెక్టరుగా ఉన్న పర్సా వెంకటేశ్వరరావు, పోలా కృష్ణమూర్తి, పొట్లపల్లి రామచంద్రరావులు మహారాజ పోషకులుగా, మదూరు శంకరలింగము గారు పోషకులుగా ఉండి పత్రికను ఆర్థికంగా ఆదుకున్నరు. ఈ పత్రికలో వివిధ వ్యాసాలు, కవితలకు కొండపల్లి శేషగిరిరావు వేసిన బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హైదరాబాద్ నుంచి పత్రిక రెండు సంవత్సరాలు నడిచింది. ఈ సమయంలో రామానుజరావు గోలకొండ పత్రికలో చేరడంతో 'శోభ' మూత పడింది. హైదరాబాద్‌పై పోలీసు చర్య అనంతరం 1951 ఆ ప్రాంతంలో గోలకొండ పత్రిక లిమిటెడ్

నల్లగొండకు చెందిన మరొక ప్రముఖ కవి పైడిమఱ్ఱి వెంకటసుబ్బారావు పద్యాల్లో పత్రికను ప్రశంసించాడు.

"కాకతీయుల తీవ్ర ఖడ్గధారలలో– ప్ర
తాపరుద్రత్వమ్ము తనరు శోభ
లాక్షణిక ప్రోక్త రక్షణావళుల వి
ద్యానాధ తత్వమ్ము దాల్చు శోభ
వైరాజ్ఞ సుజ్ఞాన భక్తి గానముల భా
గవత ప్రభవామ్ము గరపు శోభ
శిల్ప నైపుణ కళాస్థిర చిత్రణముల వే
స్థంభాల గుడుల లబ్ధమగు శోభ
పొనరుచుండిన యోరుగల్ పురము మఱల
భద్ర మధురాంధ్ర సాహితీ భవనమందు
శోభ రేకెత్తె– దెన్గమ్మ శోక ముడుగ
అట్టి శోభ చిరంజీవి యగును గాత! (శోభ ప్రారంభ సంచిక)

సరళము, సులభం అయిన శైలిలో చేసిన రచనలు ఇందులో ప్రకటించేవారు. వ్యాసాలు, ఖండకావ్యాలు, కథానిక, గేయాలు, పద్యాలు ఏవైనా కానివ్వండి రచన విలక్షణమై ఉదాత్తంగా ఉండాలని రామానుజరావు రచయితలకు సూచించారు. తెలుగు సంస్కృతి, సాహిత్య వికాసానికి దోహదం చేసే ఉద్దేశ్యంతో నెలకొల్పబడిన 'శోభ'లో ప్రచురితమైన ఉత్తమ కథానికలకు బహుమతులు ప్రకటించేవారు. అంతేగాకుండా ఆధునిక విజ్ఞాన విశేషాలను తెలిపే అర్థశాస్త్ర, రాజకీయ వ్యాసాలను కూడా ఇందులో ప్రకటించేవారు. ఈ పత్రిక వార్షిక చందా ఆరు రూపాయలు, విడి ప్రతి వెల ఎనిమిది అణాలుగా ఉండేది. శోభ ప్రారంభ సంచికలో దాశరథి కృష్ణమాచార్యుల కవిత '?' (ప్రశ్నార్థకం), సాహితీ మేఖలకు చెదిన ధవళా శ్రీనివాసరావు, శిరిప్రగడ రాధాకృష్ణరావు, అంబటిపూడి వెంకటరత్నం, పులిజాల హనుమంతరావుల కవితలు, వ్యాసాలు, పద్యాలు అచ్చయ్యాయి. మొత్తం 80 పేజీల్లో 1/8 డెమీ సైజులో వెలువడింది. ఇందులో పొట్లపల్లి రామారావు రాసిన కథానిక 'గజేంద్ర మోక్షం', ధరణికోట శ్రీనివాసులు కథానిక 'క్రీనీడ', సాధన సమితికి చెందిన నెల్లూరి కేశవస్వామి కథానిక 'మిత్రత్రయం' కూడా ఈ సంచికలో వెలుగు చూశాయి. కాజీనజ్రుల్ సలామ్ రాసిన వేశ్య కథానిక కూడా ఈ పత్రికలో వెలువడింది. ఆచార్య గోరె మరాఠీలో రాసిన కథను కాళోజి నారాయణరావు 'జాజితీగ'పేరిట తెలుగులోకి అనువదించిండు. ఈ కథ కూడా ఇందులో ఉన్నది. వీటితో పాటుగా కాళోజి కవిత 'హృదయ వేదన', మారేపల్లి మాధవరావు పద్యాలు 'జీవిత నౌక', భాగి నారాయణమూర్తి 'ఆరాధన', పులిజాల గోపాలరావు, పులిజాల హనుమంతరావు, వెల్దుర్తి మాణిక్యరావు, కవితలు కూడా ఇందులో అచ్చయ్యాయి. అలాగే సురవరం ప్రతాపరెడ్డి 'శ్రీకృష్ణ దేవరాయల నాటి సాంఘిక జీవనం', గడియారం రామకృష్ణశర్మ రాసిన 'ఆంధ్రులు –ఆర్థిక స్థితి' కూడా ఇందులో చోటు చేసుకున్నాయి. తొలి దశలో పత్రిక వరంగల్‌లోని మొకర్రంజాహీ రోడ్డులో ఉన్న కార్యాలయం నుంచి వెలువడ్డప్పటికీ ప్రచురణ మాత్రం సికింద్రాబాద్‌లోని శ్రీరామా ప్రెస్‌లో ముద్రితమయ్యేది. అయితే 1948 సెప్టెంబర్‌లో హైదరాబాద్‌పై పోలీసుచర్య జరగడంతో పత్రిక

దేవులపల్లి స్వీయ చరిత్ర నిర్మాణ పద్ధతి

- దొడ్ల సత్యనారాయణ

మనకున్న అలంకారాలలో స్వభావోక్తి అలంకారం కూడా ఒకటి. స్వభావోక్తి అంటే ఉన్నది ఉన్నట్లు వర్ణించడం- బహుశా నేను తీసుకున్న 'స్వీయచరిత్ర' ప్రక్రియ కూడా విస్తృతమైన స్వభావోక్తి గుణం కలిగి ఉంటుంది. దీనిలో మనిషి తన జీవితంలో జరిగిన సంఘటనలను, సమస్యలను, సవాళ్ళను, ఆనందాలను, విషాదాలను మొదలగు తన ప్రాపంచిక దృక్పథంతో రాస్తాడు. ఇందులో కల్పితం కన్నా సహజ వర్ణనే అధికం. ఇది సహజ వర్ణనే అయినా అన్ని రసాలను ఈ ప్రక్రియలో మనం ఆస్వాదించవచ్చు. కావున తెలుగు సాహిత్య ప్రక్రియలలో 'స్వీయచరిత్ర' అను ప్రక్రియ దానికంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందింది.

స్వీయచరిత్రకు సమానార్థకమైన ఆంగ్ల పదం 'Autobiography'. Auto, Biography అను రెండు పదాలు కలయికగా 'Autobiography' ఏర్పడింది. 'Auto' అను పదానికి self, one's own, be oneself, independently combining form of అను అర్థాలు ఉన్నాయి. మరో పదం Biography (bio+graphia) దీనికి 'a written account of history of the life of an individual written by others' అనే నిర్వచనం ఉంది. 'Biography' అంటే తెలుగులో 'జీవితచరిత్ర', ఇతరులు రాసిన వ్యక్తి చరిత్ర!

స్వీయచరిత్ర నిర్వచనాలు :

"A written account of history of the life of an individual written by himself" (తన జీవితాన్ని గురించి రాసినదే స్వీయచరిత్ర). 'The story of a person's life written by himself' (తన కథను గురించి తానే స్వయంగా రాసుకోవడం స్వీయచరిత్ర). "తాము జీవించి ఉన్న కాలానికి, దేశానికి, సంఘపరమైన అభ్యుదయానికి ప్రాతినిధ్యం వహించిన మహా పురుషులు, ముందు తరాల వారికి అప్పటి దేశ కాల పరిస్థితులు – తాము ఎదుర్కొన్న సమస్యలు – పడిన పాట్లు – అనుభవించిన కష్ట నష్టాలు, పొందిన అవమాన సన్మానాలు తెలియపర్చాలన్న ఉద్దేశ్యంతో స్వీయచరిత్రలు రచింపబడుతాయి" – అక్కిరాజు రమాపతిరావు. "ఒక చరిత్రము మరియొకరు వ్రాసిన పక్షమున వ్రాయవలసిన విషయములు సమగ్రముగా లభింపవు. అందుచేత నెవరిచరితమును వారే వ్రాసుకున్న పక్షమున విషయములన్నియు సంపూర్ణముగా నుండును".

'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు' శీర్షికతో 1929 నుండి 1979 వరకు ప్రపంచ చరిత్రలో భారత చరిత్రలో జరిగిన ముఖ్య ఘట్టాలను, తన అనుభవంలో ఉన్న చరిత్రను వ్యక్తం చేయడమే రామానుజరావుగారి ఈ స్వీయ చరిత్ర ముఖ్య ఉద్దేశం. ఈ ఐదు దశాబ్దాలకు ముందు ప్రపంచ దేశాల రాజకీయ, సాంఘిక పరిస్థితులు ఎలా ఉన్నాయో దీనిలో స్పష్టంగా తెలిపారు. "ఏదేశంలో ఏ సంఘటన జరిగినా దానిగురించి ప్రపంచమంతా ఆలోచించడం, ప్రభావితం కావడం జరుగుతున్నది; సైన్స్, టెక్నాలజీ ప్రపంచ నాగరికతకు ప్రాతిపదికలుగా స్థిరపడినవి" (పుట 1)

కంపెనీగా మారింది. వనపర్తి రాజా రామేశ్వరరావు డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడిగా, నూకల నరోత్తమరెడ్డి మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. వీరిద్దరూ కూడా దేవులపల్లి రామానుజరావుకు నిజాం కళాశాలలో జూనియర్లు. అయితే ప్రతాపరెడ్డి కోరిక మేరకు రామానుజరావు గోలకొండ పత్రికలో చేరిండు. ఇది మాడపాటి హనుమంతరావు కోరిక కూడా అని ప్రతాపరెడ్డి జాబులో రాసినట్టుగా తన ఆత్మకథలో దేవులపల్లి చెప్పుకున్నడు. మొత్తం మీద సాహిత్య పత్రిక సంపాదకత్వ బాధ్యతల నుంచి గోలకొండ పత్రిక సంపాదకవర్గంలో చేరిండు. అక్కడ చేరిన తర్వాత నిజాం కళాశాల నుంచి స్నేహం ఉన్న నరోత్తమరెడ్డి రామానుజరావుని ఆదరించిండు.

'శోభ', 'గోలకొండ' పత్రికల ద్వారానే గాకుండా సాహిత్య సంస్థలు, సారస్వత పరిషత్తు, కేంద్ర, రాష్ట్ర సాహిత్య అకాడెమీల ద్వారా తెలంగాణ, తెలుగు సాహిత్యానికి జాతీయ గుర్తింపు తీసుకొచ్చిండ్రు. కొడిగడుతున్న దీపానికి తైలమయిండు. అంజుమన్ తరక్కీ లాంటి ఉర్దూ సాహిత్య సంస్థలతో కలిసి పనిచేసిండు. ఉర్దూ నుంచి స్వయంగా అబుల్ కలామ్ ఆజాద్ రచనలు తెలుగులోకి తీసుకొచ్చిండు. ఉర్దూ కథల్ని తెలుగులోకి తీసుకొచ్చిండు. తన పత్రిక ద్వారా ఆంధ్రా వారి రచనలను తెలంగాణవారికి తెలియజేసిండు. అట్లా ఆంధ్రా- తెలంగాణ వారి మధ్యనా, ఉర్దూ- తెలుగు ప్రజల మధ్యనా దేవులపల్లి రామానుజరావు వారధిగా నిలిచిండు. తన శోభ పత్రిక ద్వారా తెలంగాణ సాహితీ శోభను తెలుగు నేలంతటా తెలియజేసిండు. ఆ మహనీయుడికి శతజయంతి నివాళి.

ఆళ్వార్ స్వామి ప్రభృతులు గ్రంథాలయాలు నడిపేవారు. నూతన ప్రక్రియలకు సంబంధించిన పుస్తకాలను, కొన్ని తమవి, మరి కొన్ని ఇతరులవి ప్రకటిస్తూ సాహిత్య కార్యకలాపాలను నిర్వహిస్తుండేవారు. దేశోద్ధారక గ్రంథమాల, అణా గ్రంథమాల, ఆంధ్రకేసరి గ్రంథమాల మొదలైనవి విజ్ఞానదాయకమైన గ్రంథాలను ప్రకటించినవి. వైతాళిక సమితి అనే సాహిత్య సంస్థ నూతన పద్ధతిలో రచనలు చేసేవారికి కూడలిగా ఉండేది. ప్రతి నెల ఒకసారి సమావేశం కావడం కొంత కాలం వరకు జరుగుతుండేది. సాధన సమితి యువకవులకు, కథకులకు, రచయితలకు, వేదికగా ఉండేది. సాధన సమితి పక్షాన ఖండకావ్యాలు, కథానికలు, సాహిత్య విమర్శలు ప్రకటితమైనవి" (పుటలు 82, 83). హైదరాబాద్ కేంద్రంగానే కాకుండా ఇతర తెలంగాణ జిల్లాల్లో కూడా కృషి చేసిన పలు సంస్థల ప్రస్తావన వీరు చేశారు. "నల్లగొండ జిల్లా చందూరులో సాహితీ మేఖల చాల చురుకుగా పనిచేసిన సంస్థ. ఎక్కువగా కవులే ఈ సంస్థలో సభ్యులు" (పుట 83). అంబటిపూడి వెంకటరత్నంగారు చందూరుకు వచ్చి అక్కడ చాలామంది యువకవులను కవితా వ్యాసంగం వైపుకు ఆకర్షించారని వీరు పేర్కొన్నారు. ఈ కవులలో పులిజాల హనుమంతరావు, ధవళా శ్రీనివాసరావు, పులిజాల గోపాలరావు, సిరి ప్రగడ భార్గవరావు, సిరిప్రగడ రాధాకృష్ణారావు, మద్దోజు సత్యనారాయణ మొదలైన వారుండేవారని, వీరిగురించి, వీరు చేసిన సాహిత్య సేవ గురించి, సాహిత్య సంస్థ గురించి తెలిపారు. ఇతర సంస్థల గురించి కూడా సందోర్భోచితంగా ప్రస్తావన చేశారు.

మొత్తం తెలంగాణకు ఒక తెలుగు సాహిత్య సంస్థ ఉండాలన్న అభిప్రాయం అప్పటి రచయితలలో, కవులలో, విమర్శకులలో బలంగా ఉండేది. ఆ ఆలోచన ఫలితంగానే 1943వ సంవత్సరం మే నెలలో ఆంధ్ర సారస్వత పరిషత్ స్థాపన జరిగింది. దానికి తొలి అధ్యక్షులు లోకనంది శంకర నారాయణ రావుగారు. రెండవ అధ్యక్షులు సురవరం ప్రతాపరెడ్డిగారు. ఈ సంస్థతో తొలినాటి నుండి దేవులపల్లివారికి అనుబంధం ఉంది. 1944లో పరిషత్తు కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1949లో ఉపాధ్యక్షుడు అయ్యారు. వీరి నాయకత్వంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు శాఖోపశాఖలుగా విస్తరించి రాష్ట్రేతర ప్రాంతాలలో కూడా పరీక్షల నిర్వహణ, ఉత్తమ శ్రేణి గ్రంథాల ప్రచురణ, సాహిత్య సమావేశాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను నిర్వహించింది. హైదరాబాద్ నగరంలో పరిషత్తుకు విశాలమైన వసతి భవనాలు ఏర్పడినవి. మంచి గ్రంథాలయం రూపొందింది. డి.ఓ.ఎల్, పి.డి.సి నుండి ఎం.ఏ తరగతుల వరకు బోధన చేసే ప్రాచ్య కళాశాల ఏర్పడింది. ఇలా అనేక సాహిత్య సాంస్కృతిక, విద్యా సంబంధ కార్యక్రమాలకు పరిషత్ ప్రధాన కేంద్రంగా మారింది.

రామానుజరావుగారు విద్యా సంబంధిత సేవా కార్యక్రమాలు చేస్తూనే దేశ రాజకీయాలలో కూడా చురుకుగా పాల్గొన్నారని వీరి స్వీయచరిత్ర ద్వారా వ్యక్తం అయింది. "1959లో డా॥ రాధాకృష్ణగారు నేను అప్పుడు కార్యదర్శిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వార్షికోత్సవంలో పాల్గొనిరి. 1960–62 మధ్యన నేను రాజ్య సభ సభ్యుడుగా ఉన్నప్పుడు వారు రాజ్యసభకు అధ్యక్షులుగా ఉండేవారు. 1960 ఆగస్టులో రాజ్యసభకు నేను ఏకగ్రీవంగా ఎన్నికైన తరువాత ప్రమాణ స్వీకారానికి ముందు డా॥ రాధాకృష్ణగారిని కలుసుకొనగా "రాజ్యసభకు సుస్వాగతం, ఢిల్లీకి సుస్వాగతం" అని వారు అన్న మాటలు నా చెవులలో ప్రతిధ్వనిస్తున్నవి. అయితే నా రాజ్యసభ సభ్యత్వ కాలం రెండు సంవత్సరాలకన్న ఎక్కువ కాలం నిలువలేదు" (పుట 106). అని తన రాజకీయ ప్రస్థానాన్ని స్వయంగా తెలుపుకున్నారు. ఇలాంటి వ్యక్తిగతమైన అంశం ఇంకొకటి కూడా కనిపిస్తుంది. "తెలుగుదేశంలోని కవి పండితులు చాలామంది నన్ను అభిమానించారు. ఆంధ్ర కవి పండితులు సుమారు ఇరవై అయిదు మంది గడిచిన రెండు

అంటూ తన చుట్టూ ఉన్న ప్రపంచంలో జరిగిన మేధాపరమైన మార్పులను అత్యంత మేధాసంపన్నతతో వ్యక్తం చేశారు.

రామానుజరావుగారు ఈ ఐదు దశాబ్దాలను మూడు విభాగాలుగా విభజించారు. 1929 నుండి 1948 సెప్టెంబర్ వరకు (భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి, హైదరాబాద్ పైన భారత ప్రభుత్వం పోలీస్ చర్య జరిపి, హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగించే వరకు) మొదటిదశ. 1949 నుండి జవహర్ లాల్ నెహ్రూ పరమపదించే వరకు అనగా 1965 వరకు రెండవ దశ. 1965 నుండి 1979 వరకు మూడవ దశ. ఈ దశలలో అనేక అంశాలను విశ్లేషణ చేశారు. 1949లో హైదరాబాద్ సంస్థానంపై జరిగిన పోలీస్ చర్య గురించి ప్రస్తావించారు. ఆ తరువాత హైదరాబాద్‌లో వెలుగొందిన సాహిత్య కార్యక్రమాల విశిష్టతను తెలిపారు.

ఈ స్వీయ చరిత్ర రచనోద్దేశము ఆనాటి రాజకీయ, సాంఘిక పరిస్థితులను వివరంగా, విమర్శనాత్మకంగా తెలిపే విధంగా కనిపిస్తుంది. స్వీయచరిత్ర ప్రారంభ వాక్యాలు చూస్తే ఈ విషయంలో ఇంకా స్పష్టత వస్తుంది. "1929వ సంవత్సరంలో అఖిల భారత జాతీయ మహాసభ లాహోర్‌లో, యువకుడైన జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన సమావేశం అయి బ్రిటీష్ పరిపాలన నుండి దేశం పూర్తిగా విముక్తి పొంది సంపూర్ణ స్వరాజ్య సాధనమే తన ఆశయమని స్పష్టంగా ప్రకటించినది. అందుచేతనే ఈ సంవత్సరానికి ఇంత ప్రాధాన్యం" (పుట 1) అంటూ తన స్వీయ చరిత్రను ప్రారంభించారు.

నిజాం కాలంలో ఉన్న రాజకీయ పరిస్థితులు, తెలుగుభాష స్థితిగతుల గురించి చాలా సందర్భాలలో చర్చించారు. "చివరి నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ నిరంకుశ పరిపాలకుడిగా దమన నీతిని అవలంబించి తుది దశలో మత శక్తులకు పూర్తిగా లొంగాడు. ఆయన తండ్రిగారి కాలంలోని జాగిర్దారీ వ్యవస్థలో గల కొన్ని ఉదార విధానాలు ఆయన కాలంలో అంతమొందినవి. కడమ లోపాలు ఏమైనప్పటికిని ఆయన తండ్రిగారైన మహబూబ్ అలీఖాన్ గారికి తన ప్రజల పట్ల కులమత విచక్షణ పాటించని ఆదరాభిమానాలుండేవి. ఆయన పరిపాలనలో ప్రతి సంవత్సరం మూసీ నది ఉప్పొంగి వరదలు వచ్చేవి. ఆ వరదలో హైదరాబాద్ మునిగిపోయేది. ఆ సందర్భంలో ఆయన ఏనుగు మీద ఎక్కి వరదలలో మునిగిపోయిన బీద ప్రజలను చూసి కన్నీళ్ళు కార్చి ఆ దీనులకు ఉచిత భోజన సౌకర్యాలు మొదలైనవి కల్పించే వాడని వినికిడి." (పుట 5) "నూటికి తొంబై మంది ప్రజల భాషలను అణచివేసి నూటికి పది మంది మాట్లాడే ప్రజల భాషను అందరి నెత్తి మీద రుద్ది, పరిపాలనను, ఉన్నత విద్యా బోధనను అల్ప సంఖ్యాకుల భాషలలో నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ నడిపారు. బైటి ప్రపంచానికి మాత్రం ప్రజల మాతృభాషలో ఉన్నత విద్యా బోధన, పరిపాలన జరిపిస్తున్నానని ప్రచారం చేసుకుంటుండేవాడు. ప్రాథమిక స్వత్వాలు పూర్తిగా లోపించి ఉ ండేవి. సాహిత్య సభలు చేసుకోవాలన్నా, గ్రంథాలయాలు నడుపుకోవాలన్నా, పత్రికలు నడుపుకోవాలన్నా, ప్రజల వికాసానికి మేలు కలిగించే పనిని చేయవలెనన్నా ప్రభుత్వం అనుమతి అవసరం అయి ఉండేది. ఆ అనుమతి దొరకడం దుర్లభం అయి ఉండేది". (పుట 5,6)

అటువంటి కాలంలో హైదరాబాద్ నగరంలో విద్యాభివృద్ధికి, తెలుగు భాషాభివృద్ధికి, సాహిత్య సృజనకు, ప్రజలలో చైతన్యం కలిగించడానికి పనిచేసిన సంస్థలను తన స్వీయ చరిత్రలో రామానుజరావుగారు స్పష్టంగా వివరించారు. "ఆ రోజుల్లో హైదరాబాద్ నగరంలో యువకులు నిర్వహించే సాహిత్య సంస్థలు కొన్ని ఉండేవి.

సాహితీ వేగుచుక్క దేవులపల్లి రామానుజరావుగారు

- డా॥ అజ్మీరా సిల్మానాయక్

ఉపోద్ఘాతం :

దేవులపల్లి రామానుజరావుగారు 25, ఆగస్టు 1917 నాడు వరంగల్ సమీపంలోని దేశాయిపేట గ్రామంలో దేవులపల్లి వేంకటా చలపతిరావు, అండాళమ్మగార్లకు ప్రథమ సంతానంగా జన్మించారు. రామానుజరావుగారు వరంగల్‌లోని వంగపాడు గ్రామానికి దత్తతగా వచ్చారు. ఇదే సంవత్సరంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపన జరిగింది. సరిగ్గా నేడు అటూ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి, ఇటూ రామానుజరావుగారికి శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇది యాదృచ్ఛికమే కావచ్చు. కాని వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రెండు పర్యాయాలు యాక్టింగ్ ఉపకులపతిగా పనిచేశారు. కేంద్ర ప్రభుత్వం ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రీయ హిందీ విశ్వవిద్యాలయంగా మార్చాలని చూసినప్పుడు ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా నిలబడినారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా వీరు సామాజిక, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో విశేషమైన కృషి చేశారు.

సామాజికవేత్త :

తెలంగాణలో తెలుగు భాషా సాహిత్యాలను పల్లెపల్లెల్లో విస్తరింపజేసిన అక్షరదాత రామానుజరావుగారు. వీరు బహుభాషా కోవిదులు. హిందీ, ఉర్దూ, ఫార్సీ, అరబిక్, తెలుగు, సంస్కృతం, ఆంగ్లంలో మంచి పట్టు ఉన్నవారు. తాను చదువుకున్నది న్యాయశాస్త్రం కాని అభిలాష మాత్రం తెలుగు సాహిత్యం. న్యాయశాస్త్రం చదువుకున్న వీరు ఆ రంగంలో ప్రవేశించకుండా సాహిత్యంవైపు దృష్టి మళ్ళించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. పొట్టివాడైనా గట్టివాడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. చెప్పదలుచుకున్న భావాన్ని నిర్భయంగా, నిక్కచ్చిగా బల్లగుద్దినట్లు చెప్పేవారు. ఎక్కిన ప్రతి వేదికమీదా తన కంచు కంఠంతో విలువైన సమాచారాన్ని అందించేవారు. కవిగా, విద్యావేత్తగా, వక్తగా, పత్రికా సంపాదకునిగా, రాజకీయ నిపుణుడిగా, పరిపాలనా దక్షుడిగా నిరంతరం అనేక కార్యక్రమాలు చేసేవారు. దేవులపల్లి వారు నిజమైన సామాజికవేత్త.

నిజాం పాలనలో తెలంగాణ ప్రాంతంలో అక్షరజ్ఞానం తక్కువగా ఉండేది. ఉర్దూ మీడియంలోనే బోధనలు జరిగేవి. తెలుగు చదివే అవకాశంలేని ఆ రోజుల్లో నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో తెలుగు అక్షరదీపం వెలిగించిన మహానుభావుడు దేవులపల్లి. అట్లాంటి సందర్భంలో తెలంగాణలో 1943 మే 23న ఆంధ్ర సారస్వత పరిషత్తును ఏర్పాటు చేశారు. లోకనంది శంకరనారాయణరావు, సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, మాడపాటి హనుమంతరావు, దేవులపల్లి రామానుజరావు వంటివారు ఈ సంస్థ కోసం ఎనలేని కృషి చేశారు. 1949లో ఈ సంస్థకు రామానుజరావు గారు ఉపాధ్యక్షులుగా నియమింపబడ్డారు. పరిషత్తు కార్యదర్శిగా, పరీక్షా కార్యదర్శిగా అటు తర్వాత అధ్యక్షులుగా తాను జీవించినంత కాలం పరిషత్తుకే అంకితమయ్యారు. తన పూర్వికులు జమిందార్లుగా ఉండి వందల ఎకరాల భూములున్న తాను వ్యవసాయం చేయకుండా హైదరాబాదుకు వచ్చి సాహిత్య క్షేత్రం

శతాబ్దాలలో తమ కృతులను నాకు అంకితమిచ్చి, నాపైన పూల వాన కురిపించి, నా సాహిత్య కృషిని ప్రోత్సహించినారు. ఒక మారు ఒక కవిపండితులను, రచయితలను స్మరించుకుంటే నేను పులకాంకిత గాత్రుడను అవుతుంటాను" (పుట 107) అంటూ వారందరి వివరాలు తన స్వీయ చరిత్రలో పేర్కొన్నారు.

సంఘంలో పేరు ప్రతిష్ఠలు ఉన్న వారి గురించి, తన స్నేహితుల గురించి, వారితో తన అనుబంధం గురించి చాలా సార్లు ప్రస్తావించారు. "చాలామందికి తెలియక పోవచ్చును. మాడపాటి హనుమంతరావుగారు కూడా పరోక్షంగా పత్రిక సంపాదకులు. చిత్రమేమనగా వారు ఉర్దూ పత్రిక సంపాదకులు" (పుట 23) అంటూ మాడపాటి వారి గురించి తెలిపారు. "జాషువా గారు కూడా ఆ రోజుల్లో ఒక పర్యాయం హైదరాబాద్ వచ్చినప్పటి జ్ఞాపకం. కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలోనే ఆయన ఉపన్యాసం మొదటిసారి విన్నాను. "మాది వినుకొండ, హైదరాబాదు మీది, స్నేహమైనది వాఙ్మయ సేవ కతన" (పుట 75) అన్న జాషువా గారి ఉపన్యాసాన్ని గుర్తు చేశారు. "కాళోజీ నారాయణరావు హైస్కూల్లో నా సహాధ్యాయి – ఆంధ్రోద్యమం, స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం మొదలైన అన్ని జాతీయోద్యమాలలో పాల్గొన్న స్వాతంత్ర్య యోధుడు. దేశం కొరకు త్యాగం చేయవలసి వచ్చినప్పుడు అరనిముషం కూడా ఆలోచించే వ్యక్తికాదు. కల్లాకపటం తెలియని నిజాయితీ పరుడు." (పుట 87) అంటూ కాళోజీకి తనకు ఉన్న అనుబంధాన్ని తెలలియజేశారు. "డా॥ సి.నారాయణరెడ్డిగారు కరీంనగర్ మాండలిక భాషలో మాట్లాడుతూ అప్పుడప్పుడే కవిత్వం రాస్తూ ఇంటర్మీడియట్ తరగతి విద్యార్థిగా నాకు పరిచయం. ఆయన రాసిన తొలి గేయం 'నవ్వని పువ్వు' చదివిన కవిసమ్మేళనానికి అధ్యక్షత వహించే అవకాశం నాకు కలిగింది. ఆనాటి పరిచయం క్రమక్రమంగా అభివృద్ధి చెంది ఆప్యాయతగా, ఆత్మీయతగా పరిణమించింది" (పుట 126) అంటూ సినారెగారి గురించిన ప్రస్తావన చేశారు. ఇంకా సురవరం ప్రతాపరెడ్డి, దాశరథి, తారాచంద్, నటరాజ రామకృష్ణ, పానుగంటి, విశ్వనాథ తదితరుల గురించి తన స్వీయచరిత్ర ద్వారా గుర్తుచేసి, వారి వారి ప్రత్యేకతలను, వైశిష్ట్యాలను వివరించారు.

సాహిత్యం - ఇతర రచనలు :

దేవులపల్లి రామానుజరావుగారు 'పచ్చతోరణం' అనే ఖండకావ్యం రాశారు. ఇందులో మొత్తం 21 అంశాలపై పద్యరచన చేశారు. అందులో 'సంక్రాంతి'ని వారు వర్ణించిన తీరు ఇలా ఉంది.

"కుంకుమంబులు చల్లి గొబ్బిముద్దలు పెట్టి
పగడాల సొగసును పరిహసింప
పక్షి వ్రాలిన భంగి పసుపు ముగ్గులు దీర్ప
పుష్యరాగంబుల పొలుపుమీద
రంగారదీర్చిన రంగవల్లిక గుంపు
కన్నెతీగలవోలె వన్నె గుల్క
జడలోని పూవులు జారి యుండినచోట
ముత్యాల ముగ్గుతో ముచ్చటాడ
చీరకుచ్చిళ్ళు పదముల చిందులాడ
తెనుగువాకిండ్ల దిరిగెడు తీగబోండ్లు
సరస సల్లాపముల సేయు సమయమందు
పుట్టినింటికి వచ్చెను పుష్యలక్ష్మి"

అని సంక్రాంతి పండగ వైభవం గూర్చి అద్భుతంగా పద్యరూపంలో వర్ణించారు. పై పద్యాన్ని చదివితే తెలుగు ప్రజలం జరుపుకునే సంక్రాంతి పండుగ గుర్తుకు వస్తుంది.

దేవులపల్లి రామానుజరావుగారు రాసిన మరో గ్రంథం 'సారస్వత నవనీతం'. దీనిని ఉత్తమ సాహిత్య విమర్శ గ్రంథంగా వీరి నిశితమైన పరిశీలనా ధోరణికి నిలువుటద్దంగా చెప్పవచ్చు. ఈ గ్రంథం ఆధారంగానే వారు కేంద్ర సాహిత్య అకాడమీ కౌన్సిలు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

వీరు రచించిన మరో రచన "గౌతమబుద్ధుడు - జవహర్లాల్ (మహనీయుల మహితోక్తులు)" ఇది ఈనాటి బాలల కొరకు పెద్దల గురించి, వారు చెప్పిన మంచి విషయాలను ఈ గ్రంథంలో రాశారు.

దేవులపల్లివారు రాసిన మరో గ్రంథం 'తెలంగాణలో జాతీయోద్యమాలు' - ఇందులో ప్రధానంగా భారతదేశంలో మిగిలిన రాష్ట్రాలలాగే హైదరాబాదు (నైజాం) సంస్థానంలో స్వాతంత్రోద్యమాలు, విప్లవోద్యమాలు తలెత్తి, కొనసాగిన తీరును వారు వివరించారు. ఇందులో ముఖ్యంగా మూడు అంశాలున్నాయి. 1. హైదరాబాదు సంస్థానంలో సాగిన విప్లవోద్యమాలు, స్వాతంత్ర్యోద్యమాలు, 2. తెలంగాణలో కొనసాగిన రాజకీయ, సాంస్కృతికోద్యమాలు, 3. ఆంధ్రజాతి ఏకీకరణకు మూలమైన విశాలాంధ్రోద్యమం.

దేవులపల్లివారి మరో రచన 'మనదేశం - తెలుగుసీమ' అనే గ్రంథం. ఇందులో భారతదేశంలోని వివిధ మతాలు, దేవాలయాలు, రాజులు-చక్రవర్తులు, నదులు, తీరమైదానాలు, కవులు, పుణ్యక్షేత్రాలు, నగరాలు, పరిశ్రమలు, గనులు, పాడిపంటలు, జాతి నిర్మాతలు, కళలు, సాహిత్యం, భాషల గురించి, మహాపురుషుల గురించి సంక్షిప్తపద్ధతిలో తెలుగువారికి పరిచయం చేశారు.

ద్వారా తన కృషిని ప్రజలకందించారు. ఎందరెందరో మహానుభావులతో సన్నిహితంగా ఉంటూనే తెలంగాణ ప్రజలకు అక్షరజ్ఞానంతో పాటు ఉపాధిని కూడా కల్పించిన మహానుభావులు. తాను జీవించిన కాలంలో త్రికరణశుద్ధిగా అంకిత భావంతో, ఇష్టంగా పనిచేసిన నిజమైన, అసలైన నిస్వార్థ సామాజికవేత్త రామానుజరావుగారు.

సంస్థల నిర్వహణ – బాధ్యతలు :

రామానుజరావుగారు ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రెండింటిని అద్భుతంగా నిర్వహించారు. 1957లో ఆంధ్రప్రదేశ్‌లో సాహిత్య అకాడమీ ఏర్పడినప్పుడు డా॥ బెజవాడ గోపాల్‌రెడ్డిగారు అధ్యక్షులుగా, విశ్వనాథ సత్యనారాయణగారు ఉపాధ్యక్షులుగా, డా॥ దేవులపల్లి రామానుజరావుగారు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అకాడమీ తరఫున అనేక కార్యక్రమాలు నిర్వహించేవారు. రామానుజరావుగారు స్వతంత్రమైన వ్యక్తిత్వం కలిగినవారు. ఎలాంటి ప్రలోభాలకు, ఎవరి ప్రోద్భలాలకు లొంగేవారు కాదు. నిస్వార్థంగా, కచ్చితంగా ఉండేవారు. వీరు ప్రజాస్వామ్యవాది. అటూ సాహిత్యాన్ని, ఇటు ప్రజాస్వామ్య విలువలను సమపాళంలో నిర్వహించేవారు. తాను బతికినంత వరకు ఆంధ్ర సారస్వత పరిషత్తు, రద్దు అయ్యేదాకా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీని నిర్వహించడమే కాకుండా తెలుగు అకాడమీ, అంతర్జాతీయ తెలుగు సంస్థ, తెలుగు భాషాసమితి, గ్రంథాలయ సంస్థ మొదలైన అనేక ఇతర సంస్థలతో కూడా వారికి సన్నిహిత సంబంధం ఉండేది. కేంద్ర సాహత్య అకాడమీ కార్యనిర్వాహక సభ్యులుగానూ సేవలందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సిండికేటు సెనేట్ సభ్యులుగా మధ్యమధ్యలో ఆపద్బాంధవ వైస్ ఛాన్సలర్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించారు. వీరు యువభారతి, సురభారతి వంటి సంస్థలకు మార్గదర్శనం చేశారు. అట్లాగే గోలకొండ పత్రికా నిర్వాహకులుగా, సుజాత సాహిత్య మాసపత్రిక సంపాదకులుగా పత్రికారంగానికి కూడా ఎంతో సేవలందించారు. కొంతకాలం రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ గ్రంథాలయ, ఆంధ్రోద్యమాలలో చాలా లోతుగా దిగి పనిచేశారు.

రచనలు :

తెలంగాణలో తెలుగు సాహిత్యంలో ఎందరెందరో మహారచయితలు, కవులు, కళాకారులుండేవారు. అందులో డా॥ దేవులపల్లి రామానుజరావుగారు ముఖ్యులు. వీరు ఆటు సాహిత్య అకాడమీ, ఇటు ఆంధ్ర సారస్వత పరిషత్తు తరఫున ఎందరెందరో రచయితలకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తూ వచ్చారు. ఎన్నో సంస్థలకు సలహాదారునిగా అవిరళంగా పాటుపడ్డారు. తాను ఇతరులను ప్రోత్సహిస్తూనే తాను కూడా కవిగా, విమర్శకుడిగా, వక్తగా, పరిపాలనదక్షుడిగా, సలహాదారుడిగా ఎన్నో పదవులు చేపట్టారు. తెలుగు సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. కవి పండితుల ప్రశంసలందుకున్నారు. వీరు స్వయంగా "సారస్వత నవనీతం, తెలుగు సీమలో సాంస్కృతిక పునరుజ్జీవనం, తెలంగాణలో జాతీయోద్యమాలు, నా రేడియో ప్రసంగాలు, తలపుల దుమారము, పంచవర్ష ప్రణాళికలు, బంకించంద్రఛటర్జీ జీవితం, హైదరాబాదులో స్వాతంత్ర్యోద్యమం, మనదేశం – తెలుగుసీమ, జవహర్‌లాల్‌నెహ్రూ, గౌతమబుద్ధుడు వంటి రచనలతో పాటు పచ్చతోరణం అనే ఖండకావ్యాన్ని కూడా రచించారు. అటు రాజకీయం, ఇటు వివిధ సంస్థల బాధ్యత నిర్వహణ, అటు కవి పండితునిగా, పాత్రికేయుడిగా, గద్యపద్య రచయితగా, విమర్శకుడిగా ఉండడం అరుదైన అవకాశం ఉన్న ప్రజాస్వామిక సాహితీవేత్త. పైన పేర్కొన్న రచనలే కాకుండా ఇంకా మరికొన్ని రచనలు కూడా చేశారు. వేగుజుక్కలు, తెలుగుసాహితి, యాభై సంవత్సరాల జ్ఞాపకాలు (1929–1979), ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ (పిల్లల కొరకు), నా సాహిత్యోపన్యాసాలు, ఉపన్యాస తోరణము మొదలైనవి వీరి ఇతర రచనలు.

అవిశ్రాంత సాహితీ, సామాజిక యోధుడు రామానుజరావుగారు

– డా.ముదిగంటి సుజాతారెడ్డి

దేవులపల్లి రామానుజరావుగారు 1917 సంవత్సరంలో జన్మించారు. ఇది అతని శతజయంతి సంవత్సరం. ఆయన పుట్టి నూరేండ్లయింది. ఆ సందర్భంలో తెలంగాణ సారస్వత పరిషత్తు రామానుజరావుగారి శతజయంత్యుత్సవం జరుపాలని సంకల్పించింది. ఒక్క హైదరాబాదులోనే కాక తెలంగాణ జిల్లా కేంద్రాలలో, విద్యాసంస్థల్లో రామానుజరావుగారి శతజయంత్యుత్సవాలు సభలు, సమావేశాలు, సదస్సుల రూపంలో దిగ్విజయంగా జరిగాయి.

నిజాం పాలనలో తెలుగులో తమ భాషా సాహిత్య సంస్కృతులను విస్మరించి ఉర్దూ భాషను అభిమానిస్తున్న రోజుల్లో రామానుజరావుగారు వరంగల్ సమీపంలోని దేశాయిపేటలో జన్మించారు. హనుమకొండలో హైస్కూలు విద్యనభ్యసించి హైదరాబాదులోని నిజాం కాలేజి నుంచి పట్టభద్రులయ్యారు. ఆ కాలంలో నిజాం కాలేజి మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉంది కాబట్టి ఆయన మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఏ డిగ్రీని పొందారు. నాగపూరుపోయి ఎల్.ఎల్.బి డిగ్రీని సంపాదించారు. ఎల్ఎల్బి చదివినంక ఎవరైనా లాయరుగా స్థిరపడాలి అనుకుంటారు. కాని రామానుజరావుగారు ఆనాటి నుంచే తెలుగుభాషా సాహిత్య సాంస్కృతిక సేవకు పూనుకున్నారు. జమీందారుల, భూస్వాముల కుటుంబంలో పుట్టిన ఆయన తలచుకుంటే నిజాం ప్రభుత్వ ఉద్యోగంలో చేరియో, న్యాయవాదవృత్తి నవలంబిస్తూనో ధనం సంపాదించే అవకాశాలున్నా ఆయన ఆ తోవలో నడవటానికి ఇష్టపడలేదు. డబ్బు సంపాదనా మార్గాన్ని విడిచిపెట్టి ఆయన దేశాభిమానంతో భాషా సాహిత్యాల సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం వైపు నడిచారు. 1941లో వరంగల్లులో శబ్దాను శాసన ఆంధ్ర భాషా నిలయానికి కార్యదర్శిగా కార్యరంగంలోకి దూకారు. నైజాంలో రాజకీయోద్యమంకన్నా పూర్వం గ్రంథాలయోద్యమం, ఆంధ్ర మహాసభలు జరిగాయి. ప్రజలను మాతృభాషాభిమానులుగా చేయటం, దేశాభిమానాన్ని కలిగించడం ప్రథమ కర్తవ్యాలుగా ఆ రోజుల్లో పెద్దలు గుర్తించారు. రామానుజరావుగారి ప్రజా జీవితంలోకి ప్రవేశం గ్రంథాలయ కార్యనిర్వాహకుడుగా జరిగింది. తర్వాత ఆయన పత్రికారంగంలోకి ఉరికారు. 1945లో వరంగల్లులో 'శోభ' అనే మాసపత్రికను ఆరంభించి తానే సంపాదకుడై నడిపారు. ఆ రోజుల్లో కేవలం సాహిత్య రచనలు ప్రచురించే పత్రికలు లేవని, ఆలోటును తీర్చేందుకే రామానుజరావుగారు శోభ పత్రికను ప్రారంభించారు. ఆనాటి ప్రసిద్ధ రచయితలు ఈ పత్రికకు వ్రాశారు. ఒక సంవత్సరం తర్వాత శోభ ఆగిపోయినా 1948లో తిరిగి ప్రారంభమై రెండేండ్లు నడిచింది. శోభ పత్రిక నడవడం తీరు చూసి గడియారం రామకృష్ణశర్మగారు తమ సుజాత పత్రికను పునరుద్ధరించి మూడేండ్లు నడిపారు. 1946లో గోలకొండ పత్రిక దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డిగారి ఆహ్వానంతో రామానుజరావుగారు ఆ పత్రికలో ఉపసంపాదకలుఉగా చేరి చాలా సంపాదకీయ వ్యాసాలు రచించారు. రోజూవచ్చే ఉర్దూ, ఇంగ్లీషు దినపత్రికల్లోని విషయాలు చదివి లోతైన అవగాహనతో రామానుజరావుగారు సంపాదకీయ వ్యాసాలు

రామానుజరావుగారి మరో గ్రంథం 'నా రేడియో ప్రసంగాలు'. ఇందులో ప్రధానంగా భారతదేశంలోని ముఖ్యమైన రాజకీయ నాయకులు, మహానుభావుల గురించి, అలాగే మన దేవాలయాలు, శిల్పకళ, సాహిత్యం, ఏకశిలానగరం, స్థలపురాణం, ఓరుగల్లు, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల గురించి వారు ఆకాశవాణి ద్వారా ప్రసంగించిన అంశాలను అక్షరరూపంలో సమాజానికి అందించిన సామాజికవేత్త వారు.

వారి మరో గ్రంథం 'వేగుజుక్కలు'. ఇందులో వారు సుప్రసిద్ధ సారస్వత మూర్తులు, రాజనీతిజ్ఞులు, సంఘసేవకుల గురించి రాశారు. కందుకూరి, గురజాడ, రాజా రామ్మోహన్‌రాయ్, మాడపాటి, సురవరం, కాశీనాథుని, గాడిచర్ల, కట్టమంచి, కొమర్రాజు, ముట్నూరి వారి గురించి సమాజానికి తెలియజేశారు.

రామానుజరావుగారి మరో రచన 'తెలుగు సాహితి' ఇందులో మొత్తం 44 సారస్వత వ్యాసాలున్నాయి. వీరు అర్ధశతాబ్ది కాలంలో వివిధ వేదికల మీద ప్రసంగించిన వివిధ సంస్థలకు, వివిధ పత్రికల్లో సాహిత్యం గురించి రాసిన వ్యాసాలివి. ఒక క్రమపద్ధతిలో తెలుగు సాహిత్యం ఆరంభం నుండి వారు జీవించిన కాలం వరకు రాసిన వ్యాసాలు ఇందులో ఉన్నాయి. వారు విజ్ఞానశాస్త్రం, రాజకీయశాస్త్రం, అర్థశాస్త్రం, న్యాయశాస్త్రాలను చదువుకుని చివరికి తెలుగు సాహిత్యంవైపు దృష్టి మళ్ళించి ఈ వ్యాసాలను తెలుగు ప్రజలకు అందించడం మహోదాత్తమైన విషయం.

రామానుజరావుగారు రచించిన మరో గ్రంథం 'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు'. 1929 నుండి 1979 వరకు రామానుజరావుగారు తన జ్ఞాపకంలో ఉన్న కొన్ని ముఖ్యమైన ఘటనలను ఈ పుస్తకంలో చెప్పారు. ఇందులో వారు తన పన్నెండేళ్ళ ప్రాయం నుండి అర్ధశతాబ్ది కాలం వరకు గుర్తున్న ముఖ్యమైన జ్ఞాపకాలను, అనుభూతులను అక్షరీకరణం చేశారు. ఇందులో ప్రధానంగా మన జాతీయోద్యమం, నిరంకుశ నిజాం పాలన, రజాకార్ల దౌర్జన్యాలు, ఆంధ్రోద్యమం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, సాహిత్య సంస్థలు, మహాసభలు, సమావేశాలు, సాంస్కృతిక అంశాలు, రాజకీయ అంశాలు, హైదరాబాద్ సంస్థానంలో విమోచనోద్యమం, పోలీసుచర్య, కవిపండితులు మొదలైన అనేక వైవిధ్యమైన అంశాలతో కూడిన ప్రామాణిక గ్రంథంగా దీనిని చెప్పవచ్చు.

ముగింపు :

డా॥ దేవులపల్లి రామానుజరావుగారు తాకని అంశం అంటూ లేదు. వారి ప్రోత్సాహంతో ప్రచారం పొందిన కవులు, గ్రంథకర్తలు, ఉత్తమ బహుమతులు పొందిన కవులు, రచయితలు ఎందరో ఉన్నారు. "దేశ సౌభాగ్యమే తన సౌభాగ్యమని', 'అందరూ బాగుండాలి – అందులో నేనుండాలి' అని భావించిన సహృదయులు వారు. అడిగిన ప్రతి వ్యక్తికి తనకు తోచిన విధంగా ఏదో ఒక రకంగా సహాయం చేసిన దానకర్ణులు వారు. కవులు రాసిన ప్రతి గ్రంథాన్ని ఆవిష్కరణ గావించారు. వీరు స్వయంగా కవి, విమర్శకులు, గ్రంథకర్త. ఎంతోమంది కవులు వీరికి తమ కావ్యాలను అంకితమిచ్చారు. మంచి పరిపాలనాదక్షుడైన వారి సన్నిధిలో నిర్లక్ష్యం, ఏమరుపాటుకు తావులేదు. వీరి ఆధ్వర్యంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మూడు పువ్వులు ఆరు కాయలుగా దినదినాభివృద్ధి చెందింది. ప్రస్తుతం జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా॥ సి.నారాయణరెడ్డిగారి ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్తుగా పురోగమిస్తున్నది. వారు ఇరువురు కూడా తమ జీవితాలను పరిషత్తుకు ధారబోసినారు.

ఆధారాలు : 1. డా॥ దేవులపల్లి రామానుజరావుగారి అభినందన సంచిక – అభినందనసమితి, ఆంధ్రసారస్వత పరిషత్తు, హైదరాబాద్. 2. యాభై సంవత్సరాల జ్ఞాపకాలు – డా॥ దేవులపల్లి రామానుజరావు, ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాద్, 3. అక్షరదీపం (డా॥ దేవులపల్లి రామానుజరావు) – చైతన్య సాహితీ సమాఖ్య, హైదరాబాద్.

రామానుజరావుగారు ఆ రోజుల్లోని నవ్యకవిత్వ ప్రభావంతో తమ మాతృభూమి వరంగల్లు వైభవాన్ని వర్ణిస్తూ పద్యాలు వ్రాశారు. పల్లెటూరు జీవితం, అందాలు, స్త్రీల శోభను వర్ణిస్తూ పద్యాలు వ్రాశారు. ప్రకృతి సౌందర్యాన్ని చూచి తన్మయులై వర్ణించారు. సంక్రాంతి సమయంలోని అందాలను వెదజల్లే ప్రకృతిని, పడుచులను చూచి పరవశులై పద్యాలు రచించారు. దేశభక్తి, ప్రకృతిప్రేమ, స్త్రీ సౌందర్యారాధనను వర్ణించటం, చుట్టూ వున్న పరిస్థితులను చూచి నైరాశ్యం చెందటం కాల్పనిక యుగం నాటి కవితా లక్షణాలు. అటువంటి లక్షణాలన్నీ మనకు 'పచ్చతోరణము'లో కన్పిస్తాయి. రామానుజరావుగారిని కాల్పనిక కవి అని చెప్పవచ్చును. నైజాంలో భావ కవిత్వం – అంటే కాల్పనిక కవిత్వం– చోటు చేసుకోలేదంటారు. కాని మనకు దేవులపల్లి రామానుజరావు, పల్లా దుర్గయ్యయ, వానమామలై వరదాచార్యులు వంటి కవుల కవిత్వంలో, బూర్గుల రామకృష్ణారావు, నెల్లూరి కేశవస్వామి, నందగిరి ఇందిరాదేవి, ఊటుకూరు రంగారావు, హీరాలాల్ మోరియాల కథల్లో, భాస్కరభట్ల కృష్ణారావు నవలల్లో భావకవితాయుగం లక్షణాలు కన్పిస్తాయి. రజాకార్ల హింసాకాండ, కమ్యూనిస్టుల భూపోరాటం, కాంగ్రెసు, ఆర్య సమాజం, నిజాం వ్యతిరేకోద్యమాలు నడుస్తున్న పరిస్థితుల మధ్య కొందరు కవులు, రచయితలు భావకవిత్వంవైపు ఆకర్షింపబడి కాల్పునికతావాదం చేత ప్రభావితమయ్యారు.

రామానుజరావుగారు విద్యార్థి దశ నుంచే విమర్శ వ్యాసాలు వ్రాశారు. 'సారస్వత నవనీతము' ఆయన విమర్శనా శక్తికి నిదర్శనం. ఉర్దూ భాషలో ఉర్దూ మాట్లాడే వాళ్ళకు తెలుగు సాహిత్యాన్ని పరిచయం చేస్తూ "తెలుగు సాహిత్యచరిత్ర'ను రచించారు. వివిధ విషయాల మీద మాట్లాడిన "రేడియో ప్రసంగాలు" ఆయన విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తున్నాయి. ఆయన సభల్లో వక్తగా, అధ్యక్షుడిగా సమయోచితంగా ప్రసంగించేవారు. శ్రోతలను ఆనందపరిచేవారు. సమయపాలన నియమపాలన, ఆయన సొత్తులు. సభలకైనా, సంస్థలకైనా సమయానికి వచ్చేవారు. శ్రోతలు విసిగిపోయేటట్లుగా కాకుండా మితంగా విషయాన్ని క్షుణ్ణంగా వివరించి చెప్తూ ప్రసంగించేవారు. రామానుజరావుగారు రచించిన "యాభై సంవత్సరాల జ్ఞాపకాలు" (1929–1979) ఒక చారిత్రక గ్రంథం ఆ "యాభై ఏళ్ళు". ఆయన జ్ఞాపకాలే కాదు అది యాభైఏళ్ళ తెలంగాణ సామాజిక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక చరిత్ర. తెలుగుసీమలో సాంస్కృతిక పునరుజ్జీవనం", "తెలంగాణలో జాతీయోద్యమాలు" పుస్తకాలు 1962, 1964లో రచించారు. అవి అనేక ముద్రణలు పొందాయి. అవి చిన్న పుస్తకాలే అయినా అమూల్యమైన విషయాలను తెలియజేస్తున్నాయి.

"తెలంగాణలో జాతీయోద్యమాలు"లో రామానుజరావుగారు 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య పోరాటంలో తెలంగాణ ప్రజలు, వీరులు ఎటువంటి పాత్ర ధరించారో వివరించారు. ఆనాటి తెలంగాణ వీరోచిత పోరాటం, వీరుల ఆత్మత్యాగమయమైన జీవితాలు మరుగున పడిపోయాయి. ఆ విషయాలను విశేష పరిశ్రమ చేసి సేకరించి, రామానుజరావుగారు వ్రాశారని ఆ పుస్తకానికి వ్రాసిన తొలిపలుకులో గడియారం రామకృష్ణశర్మ గారు గుర్తించారు. క్రీ.శ.1800లో నిజాం చేసుకున్న ఒడంబడిక ప్రకారం బ్రిటిషు వాళ్ళకు సామంతుడయ్యాడు. అప్పటి నుంచి తెలంగాణలో బ్రిటిషు పాలనను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు జరిగాయి. 1808లో తెలంగాణలోని జాగీరుదార్లు బొల్లారంలోని భారతీయులైన ఇంగ్లీషు సైనికులను తమతో చేర్చుకొని బ్రిటిషు వాళ్ళను వ్యతిరేకించి పోరాటం చేసి వెళ్ళగొట్టాలని చూశారు. 1817లో బ్రిటిషు వాళ్ళవైపున మూడవ మహారాష్ట్ర యుద్ధంలో పోరాడాలని నిజాం ఆదేశించినప్పుడు నిజాం సైన్యంలోని రోహిల్లాలు ఆ ఆదేశాలను తిరస్కరించి రోహిల్లాల సర్దార్ ఖాన్ కూటేజాయి నాయకత్వంలో పునాకుపోయి పేష్వాలతో కలిసి బ్రిటిషు వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడారు. 1857లోనూ నైజాం సైన్యంలోని అరబ్బులు బ్రిటిషు వారిని వ్యతిరేకించారు. తుర్రెబాజ్‌ఖాన్, మౌల్వీ అల్లావుద్దీన్‌ల నాయకత్వంలో రోహిల్లాలు బ్రిటిషు రెసిడెంటు భవనం (రెసిడెన్సీ)పై దాడి చేశారు. వారికి బ్రిటిషు సైన్యానికి మధ్య తీవ్రమైన

వ్రాసేవారట. ఆ రోజుల్లో రజాకార్ల ఆగడాలను, నిజాం రాజకీయాలను, ప్రజా ఉద్యమాలను పరిశీలిస్తూ సంయమనంతో వ్రాయవలసి వచ్చేది. ఆ రోజుల్లోనే ఉర్దూలో 'ఇమ్రోజ్' పత్రికను ధైర్యంగా నడుపుతున్న 'షోయబుల్లా ఖాన్" అనే జాతీయవాది పత్రికా రచయితను రజాకార్లు క్రూరంగా చంపారు. అటువంటి భయంకరమైన వాతావరణంలో రామానుజరావుగారు 15 సంవత్సరాలు గోలకొండ పత్రికలో పని చేశారు. ఆ విధంగా రామానుజరావుగారు తెలంగాణ జాతీయోద్యమ కాలంలో పత్రికారంగంలో చేరి నిజాం నెదిరించి నిలిచారు.

రామానుజరావుగారు ఎన్నో సంస్థలతో సంబంధాలు కలిగి వున్నారు. సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు వంటి మహామహులు 1943లో స్థాపించిన సాహిత్య సంస్థ 'ఆంధ్ర సారస్వత పరిషత్తు'ను రామానుజరావుగారు కార్యదర్శిగా, అధ్యక్షులుగా ఉండి సంరక్షించి నిలిపారు. ఆచార్య సి.నారాయణరెడ్డిగారి అధ్యక్షతలో తర్వాత ఆంధ్ర సారస్వత పరిషత్తు విస్తరించింది. పరిషత్తు మొదటి నుంచి సభలు సమావేశాలను, ఉపన్యాసాలను నిర్వహిస్తూ తెలంగాణలో సాహిత్యకేంద్రంగా మారింది. తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత తెలంగాణ సారస్వత పరిషత్తుగా పేరు మార్చుకుంది. 1943లో స్థాపించబడి ఇప్పటికీ సాహిత్యకేంద్రంగా ఉన్న మరో సంస్థ మరెక్కడా లేదనే చెప్పాలి. సాహిత్య పరిషత్తుకు ఆకాలంలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కేంద్రాలుండేవి. నిజాం కాలంలోనూ ఆ తర్వాత ఇప్పటికిని 'తెలుగు'లో నైపుణ్యం సాధించుకోవటానికి సారస్వత పరిషత్తు ప్రవేశ, విశారద వంటి పరీక్షలను నిర్వహిస్తున్నది. రామానుజరావుగారి అధ్యక్షతలో ఆ పరీక్షలు కొనసాగాయి. ఎంతోమంది ఆ పరీక్షలు వ్రాసి డిగ్రీలు పొంది టీచర్లు అయ్యారు. పై చదువులు చదువుకొని టీచర్లు, లెక్చరర్లు, ఆచార్యులు, పత్రికా రచయితలు అయ్యారు.

రామానుజరావుగారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి కార్యదర్శులుగా, అధ్యక్షులుగా పనిచేశారు. రచయితలను, పరిశోధకులనెంతో ప్రోత్సహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పాలక మండలిలో ఉండటమే కాక మూడుసార్లు తాత్కాలిక వైస్‌ఛాన్సలర్‌గా కూడా పనిచేశారు. తెలుగు విశ్వవిద్యాలయం, ఓపెన్ యూనివర్సిటీ పాలకమండలిలో ఉండి వాటి అభివృద్ధికి కృషి చేశారు. నైజాం విమోచనానంతరం అంతవరకు ఉర్దూ మాధ్యమంగా నడుస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ విశ్వవిద్యాలయం కాకుండా రక్షించటమే కాక తెలుగుకు అప్పటివరకు లేని ఉన్నతస్థానాన్ని కల్పించారు. ఆ విధంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు తరపున రామానుజరావుగారు తెలుగు పరిరక్షణకు ఒక ఉద్యమమే నడిపారు.

పత్రికా సంపాదకుడు, వివిధ సంస్థల నిర్వాహకుడే కాక రామానుజరావుగారు మంచి కవి, విమర్శకుడు, వ్యాస రచయిత. రామానుజరావుగారు చిన్నతనంలోనే సాహిత్యంవైపు ఆకర్షితులయ్యారు. సాహిత్యోపన్యాసాలు విని, పద్యనాటకాల ప్రదర్శనలు చూచి ఆనాటి పత్రికలను చదివి ఆయన సాహిత్య పిపాస తీర్చుకునేవారు. దర్శనాభిలాష, పఠనాభిలాషలు ఆయననుఉ సాహిత్య రచనవైపు మళ్ళించాయి. విద్యార్థి దశ నుంచే రచనలు చేశారు. నాగపూరులో 'లా'చదువుతున్నప్పుడే తెలుగులో వస్తున్న నవ్యసాహిత్యాన్ని గురించి విమర్శనా వ్యాసాలు వ్రాశారు. ఆ వ్యాసాలే తర్వాత 'నవ్యకవితా నీరాజనము' పేరుతో పుస్తకంగా అచ్చయ్యాయి. రామానుజరావుగారి మొదటి ప్రచురణ 'పచ్చతోరణము' అనే ఖండకావ్యం.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ ప్రారంభమైనప్పుడు మొట్టమొదటి శాఖాధిపతిగా అప్పటికే నవ్యకవిత్వానికి ప్రసిద్ధుడైన రాయప్రోలు సుబ్బారావుగారు ఉన్నారు. 1940-42లో యువకుడైన రామానుజరావుగారు కవిత్వం వ్రాయటం మొదలు పెట్టారు. ఆయనను అప్పుడు నవ్య కవిత్వం ఆకర్షించి ప్రభావితం చేసింది. రామానుజరావు గారు రాయప్రోలును కలుసుకున్నారు. రాయప్రోలు ఆయనను కవిత్వం వ్రాయమని ప్రోత్సహించారు.

సాహితీ 'శోభ'కు జాబిల్లి - దేవులపల్లి

- డా॥ నమిలకొండ సునీత

తెలంగాణ వైతాళికులలో అగ్రగణ్యులు దేవులపల్లి రామానుజరావుగారు. తెలంగాణ జన జాగృతికై అహర్నిశలు శ్రమించిన సాహితీ చైతన్యకారుడు దేవులపల్లి. వీరు 25 ఆగస్టు 1917 నాడు వరంగల్ పట్టణానికి సమీపంలో ఉన్న దేశాయిపేట గ్రామంలో వేంకటా చలపతిరావు, ఆండాళమ్మల ప్రథమ సంతానంగా జన్మించారు. వంగపాడుకు దత్తతగా వచ్చారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగు భాషావికాసానికి అర్ధశతాబ్దానికి పైగా అనితర సాధ్యమైన సేవలందించారు.

డాక్టర్ దేవులపల్లి రామానుజరావుగారు వృత్తి రీత్యా న్యాయవాది పట్టా సాధించినా తెలుగు భాష మీది మమకారంతో పాండిత్యం సంపాదించారు. వీరు తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో స్వయంకృషితో ప్రావీణ్యతను పొందారు. విద్వాంసుడు, మేధోసంపన్నుడు, కవి, రచయిత, విమర్శకుడు, ప్రసంగకర్త, సాహితీవేత్త, సంపాదకుడు, బహుగ్రంథకర్తగా వారు సాహితీ లోకంలో వెలుగొందారు. ఆయన 1950 నుండి 1979 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం, సిండికేట్ సభ్యునిగా ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రతిపాదనను రామానుజరావు మరికొందరు ప్రముఖుల్ని కూడదీసి వ్యతిరేకించడం వల్లనే అది రాష్ట్రానికి దక్కింది. కాకతీయ విశ్వవిద్యాలయ స్థాపనలో వీరి పాత్ర మరువలేనిది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం, కేంద్ర సాహిత్య అకాడమీల నిర్వహణలో అంకిత భావంతో నిరుపమానమైన సేవలందించారు. ఆయన రేడియో ప్రసంగాలు అమూల్యమైనవి. ఓరుగల్లులోని శబ్దానుశాసనాంధ్ర భాషానిలయం, తెలుగు అకాడమీ, రాష్ట్ర శాసనసభ పారిభాషిక పదకోశ నిర్మాణ కమిటీ, గెజిటీర్స్ సంకలనం కమిటీ, ఉర్దూ భాషాభివృద్ధి సంస్థ (అంజుమన్-ఎ-తరఖీ-ఎ-ఉర్దూ), రాజ్యసభ వంటి అనేక సంస్థలతో ప్రగాఢమైన అనుబంధాన్ని ఏర్పరచుకున్న ప్రతిభామూర్తి దేవులపల్లి వారు వీటి అన్నింటికి గుర్తింపుగా 1990లో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా హైదరాబాద్ స్వాతంత్ర్య సమరానికి, విముక్తి ఉద్యమానికి, అనంతరం విశాలాంధ్ర ఉద్యమానికి, తెలంగాణ పత్రికా రంగానికి అండగా నిలిచిన రామానుజరావు సామాజికవేత్తగా దర్శనమిస్తాడు. ఉన్నత విద్యావంతుడైనప్పటికీ సంపాదనకంటే సమాజ సేవకే ప్రాధాన్యతనిచ్చి ఆత్మగౌరవాన్ని నిలుపుకున్న వ్యక్తి. "అవకాశాలకు తన వ్యక్తిత్వాన్నే పణంగా పెట్టేవారు తమకు తామే శత్రువులు" అని రామానుజరావుగారి అభిప్రాయం. నిజాయితీ, నిర్భీతి, నిరాడంబరత ఆయన సహజ లక్షణాలు.

దేవులపల్లి వారు సంపాదకీయం వహించిన రచనలు - శోభ సాహిత్య మాసపత్రిక, గోల్కొండ దినపత్రిక (1948-64), గురజాడ శతవార్షికోత్సవ సంచిక (1962-64), రవీంద్రనాథ్ ఠాగూర్ శతవార్షికోత్సవ సంచిక, తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక (1981) మొదలైనవి.

కాల్పులు జరిగాయి. ఆఖరికి తుర్రెబాజ్‌ఖాన్ అరెస్టు చేయబడినారు. అతడు తప్పించుకొని పారిపోతుంటే బ్రిటిషు సైన్యం అతన్ని కాల్చి చంపి శవాన్ని రెసిడెన్సీ భవనద్వారానికి వేలాడదీసింది. మౌల్వీ అల్లావుద్దీన్‌ను అరెస్టు చేసి అండమాన్ దీవులకు "కాలాపానీ" శిక్ష వేసి పంపారు. 'కాలపానీ' అంటే అండమాన్ దీవిలోని జైల్లో చీకటి గదిలో మనిషి పడుకునేంత స్థలంలో పడేసి వుంచేవాళ్ళు. రంధ్రం ద్వారా రెండు పూటలా ఆహారం పడేసేవాళ్ళు. నైజాం తెలంగాణ నుంచి ఎంతోమంది కాలాపానీ శిక్షను అనుభవించారు. పేరుకు నిజాం ప్రభువు అయినా బ్రిటిషు వాళ్ళకు ఎంతో ధనం, ధాన్యాలు ఇయ్యవలసి వచ్చేది. దానికోసం నిజాం, అతని రాజ్యంలో వున్న దొరలు, జమీందార్లు ప్రజలను పీడించి పన్నులు ధాన్యం వసూలు చేయవలసి వచ్చేది. రెండు ప్రపంచ యుద్ధాలు జరిగినప్పుడు ఆ యుద్ధం ఖర్చులను భారతీయులు భరించవలసి వచ్చింది. రెండో ప్రపంచయుద్ధం కాలంలో బ్రిటిషు వాళ్ళ కోసం రైతుల నుంచి – పంటలు పండినా, పండకపోయినా – భూస్వాములు లెవీ ధాన్యాన్ని వసూలు చేయవలసి వచ్చింది. పండిన పంటంతా ఇంగ్లండు చేరటంతో దేశంలో కరువు ఏర్పడి తినటానికి తిండిలేక లక్షలాదిమంది ప్రజలు చనిపోయారు. ఆ విధంగా బ్రిటిషు వాళ్ళకియ్యటం కోసం దొరలు, జమీందార్లు ప్రజలను పీడించే వాళ్ళు. నిజమైన దోపిడిగాండ్లు బ్రిటిషువాళ్ళు!

1857, అంతకుముందు జరిగిన స్వాతంత్ర్య పోరాటాలను రామానుజరావుగారు 'తెలంగాణ జాతీయోద్యమాలు' అనే చిన్ని పుస్తకంలో చెప్పారు. ఆ విషయాలను వివరంగా అందరూ తెలుసుకోవలసినవి; చాల సరళమైన సూటిగా వున్న భాషలో రామానుజరావుగారు రచించారు. తెలంగాణ ఆధునిక చరిత్రను తెలుసుకోవటానికి ఈ రెండు పుస్తకాలు అమూల్యమైనవి.

రామానుజరావుగారి కవిత్వంగాని, వచనంగాని సరళంగా వుంటుంది. ఆయన స్వభావం కూడా అంతే. ఆయనది సరళమైన, సాధారణమైన వ్యక్తిత్వం. చిరునవ్వుతో అందరినీ పలకరించేవారు. సాహిత్యంలో అడుగుపెడ్తున్న వాళ్ళను ప్రోత్సహించేవాళ్ళు. అందుకేనేమో ఆయన ఎన్నో గ్రంథాలు అంకితంగా పొందారు. సరళమైన జీవితం. ఆంధ్ర సారస్వత పరిషత్తుకు పోయినా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి పోయినా కారు వంటి ఆడంబరత లేదు. టాప్‌తీసిన సైకిల్ రిక్షాలో గంభీరంగా కూర్చొని పోయేవారు. వస్త్రధారణలోను సారళ్యమే. ఖద్దరు దోవతి, అంగీ, కండువా, మామూలు చెప్పులు వేసుకొని అచ్చమైన తెలుగువాడుగా ఉండేవారు. ఇంట్లో ఉతికిన వస్త్రాలే కాని గంజిపెట్టి, ఇస్త్రీ చేసిన వస్త్రాలు కాదు. కాస్త కావిపట్టిన వస్త్రాలే ధరించేవారు. పరిషత్తుకు పోయినా, విశ్వవిద్యాలయానికి పోయినా అదే వేషధారణ. ఎటువంటి ఆత్మన్యూనతా భావం లేకుండా, ఆత్మవిశ్వాసంతో పొట్టివారైనా అంతెత్తున కన్పించే వారు. దేశాభిమానం, భాషాభిమానం, సాహిత్యాభిమానం ఆయన సంపదలు. వేరే ధనం కూడబెట్టాలన్న ఆశ వారికి లేదు. తెలంగాణలో గ్రంథాలయోద్యమం మొదలుకొని సాహిత్యం, పత్రికారచన, సంస్థల నిర్వహణ, ఇవే ఆయన జీవితాన్ని ఆక్రమించుకున్నాయి. ఒకప్పుడు గుర్రపు బగ్గీలో దర్జాగా స్కూలుకు పోయిన బాలుడు నిరాడంబర వ్యక్తిగా వస్తువాహనాల మీద వ్యామోహంలేని సాహిత్య సమారాధకుడు అయ్యాడు. రామానుజరావుగారు ఆంధ్రసారస్వత పరిషత్తు అధ్యక్షుడుగా, సంరక్షడుగా కీర్తి గడించారు. ఆయన అనేక సంఘటనలమయమైన సుదీర్ఘ జీవనయానంలో సమకాలీనతకు దూరం కాలేదు. ఎప్పటికప్పుడు ఆధునికతను, ఆధునిక భావజాలాన్ని గ్రాహ్యం చేసుకొని మాట్లాడేవారు. ఆయన స్వభావంలోని సరళత, శాంతి, సంయమనం, స్నేహవాత్సల్యాలు, ఈర్ష్య అసూయలకు దూరమైన సమన్వయ దృష్టి, సాహిత్యంలో విభజన దృష్టిలేక పోవటం, సాహిత్య చైతన్యం – ఇవన్నీ ఆయనను ఒక విశిష్ట వ్యక్తిగా నిలిపాయి. అందుకే పుట్టిన నూరేండ్ల తర్వాత కూడా ప్రేమాభిమానాలతో గౌరవంతో వారిని స్మరించుకుంటున్నాం.

మాడపాటి హనుమంతరావుగారు వచించి యుండిరి. వారి యాదేశము మాయుత్సాహమునకు దోహదమొనరించినది. పూజ్యులగు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు, మందుముల నరసింగరావుగారు, రాయప్రోలు సుబ్బారావుగారు మాయుద్యమమును ప్రోత్సహించి ఆశీర్వదించినారు. నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు శుభాకాంక్షలు చల్లినది. సాహితీమేఖల, నల్లగొండ సారస్వత పరిషత్తు, సాధనసమితి పెట్టని కోటలయినవి. విద్వద్వర్యులు, రసిక శేఖరులునగు శ్రీ పర్సావేంకటేశ్వరరావుగారు మాకు అండయై నిలిచియున్నారు... ప్రాతక్రొత్తల మేలు కలయికను సాధింపవలసిన యవసరము నేడు మనకున్నది. ప్రాత దానిని మరువక అభ్యుదయ మార్గముల ననుసరింపవలెను. రస ప్రధానమగు సారస్వతముతోపాటు విజ్ఞాన ప్రబోధకమగు విశ్వవీణపై తెలుగుదనముతో ఆలపింపవలెను. మేము గ్రాంథిక రచనలే స్వీకరింతుమని మడి కట్టుకొనలేదు. వ్యావహారికము తప్ప అన్యము ప్రకటింపమను పట్టుదల మాకు లేదు. సరళమై, సులభగ్రాహ్యమై యుండుటయే మా ఆశయము. కాలముతోపాటు సారసత్వము మారుచున్నది. ఆదరణ బాధ్యత ప్రజలకు సంక్రమించినది. ఇది ప్రజాయుగము, విజ్ఞానయుగము. జాతీయ పునర్వికాస శుభోదయమునకు సేవయొనరించు ఆశయముతో మా 'శోభ' ఉదయించినది. 'శోభ'కు జన్మస్థానము ఆంధ్రనగరమగుట సందర్భశుద్ధియేకాదు శోభావహము కూడా."

పై సంపాదకీయం ద్వారా పత్రికా నిర్వహణ నల్లేరుపై నడక కాదనీ, సంపాదకుని బాధ్యత గురుతరమైనదనీ తెలుస్తున్నది. జాతీయ పునర్వికాస శుభోదయమునకు సేవ చేయడమే తన ఆశయంగా తెలపడంలో దేవులపల్లి వారి మూర్తిమత్వము విదమవుతుంది. నేటి తరానికి చెందిన పత్రికా సంపాదకులకు ఈ సంపాదకీయం అవశ్యాచరణీయమైతే నాలుగవ రంగపు (ఫోర్త్‌ఎస్టేట్) కీర్తికాంతులు విశ్వవీధికి వ్యాపిస్తాయని చెప్పవచ్చు. ఈ సంపాదకీయం ద్వారా పత్రికా రచయితలకు, కవులకు వారు మార్గ నిర్దేశనం చేశారు. వరంగల్‌ను 'ఆంధ్రనగరము'గా వారు పేర్కొనడం గమనించదగినది. శోభ తొలి సంపాదకీయం నాటి స్థితిగతులను ప్రత్యక్షగోచరం చేస్తుంది.

మతోన్మాద పైశాచికత్వం ప్రకోపించి పడగవిప్పిన భయంకర, బీభత్స వాతావరణంలో, విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొంటూ రామానుజరావుగారు 'శోభ' పత్రికను కొనసాగించడం వారి కలేజాకు నిదర్శనం. రజాకార్ల రిక్కృత్యాలకు భయంతో చాలామంది ప్రజలు వరంగల్లు పట్టణం వదిలి విజయవాడ తదితర సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోసాగారు. దానితో ఖాళీ అవుతున్న వరంగల్ పట్టణాన్ని చూసి 1947 ఆగస్టు నెల శోభ సంపాదకీయంలో తన మనోవేదనకు ఈ విధంగా అక్షర రూపమిచ్చారు. "గత మాసమున ఓరుగల్లునందు జరిగిన విషాద సంఘటనల వలన శోభ ముద్రణము సకాలమునకే జరిగినను చందాదారుల కందించుటలో కొంచెమాలస్యమయినది... నేడు వరంగల్లు పట్టణమునందు అనేకులు ఇతర ప్రాంతములకు పోయియున్నారు. నగరము శోభా విహీనమయి యున్నది. వ్యాపారం స్తంభించిపోయినది. ఈ పరిస్థితులు ఎంతకాలము ఇట్టులుండునో తెలియదు. ఏది ఎట్లున్నను ప్రజలందరు తిరిగి తమ నివాసమగు వరంగల్ పట్టణము చేరుకోవలెనని మా విజ్ఞప్తి. తమ నివాసమును విడిచిపోవుట వలన యెట్టి ప్రయోజనము సిద్ధింపదు. ధైర్యముగా శాంతియుతముగా పరిస్థితుల నెదుర్కొనవలెను. నేడు దేశమున యెచ్చట జూచినను కల్లోలము, సంఘర్షణము, అశాంతియే గానుపించుచున్నది. దుండగము చెలరేగుచున్నది. హత్యలు ప్రబలుచున్నవి. మానవుని యందు మానవత్వమే అదృశ్యమగుచున్నదేమోయను సందేహము కలుగుచున్నది..."

రామానుజరావుగారి సంకల్ప దీక్ష, కార్యదక్షత పత్రికారంగానికే తలమానికమైనవిగా చెప్పవచ్చు. ఆయన తాను సురక్షిత ప్రాంతానికి వెళ్ళే ప్రయత్నం చేయలేదు. ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. వరంగల్లు

పత్రికా నిర్వాహకులుగా రామానుజరావుగారిని అవలోకించే ముందు పత్రికా నిర్వహణను గూర్చి వారికి గల అభిప్రాయాన్ని తెలుసుకోవడం అవసరం. దీనిని గూర్చి వారు చెప్పిన మాటలు వారి సత్యసంధతకు తార్కాణంగా నిలుస్తాయి. "దేశాన్ని, ప్రజల జీవితాన్ని సినిమా చూసినట్లు చూడవలెనంటే అందుక సాధనమొక్కటే. అదే మన పత్రికలు. ఆశయశుద్ధితో నిర్భయంగా, స్వతంత్రముగా పత్రికలను నిర్వహించవలెను. దేశానికి స్వరాజ్యము రాకముందు పత్రికలు ఎంత నిర్భయంగా నిర్వహించినారో, ఈనాడు కూడా అంతే నిర్భయముగా నిర్వహించవలెను. ఈ విషయములో నాకు ఆశాభంగం కలిగింది." అని ఉపన్యాస తోరణములోని (100వ పుట) 'ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యోద్యమం' అనే వ్యాసంలో తెలిపారు.

రామానుజరావుగారి మానసపుత్రిక 'శోభ' సాహిత్య మాసపత్రిక. ఈ పత్రికను ప్రచురించాలనే ఆలోచనకు అంకురార్పణ కల్గించిన సంఘటన చారిత్రాత్మకమైనది, ఆసక్తికరమైనది. ఒకరోజు మాడపాటి హనుమంతరావుగారు హైదరాబాదు నగరంలోని తమ స్వగృహం 'ఆంధ్రకుటీరం'లో రామానుజరావుగారితో మాట్లాడుతూ "నేడు తెలంగాణమునకున్న ముఖ్యమైన కొరతలలో మాసపత్రిక ఒకటి" అని అన్నారు. ఆ మాట రామానుజరావుగారి మనసులో 'శోభ' అంకురార్పణకు నాంది పలికింది. అదే క్షణంలో 'శోభ' సాహిత్య మాసపత్రిక ప్రచురణకు ఉద్యమించారు. అది 1947వ సంవత్సరం వేసవికాలం.. నిజాం నిరంకుశత్వం, మతోన్మాదుల, రజాకార్ల అరాచకత్వం మితిమీరిపోయి తెలంగాణం అంతటా భయానక వాతావరణం ఏర్పడింది. తెలుగు భాషాసాహిత్యాలు నిరాదరణకులోనై భాషామతల్లి కళావిహీనమవుతున్న గడ్డు పరిస్థితులలో రామానుజరావుగారు శోభ సాహిత్య మాసపత్రికను రజాకార్ల రాక్షసత్వానికి కేంద్ర బిందువైన ఓరుగల్లు నుండి వెలువరించడం అత్యంత సాహసోపేతమైన చర్య. శోభ సాహిత్య మాసపత్రిక తొలి సంచిక 1947 ఏప్రిల్ నెలలో ఉగాది పర్వదినాన వెలువడింది. తొలిసంచిక అందమైన ముఖచిత్రం కొండపల్లి శేషగిరిరావుగారు గీచిన రేఖాచిత్రం. వరంగల్‌లో అప్పటి ముక్రమ్ జాహి రోడ్డులో పత్రిక కార్యాలయం ఉండేది. శోభ పత్రిక 80 పేజీలతో 1/8 డెమీసైజులో వచ్చేది. మాసపత్రిక వెల నాటి నిజామ్ సిక్కా ఎనిమిది అణాలు (అర్ధరూపాయి). సంవత్సర చందా ఆరు రూపాయలు. ప్రతినెల రెండవ తేదీన పత్రిక వెలువడేది. 1947లో కొంతకాలం నడిచి నాటి పరిస్థితుల ప్రభావంతో నిలిచిపోయిన శోభ తన సారస్వత సౌందర్యాన్ని సంతరించుకొని 1948లో సంస్థానం మీద పోలీసుచర్య తరువాత గోలకొండ పత్రిక కార్యాలయానికి మారింది. దేవులపల్లి రామానుజరావుగారు ఈ పత్రికను నూకల నరోత్తమరెడ్డి, మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, రాయప్రోలు సుబ్బారావు, మందుముల నరసింగరావు మొదలగువారి సహాయ సహకారాలు, ఆశీస్సులతో శోభాయమానంగా వెలువరించారు. శోభ పత్రిక రెండేళ్ళు సేవచేసి ఆగిపోయింది.

శోభ ప్రథమ సంచిక సంపాదకీయంలోని ఈ క్రింది వాక్యాలు రామానుజరావుగారి మనోగతానికి అద్దం పడుతాయి. "శోభ ప్రథమ సంచిక నీ యుగాది పండుగ ప్రొద్దున ఆంధ్రపాఠక లోకమునకర్పించ గలిగినందులకు మిక్కిలి సంతోషించుచున్నాము. ఈ సంతసము మమ్ములను పరవశులజేయుట లేదు. శోభ యొక్క భావి నిర్వహణ కర్తవ్యభారము మాయానంద సలిలప్రవాహమున కానకట్టగా ఉన్నది. ఈ బాధ్యత గురుతరమైనదను విషయము సుస్పష్టము. ఆంధ్ర సరస్వతి నారాధింపవలెనను ఉత్సాహమే మా యీ సాహసమునకు మూలకారణము... ఒకనాడు ప్రసంగవశమున నేడు తెలంగాణమునకున్న ముఖ్యమైన కొరతలలో మాసపత్రిక యొకటియని ఆంధ్రపితామహులగు

ఇవే కాకుండా శోభ సంచికల్లో ఆంధ్రుల సాంఘిక జీవనంపై సురవరం ప్రతాపరెడ్డిగారి వ్యాసాలు, రెడ్డిరాజుల కాలపు మత, సంస్కృతులను వివరిస్తూ బూర్గుల రామకృష్ణారావుగారు అందించిన రచన, ఆంధ్రుల ఆర్థికస్థితిపై గడియారం రామకృష్ణశర్మగారి విశ్లేషణ, ఎల్లకవి తిక్కన ప్రాశస్త్యాన్ని ఖండవల్లి లక్ష్మీరంజనంగారు తెలియజెప్పిన తీరు, కురుగంటి సీతారామయ్యగారు, అంబడిపూడి వెంకటరత్నంగారు జరిపిన సాహిత్య విమర్శ, పరామర్శ, అభ్యుదయ కవిత్వం, కథానిక పరిణామం, వ్యాసాలు ప్రచురితమయ్యాయి. అటు తర్వాతి కాలంలో పలు పత్రికల్లో కనిపించిన 'సాహిత్య సింహావలోకనం' అన్న శీర్షిక మొట్టమొదటిసారి శోభలో కనిపించినట్లు తెలుస్తుంది. నాటి త్రివేణి సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వరరావు గారు 'భారతీయ సాహిత్య సింహావలోకనం' పేరుతో చక్కని వ్యాసం వ్రాశారు. ప్రఖ్యాత చారిత్రక పరిశోధకులు మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 'ప్రాచీన విద్యాపీఠములు, ప్రాచీన గ్రంథాలయములు' అనే పేరుతో రాసిన వ్యాసంలో భారతీయ వారసత్వ వైభవాన్ని శోభింపజేసే అంశాలున్నాయి. అదే విధంగా ఇల్లిందల సరస్వతీదేవిగారు రాసిన 'విమర్శకుడు' నాటిక శోభలో ప్రచురితమైంది. ఈ విధంగా పలు సాహితీ ప్రక్రియలకు ఆటపట్టుగా నిలిచింది 'శోభ' సాహిత్య మాసపత్రిక.

'శోభ' పత్రికను తమ రచనల ద్వారా అలంకరింపజేసిన కవులు, రచయితలు, పండితులు ఎందరో సాహిత్యవేత్తలుగా ఎదిగి సాహితీక్షేత్రంలో సుస్థిర స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాంటి వారిలో మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, ఆదిరాజు వీరభద్రరావు, బూర్గుల రామకృష్ణారావు, కాళోజీ, దాశరథి కృష్ణమాచార్యులు, కురుగంటి సీతారామయ్య, నెల్లూరి కేశవస్వామి, ధవళా శ్రీనివాసరావు, ఆచార్య గోరె, పొట్లపల్లి రామారావు, అంబడిపూడి వెంకటరత్నం, గడియారం రామకృష్ణశర్మ, సిరిప్రగడ రాధాకృష్ణరావు, కేశవపంతుల నరసింహశాస్త్రి, నందగిరి ఇందిరాదేవి, ఇల్లిందల సరస్వతీ దేవి మొదలగువారెందరో పత్రికా నిర్వహణలో రామానుజరావుగారికి వెన్నుదన్నుగా నిలిచారు. శోభపత్రిక వెలువడినంతకాలం సాహితీసేద్యం చేస్తూ ఆచంద్రతారార్కమై నిలిచింది.

పత్రిక నిర్వహణను దేశసేవకార్యంగా భావించి, నిస్వార్థంగా, సమకాలీన సమాజాన్ని ప్రతిబింబింప జేయగలిగిన కార్యదక్షత గల సంపాదకులు దేవులపల్లి రామానుజరావుగారు. తెలంగాణ పత్రికారంగాన్ని శోభాయమానం చేసిన పత్రిక శోభ. దేవులపల్లి రామానుజరావుగారు 1993 జూన్ 8న కాలధర్మం చెందారు.

మట్టె వాడలో పట్టపగలు తమ ఇంటిపై రజాకార్లు బరిసెలు, కత్తులు, తుపాకులతో దాడి చేసినా భయపడలేదు, రాజీపడలేదు, వెనుకంజ వేయలేదు. అనితర ధైర్యసాహసాలతో, ధృడసంకల్పంతో 'శోభ' ప్రచురణ తపస్సును కొనసాగించారు. సమకాలీన సాంఘిక పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని రామానుజరావు సంపాదకీయాలు వెలువరించేవారు. వరంగల్ ప్రాంత ప్రజల్లో ఎలాంటి విపత్కర పరిస్థితులైనా అధిగమించే శక్తిని ప్రేరేపించే ప్రయత్నంలో 'శోభ' పత్రిక సంపాదకీయాలు ప్రజలకు మార్గదర్శకమయ్యాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో భయభ్రాంతులైన ప్రజల వలసలను ఆపడానికి, ప్రజల్లో సామాజిక, సాంస్కృతిక చైతన్యం కలిగించడానికి పత్రికా సంపాదకునిగా చేసిన కృషిలో దేవులపల్లివారు కృతకృత్యులయ్యారు. వీరు తమ సంపాదకీయాల ద్వారా వరంగల్ ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. సమస్యల్ని చూసి పారిపోకుండా నిలబడి ఎదుర్కొనే శక్తిని ప్రేరేపించడంలో శోభపత్రిక సంపాదకీయాలు ప్రజలకు పథగామిగా నిలిచాయి.

శోభ సంపాదకీయాలుప్రజలకు సారస్వత, సాంస్కృతిక చైతన్యాన్ని అందించడానికి దోహదపడ్డాయి. ఈ సంపాదకీయాలను చూసినపుడు రామానుజరావుగారు రాజకీయ, సామాజిక పరిజ్ఞానం మెండుగా కలిగిన విషయనిపుణుడిగా గోచరిస్తారు.

శోభ మాసపత్రిక తెలంగాణ సాహిత్యరంగానికి సింగిడి వంటిదని చెప్పవచ్చు. పత్రిక మూగబోయిన తెలంగాణ కవుల, రచయితల గళాలను, కలాలను కవనవనంలో విహరింపజేసి సాహితీసుమాలను విరబూయించి పాఠకులను సాహితీ సుగంధాలతో అలంకృతులను చేసింది. ఒకానొక సందిగ్ధసమయంలో వెలువడిన శోభ అక్షర సౌందర్యంతో భాషామతల్లికి కైమోడ్పులిచ్చింది. తెలుగు భాషా వైభవంతో పచ్చతోరణాలు కట్టిన సాహితీ సుగతుడు దేవులపల్లి. వ్యాసాలు, ఖండకావ్యాలు, కథానికలు, గేయాలు, పద్యాలు ఏవైనా రచన విలక్షణమై, ఉదాత్తంగా ఉండాలని వారు రచయితలకు సూచించేవారు. సాహిత్యం సమకాలీన సమాజానికి ప్రతిబింబంగా వుండి, ప్రగతిపథంలో పురోగమిస్తూ జాతి అభ్యుదయానికి, మానవకళ్యాణానికి ఉపయోగపడినపుడే దానికి విశ్వజనీనత, నిత్య నూతనత్వం సిద్ధిస్తుందని రామానుజరావుగారు నమ్మేవారు. అలాంటి సరళం, సులభం అయిన శైలిలో చేసిన రచనలు శోభలో ప్రకటించేవారు.

శోభ ప్రథమ సంచికలో ధవళా శ్రీనివాసరావు (సాహితీమేఖల) వారి గీతం ప్రచురితమైంది. "శోభ యనుమాట వీనుల సోకినంత / పులకరించె తెలంగాణ పుణ్యభూమి / ఈ యుగాదియె తెలుగు నాడింటయింట / శోభ వెలయించి రసముల చూరలిచ్చు" – అంటూ శోభ పత్రిక ఆవిర్భావం తెలంగాణ తల్లిని పులకరింపజేసిందని రమణీయంగా చెప్పారు. ఇదే సంచికలో దాశరథి అగ్నిధారలోని– '?' కవిత, కాళోజీ 'నాగొడవ' ప్రచురితమయ్యాయి. అదే విధంగా ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావుగారు రామానుజరావుగారిని అభినందిస్తూ రాసిన లేఖ శోభపత్రికలో శోభిల్లింది.

అలాగే మరో సంచికలో ఒద్దిరాజు సీతారామచంద్రరావుగారు రాసిన 'మేఘమాల' కవితను ఉత్తమ కవితగా ప్రచురించారు. శోభ పత్రికలో పొట్లపల్లి రామారావుగారు రాసిన 'గజేంద్రమోక్షం' కథానిక, ధరణికోట శ్రీనివాసులు రాసిన 'క్రీనీడ' వంటి కథానికలు, అలాగే నందగిరి ఇందిరాదేవి రచనలు, ఇల్లిందల సరస్వతీ దేవి రాసిన గ్రహపాటు, గళ్ళలుంగీ వంటి కథలు, గల్పికలు, ప్రచురితమయ్యాయి. ఇవి తరతరాలకు సందేశాత్మకంగా నిలుస్తాయి. తెలంగాణ సీమలో కథావేదిక నిర్మాతగా శోభను పేర్కొనవచ్చు.

తెలుగు దివ్వె ఆరకుండ చేసె నతని తపస్సు
తెలుగు తేరు ఇంకకుండ చూచె నతని మనస్సు
తెలంగాణలో ఉరుదూ భాష ఏలుతుంటే
తెలుగును దినమణిగ తీర్చె రామానుజ మహస్సు 11

నిప్పులాంటి నిజ మాతడు
సాహిత్య ధ్వజ మాతడు
వికాసోద్యమం నడిపిన
వీరుల కుడిభుజ మాతడు 12

'పచ్చతోరణము, నల్లిన
స్వచ్ఛమైన కవి ఆయన
పూల పరిమళాల తరుల
మొలిపించిన భువి ఆయన
ప్రకాశాన్ని పదిదిశలను
ప్రసరించే అద్భుతమగు
గ్రంథాలను వెలయించిన
అక్షరాల రవి ఆయన 13

పూచినది భాషాభిమానం అతనిలో
పండినది దేశాభిమానం అతనిలో
తెలుగు సాహిత్యాభిమానం వెలుగగా
సుమోద్యానమ్మయ్యె నాతడు అవనిలో 14

ఆతని మాటయె జాతీయం
ఆతని బాటయె శాస్త్రీయం
రామానుజ సేవా శీలం
చరితలో ఉదాహరణీయం 15

లక్ష్మణుడంటే ఎవ్వరు? రామానుజుడే
ఆదిశేషుడంటె ఎవరు? రామానుజుడే
ఎవ్వరు ఆ బలభద్రుడు? రామానుజుడే
ఏతత్త్రయసారాకృతి రామానుజుడే 16

ఆదిశేషవృత్తి ఏమి? సంసేవనమే
లక్ష్మణుని ప్రవృత్తి ఏమి? సంసేవనమే
బలరాముని సహజగుణం సహకారమ్మే
రామానుజరావు జన్మ - సంసేవనయే 17

పువ్వుల కే మతమున్నది?
దివ్వె లకే కులమున్నది
రవ్వల దేవర్గమొ? అదె
రామానుజరావ్ కున్నది 18

పసివాడని వృక్ష పల్లవ హరిత్తు
తెలుగు పంచేటి ఉపరిషత్తు
రామానుజరావుగారి ప్రాణ మది!
అదే ఆంధ్ర (తెలంగాణ) సారస్వత పరిషత్తు 19

నీడ నిచ్చె పువ్వునిచ్చె
సువర్ణఫల పత్ర మిచ్చె
రామానుజ పరిష త్తది!
సురతరు వను పేరు దెచ్చె 20

అంబరమణి ఒకడె కాని
అతనికి కిరణాలు వేయి
ఆదిశేషు డొకడె కాని
అతనికిగల తలలు వేయి
రామానుజరావు పేరు
లేని సంస్థ లేదెక్కడ !
రామానుజ రావొక్కడె
కాని అతని పనులు వేయి! 21

ప్రభాకరుడు పగలు వెలుగు
సుధాకరుడు రాత్రి వెలుగు
రామానుజరా వేమో !
పగలు వెల్గు రాత్రి వెలుగు 22

'దేవులపల్లి'కి రుబాయి నివాళి

- డా. తిరుమల శ్రీనివాసాచార్య

అతని దలచుకున్న తోచును పాలవెల్లి
మనసేమో! గుబాళించు మల్లెలవల్లి
రామానుజరావు నామమే అద్భుతము!
అందుకనే ఇంటిపేరు దేవులపల్లి! 1

గ్రామం దేశాయిపేట! దేశం ముఖ్యం
తల్లిపేరు ఆండాళమ్మ! దివ్యం ఆఖ్యం
తండ్రి వేంకటాచలపతిరావు! కొదవేమి?
రామానుజరావంటే సేవా సఖ్యం 2

చదువుకున్న దోరుగల్లు
ఒక్కమాట పోదు పొల్లు
తిరిగిందో హనుమకొండ
తొక్కినాడు రాళ్లుముళ్లు 3

ఉరుదూలో మొదలుపెట్టె
ఆంగ్లంతోటి జతకట్టె
న్యాయశాస్త్ర కోవిదుడై
అన్యాయా న్నణచిపెట్టె 4

ఉద్యోగం చేయలేదు
హృద్యోగం విడువలేదు
రామానుజరా వెన్నడు
శిరసు వంచి బతుకలేదు 5

ఆటలలో 'బ్రిడ్జి' ఇష్ట మాతనికి
తోటపనులు చాల ఇష్ట మాతనికి
శిరమును వంచుటయు కరము చాపుటయు
ఎఱుగని బ్రతుకిచ్చె బ్రహ్మ ఆతనికి 6

నవలలెన్నొ చదివినాడు ఏవలలో పడలేదు
నాటకాలు చూచినాడు ఏనాటక మాడలేదు
పత్రికలను చదివినాడు ఏ పక్షం మొగ్గలేదు
అవధానాలను కన్నా తన ధ్యానం మఱవలేదు 7

ఆయనలో ఉన్నా డొక అచ్చమైన ఋషి
బయటకు కనిపించ దతని బహువిధమగు కృషి
లేకుంటే రామానుజరావు కెలా చిక్కు?
అఖిల విదులు మెచ్చుకునే అనంతశేముషి 8

తారకలను లెక్కించే ధారణ ఉన్నట్టి వాడు
పయోనిధుల పలికించే ప్రజ్ఞ కలిగినట్టివాడు
రామానుజరావు పొట్టి; కాని వామనాకర్షణ!
జ్వాలను గుప్పిటపట్టే శక్తి కలిగినట్టివాడు 9

సంప్రదాయబద్ధంగా వ్యాకరణం చదువలేదు
గట్టి పట్టుపట్టి అలంకారాలను చదువలేదు
అయితేనేం? రామానుజ శక్తి భక్తి అమోఘమది!
అలంకృతిని వ్యాకృతిని కవనంలో మఱవలేదు 10

తెలంగాణ సమస్యలను తెలిసినవాడు
తెలంగాణ విజయాలను తెలిసిన వాడు
తెలంగాణ త్యాగాలను తన కృతులందు
రామానుజరావ్ ప్రజలకు తెలిపినవాడు 35

ఏ పువ్వును నలుపలేదు
ఏ దివ్వెను మలుపలేదు
ఏ రంగంలో ఉన్నా
ఇరులతోటి కలువలేదు 36

చక్కని నడవడి
పసిడి పలుకుబడి
భాషా సేవకు
ఆయన ఒరవడి 37

ఒక సింహం గొంతెత్తిన ఎట్లుంటుంది?
ఒక మేఘం ఘోషిస్తే ఎట్లుంటుంది
రామానుజరావు సభావేదిక మీద
నిలబడి భాషిస్తుంటే అట్లుంటుంది? 38

ఆయన ఒక మేధావి
పలుకు పలుకులో ఠీవి
రామానుజరా వంటె
తెలుగు సముజ్జ్వల భావి 39

ఆంగ్లంలో గంగరీతి భాషిస్తాడు
ఉరుదూలో యమునవోలె భాషిస్తాడు
తెలుగులోన సహజరమ్య శారదాంబయె
త్రివేణిలా రామానుజు లగుపిస్తారు 40

పయోనిధిని పాత్రికలో బంధించిన యట్లుండు
శీతాద్రిని గదిలో కూర్చోబెట్టిన యట్లుండు
గాంభీర్యం ఔన్నత్యం కలసి నడిచినట్లుగా
రామానుజరావ్ ప్రసంగ విషయధార అట్లుండు 41

మోగించెను 'తెలంగాణ'
అతని నవ్యవ్యాస వీణ
రామానుజరావు నాడు
కావ్య విమర్శలో జాణ 42

'శోభ'ను పెంచిన సుందరలేఖిని
'సుజాత' బెంచిన సువర్ణలేఖిని
'గోలకొండ' పైకెక్కి ప్రజాళికి
ప్రభను పంచె రామానుజ లేఖిని 43

ఆతని కల మొక విషయరత్నఖని
ఆతని గళ మొక సాగే రసధుని
రామానుజరావ్ కృతులూ గతులూ
ప్రభోపేతములు; అతడొక దినమణి 44

నదిలో తేచే తరగలు ఎన్నో!
నదిలో పూచే నురుగులు ఎన్నో!
రామానుజరావ్ ఉపన్యసించిన
సభా మహోత్సవ సదస్సు లెన్నో! 45

గ్రంథావిష్కృతి సభలో అతడే
సంస్థాస్థాపన సభలో అతడే
రామానుజరావ్ లేనిది ఎక్కడ?
సకల సభా వేదులలో అతడే 46

ఎవరికి చెయి చాపలేదు
ఎపుడు వెన్ను చూపలేదు
రామానుజరా వెన్నడు
మంచి పనులు ఆపలేదు 23

కన్నులు రెండూ దృష్టి ఒక్కటే
చేతులు రెండూ చేష్ట ఒక్కటే
ఒక పరిషత్తూ, ఒక అకాడమీ
రామానుజునకు రెండు ఒక్కటే 24

పూలజూచి ఉరికిరాడు
ముళ్లగాంచి పారిపోడు
తను నాటిన తరులు ఫలా
లిచ్చు వరకు ఊరుకోడు 25

బీజం భూజం అయ్యే దాకా
మొగ్గలు పుష్పాలయ్యే దాకా
రామానుజరావ్ విడిచేపెట్టడు
పని ఫలవంతం అయ్యే దాకా 26

ఖని లోపల ఏవున్నా మణులె తీసికొంటాడు
కంధిని ఏమున్నా రతనాలె తెచ్చుకొంటాడు
రామానుజరావు హంస వోలె నీటి నుంచేసి
పాలను మాత్రమె గ్రహించి పనులు చేసికొంటాడు 27

జీవ పయస్వినుల తోటి
  చెలిమి పెంచుకొన్నవాడు
మణిదీపకాంతులతో
  మనసు కలుపుకొన్నవాడు
రామానుజరావెప్పుడు
  సిరులదిక్కు చూడలేదు
స్వచ్ఛశీల ధనికులతో
  సాహచర్య మున్న వాడు 28

ఒక గోఖలె ఒక నెహ్రూ వ్యక్తిత్వం
ఒక్క తిలక్ ఒక ఆజాద్ అస్తిత్వం
ప్రేమచందు గాలిబ్‌కవి గ్రంథాలూ
మార్చిన వవి రామానుజు హృత్తత్వం 29

కవిత్రయం భారతాన్ని ఎపుడు చదివెనో!
పోతన భాగవతము నెద నెపుడు పొదిగెనో
రామానుజరావు ప్రతిభ అదొక అద్భుతం!
నవ్యకవిత ఆయనలో ఎలా ఒదిగెనో 30

రాయప్రోలు గురజాడలు అతని నాల్కపై
విశ్వనాథ శ్రీశ్రీలూ అతని నాల్కపై
చిలకమర్తి పానుగంటి 'చలం' 'ఉన్నవ'లు
కదలినారు రామానుజరావు నాల్కపై 31

ఒక చరిత్ర పరిశోధకు
  డతనిలోన కానిపించు
ఒక పత్రిక సంపాదక
  డతనిలోన ప్రతిఫలించు
ఒక సారస్వత మూర్తియు
  తొంగిచూచు నతనిలో
రామానుజరావు విమ
  ర్శలో త్రయం ప్రకాశించు 32

మల్లంపల్లిని చూచినవాడు
మాడపాటితో నడిచినవాడు
రామానుజరావ్ ప్రజ్ఞామూర్తి
కొమర్రాజు కృతి నెఱిగినవాడు 33

కవితా వైఖరు లన్నీ తెలుసు
వివిధ పత్రికల తెన్నులు తెలుసు
విమర్శనం ఎట్లుంటే మేలో?
రామానుజరావ్ కన్నీ తెలుసు 34

గ్రంథాలయ మహోద్యమం ఓంకారం
హైద్రాబాద్ మహోద్యమం శ్రీకారం
ఆంధ్రోద్యమ మహాస్ఫూర్తి – రామానుజుడు
తెలుగు సౌధమున కాయన ప్రాకారం 59

యువజన కాంగ్రెస్ సంస్థకు అధ్యక్షులుగా
అకాడమీ పరిషత్తుల అధ్యక్షులుగా
హైద్రాబాద్ గ్రంథాలయ అధ్యక్షులుగా
పేరుగాంచె నతడు కార్యదక్షులుగా 60

'యువభారతి' పోషణలో
'సురభారతి' భూషణలో
ప్రముఖులు రామానుజరావ్
బహు సంస్థా స్థాపనలో 61

అకాడమీ కార్యదర్శి అయితేనేం
పరిషత్ ట్రస్ట్ కార్యదర్శి అయితేనేం
రామానుజరావు సేవ కృషి గణనీయం
పౌర సంఘ కార్యదర్శి అయితేనేం 62

మణులు పండినట్టి తెలుగు మాగాణం
ధన నిధులకు లొంగని ఋషి ప్రజ్ఞానం
రామానుజ రావంటే సౌశీల్య
మొదటి ప్రపంచ తెలుగు సభ తార్కాణం 63

భాగ్యనగర సహకార సంస్థలకు
జనరల్ ఇన్సూరెన్సు సంస్థలకు
సంచాలకులై రామానుజరావ్
నడిపించిరి ఘన జయతీరములకు 64

తెలుగు భాషా సమితి సభ్యులై
దేశ భాషా సమితి సభ్యులై
అందించె సేవ రామానుజుడు
హిందీ సంస్కృత సమితి సభ్యులై 65

సలహా సంఘంలో అతడే
పాలక వర్గంలో అతడే
దేశిక వాచక నిర్మితిలో
విద్యారంగంలో అతడే 66

పాఠశాల సముతులలో సభ్యులే
కళాశాల సంఘాల్లో సభ్యులే
రాష్ట్ర ముఖ్య బహు ప్రభుత్వ సమితిలో
రామానుజరావు ప్రముఖ సభ్యులే 67

తెలుగు విశ్వవిద్యాలయములో సభ్యులే
కేంద్ర విశ్వవిద్యాలయములో సభ్యులే
ఉస్మాన్యా మహా విశ్వవిద్యాలయమున
సిండికేటు సెనేటులో వారు సభ్యులే 68

ప్రభుత్వాన ప్రజాసంస్థ లన్నిట రామానుజుడే
పరిమళమై ప్రసరించిన వాడూ రామానుజుడే
ఉస్మానియ విద్యాలయ ఉపాధ్యక్షపదవియందు
ముమ్మారులు వెలిగిన వాడెవరన? రామానుజుడే 69

రాష్ట్ర స్వాతంత్ర్య చరిత సంపాదకులై
ఆంధ్రోద్యమ చరిత్ర కృతి సంపాదకులై
రామానుజరావ్ చేసిన సేవ అమూల్యం
సభ్యులుగా సంఘభార నిర్వాహకులై 70

గతచరిత్ర గమన మెలా సాగిందో
వర్తమాన వాస్తవమెట దాగిందో
రామానుజరావు మేధలో ఉన్నె
భవిష్యత్తు ప్రస్థానం ఎటులుందో 47

వెలుగునీడలను తెలిసినవాడు
నిమ్నోన్నతముల నెఱిగినవాడు
గిరి శిఖరములను ఝరిలోయలను
రామానుజరావు చదివినవాడు 48

వసంత మానసు లెవరున్నారో
శిశిర మనస్కులు ఏడున్నారో
రామానుజరావ్ గుండెకు తెలుసును
సుమతులు కుమతులు ఏమన్నారో 49

ప్రతిరంగం తెలిసినట్టి పరిశోధకుకడు
ప్రజలనాడి పట్టినట్టి పరిశీలకుడు
న్యాయం ధ్యేయం మఱవని బుధుడు; అందుకె
రామానుజరావు గొప్ప సంపాదకుడు 50

సమాజాన్ని చదివినట్టి వైజ్ఞానికుడు
సారస్వత హృదయమున్న సాహిత్యకుడు
అద్దంలో హిమగిరులను ముద్దుగ చూపు
రామానుజరా వుత్తమ సంపాదకుడు 51

ఒక 'ప్రతాపు'ని పౌరుషమునకు
ఒక 'నరోత్తమ' మానసమునకు
వన్నెలిడె రామానుజార్యుడు
పత్రికా సంపాదనమునకు 52

సహజముగ బంగారు కొండ
మానసముచే మంచుకొండ
చూపె రామానుజుడు ప్రజకు
ఎంత గొప్పదొ 'గోలకొండ'. 53

'మాడపాటి' ఒక సంపాదకుడే
'సురవరమూ' ఒక సంపాదకకుడే
'రయ్యత్' నడిపిన 'మందుముల రీతి'
రామానుజు డొక సంపాదకుడే 54

అతని మతి ఒక నిశితసూచి
వ్రాసె నాతడు ఆచితూచి
ఉరుదు సంపాదకీయమును
తెలుగు చేసిన సవ్యసాచి 55

'గోలకొండ' ఒక దీపిక
మన సంస్కృతి సుమ మాలిక
విషమ సమస్యల జిక్కిన
తెలంగాణకు దిక్సూచిక 56

కవుల కావ్య 'నవనీతం' అందించినవాడు
నాయకమణి సచ్చరితం చిత్రించిన వాడు
రామానుజరా వంటే స్వాభిమాన మూర్తి
తెలంగాణ రణఘోషను వినిపించినవాడు 57

సర్వ సంపదలను విడిచె
పదవీ వాంఛలను తుడిచె
తెలుగును బతికింపదలచి
అగ్గిముళ్లపైన నడిచె 58

పల్లె మొదలుకొని ఢిల్లీ దాక
జిల్లాలు దాటి రాష్ట్రం దాక
రామానుజు దృక్కులు ప్రసరించె
రాష్ట్రాలు దాటి దేశం దాక 83

గగనంలో గాలివోలె
భూమిపొరల జలంవోలె
రామానుజరావు నిలిచె
పద్మంలో వన్నె వోలె 84

తన గొప్పను చెప్పికొనని ఉదారుడు
డంబులేని స్వచ్ఛ నిరాడంబరుడు
సరదాలను బిరుదులను తలంపని
రామానుజరావ్ దేశోద్ధారకుడు 85

స్వచ్ఛ పూర్ణ మానవుడు
దైన్యరహిత జీవనుడు
రామానుజరావు ఒక
నిష్కళంక నాయకుడు 86

ఒక్క మాడపాటి వోలె
ఒక ప్రతాపరెడ్డి వోలె
రామానుజరావు వెలిగె
ఒక లక్ష్మణరావు వోలె 87

'తెలంగాణ సౌగంధిక' మంటూ
నిర్మల 'సత్యజ్యోతి'క అంటూ
రామానుజరావ్ ప్రశంసలందెను
'తెలంగాణ వైతాళి'కు డంటూ 88

'సారస్వత కల్పవృక్ష' మన్నారు
సర్వజనుల 'మందారం' అన్నారు
ఏ బిరుదులనొల్లని రామానుజుని
'ఆంధ్ర మహామహుడు' అనీ అన్నారు 89

స్వార్థచింత లేని మహా వ్యక్తి ఆయన
సౌజన్యము మెచ్చు మహాశక్తి ఆయన
షష్టిపూర్తి వద్దన్న నిరాడంబరుడు
కర్మయోగి ధర్మకార్యమూర్తి ఆయన 90

కాదు అతడు గాలిపటం
అతడు పూర్ణ సుధాఘటం
సారస్వత సంస్కృతులకు
ఆయన ఒక నయనపుటం 91

ఆతని మానస సరోవరంలో
పూచిన పద్మా లెన్నెన్నో
ఆతని ప్రస్ఫుట వచోధారలో
పుట్టిన గ్రంథాలెన్నెన్నో
ఆతని స్థైర్యం ఔదార్యంలో
వెలిగిన దీపాలెన్నెన్నో
రామానుజరావ్ తపోదీక్షలో
పండిన కాంక్ష లున్నెన్నో 92

అతని స్థానం మహోన్నతమని
అతని జ్ఞానం మహోజ్జ్వలమని
నుతులు కురిసిరి పండితేంద్రులు
అతని సిద్ధులు మహాద్భుతమని 93

వివిధ మహోద్యమాలలో
హిత కార్యక్రమాలలో
వెలిగెను రామానుజరావ్
పూవై పుష్పమాలలో 71

మెట్టులెక్కి చెట్టు లెక్కి గుట్టలనెక్కి
జనసేవా భగవానుని కాళ్లకు మొక్కి
పరమాణువు పర్వతమై నిలిచిన రీతి
రాజ్యసభా పదవికి రామానుజు డెక్కి 72

విత్తులోన సత్తువ లేకుండ చెట్టు ఫలించునా!
దివ్వెలోన శక్తిలేక దినమణియై జ్వలించునా!
రామానుజరావు లోన ఎంతుందో దివ్యబలం
లేకుంటే విశ్వమూర్తిలా అంతట చలించునా! 73

కృతికర్తగ విద్వాంసుల స్తుతులు పొందినాడు
స్వీకర్తగ కవికోవిద కృతుల నందినాడు
అన్ని గ్రంథములను అంకితముగ గొన్న వాడు
రామానుజరావె; మరో వ్యక్తి లేడు నాడు 74

అంతమంది అభిమానుల నెలా పొంద గలిగినాడు?
అంతమంది కుపకారం ఎలా చేయగలిగినాడు?
రకరకాల సజ్జనులకు రకరకాల అవసరాలు
రామానుజరావు తీర్చి ఆదరింప గలిగినాడు 75

అతడు నేర్చినది ఒకటె – సహకారం
మంచి పట్ల పెంచుకొన్న మమకారం
స్వచ్ఛ శీల కవి పండితు లందరికీ
రామానుజరావు చేసె ఉపకారం 76

విశ్వనాథ పుట్టపర్తి ఒక వైపున
రాయప్రోలు రాళ్లపల్లి ఒక వైపున
కాళోజీ దాశరథీ 'సినారె'లను
రామానుజరావు నిలిపె తనచూపున 77

తల్లా వజ్ఝల శివశంకరులను
మల్లంపల్లిని జాషువ కవులను
దివాకర్లనూ పుల్లెలవారిని
ఆయన మెచ్చెను పండితవరులను 78

రాయలసీమ కోస్తా సీమ
తెలంగాణము పుట్టిన సీమ
అన్ని సీమలు అతనివె; అతడు
సీమ లెఱుగని భాషా సీమ 79

ఉరుదూ కవులూ
హిందీ కవులూ
అతని నుతించిరి
సంస్కృత కవులూ 80

తెలుగు సాహితీచరిత్ర నురుదూలో వ్రాసినాడు
ఉరుదూ రచనలను కొన్ని తెలుగులోన వ్రాసినాడు
రామానుజరావు ఉభయ భాషలకొక సుమసేతువు
సారస్వత భువిభారం హిమగిరిలా మోసినాడు 81

అతనిని మెచ్చని పత్రిక లేవి?
అతనిని పొగడని సంస్థలు ఏవి?
అందఱి కాయన తలలోనాల్క
విపదంబుధిలో అతడొక దీవి 82

తెలంగాణ చరిత్రలో ఉన్నా డతడు
విశాలాంధ్ర ఉద్యమాన ఉన్నా డతడు
రామానుజరావు సకల సంస్థలయందు
హారంలో దారంలా ఉన్నా డతడు 106

రెండవ హనుమంతుడొకడు ఉన్నాడా! ఉంటాడా!
రెండవ లక్ష్మణనుడంటూ ఉన్నాడా! ఉంటాడా!
సేవా పరతంత్రమూర్తి! స్వచ్ఛకీర్తి! తెలుగు స్ఫూర్తి!
రెండవ రామానుజరావున్నాడా! ఉంటాడా। 107

నడిచే దివ్వెలు ఆతని అడుగులు
పలికే రవ్వలు ఆతని నుడుగులు
రామానుజరావ్ దివ్యాశయములు
సారస్వత సంస్కృతులకు గొడుగులు 108

తెలంగాణ ఎగరేసిన వైజయంతి
అక్షర పరిషద్వనవాటీ హసంతి[1]
రామానుజరావు కాల ఘనవిజేత
దాని కుదాహరణం ఈ శతజయంతి 109

చలచల్లని జ్వాలిక ఇది
సారస్వత కేళిక ఇది
రామానుజరావు గూర్చి
అల్లిన సుమమాలిక ఇది. 110

1. హసంతి = మల్లె

అల్లెను కవనం
కట్టెను భవనం
రామానుజుడొక
సేవా సవనం 94

సారస్వత పరిషత్తన రామానుజుడే
సాహిత్య అకాడమియన రామానుజుడే
వ్రాతలకూ చేతలకూ తేడాలేని
మహోదర్శమూర్తి యనగ రామానుజుడె 95

ఎన్ని కార్లు రమ్మన్నా తన రిక్షా విడువలేదు
ఘన పదవులలో ఉన్నా క్రమశిక్షణ విడువలేదు
బొండుమల్లె వంటి ముదురు ఖద్దరు బట్టలె ధరించె
రామానుజరావు గాంధి మాటబాట మఱవలేదు. 96

కవి విమర్శకులకు ప్రవిమలాదర్శం అతడే
సంస్థా నిర్వాహకులకు మార్గదర్శి అతడే
రామానుజరావు స్వచ్ఛదేశ భక్తి ప్రతీక
సారస్వత పరిషత్తుకు చిరునామా అతడే 97

మోక్షమార్గమును చూపెను ఒక రామానుజుడు
విష్ణుమూర్తి సేవ చేసె ఒక రామానుజుడు
తెలంగాణ జాగృతికై కంకణం ధరించి
సారస్వత సేవ సలిపె ఈ రామానుజుడు 98

బ్రహ్మరీతి సృష్టి చేసె
హరిలా పోషణము సేసె
హరుడై అక్షరగంగను
రామానుజరావు మోసె 99

ఇంటిలోన లక్ష్మి ఉంది
నాలుకపై వాణి ఉంది
రామానుజరావు పనుల
అంతట ఘనశక్తి ఉంది 100


తెలంగాణ పల్లెబడుల వెలిగించిన దాయన
తెలుగు దేశికావళి జీవనాలంబమాయన
రామానుజరావు న్యాయజాతి రత్నదీపిక
సారస్వత దేవాలయ ధ్వజస్తంభ మాయన 101

పండితులకు ఆకరమై భాసించి
ప్రజావళికి ప్రభాతమై దీపించి
రామానుజరావు బ్రతుకు కరగించె
అమావాస్య నిశల శశిని స్థాపించి 102

తరువుల కడ చదివినారు
ఝరుల వెంట తిరిగినారు
మచ్చలేని సుధాకరులు
రామానుజరావు గారు 103

తెలంగాణ తల్లి పాదరక్షగా
తెలుగువాళ్ల పెద్దబాలశిక్షగా
రామానుజరావు నిలిచి వెలిగెలే
ప్రజాప్రగతి భవ్యకార్య దీక్షగా 104

నీలిమబ్బు సందేశం విన్నా డతడు
కోటగోడ ఆదేశం విన్నాడతడు
రామానుజరావు శుద్ధ సేవామూర్తి
కొవ్వొత్తులపాట పాడుకొన్నాడతడు 105



ఎడమ నుండి కుడివైపు: డా.బి.రామరాజు, తాపీ ధర్మారావు, విశ్వనాథ సత్యనారాయణ, డా.బెజవాడ గోపాల్‌రెడ్డి, డా.గడియారం రామకృష్ణశర్మ, కృష్ణారావు, డా.దేవులపల్లి రామానుజరావు



డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డా.దేవులపల్లి రామానుజరావు, కాసు బ్రహ్మానందరెడ్డి

ఛాయాచిత్ర మాలిక



డా. దేవులపల్లి రామానుజరావు




డా.దేవులపల్లి రామానుజరావు, డా.బి.రామరాజు, డా.పుల్లెల శ్రీరామచంద్రుడు, డా.బోయి భీమన్న
డా.రవ్వా శ్రీహరి, డా.జి.వి.సుబ్రహ్మణ్యం,
డా. ఎల్లూరి శివారెడ్డి, డా.సి.నారాయణ రెడ్డి



డా.వేముగంటి నరసింహాచార్యులు, డా.దాశరథి, డా.దేవులపల్లి రామానుజరావు, డా.సి.నారాయణ రెడ్డి, గడియారం రామకృష్ణ శర్మ



డా.ఆశావాది ప్రకాశరావు, డా.పేర్వారం జగన్నాథం, డా.కొలకలూరి ఇనాక్, డా.తూమాటి దొణప్ప, డా.సి.నారాయణ రెడ్డి, డా.దాశరథి, డా.దేవులపల్లి రామానుజరావు, డా.ఇరివెంటి కృష్ణమూర్తి, డా.లత, ఎర్రోజు మాధవాచార్యులు, డా.జి.వి.సుబ్రహ్మణ్యం



క్రింది వరస: డా.వెంకటేశ్వరరావు, పోతుకూచి సాంబశివ రావు, దివాకర్ల వెంకటావధాని, ఎమ్.ఆర్.అప్పారావు, బెజవాడ గోపాలరెడ్డి, డా.పురిపండా అప్పలస్వామి, డా.బి.రామరాజు, డా.దేవులపల్లి రామానుజరావు డా.దాశరథి

పైన వరుస: పాండురంగయ్య, బి.కట్టా స్వామి, ఎం.దేవేందర్,డా.పైడిపాటి సుబ్బరామశాస్త్రి, డా.సుబ్బన్న శతావధాని, డా.బోయి భీమన్న, డా.జి.యన్.రెడ్డి, ఎస్.సచ్చిదానందం, డా.ఊటూకూరి లక్ష్మీకాంతమ్మ, ఎ.గోపాలకృష్ణారావు, బి.రాములు, బి.నాగభూషణం



మాడపాటి హనుమంత రావు, డా. దేవులపల్లి రామానుజరావు



డా. బెజవాడ గోపాల రెడ్డి, శారదా ముఖర్జీ (గవర్నర్),
డా. పురిపండా అప్పలస్వామి, డా. దేవులపల్లి రామానుజరావు



మండలి వెంకట కృష్ణారావు, డా.దాశరథి, జలగం వెంగళరావు, డా.జి.వి.సుబ్రహ్మణ్యం, డా.దేవులపల్లి రామానుజరావు, డా.పోతుకూచి సాంబశివరావు,ఎమ్.ఆర్.అప్పారావు



డా.నీలం సంజీవరెడ్డి, డా.బాబూ రాజేంద్రప్రసాద్ (రాష్ట్రపతి), డా.భీంసేన్ సచార్ (గవర్నర్), డా.దేవులపల్లి రామానుజరావు




డా.దేవులపల్లి రామానుజరావు, డా.పుట్టపర్తి నారాయణాచార్యులు, జి.పుల్లారెడ్డి తదితరులు




మెదటి ప్రపంచ తెలుగు మహాసభలు
నిల్చున్నవారు డా.దేవులపల్లి రామానుజరావు
కూర్చున్న వారు: టంగుటూరి సూర్యకుమారి, డా.మర్రి చెన్నారెడ్డి, జలగం వెంగళరావు, జె.వి.నర్సింగరావు, డా. భానుమతి రామకృష్ణ, ప్రసాదరావు తదితరులు



డా.దేవులపల్లి రామానుజరావు, బూర్గుల రామకృష్ణారావు (మూడో వ్యక్తి)




డా.దేవులపల్లి రామానుజరావు, డా.గడియారం రామకృష్ణ శర్మ



డా.దేవులపల్లి రామానుజరావు, డా.దాశరథి



వి.విశ్వనాథం, డా.దేవులపల్లి రామానుజరావు,
డా.పుట్టపర్తి నారాయణాచార్యులు తదితరులు




ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో
డా.దేవులపల్లి రామానుజరావు, శ్రీ కృష్ణకాంత్ (గవర్నర్),
డా.ఆర్వీ ఆర్ చంద్రశేఖర్ రావు



డా.ఎస్వీ రామారావు, డా.బి.ఎన్.రెడ్డి, రామోజీరావు, డా.దేవులపల్లి రామానుజరావు డా.సి.నారాయణ రెడ్డి తదితరులు




ఎమ్.రామప్ప, డా.దేవులపల్లి రామానుజరావు, వావిలాల గోపాలకృష్ణయ్య , డా.కాళోజి , ఎ.గోపాలకృష్ణా రావు తదితరులు



డా.ఎస్.వి.రామారావు, డా.బి.ఎన్.రెడ్డి, డా.సి.నారాయణ రెడ్డి,
డా.దేవులపల్లి రామానుజరావు




టి.అంజయ్య (ముఖ్యమంత్రి), అర్జున్‌సింగ్, డా.దేవులపల్లి రామానుజరావు




తెలుగు విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంలో
డా.ఎల్లా వెంకటేశ్వర రావు, డా.బి.రామకృష్ణారెడ్డి, డా.కొర్లపాటి శ్రీరామమూర్తి, డా.దేవులపల్లి రామానుజరావు, డా.గుమ్మడి వెంకటేశ్వర రావు, డా.ముళ్ళపూడి వెంకటరమణ, డా.శంకరదయాళ్ శర్మ (ఉపరాష్ట్రపతి), డా.ఎన్.టి.రామారావు, డా.సి.నారాయణ రెడ్డి, డా.ఎన్.శివరామమూర్తి, డా.బేతవోలు రామబ్రహ్మం, డా.చేకూరి రామారావు, డా.భాస్కరమూర్తి




డా.కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, డా.కొత్తపల్లి వీరభద్రరావు, డా.దివాకర్ల వెంకటావధాని డా.దేవులపల్లి రామానుజరావు, డా.పోతుకూచి సాంబశివ రావు తదితరులు



డా. దామోదరం సంజీవయ్య, డా.దేవులపల్లి రామానుజరావు తదితరులు



డా. బోయి భీమన్న, డా.దేవులపల్లి రామానుజరావు, డా.ఆరుద్ర, మునిమాణిక్యం నరసింహారావు తదితరులు



డా.బోయి భీమన్న, డా.దేవులపల్లి రామానుజరావు



రసమయి శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి పురస్కార ప్రదానోత్సవంలో
డా.సి.నారాయణ రెడ్డి, డా.ఎన్.టి.రామారావు, డా.ఆవుల సాంబశివరావు, డా.ఊటూకూరి లక్ష్మీకాంతమ్మ,
డా.రావి భారతి, డా.ఎమ్.కె.రాము,డా.దేవులపల్లి రామానుజరావు



డా.దేవులపల్లి రామానుజరావు (బాడ్జి ధరించిన వారు), డా.దాశరథి, డా.సి.నారాయణరెడ్డి, శ్రీశ్రీ తదితరులు



డా.ఎస్.వి.రామారావు, డా.బి.ఎన్.రెడ్డి, డా.సి.నారాయణ రెడ్డి,
డా.దేవులపల్లి రామానుజరావు




తుమ్మల సీతారామమూర్తి చౌదరి, విశ్వనాథ సత్యనారాయణ,
డా.దేవులపల్లి రామానుజరావు, డా.సి.ఆర్.శర్మ తదితరులు



డా.కోవెల సుప్రసన్నాచార్య,డా.దేవులపల్లి రామానుజరావు తదితరులు



డా.భానుమతి రామకృష్ణ, డా.విజయలక్ష్మి పండిట్,డా.దేవులపల్లి రామానుజరావు



డా.దేవులపల్లి రామానుజరావు,వి.వి.గిరి, పి.వి.నరసింహా రావు,
కోదాటి నారాయణ రావు తదితరులు



డా.నీలం సంజీవ రెడ్డి, డా.బెజవాడ గోపాలరెడ్డి,డా. మోటూరి సత్యనారాయణ,
డా.దేవులపల్లి రామానుజరావు




ఎన్.వి.ఎస్. ప్రసాదరావు, డా.బెజవాడ గోపాల రెడ్డి, వావిలాల్ల గోపాలకృష్ణయ్య
డా.దేవులపల్లి రామానుజరావు తదితరులు




మొదటి వరుస: ప్రసాద్ రావు, పులిజాల హనుమంత రావు, డా.దేవులపల్లి రామానుజరావు
కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, ఆదిరాజు వీరభద్రరావు తదితరులు
పైనసూకల నరోత్తమ రెడ్డి తదితరులు



డా.దేవులపల్లి రామానుజరావు




ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భం
తుమ్మల సీతారామమూర్తి, స్వామి శివశంకర స్వామి, ఎమ్.ఎ.అబ్బాస్ డా.దేవులపల్లి రామానుజరావు, డా. తాపీ ధర్మారావు, అబ్బూరి రామకృష్ణ రావు, డా.విశ్వనాథ సత్యనారాయణ, డా.బెజవాడ గోపాల్‌రెడ్డి, డా.ఊటుకూరి లక్ష్మీకాంతం, గిడుగు సీతాపతి, పూతలపట్టు శ్రీరాములు రెడ్డి, డా.గడియారం రామకృష్ణ శర్మ, విద్వాన్ విశ్వం, డా.రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, డా.రాయప్రోలు సుబ్బారావు తదితరులు పైన
డా.బి.హెచ్.కృష్ణమూర్తి, డా.సి.నారాయణ రెడ్డి, డా.నార్ల వెంకటేశ్వర రావు
డా.దివాకర్ల వెంకటావధాని, సత్యనారాయణ మూర్తి, డా. బోయి భీమన్న, ఆదిరాజు వీరభద్రరావు




డా.బోయి భీమన్న, డా.బెజవాడ గోపాల రెడ్డి డా.పురిపండా అప్పలస్వామి.
డా.దేవులపల్లి రామానుజరావు



డా.దేవులపల్లి రామానుజరావును సత్కరిస్తున్న ముఖ్యమంత్రి డా.ఎన్.టి.రామారావు



డా. మాడపాటి హనుమంత రావు, డా.దేవులపల్లి రామానుజరావు,
(పై నుంచి నాల్గవ వ్యక్తి)
బూర్గుల రామకృష్ణా రావు, భోగరాజు పట్టాభి సీతారామయ్య తదితరులు



తెలుగు విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భం.
డా.యల్లా వెంకటేశ్వర రావు, డా.బి.రామకృష్ణారెడ్డి, డా.కొర్లపాటి శ్రీరామమూర్తి, డా.దేవులపల్లి రామానుజరావు, డా.ఎన్.శివరామమూర్తి, డా.సి.నారాయణ రెడ్డి, కృష్ణకాంత్, శ్రీ పి.వి.నరసింహా రావు. (ప్రధానమంత్రి), నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, (ముఖ్యమంత్రి) డా.నందూరి రామమోహన్ రావు, డా.కొంగర జగ్గయ్య, డా.పురాణం సుబ్రహ్మణ్యశర్మ, ఎన్. రమేశ్‌కుమార్, డా.బేతవోలు, డా.జి.భాస్కరమూర్తి,

తెలంగాణ వైతాళికులు
డా.దేవులపల్లి రామానుజరావు శతజయంత్యుత్సవాలు

వరంగల్‌లో

తెలంగాణ వైతాళికుడు డా.దేవులపల్లి రామానుజరావు శతజయంతి ఉత్సవాలు ఆయన 99 వ జయంతి అంటే 2016 ఆగస్టు 25 న సారస్వత పరిషత్తు ప్రారంభమయ్యాయి. పరిషత్తు అధ్యక్షులు, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, మహాకవి డా.సి.నారాయణ రెడ్డి గారి దృశ్యరూప సందేశంతో కార్యక్రమం ప్రారంభమైంది. డా.రామానుజరావు సోదరుడు, తెలంగాణ ప్రభుత్వ అధికార భాషా సంఘం అధ్యక్షులు దేవులపల్లి ప్రభాకర రావు ఉత్సవాలను ప్రారంభించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య, రామానుజరావు అల్లుడు, పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు పాల్గొన్నారు.





డా.దేవులపల్లి రామానుజరావు శతజయంత్యుత్సవాలను తెలంగాణ పాత పది జిల్లా కేంద్రాల్లో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి మొదట రామానుజరావు జన్మించిన నేల వరంగల్లులో 2016 నవంబర్ 27 న ఉత్సవం జరిగింది. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సెమినార్ హాలులో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, సారస్వత పరిషత్తు ఉపాధ్యక్షులు డా.కె.వి.రమణాచారి అధ్యక్షత వహించారు. పరిషత్తు అధ్యక్షులు డా.సి.నారాయణరెడ్డి వీడియో సందేశంతో సభ ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పాల్గొని డా.దేవులపల్లి రామానుజరావు పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భాషా సాహిత్యాల పట్ల అభిరుచి తగ్గిపోతున్న నేటి తరానికి దేవులపల్లి రామానుజరావు శతజయంతి ఉత్సవాలు ప్రేరణనివ్వాలని అశాభావం వ్యక్తం చేశారు. మార్కులవేటలో, సాంకేతిక పరిజ్ఞానం పై మోజులో పుస్తకపఠన తగ్గిపోతున్నదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది కవులు గాయకులు తమ పాటల ద్వారా అపారమైన చైతన్యాన్ని తెచ్చారని కడియం శ్రీహరి తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు, సారస్వత పరిషత్తు ట్రస్టు కార్యదర్శి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభను ప్రారంభించారు. వరంగల్ నగర పోలీసు కమీషనర్ జి.సుధీర్‌బాబు. వరంగల్ పశ్చిమ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయభాస్కర్ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ సాహితీవేత్తలు ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య, ఆచార్య శ్రీ లక్ష్మణమూర్తి, డా.గిరిజామనోహర్ బాబు, కేంద్రసాహిత్య అకాడమీ

తెలంగాణ సారస్వత పరిషత్తు

హైదరాబాద్

డా.దేవులపల్లి రామానుజరావు శతజయంత్యుత్సవాలు

25-08-2016 నుండి 25-08-2017 వరకు

కారణంగానే తెలుగు ఆచార్యత్వం వహించి సేవ చేసే అవకాశం కలిగిందని తెలిపారు. ప్రముఖ న్యాయవాదులు వల్లపురెడ్డి మనోహర్‌రెడ్డి, బుర్రి వెంకట్రామారెడ్డి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య స్వాగతం పలికారు.

మధ్యాహ్నం జరిగిన మొదటి సదస్సుకు ఆచార్య మసన చెన్నప్ప అధ్యక్షత వహించారు. డా.పల్లెర్ల రామ్మోహన్ డా.దేవులపల్లి రామానుజరావు 'పచ్చతోరణం' కావ్యంపైన, డా.గుంటి గోపి డా.రామానుజరావు రచించిన 'హైదరాబాద్‌లో స్వాతంత్ర్యోద్యమం' పైన ప్రసంగించారు. స్వరలహరి సంస్థ అధ్యక్షుడు నాయిని బాగన్నగౌడ్ సమావేశకర్తగా వ్యవహరించారు.

రెండవ సదస్సు విద్యాసంస్థల స్థాపకులు, కవి జలజం సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. కోట్ల వెంకటేశ్వర రెడ్డి రామానుజరావు గారి రేడియో ప్రసంగాల పైన, డా.జె.విజయకుమార్జీ రామానుజరావు గారి '50 సంవత్సరాల జ్ఞాపకాల' పైన, డా.భీంపల్లి శ్రీకాంత్ 'డా.రామానుజరావు అభినందన సంచిక' పైన ప్రసంగాలు చేశారు. కవి, అధ్యాపకుడు కమలేకర్ శ్యాంప్రసాద్ సమావేశకర్తగా పాల్గొన్నారు.

అనంతరం జరిగిన సమాపనోత్సవంలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షులుగా పాల్గొన్నారు. ఇన్‌చార్జి ఆర్డీవో లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా, వి.మనోహర్‌రెడ్డి, బుర్రి వెంకట్రామా రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ సాహితీవేత్త డా.పొద్దుటూరి ఎల్లారెడ్డి ప్రధాన ప్రసంగం చేశారు. డా.దేవులపల్లి రామానుజరావు సాహితీసేవను గురించి ప్రసంగించి ఆకట్టుకున్నారు.

కరీంనగర్‌లో

డా.దేవులపల్లి రామానుజరావు శతజయంత్యుత్సవం 2017 ఏప్రిల్ 15 న కరీంనగర్‌లో తెలంగాణ సారస్వత పరిషత్తు, సాహితీగౌతమి సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార భాషా సంఘం అధ్యక్షులు, డా.దేవులపల్లి రామానుజరావు సోదరులు దేవులపల్లి ప్రభాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సారస్వత పరిషత్తు అభ్యుదయంలో రామానుజరావు నిర్వహించిన పాత్ర మహోన్నతమైందన్నారు. మహామహులైన ఆంధ్ర కవి పండితులతో రామానుజరావు కలిసి పని చేశారని, తెలుగు సాహిత్య వికాసం కోసం పాటుపడ్డారని తెలిపారు. ఆంధ్ర ప్రాంతపు వారితో, ఆ ప్రాంతంలో జరిగిన సభల్లో మాట్లాడినా రామానుజరావు అక్కడి వారి శైలిలో మాట్లాడడానికి ఏనాడూ ప్రయల్నించలేదన్నారు. తెలంగాణ సరళ గ్రాంథిక, వ్యావహారిక భాషలోనే మాట్లాడేవారని, తెలంగాణ తనాన్ని ఏనాడూ దాచుకోలేదని వివరించారు. వారి రచనల్లో వాడిన భాష కూడా తెలంగాణ శైలిలోనే ఉంటుందని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అప్పటి వైస్‌ఛాన్సలర్ అలీయావర్‌జంగ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగించి హిందీ విశ్వవిద్యాలయంగా మార్చే ప్రయత్నాలు చేసినప్పుడు రామానుజరావు కార్యదర్శిగా ఏర్పడిన పౌరసంఘం గట్టిగా ప్రతిఘటించి అప్పటి విద్యామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ కు నచ్చజెప్పి, 1. ప్రధానమంత్రి జలహర్‌లాల్

పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్, సారస్వత పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు, కాళోజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగిళ్ళ రామశాస్త్రి, కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి ఆచార్య బన్న ఐలయ్య, కవయిత్రి డా.దేవులపల్లి వాణి, తెలుగు సాహిత్య పరిశోధకులు డా.వీరాస్వామి, డా.రాములు, వర్ధమాను వెంకటయ్య, రావిచెట్టు రాజేశ్వరరావు తదితరులు డా.దేవులపల్లి రామానుజరావు శతజయంత్యుత్సవంలో పాల్గొన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు.

మహబూబ్‌నగర్‌లో





మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో 2017 జనవరి 29 న జరిగిన ఉత్సవానికి స్థానిక శాసనసభ్యులు వి.శ్రీనివాసగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డా.దేవుపల్లి రామానుజరావు ఆంధ్ర సారస్వత పరిషత్తు ను వేదికగా చేసుకొని తెలుగు భాషా దీపాన్ని ఆరిపోనివ్వకుండా కాపాడారని, ఎన్ని అడ్డంకులెదురైనా మొక్కవోని దీక్షతో నిలిచి తెలుగుకోసం పాటు పడ్డారని తెలిపారు. తెలంగాణను ఆనాడు మొత్తం తెలుగు ప్రాంతాలకే తలమానికంగా నిలిపిన ఘనత రామానుజరావుకు దక్కుతుందన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ను ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి పండితులు నిరంతరం సందర్శించే వారని, ఆ విధంగా పరిషత్తు వెలుగొందడానికి రామానుజరావు సేవలే కారణమని శ్రీనివాసగౌడ్ తెలిపారు. సారస్వత పరిషత్తు పరిషత్తు ట్రస్టు కార్యదర్శి, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ దేవులపల్లి రామానుజరావు సాహిత్య అకాడమీని ఆంధ్ర సారస్వత పరిషత్తును ఏకకాలంలో దిగ్విజయంగా నడిపారని, ఆనాడు ఆయన వేసిన పునాదుల వల్లనే సారస్వత పరిషత్తు నేటికీ పటిష్టంగా కొనసాగుతున్నదని అన్నారు. 1953 లో ఆలంపురంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలు ఘనంగా జరిపి, ఆ సభల్లో అప్పటి ఉపరాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొనడం వెనుక రామానుజరావు పాత్ర కీలకమైందని ఎల్లూరి శివారెడ్డి చెప్పారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు, సారస్వత పరిషత్తు పరీక్షా కార్యదర్శి ఆచార్య మసన చెన్నప్ప విశిష్ట అతిథిగా ప్రసంగిస్తూ రామానుజరావు స్ఫూర్తితో తాను పరిషత్తు ప్రాచ్య కళాశాలలోనే విద్యాభ్యాసం చేశానని, సాహిత్య విద్యార్థిగా సముపార్జించిన నైపుణ్యం

వంటి గొప్ప వ్యక్తుల గురించి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. అధ్యక్షత వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా॥కె.వి.రమణాచారి తన ప్రసంగంలో రామానుజరావు కార్యదక్షతను, నిర్వహణా సామర్థ్యాన్ని, రచయితగా ఆయన ప్రతిభను వివరించారు. ఎటువంటి మాధ్యమాలు లేనికాలంలో సారస్వత పరిషత్తును సంపూర్ణ సాంస్కృతిక కేంద్రంగా నిర్వహించిన కాలం స్వర్ణయుగమని, ఆ కాలాన్ని డా.దేవులపల్లి రామానుజరావు సుసంపన్నం చేశారని డా.కె.వి.రమణ వివరించారు.

సాహితీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు రామానుజరావు రచనల్లోని విశిష్టతల్ని వివరిస్తూ ప్రసంగించారు. రామానుజరావు రచనలు చాలా కాలంపాటు నిలుస్తాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అచార్యులు వెలుదండ నిత్యానందరావు అన్నారు. ఆయన దృక్పథంలోని ప్రత్యేకతల్ని వివరించారు. సాహిత్య అకాడమీని అగ్రశ్రేణి సంస్థగా తీర్చిదిద్దడంలో రామానుజరావు పాత్ర ఎంతో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సరళమైన వచనాన్ని రచించడంలో రామానుజరావుది అందె వేసిన చేయి అని తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి చెప్పారు. తెలుగులో తొలితరం విమర్శకుల్లో రామానుజరావుది ప్రత్యేక స్థానం ఉంటుందని ఆయన వివరించారు. రామానుజరావు రచించిన "యాభై సంవత్సరాల జ్ఞాపకాలు" లోని పలు విశేషాల్ని బాలశ్రీనివాస మూర్తి పరిచయం చేశారు. కోదాడ కె.ఆర్.ఆర్. ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోయి కోటేశ్వరరావు తన ప్రసంగంలో సాంస్కృతిక రంగానికి రామానుజరావు అందించిన సేవల్ని వివరించారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన గొప్పతనాన్ని తెలియజేశారు. సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా॥జె.చెన్నయ్య కార్యక్రమ నేపథ్యాన్ని, రామానుజరావు ప్రతిభను వివరించారు. సిద్ధిపేట కళాశాల తెలుగు విభాగం నిర్వహించే కార్యక్రమాలకు తమ సంస్థ తరఫున సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు దేవులపల్లి ప్రభాకరరావు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. తన అన్నగారైన రామానుజరావు జీవిత విశేషాల్ని, ఆయన వ్యక్తిత్వంలోని ప్రత్యేకతల్ని ఆసక్తికరంగా వెల్లడించారు. భాషా సేవ కోసం ఎన్నో త్యాగాలు చేసిన రామానుజరావు గొప్పతనాన్ని చక్కగా విశ్లేషించారు. సుప్రసిద్ధ అవధాని అష్టకాల నరసింహ రామశర్మ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొని సంస్థా నిర్వహణలో రామానుజరావు తమవంటి ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.

సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శ్రీనివాసరెడ్డి, తెలంగాణ సారస్వత పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు తమ ప్రసంగాల్లో రామానుజరావు జీవిత విశేషాల్ని వివరించారు. తెలుగు విభాగానికి చెందిన డాక్టర్ ఎస్.బి.రమణ, నిర్మల, వేణుగోపాల శర్మ లతో పాటు కళాశాల అధ్యాపకులు డాక్టర్ గోపాలసుదర్శనం, డా.కె.ప్రభు, ఎన్. వేణు చక్కని సహకారాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి.జి.తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ చెప్పెల హరినాథ శర్మ ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అర్థవంతమైన రీతిలో కార్యక్రమ నిర్వహణ జరిగింది.

నెహ్రూ ను కూడా ఒప్పించి ఆ ప్రతిపాదన విరమించుకునేలా చేసిన ఘనత దేవులపల్లి రామానుజరావు కే దక్కుతుందని, 3. ఆ విశ్వవిద్యాలయానికి సిండికేట్ సభ్యులుగా, 3 సార్లు యాక్టివ్ వైస్‌ఛాన్సలర్‌గా సేవలందించిన రామానుజరావును శతవార్షికోత్సవం జరుపుకుంటున్న తరుణంలో స్మరించుకోవాలన్నారు. సాహితీ వికాసం కోసం జీవితమంత నిస్వార్ధ సేవలందించిన డా.దేవులపల్లి రామానుజరావు ప్రాతః స్మరణీయులని అన్నారు. విశిష్ట అతిథి డా.గండ్ర లక్ష్మణరావు డా.దేవులపల్లి రామానుజరావు రచించిన 'పచ్చతోరణం' కావ్యాన్ని విశ్లేషిస్తూ కావ్యంలో వస్తు వైవిధ్యం ప్రశంసనీయమన్నారు. తెలంగాణ జన వ్యవహారంలో వున్న అనేక పదాలను వాడారని పేర్కొన్నారు. ఆచార్య రావికంటి వసునందన్ ప్రసంగిస్తూ జమీందారీ కుటుంబంలో జన్మించిన దేవులపల్లి రామానుజరావు అతి సామాన్య జీవితం గడుపుతూ భాషా సాహిత్యసేవకై అంకితమయ్యారన్నారు. ప్రముఖ సాహితీవేత్త నలిమెల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో భాషా సాంస్కృతిక వికాసం కోసం పాటు పడిన వారిలో సురవరం, మాడపాటి ల తర్వాత దేవులపల్లి రామానుజరావు అగ్రగణ్యులు అన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా సహాయ సంపాదకుడు డా.పత్తిపాక మోహన్, సారస్వత పరిషత్తు కోశాధికారి, డా.దేవులపల్లి రామానుజరావు అల్లుడు మంత్రి రామారావు, కరీంనగర్ మహిళా డిగ్రీ, పి.జి.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కిషన్‌రెడ్డి, తెలుగుశాఖాధ్యక్షుడు డా.ఇ.భద్రయ్య, సాహితీ గౌతమి ప్రధాన కార్యదర్శి గాజుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య స్వాగతం పలికారు.

సిద్ధిపేటలో

హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు - సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి.జి తెలుగుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఒకరోజు సదస్సును 2017 మార్చి 2 వ తేదీనాడు జరిగింది. సిద్ధిపేట ప్రభుత్వ కళాశాల వేదికగా జరిగిన సభ రామానుజరావు అపూర్వ కృషిని సమగ్రంగా సమీక్షించింది. నాటి తరానికి చెందిన మహనీయుని గురించి ఈనాటి తరానికి పరిచయం చేసేందుకు





ఎంతగానో తోడ్పడింది. పలువురు ప్రముఖులు రామానుజరావు సేవలపై ప్రసంగించారు.

తెలంగాణ రాష్ట్ర సాగునీరు, మార్కెటింగ్ శాఖామంత్రి టి.హరీష్‌రావు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన తన ప్రసంగంలో రామానుజరావు బహుముఖ ప్రతిభను ప్రస్తావించారు. గోలకొండ పత్రిక సంపాదకీయ రచయితగా, శోభ పత్రికా సంపాదకులుగా రామానుజరావు గొప్పతనాన్ని హరీష్‌రావు వివరించారు. తెలంగాణకు వన్నె తెచ్చిన రామానుజరావు

మూడు సంవత్సరాల క్రితం కోట్లాది ప్రజానీకం స్వప్నఫలంగా ఏర్పడిన తెలంగాణ కు ఘనమైన గతం ఉంది. దీన్ని ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అటువంటి కార్యక్రమం రామానుజరావు శతజయంతి ఉత్సవం.

ఆదిలాబాద్‌లో



తెలంగాణ సారస్వత పరిషత్తు, ఆదిలాబాద్‌లోని తెలంగాణ రచయితల వేదిక సంయుక్తాధ్వర్యంలో 2017 ఫిబ్రవరి 26 న ఆదిలాబాద్‌లోని బిసి సంఘం భవనంలో దేవులపల్లి రామానుజరావు శతజయంత్యుత్సవం జరిగింది. వెనుకబడిన తరగతుల సంక్షేమం, అటవీ శాఖమంత్రి జోగు రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని డా.దేవులపల్లి రామానుజరావు పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణకే గాక ఆంధ్ర ప్రాంతానికే సమగ్ర తెలుగు భాషా సంస్కృతుల వికాసం కోసం దేవులపల్లి రామానుజరావు చేసిన కృషి గొప్పదని, ఆదిలాబాద్‌లో ఆయన శతజయంతి జరుపుకొని ఆయన సేవల్ని గురించి మననం చేసుకోవడం సంతోషదాయకమని మంత్రి ఈ సందర్భ:గా తెలిపారు. టాంక్‌బండ్ పై డా.దేవులపల్లి రామానుజరావు విగ్రహావిష్కరణకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. రామానుజరావు ఆశయాలను కొనసాగించే విధంగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ కవి రచయితల్ని, కళాకారులను తగినరీతిలో గుర్తించి గౌరవిస్తున్నదని జోగురామన్న తెలిపారు. ప్రముఖ కవి డా.ఉదారి నారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆనాడు ఆంధ్ర సారస్వత పరిషత్తును నెలకొల్పిన పెద్దలు భాషా దీపపు వెలుగులను దశదిశలకు తీసుకెళ్ళాలని సంకల్పించారని, డా.దేవులపల్లి రామానుజరావు ఆ సంకల్పాన్ని నెరవేర్చేందుకు అవిరళంగా కృషి చేశారని చెప్పారు. రామానుజరావు కృషి ఫలితంగా తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో ప్రాథమిక,

విశారద పరీక్షలు నిర్వహించే వారని, ఉత్తీర్ణులైన వారికి పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యక్షులుగా ఉపాధి లభించేదని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డా.ద్వానాశాస్త్రి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. డా.దేవులపల్లి రామానుజరావు 'పచ్చతోరణం' వంటి ఖండ కావ్యాలను,'సారస్వత నవనీతం' వంటి విమర్శా గ్రంథాలను, రేడియో ప్రసంగాలను అందించారని, సారస్వత పరిషత్తు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య

అకాడమీల ద్వారా భాషా సాహిత్యసేవ అనితర సాధ్యంగా చేశారని ద్వానా అన్నారు. న్యాయశాస్త్రాన్ని పి.వి.నరసింహారావు తో కలిసి నాగపూర్‌లో అధ్యయనం చేసిన రామానుజరావు తర్వాత న్యాయవాద వృత్తి చేపట్టకుండా, భాషా సాహిత్య సముద్ధరణ కోసమే జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. సారస్వత పరిషత్తు ద్వారా ఎంతో ప్రతికూల పరిస్థితుల్లో కూడా తెలుగు భాషకోసం పని చేసిన రామానుజరావు ప్రాతఃస్మరణీయులని తెలిపారు. సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ కథా రచయిత బి.మురళీధర్, ప్రముఖ కవి గోపగాని రవీందర్, తెలంగాణ రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి చిందం ఆశన్న, తెలంగాణ సంగీత సాహిత్య అకాడమీ తరపున మల్లెల కబీర్‌దాస్, కీర్తిశేషులు డా.సామల సదాశివ కుమారుడు డా.రాజవర్ధన్ పాల్గొన్నారు. సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. తెలుగు సాహిత్య క్షేత్రంలో అత్యంత ప్రముఖంగా వెలగిన మహనీయుల చాయాచిత్రాలను చూసి అరుదైన ప్రదర్శన అని ప్రశంసించారు.

నిజామాబాద్‌లో





తెలంగాణ సారస్వత పరిషత్తు , హైదరాబాద్, సంస్కారభారతి, ఇందూరు సంయుక్తాధ్వర్యంలో ఏప్రిల్ 30 ఆదివారం నిజామాబాద్‌లోని న్యూ అంబేద్కర్‌భవన్‌లో డా.దేవులపల్లి రామానుజరావు శతజయంత్యుత్సవం జరిగింది. సంస్కృతాంధ్ర భాషల్లో పండితులు, అవధాని డా.అయాచితం నటేశ్వరశర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 1943 లో వెలసిన సారస్వత పరిషత్తు భాషా సాంస్కృతిక జ్యోతిని ఆరిపోనీకుండా కాపాడడంతో పాటు ఆ వెలుగును దశ దిశలకు వ్యాపింపజేసిన మహనీయుడు డా.దేవులపల్లి రామానుజరావు అని అన్నారు. పరిషత్తులో 1964 ప్రాంతంలో నెలకొల్పిన ప్రాచ్య కళాశాలను ప్రమాణాల విషయంలో ఏనాడూ రాజీపడకుండా ఉత్తమశ్రేణి అధ్యాపకుల చేత బోధన చేయించిన తీరు ప్రశంసనీయమని, ఈ కళాశాల లో చదువుకున్నవారు వివిధ రంగాల్లో ముఖ్యమైన స్థానాల్లో సేవలందించారని అంటూ డా.దేవులపల్లి రామానుజరావు ప్రత్యక్ష పర్యవేక్షణ చరిత్ర గుర్తించిందని అయాచితం నటేశ్వరశర్మ వివరించారు. సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య అధ్యక్షత వహించారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య జి.చెన్నకేశవ రెడ్డి, సారస్వత పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు, తెలంగాణ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ అధిపతి ఆచార్య పి.కనకయ్య, తెలుగుశాఖ అధ్యక్షులు డా.గుమ్మన్నగారి బాలశ్రీనివాస మూర్తి, డా.వి.త్రివేణి, డా.కె.లావణ్య, కవులు డా.కాసర్ల నరేశ్‌రావు, గంట్యాలప్రసాద్, కందకుర్తి యాదవరావు, కందకుర్తి

ఆనంద్, డా.సమ్మెట నాగమల్లేశ్వర రావు, డా.మల్లెగోడ గంగాప్రసాద్, డా.పింగళి ప్రభాకర్ రావు, ఘనపురం దేవేందర్, డా.దేవులపల్లి రామానుజ రావు సేవలను గురించి ప్రసంగించారు. సమాపనోత్సవంలో బాసర సరస్వతీ క్షేత్రం పూర్వ కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా కామారెడ్డి డిగ్రీ పిజి కళాశాల అధ్యాపకుడు డా.వి.శంకర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

నల్లగొండలో

తెలంగాణ సారస్వత పరిషత్తు, నల్లగొండ నాగార్జున ప్రభుత్వ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 2017 మార్చి 17 న డా.దేవులపల్లి రామానుజరావు శతజయంత్యుత్సవం, సాహితీ సదస్సులు ఘనంగా జరిగాయి. పలువురు సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగాలు చేశారు. డా.దేవులపల్లి రామానుజరావు సారస్వత పరిషత్తు, సాహిత్య అకాడమీ ఉభయ మహా సంస్థలను తమ రెండు రెక్కలుగా తెలుగు ప్రాంతాల భాషా సాహితీ వికాస జగతిలో విహరించారని వక్తలు కీర్తించారు. ఆయన వెలిగించిన భాషా జ్యోతి నేటికీ ప్రకాశిస్తున్నదని, ఇటువంటి గొప్ప సంస్థల నిర్వహణలో ఆయనను మించిన వారు తెలుగు నేలపై వేరెవ్వరు లేరని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన ఈ దశలో రామానుజరావు దక్షతను అధ్యయనం చేసి తెలంగాణ సాహిత్యానికి పునర్వైభవం తేవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రారంభసభలో ప్రముఖ సాహితీవేత్త డా.ముదిగంటి సుజాతారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా.నోముల సత్యనారాయణ జ్యోతిప్రకాశనం చేశారు. సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, మహాత్మగాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నింత్రణాధికారి డా.ఆకుల రవి, నాగార్జున కళాశాల ప్రధానాచార్యులు డా.రావుల నాగేందర్ రెడ్డి, యం.వి.గోనారెడ్డి, డా.సిల్మానాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మొదటి సదస్సులో ప్రముఖ సాహితీవేత్తలు శ్రీ వేణు సంకోజు, శ్రీ గురజాల రామశేషయ్య శాస్త్రి, మధ్యాహ్నం సదస్సులో శ్రీ రామకవచం వెంకటేశ్వర్లు, ప్రముఖ చరిత్రకారులు శ్రీ కుర్రా జితేంద్రబాబు, సాహితీవేత్తలు డా.సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, డా.కురేళ్ల విఠలాచార్య, బైరెడ్డి కృష్ణారెడ్డి, గింజల నర్సింహారెడ్డి, డా.యం.పురుషోత్తమాచార్యులు తదితరులు ప్రసంగించారు. స్నాతకోత్తర తెలుగు శాఖ అధ్యక్షులు డా.బెల్లి యాదయ్య సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి.కమీషన్ సభ్యులు జూలూరి గౌరీశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఖమ్మంలో

తెలంగాణ వైతాళికులు డా.దేవులపల్లి రామానుజరావు శతజయంతి సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్, ఖమ్మం సాహితీమిత్రులు సంయుక్తంగా ఖమ్మం పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో 2017 ఆగస్టు 20 ఆదివారం సాయంత్రం 5 గంటలకు తెలంగాణ సారస్వతమూర్తి దేవులపల్లి రామానుజరావు సాహిత్య సమాలోచన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాసనసభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఎస్.బి.బేగ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు గౌరవ అతిథులుగా ప్రసంగించారు. ప్రముఖ కవులు ప్రసేన్, డా.ఎస్.రఘు , కె.ఆనందాచారి, డా.పొత్తూరి సుబ్బారావు, డా.సీతారాం, జీవన్, ఎన్. తిర్మల్, సిహెచ్ ఆంజనేయులు, వంశీకృష్ణ, రవికుమార్, కె.ఎన్.రామారావు, జె.అనూరాధ, డా.ఎం.వి.రమణ తదితరులు రామానుజరావు సాహిత్యం పై సమాలోచన ప్రసంగాలు చేశారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు కొన్ని ప్రచురణలు

1.	కదనంలోనూ, కథనంలోనూ మేమే...	రూ. 150/-
2.	డా॥ దేవులపల్లి రామానుజరావు	రూ. 100/-
3.	డా॥ దేవులపల్లి రామానుజరావు గ్రంథావళి	రూ. 300/-
4.	తెలంగాణ వైతాళికులు డా॥ దేవులపల్లి రామానుజరావు శతజయంతి ప్రత్యేక సంచిక	రూ. 200/-
5.	శేషాద్రి రమణ కవుల పరిశోధన వ్యాసమంజరి	రూ. 200/-
6.	తెలుగు పత్రికలు, ప్రసార మాధ్యమాల భాషా స్వరూపం	రూ. 100/-
7.	తెలంగాణ తెలుగు సాహిత్య చరిత్ర	రూ. 150/-
8.	తెలంగాణ గిరిజన భాషా సాహిత్యాలు(వ్యాస సంకలనం)	రూ. 200/-
9.	బంజారాల వివాహ ఆచార పద్ధతులు	రూ. 60/-
10.	యాభై సంవత్సరాల జ్ఞాపకాలు డా.దే.రామానుజరావు	రూ. 100/-
11.	మా వూరు మాట్లాడింది	రూ. 40/-
12.	పరిణతవాణి (ఏడవ సంపుటి)	రూ. 125/-
13.	తెలంగాణ చరిత్ర	రూ. 220/-
14.	సురవరం ప్రతాపరెడ్డి వ్యాసాలు	రూ. 240/-
15.	తెలుగు జానపద సాహిత్యము - స్త్రీల గేయములలో సంప్రదాయము	రూ. 250/-
16.	ఆంధ్ర మహాభారతోపన్యాసములు	రూ. 100/-
17.	తెలుగు వాగ్గేయకారులు - అన్నమయ్య విలక్షణ వ్యక్తిత్వం	రూ. 70/-
18.	తెనుగు సాహితి	రూ. 36/-
19.	స్త్రీల రామాయణపు పాటలు	రూ. 36/-
20.	సమీక్షణం	రూ. 36/-
21.	పరిణతవాణి - 1,2,3,4,5,6 సంపుటాలు (రూ.36,45,60,65,60,150)	రూ. 370/-
22.	ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు	రూ. 70/-
23.	ఇరివెంటి వ్యాసాలు	రూ. 30/-
24.	శాలివాహన గాథా సప్తశతీసారము	రూ. 15/-
25.	రాయప్రోలు రచనలు - తత్వవివేచన	రూ. 60/-
26.	తెలుగు సాహిత్యోద్ధారకులు	రూ. 40/-
27.	మల్లికా గుచ్ఛము	రూ. 8/-
28.	మన జాతినిర్మాతలు	రూ. 4/-
29.	సుమతి, వేమన, కృష్ణ శతకాలు	రూ. 24/-
30.	ఆంధ్ర సారస్వత పరిషత్తు స్వర్ణోత్సవ సంచిక	రూ. 50/-
31.	ఆంధ్ర సారస్వత పరిషత్తు వజ్రోత్సవ సంచిక	రూ. 250/-
32.	తెలంగాణలో జాతీయోద్యమాలు	రూ. 10/-
33.	సంస్కృత పాఠవల్లరి	రూ. 4/-
34.	నా సాహిత్యోపన్యాసములు	రూ. 5/-
35.	గౌతమబుద్ధుడు - జవహర్‌లాల్ నెహ్రూ	రూ. 3-60
36.	విమర్శకవతంసులు	రూ. 45/-
37.	మన దేశం - తెలుగుసీమ	రూ. 7/-
38.	మన నదులు - కృష్ణా గోదావరులు	రూ. 3/-
39.	మధురభక్తి - ముగ్ధభక్తి	రూ. 80/-
40.	ప్రాచీన కవిత	రూ. 10/-
41.	ప్రసంగ వ్యాసాలు	రూ. 5/-
42	భారతీయ వాస్తు శిల్ప విజ్ఞానం	రూ. 2/-
43.	నా రేడియో ప్రసంగాలు	రూ. 5/-
44.	సాహిత్యానువాదం : సమాలోచనం	రూ. 60/-
45.	శివరాత్రి మాహాత్మ్యము	రూ. 75/-
46.	ఆంధ్ర వాఙ్మయ చరిత్ర	రూ. 85/-
47.	సాహిత్య సోపానములు	రూ. 75/-
48.	మన హాస్యము	రూ. 100/-
49.	తెలుగు భాషా సాహిత్య వైశిష్ట్యం	రూ. 100/-
50.	వ్యాస గుళుచ్ఛం (1, 2 భాగాలు)	రూ. 130/-
51.	తెలంగాణలో తెలుగు సాహిత్య వికాసం	రూ. 150/-